శ్రీ

శివాయగురవేనమః

చంద్రజ్ఞానము.

అను

శివాగమము.

మహోపాధ్యాయ

బ్ర॥ శ్రీ॥ ముదిగొండ నాగలింగశాస్త్రులవారిచే

వ్రాయఁబడిన యాంధ్రతాత్పర్యముతో

గూడినది.



టైటిల్ పేజి

తెనాలి, ఆంధ్రముద్రాక్షరశాలయందు ముద్రింపఁబడియె.

1931

 [వెల రు. 1_8_0.

శ్రీ శివాయగురవేనమః,

శ్రీ చంద్రజ్ఞానే ఉత్తరభాగే

శివశాసనే

క్రియాపాదే ప్రథమః పటలః

ప్రారభ్యతే.

మూ॥ కలధౌతాచలోత్తుంగ శృంగరంగన్నికేతనం।
ధర్మమూర్తి ధరశ్రీమన్మహా వృషభకేతనం॥ ౧
అనంతరుద్రప్రమథ పరిషన్నిక పోజ్జ్వలం।
అనంతరుద్రమాసాద్య ధిషణో ధిషణోన్నతః॥ ౨
పరిస్పృశన్ శివపదాబ్జపీఠం మూర్ధ్నా ముహుర్ముహుః॥
బద్ధాంజలిస్సుప్రసాద్య నీచైర్వాచమువాచహ ॥ 3

తా॥ శ్రీకైలాస శిఖరమున నున్నవాడును, ధర్మరూపమగు వృషభమే ధ్వజముగా గలవాఁడును, అసంఖ్యాకులగు రుద్ర ప్రమథులతోఁ గూడియున్నవాఁడును నగు ననంత రుద్రునొద్దకు బృహస్పతి పోయి యద్దేవు పాదపీఠమును తనశిరము దాకునట్లు పలుమారు ప్రణమిల్లి దోయిలిబట్టుకొని సుప్రసన్నుని గావించి మెల్లగా నిట్లనె.

బృహస్పతిరువాచ-బృహస్పతి యిట్లనియడిగెను.

మూ॥ భగవన్కరుణాసింధో సర్వజ్ఞాన సమాశ్రయ।
నావిష్కృతాశ్చేద్భవతా స్ఫుటమాగమ సంహితాః॥ ౪
జగత్కులాంధ తామిస్రే నిమజ్జే జ్ఞానవర్జితం॥

తా॥ దయాసముద్రుఁడవును సర్వవిధజ్ఞానములకు నాధారభూతుఁడవునునగు నీశ్వరా, మీచేత నాగమ సంహితలు వెల్లడింపఁబడకుండినచో జగమంతయు నజ్ఞానాంధకూపమున మునిఁగి పోయి యుండును.

మూ॥ అవిజ్ఞాయైవ యోలోకే భవదాగమ సంహితాః॥
విపశ్చిదంస్త్వంమనుతే నతస్మాద్విద్య తేపశుః॥

తా॥ లోకమునందు శివాగమ సంహితలను దెలిసి కొనక
తాను పండితుఁడనని యెవ్వాఁడుతలంచునో వానికంటెనజ్ఞాని వే
కఁడుండడు.

మూ॥ భవత్ప్రసాదసంపత్త్యా భవదీయాగమామృతం ॥
నిపీయైవామరగురు రభవంసిద్ధసాధనః ॥

తా॥ మీయనుగ్రహంబున శివాగమామృతమును గో
టనే కృతకృత్యుఁడనై దేవతలకును గురుఁడనైతిని.

మూ॥ ఆకర్ణితామయాభాగా శ్చంద్రజ్ఞానగతాశ్శుభాః ॥
బహావస్తదిహాబ్రూహి కృపయాశివశాసనం ॥
మోక్షధర్మావిశేషేణ తత్రోచ్యన్త ఇతిశ్రుతం॥
అస్మిన్శ్రుతేనయేనస్యాం విదితాశేషవేదనః ॥

తా॥ చంద్రజ్ఞానమను శివాగమములోని పెక్కుభాగము
వినియుంటిని. కాన నిప్పుడు దయతో నుత్తరభాగములోని శివశాస
మును తెలుపుము. అందుముఖ్యముగా మోక్షధర్మములున్నవని
యున్నాఁడ. ఆభాగమునుగూడ విందునేని యేనుసకలము తెలిసి
వాఁడనే యగుదుగదా కాన యనుగ్రహింపుము.

అనంతరుద్ర ఉవాచ—నావిని యనంతరుద్రుండిట్లని యానతిచ్చెను

మూ॥ యుక్తంపృష్టంహిసుధియా త్రిదివేశగురోత్వయా ॥
శ్రుణుష్వావహితోభూత్వా వక్ష్యామిశివశాసనం।

తా॥ దేవతాగురుఁడవగు నోవాచస్పతీ, బుద్ధిశాలివగు నీ
ముఖ్యమైన విషయమునే యడిగితివి. కావున శివశాసనమును చెప్ప
చున్నాను వినుము.

మూ॥ బ్రహ్మాద్యాస్థావరాంతాశ్చ దేవదేవస్యశూలినః ॥ ౧౦
పశవఃపరికీర్త్యన్తే సంసారవశవర్తినః ।

తా॥ బ్రహ్మదేవుఁడు మొదలుకొని స్థావరములవఱకు సంసారవశముననున్న జీవులందఱు దేవదేవుండగు నీశ్వరునకుఁ బశువులని నిగమాగములయందు చెప్పఁబడుచుందురు.

మూ॥ తేషాంపతిత్వా ద్దేవ్వశ్శివఃపశుపతిస్స్మృతః ॥ ౧౧
మలమాయాదిభిః పాశైస్సబధ్నాతిపశూన్పతిః ॥

తా॥ ఈపశువులకు బ్రభువుగాన శివుఁడు పశుపతియని చెప్పఁబడును. అద్దేవుఁడీపశువులను పాపములు, మాయ మొదలగు పాశములతో బంధించుచున్నాఁడు.

మూ॥ సఏవమోచకస్తేషాం భక్త్యాసమ్యగుపాసితః ॥ ౧౨
చతుర్వింశతితత్త్వాని మాయాకర్మగుణా అమీ।
విషయాఇతికథ్యన్తే పాశాజీవనిబంధనాః ॥ ౧౩

తా॥ భక్తితో తనను బాగుగా నుపాసించినవారల నద్దేవుఁడే బంధమునుండి విడిపింపఁగలఁడు. ఇరువది నాలుగు తత్వములును, మాయయు, కర్మగుణంబులును నను నీవిషయములన్నియు జీవులను బంధించు పాశములని చెప్పఁబడుచుండును.

మూ॥ బ్రహ్మాదిస్తంబపర్యన్తాన్పశూన్బధ్వామహేశ్వరః ।
పాశైశ్శైత్తైఃపతిర్దేవః కార్యంకారయతిస్వకం ॥ ౧౪

తా॥ బ్రహ్మదేవుఁడు మొదలుకొని తృణమువరకుగల పశువులనందఱను పతియగు మహేశ్వరుం డీపాశములతో బంధించి తనకార్యముల చేయించుకొనుచుండును.

ప్ర॥ ఇచట మహేశ్వరుఁడు తన కార్యముల చేయించుకొనుచున్నాఁడు అనియున్నది. శ్రు॥ నతస్యకార్యం కరణంచవిద్యతే

ఈశ్వరునకు కార్యముగాని సాధనముగాని యేదియు లేదని శ్రుతి చెప్పుచున్నదిగాన యిది శ్రుతివిరుద్ధముగాదా?

ఉ॥ చూడగానె అట్లేతోచుగాని యాలోచింపగా శ్రుతివిరోధము కానిపింపదు. ఏలన,

లోకమునందు జనులు రాజ కార్యముల నొనరించుచున్నను నాకార్యములు ప్రజల యుపయోగమునకే వినియోగించుచున్నవి. అట్లే బ్రహ్మాదులకృత్యము లీశ్వర కార్యములయినను జీవకోటి యొక్క కర్మఫలానుభవమునకె వినియోగించెడిని. ఈశ్వరునకుఁ గార్యము లేదనగా స్వలాభమునకుపయోగించు పని లేదనియర్థము.

ప్ర॥ లోకమునందు రాజకార్యములు రాజునకు నుపయోగింపవా?

ఉ॥ రాజు స్వార్థపరుఁడైనప్పుడట్లే వినియోగించును, కాని యతడు ప్రజాక్షేమ తత్పరుఁడై యైనప్పుడెంతమాత్రము రాజునకు నుపయోగింపవు. లోకమున తరుచుగా రాజులు స్వార్థపరులైయై యుండుకతన నట్లు కనఁబడుచున్నను ప్రజాప్రభుత్వములయందు రాజ కార్యములన్నియు ప్రజలయుపయోగమునకె వినియోగించుట యను ప్రసిద్ధమైయున్నది.

ప్ర॥ అట్లేనియవి ప్రజాకార్యములె యగుగాని రాజకార్యములని యేల వ్యవహరింపఁబడును?

ఉ॥ ఇట్టి కార్యములు ప్రజాకార్యములె యైనను సోమరితనమనునది జీవసాధారణ ధర్మమగుటచే నీశ్వరునివలని భయములేనిది దేవతలైనను తమతమ విధ్యుక్తధర్మములను గొరత లేకుండ నెఱవేర్పఁజాలరు గాన పరమేశ్వరు నానతిచే నాచరింపఁబడుటంజేసి యీశ్వర కార్యములెయని వ్యవహరింపఁబడుచుండును. అంతమాత్రమున నక్కార్యములీశ్వరునకు లాభకరములని తలఁపఁగూడదు.

ప్ర॥ ఈశ్వరునకు సాధనముగాని సాధ్యముగాని యేదియు లేదని శ్రుతి చెప్పెను. ఇంతియెగాని దేవుఁడందఱిచే పనిచేయించుచున్నాఁడని యెచ్చటనైనఁ జెప్పెనా?

ఉ॥ శ్రు॥ భీషాస్మాద్వాతఃపవతే। భీషోదేతిసూర్యః। భీషాస్మాదగ్నిశ్చేంద్రశ్చ మృత్యుర్ధావతి పంచమఇతి ॥

గాలి ఒక్కక్షణము సేపు వీవకున్నచో ప్రజలు జీవింపఁజాలరు గాన గాలి వీచుచుండుట ప్రజలకొఱకే. అయినను పరమేశ్వరుని వలన భయము లేనిది విశ్రాంతి నెంతమాత్రమైన గోరక గాలివీచునా? వీవదు. కావననె పరమేశ్వరునివలన భయముననె గాలియెల్లప్పుడువీచుచున్నదనియు, అగ్నిసూర్యుఁడు మొదలుకొని మృత్యువుదనుక నెల్లరు పరమేశ్వరభయమునననె నడుచుచు తమతమకార్యముల దీర్చుచున్నారనియు శ్రు॥ మహద్భయంవజ్రముద్యతం॥ పరమేశ్వరుఁడు వజ్రాయుధము పైనికెత్తికొనియున్నట్లు నెల్లరకు మహాభయంకరుఁడుగా నున్నాఁడనియు శ్రుతి చెప్పుచున్నది. కావుననె సృష్టి పరార్థము గాని స్వార్థముగాదనుట యథార్థము. దానంజేసి శ్రుతివిరోధమేమియు లేదు. ఈశ్వరునంగీకరించునెడ నద్దేవునకు భయపడక తీరదు. సృష్టి సత్యమని యంగీకరించునెడ దానికిఁ గర్తయగు నీశ్వరు నంగీకరింపకుండ దారిలేదు. గాన సృష్టియేమిథ్యయని కొందఱంగీకరించిరి. ఈయర్థమును, అసత్యమప్రతిష్ఠన్తే జగదాహురనీశ్వరాః ॥ నాస్తికులు జగమసత్యమని చెప్పుచున్నారని భగవద్గీత నుడువుచున్నది. అదియిందుఁ ప్రకృతముగాదు.

మూ॥ తస్యాజ్ఞయామహేశస్య ప్రకృతిఃపురుషోచితాం।
బుద్ధింప్రసూతేసాబుద్ధి రహంకారమహంకృతిః ॥ ౧౭
ఇంద్రియాణి దశైకంచ తన్మాత్రాపంచకంతథా ॥
శాసనాద్దేవదేవస్య శివస్యశివదాయినః॥ ౧౮

తా॥ ఆపరమేశ్వరు నానతిచేతనే మూలప్రకృతి పురుష
దగిన బుద్ధిని కలిగించుచున్నది. ఆబుద్ధి యహంకారమును బుట్టిం
చుచున్నది. మంగళప్రదుఁడును దేవదేవుఁడును నగు శివు నానతి
నాయహంకారము, నోరు, చేతులు, కాళ్లు, గుదము, ఉపస్థము,
నైదుకర్మేంద్రియములను, చర్మము, కన్నులు, నాలుక, ముక్కు
చెవులు, నను నైదుజ్ఞానేంద్రియములను, మనసును, శబ్దము, స్పర్శ
రూపము, రసము, గంధము నను నైదు తన్మాత్రలను బుట్టిం
చుచున్నది.

మూ॥ తన్మాత్రాణ్యపి తస్యైవశాసనేన మహీయసా।
మహాభూతాన్యశేషాణి భావయన్త్యనుపూర్వశః॥ ౧

తా॥ శబ్దము మొదలగు తన్మాత్రలు పరమేశ్వరు నానతిచే
ఆకాశము, గాలి, నిప్పు, నీరు, నేల అను నైదు మహాభూతముల
క్రమముగాఁ బుట్టించుచున్నవి

మూ॥ బ్రహ్మాదీనాం తృణాంతానాం దేహినాం దేహసంగతిం।
మహాభూతాన్యశేషాణి జనయన్తి శివాజ్ఞయా॥ ౯

తా॥ శివాజ్ఞచేతనె మహాభూతములన్నియు బ్రహ్మదేవు
మొదలుకొని తృణముదనుక నున్న దేహధారులకు కర్మానుగుణ
లగు దేహములను గలిగించుచున్నవి.

మూ॥ అధ్యవస్యతివైబుద్ధి రహంకారోఽభిమన్యతే।
చిత్తం చేతయతేచాపి మనస్సంకల్పయత్యపి॥ ౯
శ్రోత్రాదీనిచగృహ్ణన్తి శబ్దాదీన్విషయాన్పృథక్।
స్వానేవనాన్యాన్ దేవస్యదివ్యే నాజ్ఞాబలేనవై॥ ౧౦

తా॥ శివాజ్ఞచేతనె బుద్ధి నిశ్చయించుచున్నది. అహంకా
మభిమానించుచున్నది. చిత్తము తెలిసికొనుచున్నది. మనసు సం
ల్పించుచున్నది. శ్రోత్రము మొదలగు జ్ఞానేంద్రియములు వెవ్వేరుగా

శబ్దము మొదలగు తమ తమ విషయములను మాత్రమె గ్రహించు చున్నవి.

మూ॥ వాగాదీన్యపి యాన్యాసంస్తాని కర్మేంద్రియాణిచ ।
యథాస్వంకర్మకుర్వన్తి నావ్యతిక్రంచిచ్ఛి వాజ్ఞయా ॥ ౨౧
శబ్దాదయోపి గృహ్యన్తె క్రియన్తే వచనాదయః ।
అవిలంఘ్యాహి సర్వేషా మాజ్ఞాశంభోర్గరీయసీ ॥ ౨౨

తా॥ శివాజ్ఞచేతనె వాక్కు మొదలగు కర్మేంద్రియములు పలుకుట మొదలగు పనులుచేయుచును, శ్రోత్రాది జ్ఞానేంద్రియ ములు శబ్దాదుల గ్రహించుచునున్నవి. శివునాజ్ఞ యెల్లరకును మీర రానిదిగదా?

మూ॥ అవకాశ మశేషాణాం భూతానాం సంప్రయచ్ఛతి ।
ఆకాశః పరమేశస్య శాసనాదేవ సర్వగః ॥ ౨౩

తా॥ పరమేశ్వరునిశాసనమువలననె ఆకాశము సర్వభూత ములకు నవకాశము నొసగుచున్నది.

మూ॥ ప్రాణాద్యైశ్చతథానామభేదైరన్తర్బహిర్జగత్ ।
బిభర్తి సర్వంశర్వస్య శాసనేన ప్రభంజనః

తా॥ వాయువు శివునానతిచేతనె ప్రాణాపానాది నామభేద ములతో లోపలిభాగములయందును, నిజరూపములతో వెలుపలను నిట్లు జగమునంతను పోషించుచున్నాడు.

మూ॥ హవ్యంవహతిదేవానాం కవ్యం కవ్యాశినామపి ।
పాకాద్యంచ కరోత్యగ్నిః పరమేశ్వరశాసనాత్ ॥

తా॥ అగ్నిహోత్రుడు పరమేశ్వరుని శాసనమువలన దేవత లకు హవ్యమును, పితరులకు కవ్యమును జేర్చుటగాక బాహ్యమున పాకాదులను నిర్వర్తించుచు నిఖిల జీవకోటియొక్క యుదరమునందు

జఠరాగ్ని రూపముననుండి భుజించినపదార్థమును జీర్ణింపఁజేయుచు నున్నాఁడు.

మూ॥ సంజీవనాద్యంసర్వస్య కుర్వన్త్యాప శ్శివాజ్ఞయా।
విశ్వంభరా జగన్నిత్యం ధత్తేవిశ్వేశ్వరాజ్ఞయా॥ ౧౬

తా॥ నీరు శివాజ్ఞచేతనే సర్వప్రాణికోటికి జీవనము నొసగుచున్నది. భూమి సర్వేశ్వరునాజ్ఞచేతనే జగమునెల్లపుడు ధరించుచున్నది.

మూ॥ దేవాన్పాత్యసురాన్హన్తి త్రిలోకానభిరక్షతి।
ఆజ్ఞయాతస్యదేవేంద్రః స్సర్వదేవైరలంఘ్యయా॥ ౧౭

తా॥ అలంఘ్యమగు శివాజ్ఞ చేతనే దేవేంద్రుఁడు దేవతల పాలించుచును, రక్కసులవధించుచును, త్రైలోక్యమును రక్షించుచు నున్నాఁడు.

మూ॥ జీవతాంవ్యాధిభిః పీడాం మృతానాంచైవయాతనాః
అధార్మికాణాం ధర్మేశః కరోతి శివశాసనాత్॥ ౧౮

తా॥ శివశాసనమువల్లనె యముఁడు జీవించియున్న పాపాత్ములకు వ్యాధులచేత బాధను, మృతినొందిన పాపులకు నరకయాతలను గలిగించుచున్నాఁడు.

మూ॥ నిరృతిర్విధిహీనానాం ఫలంహరతికర్మణాం।
నిశాచరాధిపత్యంచ కురుతేశంకరాజ్ఞయా॥ ౧౯

తా॥ నిరృతి, శివాజ్ఞచేతనే విధిహీనములగు కర్మముల ఫలంబుపహరించుచు రాక్షసుల పాలించుచున్నాఁడు.

మూ॥ ఆధిపత్యమపాంనిత్యం కురుతేవరుణోపిచ।
పాశైర్బధ్నాతి బధ్యాంశ్చ పరమేశ్వరశాసనాత్॥ ౨౦

తా॥ పరమేశ్వరుని శాసనమువలననె వరుణుఁడు జలములకు నాధిపత్యంబు సేయుచు, బంధనార్హులను పాశములతో బంధించుచు నున్నాఁడు.

మూ॥ దదాతినిత్యం యక్షేశో ద్రవిణం ద్రవిణేశ్వరః ।
పుణ్యానురూపం భూతేభ్యః పురశాసనశాసనాత్ ॥ ౩౧

తా॥ పరమేశ్వరుని శాసనమువలననె కుబేరుఁడు వారివారి పుణ్యమునకు దగునట్లు ప్రజలకు ధనము నొసఁగుచున్నాఁడు.

మూ॥ కరోతి సంపదశ్శశ్వ జ్ఞానంచాపి సుమేధసాం ।
నిగ్రహంచాప్యసాధూనామీశానశ్శివశాసనాత్. ౩౨

తా॥ శివాజ్ఞవలననె ఈశానుఁడు పుణ్యవంతులకుసంపదలను, బుద్ధిమంతులకు జ్ఞానమును, దుష్టుల నిగ్రహించుటను నెరవేర్చు చున్నాఁడు.

మూ॥ ధత్తేతుధరణీంమూర్ధ్నా శేషశ్శివనియోగతః ।
సృజత్యశేషమీశస్య శాసనాచ్చతురాననః ॥ ౩౩
తిసృభిర్మూర్తిభిఃస్వాభిః పాతిచాన్తేనిహన్తిచ ।

తా॥ శివాజ్ఞవలన నాదిశేషుఁడు భూమిని శిరముచే ధరించు చున్నాడు. బ్రహ్మదేవుఁడు తన మూడు రూపములచేత జగమును సృజించుచు పాలించుచు సంహరించుచునున్నాఁడు.

మూ॥ విష్ణుః పాలయతేవిశ్వం విశ్వేశ్వర నియోగతః ॥ ౩౪
సృజతేగ్రసతేచాపి స్వకాభిస్తనుభిస్తథా ॥

తా॥ శివునాజ్ఞవలననె మహావిష్ణువు తనమూడుమూర్తుల చేతను జగముసృజించుచు పాలించుచు, సంహరించుచు నున్నాఁడు.

మూ॥ హరత్యన్తేజగత్సర్వం హరస్తస్యైవశాసనాత్ ॥ ౩౫
సృజత్యపిచవిశ్వాత్మా త్రిధాభిన్నస్తురక్షతి ॥

తా॥ శివాజ్ఞవల్లనె హరుండును. తన మూడుమూర్తులచే జగమును సృజించుచు పాలించుచు, సంహరించుచునున్నాఁడు.

ప్ర॥ సకలప్రమాణములయందును బ్రహ్మదేవుఁడు సృజిం నవియు విష్ణువు పాలించుననియు, రుద్రుఁడు సంహరించుననియుగ ఇందు నొక్కొకనికిని మూడేసి యధికారములునున్నట్లు చెప్ప యెను. ఇది సర్వశాస్త్ర విరుద్ధముగాదా ?

ఉ॥ బ్రహ్మాదులకు సృష్ట్యాదులలో నెక్కొకపనియందె కారమున్నట్లు ప్రమాణాంతరములలోనున్నమాటనిజమే. అట్లై బ్రహ్మకు సృష్ట్యాదులగు మూడుపనులయందు నధికారము గ కొన్ని పురాణముల యందును, అట్లే విష్ణురుద్రులకును నున్న పెక్కుపురాణముల యందును నుండియెయున్నదిగాన నిదివిరు గాదు.

ప్ర॥ ముగ్గురకు మూడధికారములు గలిగియుండుట గ్రం తరవిరుద్ధము గాకపోసీ, అయినను, నిది జగన్నిర్వాహమునకు మెట్లుగాదు ?

ఉ॥ ఆలోచింపగా జగన్నిర్వాహంబునకును నిది విరుద్ధము ఏలన, పురాణములయందే కాలభేదమున బ్రహ్మాదులకు సృష్టిస్థి కారణత్వము చెప్పబడియున్నది. దానంజేసి యట్టిశంకకవకాశము

ప్ర॥ త్రిమూర్తులకు సృష్ట్యాదులలో నేకైక కారణత్వము సృష్టిస్థితిలయకారణత్వము నంగీకరించునెడ సర్వకారణమగు శ్వరునకు త్రిమూర్తులకును గల విశేషమేమి?

ఉ॥ త్రిమూర్తులకుగల సృష్టిస్థితిలయకారణత్వము పరమే దత్తమైనదిగాన కృత్రిమము. అదియేపరమేశ్వరునకైననో స్వతస్సి ఇదిగాక, త్రిమూర్తులకుగల యధికారము కాలముచే మారిపో

గాని పరమేశ్వరు నధికారము మారిపోవునదిగాదు. ఇదిగాక, సృష్ట్యా దికర్తృత్వము కాలమునకును గలదని పైశ్లోకమునఁ జెప్పఁబోవు చున్నాఁడు.

అదిగాక, సృష్టిస్థితిలయకారణత్వము బ్రహ్మవిష్ణురుద్ర సాధారణమేయైనను సృష్టిస్థితిలయ తిరోధానానుగ్రహ రూప పంచకృత్య కారణత్వము పరమేశ్వరాసాధారణ లక్షణమై యున్నది. కావున త్రిమూర్తులకన్న పరమేశ్వరునందు పెద్దవిశేషము కలిగియేయున్నది.

మూ॥ కాలఃకరోతిసకలం కాలస్సంహరతిప్రజాః ॥ 36
కాలఃపాలయతేవిశ్వం కాలకాలస్యశాసనాత్ ।

తా॥ కాలకాలుఁడగు పరమేశ్వరుని శాసనమువలన కాలము సర్వమును సృజించుచును, పాలించుచును, సంహరించుచునుండును.

మూ॥ త్రిభిరంశైర్జగద్బిభ్రత్తేజోభిర్వృష్టిమాదిశ౯ ॥
దివివర్షత్యసౌభానుర్దేవదేవస్య శాసనాత్ ॥ 37

తా॥ దేవదేవుఁడగు పరమేశ్వరుని శాసనమువలన నీసూర్యుం డును మూడురూపములతో జగము భరించుచును, తేజముచేజలము నాకర్షించుచును, మేఘమైవర్షించుచున్నాఁడు.

మూ॥ పుష్యత్యోషధిజాతాని భూతానిహ్లాదయత్యపి ॥ 38
దేవైశ్చపీయతేచంద్రశ్చంద్రభూషణశాసనాత్ ।

తా॥ చంద్రశేఖరుని శాసనమువలన చంద్రుఁడును ఓషధు లను పోషించుచును, సర్వభూతముల నాహ్లాదింపఁజేయుచును. దేవత లచే భుజింపఁబడుచునున్నాఁడు.

మూ॥ ఆదిత్యావసవోరుద్రా అశ్వినౌ మరుతస్తథా ॥ 39
ఖేచరాఋషయస్సిద్ధా భోగినోమనుజామృగాః ॥
పశవఃపక్షిణశ్చైవ కీటాద్యాః స్థావరాణిచ ॥ 40

నద్యస్సముద్రాగిరయః కాననానిసరాంసిచ ।
వేదాస్సాంగాశ్చశాస్త్రాణి మంత్రాస్తోమమఖాదయః ॥
కాలాగ్న్యాదిశివాన్తాని భువనానిసహాధిపైః ।
బ్రహ్మాణ్డాన్యప్యసంఖ్యాని తేషామావరణానిచ ॥
వర్తమానాన్యతీతాని భవిష్యన్త్యపి కృత్స్నశః ।
దిశశ్చవిదిశశ్చైవ కాలభేదాః కలాదయః ॥
యచ్చకించిజ్జగత్యస్మి న్దృశ్యతే శ్రూయతేపివా ।
తత్సర్వం శంకరస్యాజ్ఞాబలేన సమధిష్ఠితం ॥

తా॥ మఱియు, ద్వాదశాదిత్యులు, అష్టవసువులు, ఏకా రుద్రులు, సర్పములు, మనుజులు, మృగములు, పశువులు, పక్షు కీటములు, స్థావరములు, నదులు. సముద్రములు, పర్వతము అడవులు, సరస్సులు, సాంగములగు వేదములు, శాస్త్రములు, మం ములు, స్తోమములు యజ్ఞములు, కాలము, అగ్ని మొదలుకొని శి వరకు గల సకలభువనములు, సకల భువనాధిపతులు, అసంఖ్యా లైన బ్రహ్మాండములు, వాని యావరణములు, ఇపుడున్నవి, నశి నవి, ముందు రాఁగలయవి, దిక్కులు, విదిక్కులు, కాలభేదము కల మొదలైనవి. మఱియు జగమున నెయ్యవి కనఁబడుచున్న ఎయ్యవి వినఁబడుచున్నవో అవి యన్నియు పరమేశ్వరు నాజ్ఞాబల ననె నిలిచియున్నవి.

మూ॥ ఆజ్ఞాబలాత్తస్యధరాస్థితేహ
ధరాధరావారిధరాస్సముద్రాః।
జ్యోతిర్గణాశ్శక్రముఖాశ్చదేవా
స్థిరంచరంవాచిదచిద్యదస్తి॥

తా॥ అద్దేవు నాజ్ఞాబలముననె భూమి నిలిచియున్నది. పర్వ ములు, మేఘములు, సముద్రములు, సర్వజ్యోతిస్సులు, ఇంద్రా

దేవతలు, స్థావరజంగమములు ఇట్లు చేతనాచేతనాత్మకమగు జగమంత యు పరమేశ్వరుని శాసనముననె ప్రవర్తించుచున్నది.

మూ॥ ఏతావతాం పశూనాంహి ద్విపదాంచ చతుష్పదాం
ఈశశ్శివోబంధమోక్షౌతద్వశేతిమ్మతోధ్రువం॥ ౪౯

తా॥ రెండు కాళ్లు, నాలుగు కాళ్ళునుగల సకల జీవకోటికిని నధిపతి శివుఁడే యగును. కావున నీజీవులయొక్క బంధమోక్షములు శివుని వశముననె యుండుననుట నిజము. నాలుగుకాళ్ళనుట యింకను నెక్కుడుకాళ్ళుగల జంతువులకును నుపలక్షణమే యగును. కావున శరభము, సర్పములు మొదలగునవియు గ్రహింపఁబడును.

మూ॥ అనంతజన్మమరణకారణాత్పాశసంచయాత్
ముముక్షురాచరే ద్దీక్షాం శాంభవీం పాశకృంతనీం॥ ౫౦

తా॥ అనంతములగు జననమరణములకు గారణమైన పాశబృందమునుండి ముక్తినొందవలయునను కోరికగలవాఁడు పాశచ్ఛేదకమైన శాంభవదీక్షను గ్రహింపవలయు.

మూ॥ నవినాతత్ప్రసాదేన ప్రాణినాం బంధవిచ్యుతిః
లభ్యతే తత్ప్రసాదోపినానయాదీక్షయావినా॥ ౫౧
వేదానుశాసనమిదమేతద్వై శివశాసనం॥

తా॥ శివునను గ్రహము లేనిచో బంధమునుండి విముక్తి సంభవింపదు. ఈదీక్షను గ్రహింపనిచో శివు ననుగ్రహము లభింపదు. ఇది వేదానుశాసనంబును, శివశాసనంబును నగును. కావుననే

శ్రు॥ వ్రతమేతచ్ఛాంభవం తత్సమాచరేన్ముముక్షురపునర్భవాయ॥

అనుశ్రుతి మోక్షము గోరువాడు శాంభవవ్రతము నవలంబింపవలయునని విధించెను.

మూ॥ వేధామనుక్రియాభిఖ్య దీక్షాత్రయ శోభితం॥
షడధ్వశుద్ధి కలితం గురుకారుణ్యసంభృతం
భస్మరుద్రాక్షశ్రీలింగధారణాత్మక ముత్తమం॥
శాంభవవ్రతమేతద్ధి వేద శాస్త్రైక-చోదితం
ఇదం శివప్రసాదైక కారణం భవవారణం॥

తా॥ ఈశాంభవవ్రతము వేధమను క్రియలను మూడుదీక్ష గూడినదియు షడధ్వశోధనముతో నొప్పునదియు, గురుకారుణ్య సిద్ధించునదియు, భస్మరుద్రాక్షలింగధారణాత్మకమైనదియు, వేద విహితమైనదియు నగు ఇది కేవలము శివానుగ్రహమునకు మైనదియు సంసారబంధమును వారించునదియు నగును.

మూ॥ ఏకైక మపిచాస్యాంగం ముక్తిదం కీర్తితంశ్రుతౌ
కిమువాచ్యంను సర్వాంగకలితం మోక్షదంత్వితి॥

తా॥ ఈశాంభవవ్రతములోని యొక్కొక యంగమే ముక్తి నొసఁగునని వేదమునందు గలదు. అట్లుండ నన్ని యంగము గూడిన శాంభవవ్రతము ముక్తి నొసగునని యేమి చెప్పవలయు

ఇతి శ్రీచంద్రజ్ఞానే ఉత్తరభాగే

శివశాసనే

క్రియాపాదె

ప్రథమః పటలః

ద్వితీయః పటలః

బృహస్పతిరువాచ = బృహస్పతి యిట్లని యడిగెను,

మూ॥ సర్వజ్ఞానసుధాంభోధే కరుణైకవిభూషణ।
శాంభవీయవ్రితాంగానాం మాహాత్మ్యం వినిబోధయ॥ ౧

తా॥ సకలమైన జ్ఞానామృతమునకు సాగరముం బోలినవాఁడవును కరుణయె యలంకారముగా గలవాఁడవును నగునో దేవా, శాంభవవ్రతము నంగములను, వాని మహిమను దేలుపుము.

అనంతరుద్ర ఉవాచ = అని యడుగగా, అనంతరుద్రుండిట్లనియె.

మూ॥ గురుర్లింగం జంగమశ్చతీర్థం చైవ ప్రసాదకః।
భస్మరుద్రాక్షమంత్రాశ్చేత్యష్టావరణ సంజ్ఞితాః॥ ౨

తా॥ గురువు, శివలింగము, మాహేశ్వరుఁడు, తీర్థము, ప్రసాదము భస్మము, రుద్రాక్ష, మంత్రమునను నెనిమిదియు అష్టావరణములని చెప్పంబడు చుండును.

మూ॥ ఇమానిశివభక్తానాం భవదోషతతేస్సదా।
నివారణైక కార్యాణి ఖ్యాతాన్యావరణాఖ్యయా॥ 3

తా॥ సంసారసంబంధమగు దోషజాతము భక్తులయొద్దకురాకుండ వారదోఁజాలునవిగాన నీ యెనిమిదియు నావరణములని ప్రసిద్ధి నొందియున్నవి.

మూ॥ అష్టానా మాదితస్త్వేషాం స్వరూపం మహిమాపిచ।
సంగ్రహేణ ప్రవక్ష్యామి శృణుష్వైకాగ్రచేతసా॥ ౪

తా॥ మొదటినుండి ఈయష్టావరణములయొక్క స్వరూపమును చెప్పెద నవహిత చిత్తుండవై వినుము.

మూ॥ మోక్షస్యదీక్షాసంప్రాప్త్యై గురుస్స్యాన్మూలకారణం।
నవినాగురుణా సిద్ధ్యై సాధనాని భవన్త్యలం॥

తా॥ మోక్షమునకుగాని, దీక్షాసంప్రాప్తికిగాని గురువేము కారణమగును. గురుఁడు లేనిచో సాధనము లున్నను నవి యిష్ట నొసఁగ జాలవు.

మూ॥ శిష్యస్తు శిక్షణీ యత్వాద్గురుర్గౌరవ కారణం।
తస్మాత్సర్వ ప్రయత్నేన గురోర్గౌరవ మాచరేత్॥

తా॥ శిక్షింపఁ దగిన వాఁడగుటచే శిష్యుఁడగును. గౌరవిం దగిన వాఁడగుటచే గురువని చెప్పంబడుచున్నాఁడు.

మూ॥ యోగురుస్సశివః ప్రోక్తో యశ్శివస్స గురుస్స్మృతః।
గురుర్వాశివ ఏవాథ విద్యాకారేణ సంస్థితాః॥

తా॥ గురువే శివుఁడు. శివుఁడే గురువు. గురువు, శివుఁడు మంత్రము ననువానికి రూపమున భేదమేగాని వస్తుభేద మెంతమాత్రము లేదు.

మూ॥ యథాశివ స్తథావిద్యా యథావిద్యా తథాగురుః।
శివవిద్యా గురూణాంచ పూజయా సదృశం ఫలం॥

తా॥ శివునందెంత మాహాత్మ్యముగలదో మంత్రమునందు నం మహత్త్వ మున్నది. మంత్రమునం దది యెంతగలదో నామహిమయు గురువునందును గలదు. గాన నీమువ్వురిలో నెవ్వరిని పూజించినను ఫలము సమానమే యగును.

మూ॥ సర్వదేవాత్మక శ్చాసౌ సర్వమంత్ర మయోగురుః।
తస్మాత్సర్వ ప్రయత్నేన తస్యాజ్ఞాం శిరసావహేత్॥

తా॥ గురువు సర్వదేవరూపుఁడును, సర్వమంత్రరూపుఁడు నగును. కావున సర్వప్రయత్నములచేతను గురునాజ్ఞను శిరసావహింప వలయును.

మూ॥ శ్రేయోర్థీయది గుర్వాజ్ఞాం మనసాపిన లంఘయేత్ ।
గుర్వాజ్ఞా పాలకోయస్మా జ్ఞానసంపత్తి మశ్నుతే॥ ౧౦

తా॥ శ్రేయస్సు కావలయునని కోరికొనువాఁడు గురునాజ్ఞను మనసునసైన దిరస్కరింపరాదు. గురునాజ్ఞను మీఱనివాఁడె జ్ఞాన సిద్ధి నొందును.

మూ॥ గచ్ఛంస్తిష్ఠ న్స్వపన్భుంజ న్నాన్యత్కర్మ సమాచరేత్ ।
సమక్షంయది కుర్వీత తత్సర్వం గుర్వనుజ్ఞయా॥ ౧౧

తా॥ ఏపనిచేసినను గురునకు ననిష్టమగు పనిచేయ గూడదు. గురుసమక్షమున నేపనిచేసినను గురు ననుమతి బడసియే చేయవలయు.

మూ॥ గురోర్గేహే సమక్షేవా నయథేష్టా సనో భవేత్ ।
గురుర్దేవో యతస్సాక్షా త్తద్గృహం దేవమందిరం॥ ౧౨

తా॥ గురు నింటియందుగాని గురునెదురగాని యథేష్టముగా (విరగబాటు తనములో) గూర్చుండరాదు. గురుఁడు దేవుఁడెగాన గురుగృహము శిష్యునకు దేవాలయ తుల్యమె యగును.

మూ॥ పాపినాంచ యథాసంగా త్తత్పాపఫలభా గ్భవేత్ ।
తద్వ దాచార్య సంగేన తద్ధర్మఫలభా గ్భవేత్॥ ౧౩

తా॥ పాపాత్ముల సాంగత్యము వలన మనుజుడు పాపఫలము నెట్లుపొందునో అట్లే, గురుని సేవవలన పుణ్యఫలము నొంద గలడు.

మూ॥ యథేహవహ్ని సంపర్కా న్మలంత్యజతి కాంచనం ।
తథైవ గురుసంపర్కా త్పాపంత్యజతి మానవః॥ ౧౪

తా॥ నిప్పునందు పుటమువేయగా బంగారము మాలిన్యమ
వదలిపెట్టి ప్రకాశించునట్లు మనుష్యుఁడు గురుసేవ వలన పాప
వదలి నిర్మలుఁడగును.

మూ॥ యథా ప్రజ్వలితో వహ్నిర్నిష్ఠాం కాష్ఠస్య నిర్దహేత్ ।
తథాయమపి సంతుష్టో గురుః పాపం క్షణాద్దహేత్॥

తా॥ మండుచున్న యగ్ని దగ్గరనున్న కట్టెలను గాల్చునట్లు
సంతసపడినగురుఁడు పాపముల నెల్లను క్షణముసేపునఁ గా
వేయును.

మూ॥ మనసాకర్మణా వాచాగురోః క్రోథం నకారయేత్ ।
తస్యక్రోథేన దహ్యన్తే హ్యాయుశ్శ్రీజ్ఞానసత్క్రియాః॥
తత్క్రోధకారిణో యేస్యుస్తేషాం యజ్ఞాశ్చ నిష్ఫలాః ।
యమాశ్చనియమాశ్చైవ నాత్రకార్యావిచారణా ॥

తా॥మనోవాక్కాయ కర్మములలో దేనిచేనైనను గురువున
గోపముగలిగింపఁగూడదు. గురునకుఁ గోపమువచ్చెనేని శిష్యున
యొక్క ఆయువు, సిరి, జ్ఞానము, పుణ్యము, నన్నియు నశించును
గురునకు గోపమువచ్చెనేని యజ్ఞములు యమనియమాదులు నన్నియు
వ్యర్థమైపోవును.

మూ॥ గురోర్విరుద్ధం యద్వాక్యం నవదేజ్జాతుచిన్నరః॥
వదేద్యది మహాఘోరే రౌరవేపతతిధ్రువం ॥

తా॥ ఎప్పుడైనను గురునకు సమ్మతముగాని మాటను పల
గూడదు. అట్లు పలికినవాఁడు నిశ్చయముగా భయంకరములగు
రౌరవాది నరకములనొందును.

మూ॥ నైర్గుణ్యేఖ్యాపితేతస్య నైర్గుణ్యశతభాగ్భవేత్ ।
గుణేతుఖ్యాపితేతస్య స్వపుణ్యఫలంభవేత్ ॥

తా॥ శిష్యుఁడు గురుని దోషముల నెంతమాత్రమైన వెల్లడి చేయునెడ మహాదోషముల నొందును. గురుని గుణమును వెల్లడించె నేని సకలపుణ్యములు చేయఁగా నేమిఫలముగలుగునో ఆఫలము నం తను పొందును.

మూ॥ గురోర్హితం ప్రియంకుర్యా దాదిష్టోవానరస్సదా ।
అసమక్షం సమక్షంవా తస్యకార్యం సమాచరేత్ ॥ ౨౦

తా॥ గురుండానతి యిచ్చినను, ఇయ్యకున్నను, ఎప్పుడైనను గురునకు హితకరంబును, సంతోషకరంబును నగు కార్యమునె చేయవలయును. గురునెదుటగాని, చాటునగాని గురునకు సమ్మత మైన కృత్యమునె చేయవలయు.

మూ॥ గురుంస్వగృహమాయాన్తం దృష్ట్వాభక్తియుతోజనః ।
నత్వాతదాసనందత్వా చాసీతతదనుజ్ఞయా ॥ ౨౧

తా॥ తానెటకైన పోవుచుండగా గురువు తనయింటికి వచ్చు చుండెనేని చూడగానె నమస్కరించి యింటికి దీసికొనివచ్చి, గురు న్యనుజ్ఞచే గూర్చుండవలయు.

మూ॥ స్వాచార్యచరణద్వంద్వ ప్రక్షాళిత జలంసదా ।
యఃపిబేద్ధారయేద్భక్త్యా సర్వపాపైః ప్రముచ్యతే ॥ ౨౨

తా॥ గురునియొక్క పాదయుగము గడిగిన జలము పానము జేసినను శిరమున ధరించినను సర్వపాప విముక్తుండగును.

మూ॥ చందనం చాక్షతంపుష్పం స్వర్ణం తాంబూల మంబరం ।
పాత్రేనిధాయగురవే శిష్యోదద్యాన్నపాణినా ॥ ౨౩

తా॥ శిష్యుఁడు చందనము, అక్షతలు, పుష్పములు. హిర ణ్యము, తాంబూలము, వస్త్రములు, మొదలుగా గురునకేమి యీ దలచినను, వానినిపాత్రమున నుంచి యియ్యవలయుగాని వస్తువులనె చేతఁబట్టుకొని యియ్యఁగూడదు.

మూ॥ సంభోజయిత్వా స్వగురుం పశ్చాద్భుంజీత బుద్ధిమాన్ ।
గురోఃపురస్తాద్యో భుంక్తేగురుద్రోహీసఉచ్యతే ॥

తా॥ బుద్ధిమంతుఁడగు శిష్యుఁడు ముందు గురుని సం
కలుగునట్లు భుజింపఁజేసి తరువాత తాను భుజింపవలయును.
కంటె తాను ముందు భుజించువాఁడు గురుద్రోహియగును.

మూ॥ తాంబూలము త్తమంతస్మై తతఃపాత్రేణదాపయేత్ ।
పశ్చాదిష్టానివస్తూనిదత్వా నత్వాక్షమాపయేత్ ॥

తా॥ గురుఁడు భుజించినతరువాత తాంబూలమును పా
నందునిచ్చి యియ్యవలయు. అనంతరము గురునకు నిష్టములైన
వుల నొసఁగి నమస్కరించి క్షమింపఁగోరవలయు.

మూ॥ శుభకార్యేషుసర్వేషు వివాహాదిషుభక్తితః ।
గురుమభ్యర్చయేచ్ఛిష్యో వస్త్రైర్హేమాంగులీయకైః ॥

తా॥ శిష్యుఁడు వివాహము మొదలగు శుభకార్యములయ
గురునిఁ భక్తితోఁ బూజించి వస్త్రములను, సువర్ణాభరణము
నియ్యవలయు.

మూ॥ దరిద్రశ్చేదితేష్వేషు నిజశక్తిమవంచయన్ ।
అవశ్యమర్చయేచ్ఛిష్యో గురుంలబ్ధధనేనవా ॥

తా॥ శిష్యుఁడు నిర్ధనుఁడైయగునేని యాయాసమయములం
గురుని తనకు గలిగినట్లు శక్తివంచనలేక యవశ్యము పూజింపవలయ

మూ॥ గురుయాత్రా దేవయాత్రా తీర్థయాత్రేతిచత్రిధా ।
ఆసాంత్రి విధయాత్రాణాం గురుయాత్రాఫలాధికా ॥

తా॥ గురుయాత్ర, దేవయాత్ర, తీర్థయాత్రయని పుణ్య
యాత్రలు మూఁడు విధములు గలిగి యున్నవి. ఈ మూఁడిటిలో గు
యాత్రయే యధికఫలప్రదమైనది.

సూ॥ గురుసందర్శనార్థాయ భక్త్యాయాత్రాంకరోతియః ।
పుణ్యదేహీ సవిజ్ఞేయః సమస్తామరవల్లభః ॥ ౨౯

తా॥ ఏశిష్యుఁడు గురుదర్శనమునకై భక్తితో గురుయాత్ర నాచరించునో వాఁడు పుణ్యవంతుఁడై సర్వదేవతాశ్రేష్ఠుండగును.

సూ॥ శిష్యోగురుస్థితగ్రామం ప్రవిశన్వాహనాదికం ।
వర్జయేద్గృహసామీప్యే తథావైపాదుకానిచ ॥ ౩౦

తా॥ శిష్యుఁడు తనగురువు నివసించు గ్రామము ప్రవేశింపఁగానె వాహనము మొదలగువానినుండి దిగి, గురుని గృహసమీపము నకు రాగానె పాదుకలనుగూడ విడువవలయు.

సూ॥ గురుందిదృక్షుర్యశ్శిష్య స్సద్భక్త్యాఽనుదినంసదా ।
రిక్తపాణిర్నసంపశ్యే ద్యథారాజాతథాగురుః ॥ ౩౧
ఫలం ప్రసూనం తాంబూల మన్యత్కిమపివస్తు చ।
తేష్వేకం గురవేదత్వా నమస్కుర్యాత్తతోగురుం ॥ ౩౨

తా॥ శిష్యుఁడు గురుదర్శనమునకుఁ బోవునప్పుడు చేతియందే మియు లేకుండఁబోయి దర్శింపఁగూడదు. ఏలన, రాజు ఏలాటివాఁడో గురువు నట్టివాఁడే యగును. కావున ఫలమునో, పుష్పమునో, తాం బూలమునో వేరొక వస్తువునో తీసికొనిపోయి గురునకర్పించి నమస్క రింపవలయు.

సూ॥ శ్రీమానపితపస్వీచ శాస్త్రజ్ఞః కులశీలవాన్
కుర్యాద్దండ నమస్కారం నిర్లజ్జోగురుసన్నిధౌ॥ ౩౩

తా॥ శ్రీమంతుండైనను, తపోనిష్ఠుండైనను, శాస్త్రజ్ఞుండైనను, కులశీలసంపన్నుండైనను నిర్లజ్జుండై దీర్ఘదండ నమస్కారము చేయ వలయు.

సూ॥ ఉపచారేషు సర్వేషు ద్వావేవాత్యంతశోభనౌ
ప్రియవాణీ ప్రణామశ్చ తేవినాన్యే వృథాస్మృతాః॥ ౩౪

తా॥ సమస్తవిధములగు నుపచారములయందును ప్రియవా
బును, నమస్కారంబును నను నీరెండే ముఖ్యములైనవి. కావు
రెండును లేనిచో కడమ యుపచారములన్నియున్నను వ్యర్థమేయ

మూ॥ అగ్రేదృష్ట్వానమస్కృత్వా ప్రదక్షిణమనుస్మరన్
ప్రదక్షిణంచకుర్వీత యథాశక్త్యనుసారతః॥

తా॥ గురువుకనంబడగానె నమస్కరించి, యానికానిచ
అను ప్రదక్షిణమంత్రము చదువుచు శక్తికొలది ప్రదక్షిణము
వలయు.

మూ॥ ప్రదక్షిణజ్ఞోయోధీమాన్న తుదీర్ఘ పదంన్యసేత్
నగచ్ఛేత్త్వరితో ధీమాన్ నజల్పేదితరైస్సహ॥
పదేపదాంతరం న్యస్యకరాచలన వర్జితౌ
స్తుతిం వాచా హృదా ధ్యానమేవంకుర్యాత్ప్రదక్షిణం॥

తా॥ ప్రదక్షిణము సేయునప్పుడు అంగలువేయుచు
ముగా నడువఁగూడదు. ఇతరులతో సంభాషింపఁగూడదు. అ
వెంబడి యడుగు నునుచుచు చేతులు కదల్పక నోట స్తోత్రము
చును హృదయమున ధ్యానము చేయుచును ప్రదక్షిణము
వలయును.

మూ॥ స్వగురోఃపురతశ్శిష్యోనేతరాన్కీర్తయేజ్జనాన్
అసహ్యభాషణంచైవ నవదేదితరేతరం॥
నానృతం నాప్రియంవాక్యం నగుహ్యంచాపి భాషయేత్।
నాప్రచ్ఛన్నముఖో బ్రూయా ద్గురోరగ్రేకదాచన॥

తా॥ శిష్యుఁడు తనగురునెదుట నితరులను ప్రశంసింపఁగూ
గురునితో నసత్యముగాని, అప్రియముగాని, రహస్యముగాని
ముగాగాని సంభాషింపఁగూడదు. తన నోరు వస్త్రముతో
కానక గురు నెదుట మాటాడరాదు.

మూ॥ స్వామిభట్టారకాచార్య దేవశ్రీగురునామభిః ।
వాచ్యస్సదాగురుశ్శిష్యై ర్జాతుచిన్నాన్యనామభిః॥ ౪౦

తా॥ స్వామీ, భట్టారకా, ఆచార్యా,దేవా, శ్రీగురూ అని యీనామములతోనె శిష్యుఁడు గురుని పిలువవలయుగాని వేరు విధముగాఁ బిలువరాదు.

మూ॥ త్వంశబ్దంనప్రియుంజీత గురౌశిష్యః కదాచన ।
ఆజ్ఞాంనలంఘయేత్తస్య సమంనోపవిశేత్తథా ॥ ౪౧
ఆసనం వాహనం వస్త్రం భూషణం శయనం తథా ॥
నకుర్యాద్గురుసాదృశ్యం గతిసిద్ధిహితేప్సుభిః ॥ ౪౨

తా॥ శిష్యుఁడు గురునితో నీవు అని పలుకఁగూడదు. గురునాజ్ఞ నతిక్రమింపఁగూడదు గురునితో సమముగాఁ గూర్చుండగూడదు. ఆసనము, వాహనము, వస్త్రము, భూషణము, శయనము మొదలగు వాని నుత్తమగతి గోరువాఁడు గురునితో సమముగా నేర్పరుచుకొనఁ గూడదు.

మూ॥ పాత్రంస్నాన జలంఛాయాం మాల్యోపకరణానిచ ·
భక్తిహీనోపిపాదాభ్యాం నస్పృశేన్నైవలంఘయేత్ ॥ ౪౩

తా॥ గురుని పాత్రమును గురువు స్నానముచేసిన జలమును నీడను మాల్యమును, ఉపకరణములను భక్తిరహితుఁడైనను శిష్యుఁడు తనకాలితో దాకఁగూడదు.

మూ॥ యఃపశ్యతి గురుంశిష్య స్సాధారణమనుష్యవత్ ।
తస్యభక్తిర్వృథాబ్రహ్మన్ భవత్యత్రనసంశయః॥ ౪౪

మూ॥ సమస్తదేవతావాసం సర్వమంత్రాస్పదంగురుం ।
ఉపేక్షతేయః పాపాత్మా రౌరవం నరకం వ్రజేత్ ॥ ౪౫

తా॥ ఏశిష్యుఁడు తన గురు నందఱతోఁబాటుగా దలంచునో ఆతనిభక్తివ్యర్థమగును. సర్వదేవతలకు నావాసభూతుండును, సర్వ

మంత్రిపిదుండగు గురునిజూచి యుపేక్షించిన శిష్యుడు రౌరవమను
నరకమును పొందును.

మూ॥ గురావత్యంతభక్తస్య శిష్యస్యేహపరత్రచ ।
నకించిద్దుర్లభంబ్రహ్మన్ సమస్తంసులభంసదా ॥ ४६

తా॥ గురునందు నధికభక్తి గలిగియున్న శిష్యునకు నీలోకము
నందును, పరలోకమునందును, నలభ్యమేమియు లేదు

మూ॥ ఇత్థమాచారవాన్భక్త్యా నిత్యముద్యుక్తమానసః ।
గురుప్రియకరశ్శిష్యస్సర్వా న్ధర్మాన్స్తథార్హతి ॥ ४७

తా॥ గురుభక్తితో నట్టి యాచారముగలవాఁడును, ఉత్సాహ
వంతుఁడై గురునకుఁ బ్రియముఁగలిగించు శిష్యుఁడు సకల ధర్మశాస్త్ర
ములు సాధింప నర్హుఁడగును.

మూ॥ గురుశ్చగుణవాన్ప్రాజ్ఞః పరమానందభాసకః ।
తత్త్వవిచ్ఛివ సంసక్తో ముక్తిదోనతుచాపరః ॥ ४८

తా॥ గురుండైనను గుణవంతుండును, పండితుండును, శివతత్త్వ
ము నెఱిఁగి యందె చిత్తము నునిచి పరమానందము నొందుచున్న
వాఁడె ముక్తి నొసఁగఁ జాలుగాని యితరుఁడు శక్తుఁడుగాడు.

మూ॥ శైవసిద్ధాంత తత్త్వజ్ఞః ప్రతిష్ఠా మంత్రపారగః ।
మోక్షదః కరుణోపేతో వీతరాగోవిమత్సరః ॥ ४९

క్రియాదిజ్ఞాన పర్యన్తం శివతత్త్వవినిశ్చయః ।
సంప్రదాయాగతజ్ఞానో లోభదంభ వివర్జితః ॥ ५०

లింగాంగస్థలభేదజ్ఞ ష్షట్స్థలజ్ఞానతత్పరః ।
దీక్షాకర్మాదికుశల ష్షటధ్వజ్ఞానవత్సలః ॥ ५१

శివస్యచ గురోర్భక్త శ్శివైకాహితమానసః ॥
శివార్చనాసక్తచిత్త శ్శివధ్యానైక తత్పరః ॥ ౧౨

తా॥ శైవసిద్ధాంత మంతయుదెలిసినవాఁడును, ప్రతిష్ఠామంత్రములనెఱింగిన వాఁడును. మోక్షుపరుండును, దయాశాలియు, వైరాగ్యవంతుండును, మాత్సర్య రహితుండును, క్రియాపాదము మొదలుకొని జ్ఞానపాదమువరకు శివాగమముల నెఱింగినవాఁడును. పితృపితామహాది సంప్రదాయక్రమమున జ్ఞానమునార్జించినవాఁడును. లోభాదిరహితుండును, లింగాంగ స్థలవేదియు, షట్థ్సల జ్ఞానయుతుండును, దీక్షాదికృత్యముల యందుఁ గౌశలముగలవాఁడును, షడధ్వజ్ఞానము గలవాఁడును, శివునియందును, గురునందును భక్తిగలవాఁడును, శివైక నిష్ఠగలచిత్తముగలవాఁడును, శివారాధనపరుండును, శివధ్యానయుతుండునునగువాఁడు గురువుకాదగును.

మూ॥ గురుర్గృహస్థఏవస్యా న్నకదాచిద్యతీర్భవేత్ ।
వానప్రస్థయతీనాంతు గురుత్వం నిష్ఫలంభవేత్॥ ౧౩

తా॥ గురువు గృహస్థుండుగానుండవలయునెగాని, సన్యాసి గురువు కాఁగూడదు. వానప్రస్థులను, యతులను గురువులనుగాఁ జేసికొనినచో నిష్ప్రయోజనమగును.

మూ॥ గురవోబహవస్సంతి శిష్యవిత్తాపహారకాః।
దుర్లభోఽయం గురుర్లోకే శిష్యహృత్తాపహారకః॥ ౧౪

తా॥ లోకమునందు శిష్యుల విత్తము నపహరించు గురువులెందఱేని కలరుగాని శిష్యుని హృదయతాపమును పోగొట్టు గురువు దొరకుట యరిది.

మూ॥ సంవిత్తిజననం సత్యం పదానంద సముద్భవం ।
తత్త్వం విదితం యేన సహానంద దర్శకః ॥ ౧౫

తా॥ జ్ఞానము చేతనే తెలిసికొనఁదగినదియు, పరమా
జనక మైనదియు, నగు శివతత్త్వము నెఱింగినవాఁడె శిష్యు
నానందము నొందఁగగలఁడు.

మూ॥ సవుర్నామమాత్రేణ సంవిత్తిరహితస్తుయః।
అస్యంనతారయేదజ్ఞః కిం శిలాతారయేచ్ఛిలాం॥
ఏషాతన్నామమాత్రేణ ముక్తిర్వైనామమాత్రికా।
యైఃపునర్విదితం తత్త్వం తేముక్తామోచయంత్యపి॥

తా॥ రాయి వేరొకరాతిని నీటినుండ లేవదీయ లేని చంద
జ్ఞానము లేక పేరునకు మాత్రము గురువైనవాఁడు వేరొకని తరి
జేయ నేరఁడు. గురులక్షణములు లేక గురువను పేరుమాత్రము ధరి
వానివలన ముక్తియను పేరుమాత్రమే సిద్ధించుగాని నిజముగా సి
పదు. తత్త్వజ్ఞానముగలవారు తాము ముక్తులుగాన నొరులను
బంధమునుండి తరింపఁజేయఁజాలుదురు.

మూ॥ తత్త్వహీనేకుతోబోధః కుతోహ్యాత్మపరిగ్రహః॥
పరిగ్రహావినిర్ముక్తోపశురిత్యభిధీయతే।
పశుభిః ప్రేరితశ్చాపి పశుత్వంనాతివర్తతే॥
తస్మాత్తత్త్వంవిదిత్వైహముక్తోమోచకఇష్యతే॥

తా॥ జ్ఞానము లేనివానికి శివతత్త్వమెట్లు లభించును. శివతత్త్వ
నెఱుగనివాఁడు పశువనియె చెప్పఁబడును. జ్ఞానము లేనివాఁడు బో
పగా వేరొకనికి జ్ఞానమెట్లు కలుగును? కావున శివతత్త్వము నెఱి
తాను ముక్తి నార్జించికొనినవాఁడె యొరులకు బంధముక్తి నొసఁ
జాలుగాన నట్టివాఁడె గురుఁడు కాదగును.

మూ॥ సర్వలక్షణయుక్తోపి సర్వశాస్త్రవిదప్యయం॥
సర్వోపాయవిధిజ్ఞోపితత్త్వహీనస్తునిష్ఫలః॥

తా॥ సర్వలక్షణములుగలవాఁడైనను, సర్వశాస్త్రములం తె
సినవాఁడైనను, సర్వోపాయముల నెఱింగినవాఁడైనను శివతత్త్వ
నెఱుంగనిచో ప్రయోజనము లేదు.

మూ॥ వ్యసనీవామనః కుబ్జః కోపీచ కుటిలశ్వరః ॥ ౬౦
చపలోఽధికహీనాంగః పాపీయాన్సూచకోఽన్యజః ॥
వ్యాధిగస్తార్కికశ్శూరః కాకనాదో బకవ్రతీ॥ ౬౧
గురుదేవద్విజాతీనాం నిందకో వృషలీపతిః॥
లంబోష్ఠోవక్రనాసశ్చ గలీనఃకలహప్రియః॥ ౬౨
పరాపవాదశీలశ్చ వర్జనీయో గురుస్స్మృతః ॥

తా॥ దుర్వ్యసనములుగలవాఁడును, పొట్టివాఁడును, కోపియు వక్రబుద్ధియు, నీచుఁడు, చపలచిత్తుఁడు, హీనాంగములు అధికాంగములుగాని గలవాఁడును, పాపకర్మకారియు, కొండెములు చెప్పువాఁడును పండగోళకులలోఁ జేరినవాఁడును వ్యాధిగ్రస్తుండును, తార్కికుండును, శూరుండును, కాకస్వరము గలవాఁడును, బకవ్రతము గలవాఁడును, గురువును, దేవతల విప్రులను నిందించువాఁడును, శూద్రజాతి స్త్రీలతో సంపర్కముగలవాఁడును, వ్రేలాడుచున్న పెదవులు, వంకరముక్కు గలవాఁడును, కలహకారియు, పరుల నిందించువాఁడును, ఇట్టివాఁడు గురువు కాఁదగఁడు.

బకవ్రతమనగా,

శ్లో॥ అధోదృష్టిర్నైష్కృతికః స్వార్థసాధన తత్పరః ।
శఠోమిథ్యావినీతశ్చ బకవ్రతచరోద్విజః ॥

తాను వినయవంతుండని లోకమునమ్ముటకై నేలచూపు చూచుచు, తనపని నెరవేర్చుకొనుటయందును, ఇతరులపని చెరుచుటయందును నిపుణుఁడైనవాఁడు బకవ్రతము గలవాఁడని మనుస్మృతియందుగలదు. కొంగ చేపలను బట్టనెంచి మునివలె కదలక యుండును. అట్టివృత్తికి బకవ్రతమని పేరు.

మూ॥ యస్యానుభవపర్యంతా మతిస్తత్త్వేప్రతిష్ఠితా॥ ౬౩
తస్యావలోకనాద్యైశ్చ పరానందోఽభిజాయతే॥

తా॥ ఎవ్వనిచిత్తము తత్వానుభవముగలిగి శివతత్త్వమునసిలిచి యుండునో అట్టివాని సేవచే బ్రహ్మానందము గలుగును.

మూ॥ తస్మాద్యస్యైవసంపర్కా-త్ప్రబోధానందసంభవః॥
గురుంతమేవవృణుయాన్నాపరం మతిమాన్నరః॥

తా॥ కాఁబట్టి యెవ్వని సేవింపగా జ్ఞానానందములు గలుగ
అట్టివానినే గురునిగాఁ జేసికొనవలయు.

మూ॥ తత్రాదావుపసంగమ్య బ్రాహ్మణం వేదపారగం॥
గురుమారాధయేత్ప్రాజ్ఞం సుభగం ప్రియదర్శనం॥
సర్వాభీష్టప్రదాతారం కరుణాక్రాంతమానసం॥
తోషయేత్తం ప్రయత్నేన మనసాకర్మణాగిరా॥
తావదారాధయేచ్ఛిష్యః ప్రసన్నోసౌ భవేద్యథా॥
తస్మిన్ప్రసన్నే శిష్యస్య సద్యఃపాశక్షయోభవేత్॥

తా॥ బ్రాహ్మణుఁడును, వేదవిదుఁడును, తత్త్వవిదుఁడు
దయాశాలియు నగు గురునొద్దకుఁ బోయి యాయనకు మనో
వాక్కాయకర్మములతో నారాధించుచు సంతోషపెట్టవలయు. శిష్యు
అనుగ్రహము కలుగునందాక గురుని సేవింపవలయు. గురుండను
గ్రహింపఁగానె శిష్యునకు నప్పుడె పాశముక్తి సంభవించును

మూ॥ తస్మాద్ధనానిరత్నాని క్షేత్రాణిచగృహాణిచ॥
భూషణానిచవాసాంసియానశయ్యాసనానిచ॥
ఏతానిగురవేదద్యాద్భక్త్యావిత్తానుసారతః॥
విత్తశాఠ్యంనకుర్వీత యదిచ్ఛేత్పరమాంగతిః॥
సఏవ జనకో మాతా భ్రాతా బంధుజనస్స్వయం॥
సఖామిత్రంచయత్తస్మాత్సర్వంతస్మైనివేదయేత్॥

తా॥ కావున ధనములను, రత్నములను, క్షేత్రములను, గృహ
ములను, భూషణములను, వస్త్రములను, వాహనములను, శయ్యల
ఆసనములను శక్తికొలది భక్తితో గురువునకు సమర్పించవలయు.
నుత్తమగతి కావలయునను కోరికగలవాఁడు గురువునెడ ధనలోభ

వహింపఁగూడదు. తనకు తల్లి, తండ్రి, తోఁబుట్టువు, బంధుజనము
స్నేహితుఁడు మొదలుగా సర్వము గురువే యగుగాన తనకుగల
సర్వమును గురునకు నర్పింపవలయు.

మూ॥ నివేద్య పశ్చాత్స్వాత్మానం సాన్వయంసపరిగ్రహం ॥ 2
సమర్ప్య సాదరంతస్మై నిత్యంతద్వశగోభవేత్ ॥

తా॥ ఇట్లు తనకుగల సర్వమును గురునకు నర్పించి మఱియు
తనను, తనపరివారమును గూడ గురునకు నివేదించి యెల్లప్పుడు
గురునివశమున నుండవలయు.

మూ॥ యదాశివాయస్వాత్మానం దత్తవాన్ దేశికాత్మనే ॥ 2
తదాశైవో భవేద్దేహీ నతతోఽస్తి పునర్భవః ॥
దేశికాకృతిమాస్థాయ పశోఃపాశానశేషతః ॥ 2
ఛిత్వాపరంపదందేవో నయత్యేనమసంశయం ॥

తా॥ శిష్యుడు గురురూపుఁడగు శివునకు తననెప్పుడర్పించునో
అప్పుడెవాఁడు శైవుఁడగును. కాన వానికి పునర్జన్మములేదు. శివుఁడు
గురురూపము నవలంబించి యజ్ఞానియగు శిష్యుని పాశములనెల్ల
భేదించి పరమపదము చేర్చును. ఇదియథార్థము.

మూ॥ గురుస్తు స్వాశ్రితం శిష్యంపరీక్షేద్వర్ష మేకకం 2
బ్రాహ్మణం క్షత్రియం వైశ్యం ద్విత్రివర్షకమేవవా॥
ప్రాణద్రవ్య ప్రదానాద్యై రాదేశైశ్చ సమానమైః॥ 2
ఉత్తమాంశ్చాధమే కృత్వా నీచానుత్తమ కర్మణి॥

తా॥ గురువు తన్నాశ్రయించిన శిష్యుని నొకసంవత్సరము పరీ
క్షింపవలయు. లేక బ్రాహ్మణుని నొకవత్సరము, క్షత్రియుని రెండు
వత్సరములు, వైశ్యుని మూడువత్సరములు నీవిధమున నైన పరీక్షింప
వలయు. ఎట్లనిన, ప్రాణములను, ద్రవ్యమును వ్యయఁబరచునవియు.
కష్టకరములు నగు నాజ్ఞల చేతను, ఉత్తములను నీచకృత్యముల

యందును, నీచులనుత్తమ కృత్యములయందును నిట్లు హెచ్చు
గల పనులుచెప్పి శిష్యులను గురువు పరీక్షింప వలయు.

మూ॥ ఆకృష్టాస్తాడితావా యేషే విషాదం నైవయాంత్యపి॥
తేయోగ్యాస్సతతం శుద్ధాశ్శివ సంస్కారకర్మణి॥

తా॥ గురువు, ఈడ్చినను, కొట్టినను నెవ్వారలు దుఃఖ
అట్టి నిర్మలచిత్తులె శివసంస్కారమునకు నర్హులగుదురు.

మూ॥ అహింసకా దయావంతో నిత్యముద్యుక్తచేతసః॥
అమానినో బుద్ధిమంతస్త్యక్తస్పర్థాః ప్రియంవదాః॥
ఋజవోమృదవస్స్వచ్ఛావినీతాస్థిరచేతసః॥
శౌచాచారసమోపేతాశ్శివభక్తాద్విజాతయః॥
ఏవంవృత్తసమోపేతావాఙ్మనఃకాయకర్మభిః॥
శోధ్యాబోధ్యాయథాన్యాయ్యమితిశాస్త్రవినిశ్చయః॥

తా॥ సర్వభూతములకు బాధయొనర్పనివారును, దయా
రును, ఎల్లప్పుడు నుత్సాహవంతులును, గర్వరహితులును, బుద్ధి
లులును, మాత్సర్యరహితులును, ప్రియభాషులును, ఋజుస్వ
లును, సుకుమారులును, నిర్మలచిత్తులును, వినయవంతులును,
చిత్తులును, సదాచారపరులును, శివభక్తులును, వాఙ్మనఃకాయ
ములతో నీయన్నిలక్షణములు గలవారు షడధ్వశుద్ధిచేసి తత్త్వ
బోధింప నర్హులని శాస్త్రములన్నియు నిర్ణయించియున్నవి.

మూ॥ శివేరుష్టే గురుస్త్రాతా గురుష్టేనిజసద్గురౌ॥
త్రాతాశివస్తదేతస్మాద్గురుపూజారతోభవేత్॥

తా॥ శివుఁడు కోపించినను గురుఁడు రక్షించును. కాని
గురువు కోపించెనేని శివుఁడు రక్షింపఁడు. కాన ముఖ్యముగా గు
పూజించుచుండవలయు.

మూ॥ యస్స్వస్య గురుపూజాంతు త్యక్త్వాశివపదంయజేత్॥
పరాఙ్ముఖస్తస్యశివః సంప్రయచ్ఛతి॥

ఏతత్సర్వం పరిజ్ఞాయ పూజాం కుర్యాద్గురోస్స్వయం॥ ౮౨
గురుపూజాభిసంతుష్టస్స్వసాయుజ్యం ప్రయచ్ఛతి॥

తా॥ ఎవ్వఁడు గురునిపూజింపకయె శివుని పూజించుచుండునో వానికి శివుఁడు విముఖుండై నరకమునె యొసఁగును. కావున గురునకు దాను తప్పక పూజయొనర్పవలయు. గురుని పూజించుచుండునెడ శివుండు సంతసించి భక్తునకు తన సాయుజ్యముక్తి నొసఁగును.

మూ॥ కార్తికే సోమవారేచ పుష్పైః పత్రైః ఫలైర్యజేత్। ౮౩
శక్తశ్చేత్తస్య పూజాయాం మాసమేక మతంద్రితః॥
త్రికాలంవాథ షట్కాలం ప్రదోషేవా సమర్చయేత్॥ ౮౪

తా॥ కార్తికమాసమునగాని, సోమవారమునాడుగాని పుష్పపత్రాదులతో గురువును పూజింపవలయు. శక్తిగలవాఁడైనచో కార్తికమాసము నెలదినములును ప్రతిదినమున ముమ్మాఱుగాని, ఆరుమార్లుగాని, ప్రదోషకాలమున నొక్కమాఱుగాని పూజింపవలయు. ఎట్లనిన,

మూ॥ భూతిరుద్రాక్ష భూషాఢ్యః పంచాక్షర మనుంజపన్।
త్వరయా గురుసామీప్యంగతః స్తత్పాదపంకజౌ। ౮౫
నమస్కృత్వానయేద్భక్త్యా స్వగృహంప్రతితం గురుం॥

తా॥ శిష్యుఁడు భస్మరుద్రాక్షములను ధరించి, శ్రీపంచాక్షర మంత్రము జపించుచు, గురునిసన్నిధికరిగి వారిపాదములకు నమస్కరించి, గురుని తనయింటికి తీసుకొని రావలయు. ఎట్లన,

మూ॥ ఆందోళికాయా మారోప్య గజేవాపి తురంగమే। ౮౬
అనుగచ్ఛేత్స్వయం భక్త్యా వాద్యఘోష సమన్వితః॥

తా॥ పల్లకిలోగాని, ఏనుగుమీదగాని, గుర్రము మీదగాని గురుని గూర్చుండఁబెట్టి తాను వారితోగూడ నడిచివచ్చుచు వాద్యఘోషములతో తీసికొని రావలయును.

మూ॥ గృహం నీత్వాగురుంపశ్చా త్తాళయం స్తత్పదద్వయం
తేనోదకేన శిరసిసం ప్రోక్ష్య స్వజనైస్సహ।
దత్వాహస్తావలంబంచ తతోనీత్వా గృహాంతరం।
ప్రకల్ప్య చాసనం శ్రేష్ఠం నివేశ్య ప్రీతిపూర్వకం।
యథావిధ్య విధానేన పూజయేద్గురు మవ్యయం॥

తా॥ ఈవిధమున తనయింటికి దీసికొనిపోయి గురుని పా
గడిగి యాజలమును తన బంధు జనముతోగూడ శిరమున
వారిచేయి బట్టుకొని, లోపలియింటిలోనికి దీసికొనిపోయి, శ్రే
నాసనముమీఁదఁ గూర్చుండఁజేసి, శాస్త్రోక్తవిధానముతో
చిత్తుఁడై గురుని పూజింపవలయు.

మూ॥ గురోస్సమర్చానసమయే దీపానష్టోత్తరం శతం।
షట్త్రింశద్వాయథాశక్తిజ్వాలయే దన్వహంబుధః॥

తా॥ గురుని పూజించునప్పుడు ప్రతిదినము నూటయెన
గాని. ముప్పదియాఱిటినిగాని దీపములను శక్తికొలది వెలిగింప

మూ॥ త్రయోదశ్యోః పూర్ణిమాయాం చతుర్దశ్యాంసి తేతరే
సహస్రమయుతంవా పిలక్షంవాజ్వాలయేత్సునః॥

తా॥ కార్తికమాసమున గురుపూజసేయునప్పుడు రెం
ములలోని త్రయోదశులు, పూర్ణిమ, మాసశివరాత్రి అను
యందు వేయిగాని, పదివేలుగాని, లక్షగాని దీపములను వె
వలయు.

మూ॥ త్రియోదశ్యాదిషుగురుమర్చయేచ్ఛూన్యమంటపే।
ఉక్తం యద్గురుణాపూర్వంశక్యంవాశక్యమేవవా।
కరోత్యేవహిపూతాత్మాసప్రాణైరపిధనైరపి॥

తా॥ త్రయోదశి మొదలుగా నీచెప్పిన తిథులయందు
మున నిర్మలమగు శూన్యసింహాసనమునందు నునిచి గురుని

వలయును. చేయ శక్యమైనను, శక్యముగాకున్నను ప్రాణములచేతను ధనములచేతను గురునిమాట చెల్లింపవలయు.

మూ॥ శరీరాద్యర్థకం సర్వం గురోర్దద్యాత్సశిష్యకః॥ శ్లో 3
శివభక్తాన్సపత్నీకాన్పత్న్యాసహదృఢవ్రతః॥
పూజయేద్భోజనాద్యైశ్చ పంచవాదశవాశతం॥ శ్లో ౪

తా॥ శిష్యుఁడు శరీరమును, అర్థమును, ప్రాణమును, సర్వమును గురునకు నర్పించి తన భార్యతోగూడ ఐదుగురినో, పదుగురినో, నూర్వురనో సపత్నీకులగు శివభక్తులను బూజింపవలయు,

మూ॥ అగ్రపాకం నివేద్యాగ్రే భుంజీయాద్గుర్వనుజ్ఞయా॥
ధనరూపైః పాదుకాద్యైః పాదసంగ్రహణాదిభిః। శ్లో ౫
స్నానాభ్యంజననైవేద్య భోజనైశ్చాపి పూజయేత్॥

తా॥ చేసిన పాకమునందు ముందుగా గురునిభుజింపఁజేసి గురు ననుజ్ఞచే తాను భుజింపవలయు. ధనము నర్పించుట, పాదుకలు మొదలగు పరికరముల నొసఁగుట, కాళ్లుపిసుకుట, స్నానము చేయించుట, అభ్యంజన స్నానము చేయించుట, సకలకృత్యములు గురునకు దెలిపిచేయుట, భుజింపఁజేయుట యీ మొదలగు వానితో గురుని సంతోషపెట్ట వలయు

మూ॥ సుతారయతిసంసారాద్గురుర్వై సాధకః పితా। శ్లో ౬
గురుపూజైవ పూజాస్యాచ్ఛి వస్యపరమాత్మనః॥
గురుశేషంతుతత్సర్వ మాత్మశుద్ధికరంభవేత్॥ శ్లో ౭

తా॥ సంసారమునుండి తరింపఁజేయుగాన గురుడె తండ్రియనం బరగు. గురుపూజ శివపూజయెయగును. గురుశేషంబంతయు తనకు పావిత్ర్యజనకంబునగును.

మూ॥ తస్మాద్గురు ముఖాత్కర్మ జ్ఞానంచాపి విశేషతః।
జ్ఞాత్వాకర్తవ్య మఖిలం భోగమోక్షావ లబ్ధయే॥ శ్లో ౮

తా॥ కాఁబట్టి కర్మమునుగాని. జ్ఞానమునుగాని, గురువు॥ ము
చొప్పున జేయునెడ భోగమోక్షములు లభించును.

మూ॥ గురుప్రసాదపాత్రం యస్సహి మోక్షాయ కల్పతే।
నముక్తిమూల మన్యద్ధి విహాయగురుసత్కృపాం॥

తా॥ గురునను గ్రమునకుఁ బాత్రుఁడైనవాఁడే మోక్షము॥ ప
దును. గురునిదయ వినాగా ముక్తిసాధకమైనది వేరొక్కటిలేదు.

మూ॥ గురురూపం సురారాధ్య లోకానుగ్రహ కామ్యయా।
ఆద్యమావరణం ప్రోక్తం కిమతశ్శ్రోతుమిచ్ఛసి॥

తా॥ దేవపూజ్యుడవగు నో బృహస్పతీ, లోకానుగ్రహ
గోరినీకు గురురూపమైన ప్రథమావరణము వివరించితి ఇంకదేని
గోరెదవో తెలుపుము.

ఇతి శ్రీచంద్రజ్ఞానే ఉత్తభాగే
శివశాసనె
క్రియాపాదె
ద్వితీయః పటలః



తృతీయ పటలః.

బృహస్పతిరువాచ = బృహస్పతి శిరుగానిట్లని యడిగె

మూ॥ అనంతజ్ఞాన నిలయ లోకానుగ్రహ తత్పర।
అనంతరుద్ర భగవన్నో భగవదనుగ్రహాత్॥

తా॥ అనంతమగు జ్ఞానమునకు నాధారమైనవాఁడవును
నుగ్రహతత్పరుఁడవును భగవంతుఁడవును నగు అనంతరుద్రుఁడా!
యనుగ్రహంబునంజేసి కృతార్థుండనైతిని.

మూ॥ అసీమానంవరగురోర్మాభమానం శ్రీమదాననాత్।
శ్రావం శ్రావం నిమగ్నోస్మి నిర్భరానందవారిధౌ॥ ౨

తా॥ అంతములేని గురుని మహిమను మీముఖారవిందము నుండి విని విని యపారమగు నానందసాగరమున నిమగ్నుండనైతిని.

మూ॥ అథద్వితీయం శుశ్రూషుశ్శివలింగం సుపావనం।
తస్యరూపంమహాత్త్వంచ వదమేకరుణాకర॥ 3

తా॥ ఇఁకను ఇష్టలింగమను ద్వితీయావరణమును వినగోరు చున్నాడను. గాన నద్దాని రూపమును, మహిమను దెలుపుము.

అనంతరుద్రఉవాచ = నావిని యనంతరుద్రుఁ డిట్లనియె.

మూ॥ అహానిబోధయిష్యామిమహాలింగస్యవైభవం
యజ్ఞాత్వాముచ్యతేజన్తురచిరేణబృహస్పతే॥ ४
పూర్వమేకార్ణవే ఘోరేనష్టేస్థావరజంగమే।
మధ్యేసముత్థితంలింగమైశ్వరంతైజసంపరం॥ ౫
జ్వాలామాలావృతందివ్యమప్రమేయమనామయం।
కల్పాన్తేతత్రలీయన్తేవర్తన్తే సర్వదేవతాః॥ ౬
హృదయేచైవగాయత్రీసర్వదేవోత్తమోత్తమా।
లీయన్తేమూర్ధ్నివైవేదాస్సషడంగపదక్రమాః॥ ౭
జరశేలీయతేసర్వం జగత్స్థావరజంగమం॥
పునరుత్పద్యతేయస్మాద్బ్రహ్మాద్యాశ్చరాచరం॥ ౮

తా॥ నీకుమహాలింగముయొక్క వైభవము దెలుపుచున్నాను. వినుము. ఇద్దానిం దెలిసికొనినవాఁడు నిస్సంశయముగ ముక్తినొందఁ గలఁడు. పూర్వకాలమునందు మహాప్రళయమున జంగమస్థావరాత్మకమగు జగమెల్ల నశించి. యొక్కటే మహాసముద్రముగా నుండి యున్నప్పుడు ఈశ్వరరూపంబును, తేజోమయంబును, జ్వాలామాల

పరివృతంబును, అనంతంబును, ఆనందరూప బును నగు మహాలి
మావిర్భవింపగా- సకలదేవతలు నాలింగమునందె లయమొందియు వ
డుచున్నారు. ఆలింగమునకు కుడివైపున బ్రహ్మాయు ఎడమవైపు
నారాయణుండును, హృదయమునందు గాయత్రియు, శిరోభాగము
నందు, షడంగ పదక్రమములతో గూడిన వేదంబులును, గర్భమునం
చరాచరాత్మకమగు జగంబంతయు లయమొంది, తిరుగ సృష్ట్యార
మునందు బ్రహ్మాది సకలదేవతలును సర్వజగంబును నమ్మహాలింగ
నుండియే బైలు వెడలుచుండును.

మూ॥ అవ్యక్తం లింగమాఖ్యాత మనంత మజరంధ్రువం॥
గుణత్రయం తదేవేశ సృజత్యవతి హంతిచ॥
తదేవ శివలింగం తుతస్యలింగం చతుర్విధం॥
పరోబింధుః పరోనాదస్సపరా బిందునాదకా॥
ఉపర్యధో భాగనిష్ఠాశ్చత్వారోపి సురార్చిత॥
అపరోబిందు నాదస్స్యాత్తదూర్ధ్వ మపరోధ్వగః॥
తదూర్ధ్వంపరబిందుస్స్యాత్పరనాద స్తదూర్ధ్వగః॥
ప్రణవోవేదిరస్యాయం నాదోలింగాకృతిర్మనే।
బిందునాదమయేలింగే నిత్యం సన్నిహితశ్శివః॥

తా॥ అనంతంబును, జరామరణరహితంబును, గుణత్రియా
కంబునునగు మూలప్రకృతియే లింగమని చెప్పఁబడును. పరమే
రుండా ప్రకృతితోగూడియే సృష్టిస్థితిలయముల గావించుచుండును
లింగము మూలప్రకృతిరూపమైనను నీ ప్రకృతికిని, శివునకుం
యవినాభావసంబంధముంబట్టి రెంటికి భేదము లేదుగాన లింగ
శివుఁడని చెప్పఁబడును. ఈలింగమునందు పరబిందువు, పరనాదము
అపరబిందువు, అపరనాదము నని నాలుభాగములు గలవు. వీనిలో
మొదట అపరబిందువు, దానిమీద అపరనాదంబును, దానిపైన ప
బిందువు, దానిమీద పరనాదంబును నుండును. శివలింగమునకు ప్ర

వము పీఠంబును, నాదము లింగంబును నగును. ఇట్లు బిందునాదాత్మకమగు లింగమునందు నెల్లప్పుడు శివుండు సన్నిహితుండైయుండును

మూ॥ బిందునాదాత్మకం సర్వం జగత్స్థావరజంగమం।
బిందుశ్శక్తిశ్శివోనాదశ్శివశక్త్యాత్మకంజగత్॥ ౧౪

నాదాధారమయం బిందుర్బింద్వాధారమిదంజగత్।
జగదాధారభూతౌహిబిందునాదౌవ్యవస్థితౌ॥ ౧౫

బిందునాదయుతం సర్వం సకలీకరణంభవేత్।
సకలీకరణాజ్జన్మ జగత్ప్రాప్నోత్యసంశయం॥ ౧౬

బిందునాదాత్మకం లింగం జగత్కారణముచ్యతే॥
తస్మాజ్జన్మనివృత్త్యర్థం శివలింగం ప్రపూజయేత్॥ ౧౭

తా॥ జంగమస్థావరాత్మకమగు సకలజగంబును బిందునాద స్వరూపమే యగును. వీనిలో బిందువే శక్తియు, నాదమే శివుండును గాన జగమంతయు శివశక్త్యాత్మకమైయున్నది. నాదమే బిందువునకు నాధారంబును, బిందువే జగమునకు నాధారంబును నగుగాన బిందు నాదములు జగమునకు నాధారములగును. బిందునాదములయొక్క సమ్మేళనమువలనంగాని జగం బేర్పడదు. కావున, బిందునాదరూపమైన లింగమే జగత్కారణమని చెప్పఁబడుచున్నది. ఆకారణమువలన జన్మపాశనివృత్తికై శివలింగమును బూజింపవలయు.

మూ॥ మాతాదేవీబిందురూపా నాదరూపశ్శివః పితా।
పితృభ్యాందత్తమైశ్వర్యం యథాభోగాయకల్ప్యతే॥ ౧౮
తయోరైశ్వర్యలాభార్థం శివలింగం ప్రపూజయేత్॥

తా॥ బిందురూపురాలైన దేవియే తల్లియు, నాదరూపుఁడగు శివుఁడే తండ్రియు నగుదురు. తలిదండ్రు లొసఁగిన యైశ్వర్యము పుత్రునకు ననుభవనీయమగును. కావున వారిదగు నైశ్వర్యము

(ఈశ్వరత్వము) పొందఁగోరి శివశక్త్యాత్మకమగు లింగమును పూ
వలయు.

మూ॥ సాదేవీ జగతాంమాతా సశివో జగతఃపితా॥
పిత్రోశ్శుశ్రూషుకే నిత్యంకృపాధిక్యంహి వర్ధతే।
కృపయా స్వగతైశ్వర్యం పూజకస్యదదాతిహి॥
తస్మాదంతర్గతానంద లాభార్థంమునిపుంగవాః।
పితృమాతృ స్వరూపంహి శివలింగం ప్రపూజయేత్॥

తా॥ ఆదేవియే జగమునకుఁ దల్లియు, ఆశివుఁడే జగము
దండ్రియు నగుదురు. శుశ్రూష సేయువానియందు తలి దండ్రు
నెక్కువ దయగలిగి యుండును. కాన, తమనుఁ బూజించు
దయతో దమయందున్న యైశ్వర్యము నొసఁగుదురు. వారియ
నైశ్వర్య మానందమేగాన నట్టియానందము నొందఁగోరి పితృమా
స్వరూపమైయున్న శివలింగమును బూజింపవలయు.

మూ॥ నిష్కళం నిష్క్రియంశాంతం నిరవద్యం నిరంజనం।
నాన్యః పశ్యతి యద్విశ్వం నశృణోతి తదన్యథా॥
నాన్యద్విజానాతి తథాతన్మహా లింగముచ్యతే॥

తా॥ నిష్కళంబును, నిష్క్రియంబును, శాంతంబును,
మంబును, నిస్సంగంబునునై. చూచుటకు, వినుటకు, మనసుచే
కొనుటకు శక్యముగాని యేశివతత్త్వము గలదో అదియే మహా
మని చెప్పఁబడును.

మూ॥ ప్రత్యస్తమితభేదం యత్సత్తా మాత్ర మగోచరం॥
వచసామాత్మ సంవేద్యం తన్మహాలింగ ముచ్యతే।

తా॥ భేదరహితమై, సత్తామాత్రమై, వాక్కులకు
ఆత్మసంవేద్యమైన బ్రహ్మతత్త్వమే మహాలింగమని చెప్పఁబడుచున్న
మూ॥ ఋతం సత్యం పరంబ్రహ్మ సచ్చిదానందలక్షణం॥
అన్యన్నపరమంబ్రహ్మ తదతోధ్యేయమాస్తికైః॥

తా॥ అసత్యపదార్థములకంటె వ్యతిరిక్తమైనదియు, సత్యమైనదియు, సచ్చిదానందస్వరూపమైనదియు, నగు శివతత్త్వమే పరబ్రహ్మముగాని తక్కినది పరబ్రహ్మము గానేరదుగాన నాశివతత్త్వమునె యాస్తికులైనవారు ధ్యానము చేయవలయును.

మూ॥ అతస్సర్వం పరిత్యజ్య మహాలింగైక తత్పరః॥　　౨౭
నిర్మమో నిరహంకార స్తద్ధ్యానపరమోభవేత్॥

తా॥ కావున, తదితరదేవతలనెల్ల వదలిపెట్టి మహాలింగమునందె యాసక్తి గలిగి నిర్మముఁడు, నిరహంకారుఁడునై శివతత్త్వమునె ధ్యానము చేయుచుండవలయు.

మూ॥ మహాలింగం త్రిధాజాతం సుజనానుజిఘృక్షయా॥　　౨౮
ప్రథమం భావలింగంతు ద్వితీయం ప్రాణలింగకం॥
తృతీయమిష్టలింగంస్యాదిత్యేవం త్రివిధం మతం॥　　౨౯

తా॥ సుజనుల ననుగ్రహించు నిచ్ఛచే నామహాలింగము మూఁడు విధములయ్యెను, అందు భావలింగము మొదటిది. ప్రాణలింగము రెండవది. ఇష్టలింగము మూఁడవదియు నని యెఱుంగునది.

మూ॥ నిష్కళం భావలింగంస్యాద్భావగ్రాహ్యం పరాత్పరం।
ప్రాణలింగం మనోగ్రాహ్యం భవేత్సకలనిష్కళం॥　　౩౦

తా॥ ఇందు భావలింగము నిష్కళమైనదిగాన భావముచేతనే యెఱుంగదగియున్నది. ప్రాణలింగము సకలనిష్కళముగాన మనోగ్రాహ్యమగును.

మూ॥ సకలం దృక్కలాగ్రాహ్యమిష్టలింగం ప్రకీర్తితం।
ఇష్టసిద్ధికరం సమ్యగనిష్టపరిహారకం॥　　౩౧
ఇష్టసంపూజయానిత్యమిష్టం పూజితమాదరాత్॥

తా॥ కళాసహితమై, దృక్కుచే గ్రహింపఁబడునది యిష్టలింగమగును. ఇష్టసిద్ధిని గలిగించునదియు, ననిష్టముల దొలగించునదియు

ఇష్టమగు పూజచే పూజింపఁబడునదియు గాన నిష్టలింగమని చెప్పఁ బడుచున్నది.

మూ॥ భావాది లింగత్రితయం ద్వివిధం ద్వివిధం భవేత్॥
భావలింగం మహాలింగ ప్రసాదాభిఖ్యకం ద్వయం।
ప్రాణలింగం తథాచర శివలింగద్వయం భవేత్॥
ఇష్టంతు గురులింగాఖ్య మాచారాఖ్యం ద్వయంభవేత్॥

తా॥ భావలింగము మొదలుగా మూడులింగములును రెండే విధములగును. ఎట్లన, భావలింగము, మహాలింగమనియు, ప్రసా లింగమనియు రెండువిధము లగును. ప్రాణలింగము చరలింగమని శివలింగమనియు, రెండువిధములు. ఇట్లే, ఇష్టంగంబును గురులి మనియు, నాచారలింగమనియు రెండువిధములని యెఱుంగునది.

మూ॥ ఆచారలింగ మాఖ్యాతం సద్యోజాత ముఖాత్మకం॥
గురులింగం తథావామదేవ వక్త్రాత్మకంభవేత్॥
శివలింగం తథాఘోర ముఖరూపం భవేత్పునః॥
చరలింగం భవత్యేవ తత్పురుషముఖాత్మకం॥
ప్రసాదలింగం కథితమీశాన ముఖసంజ్ఞకం॥
మహాలింగం తథాఖండ శివరూపం ప్రకీర్తితం॥

తా॥ ఆచారలింగము సద్యోజాత ముఖమనియు, గురులింగ వామదేవ ముఖమనియు, ప్రసాదలింగము ఈశాన ముఖమ మహాలింగము అఖండ శివరూపమనియు, నెఱుంగవలయు.

మూ॥ లింగే సంపూజనాద్ధ్యానా చ్ఛంభుస్సమ్య క్ప్రసీదతి॥
ధ్యాయతే పూజ్యతేచైవ లింగే సన్నిహితశ్శివః॥

తా॥ లింగమునందె శివుని పూజించినను, ధ్యానించినను వాఁడు శీఘ్రముగ సుప్రసన్నుఁ డగును. గావున లింగమున నెల్లప్పుడు సహితుఁడైయున్న పరమేశ్వరుఁడు పూజింపఁ బడుచును, ధ్యానము చేయఁబడుచు నున్నాఁడు.

మూ॥ ఇష్టలింగే తతోనిత్యం పూజనీయః పరశ్శివః॥ 3౬
ధ్యేయశ్చ సతతం బ్రహ్మాలింగరూపోఽం బికాపతిః॥

తా॥ కావున నోబృహస్పతీ, పరమేశ్వరు నెల్లపుడు నిష్టలింగము నందే పూజించుచు ధ్యానము చేయుచు నుండవలయును.

మూ॥ ఆధారే కనకప్రఖ్యం హృదయే విద్రుమప్రభం॥ 3౭
భ్రూమధ్యేదీపసంకాశం ప్రాణలింగం ప్రకీర్తితం॥

జ్యోతిర్లింగమిదం విద్వన్ధ్యానస్థానంమహేశితుః॥ 3౮
జ్యోతిర్లింగం విభావ్యైవతత్రధ్యేయః పరశ్శివః॥

తా॥ మూలాధారమునందు సువర్ణరూపంబునను, హృదయంబునందు ప్రవాళరూపంబునను, కనుబొమలనడుము దీపాకారంబునను నుండునది ప్రాణలింగమని చెప్పఁబడును. ఈజ్యోతిర్లింగము పరమేశ్వరధ్యానమునకు స్థానమగుగాన తొలుత నిట్టి జ్యోతిర్లింగమును భావించి యందుఁ బరమేశ్వరుని ధ్యానము చేయవలయు.

మూ॥ ప్రాణేష్వంతర్మన స్థానం హృదయాబ్జ గతం శివం॥ 3౯
లింగం యత్తదిహాగ్రాహ్యం ప్రాణలింగ సమాహ్వయం॥

తా॥శ్రు॥ ప్రాణేష్వంతర్మనసోలింగమాహుః అనియు లింగే సుషుప్తిః యనియు హృదయకమలమునందు ప్రాణములకు మనసునకును స్థానముగా నుండునది యని శ్రుతులయందుఁ జెప్పఁబడుచున్నదే ప్రాణలింగమగును.

మూ॥ జ్యోతీరూపం తదేవస్యాత్స్థానంముఖ్యంమహేశితుః ౪౦
తత్రసంధ్యాయమానస్తుశంభుర్మోచయేతేఽచిరాత్॥

తా॥ జ్యోతీరూపమగు నాప్రాణలింగము పరమేశ్వరునకు ముఖ్యస్థానమగును. అందుఁ బరమేశ్వరుని ధ్యానము సేయునెడ నద్దేవుఁడు సాధకునకు శీఘ్రకాలముననే ముక్తి నొసఁగును.

మూ॥ సచ్చిత్సుఖమయం శాంత మాదిమధ్యాంతవర్జితం॥ ౪౧
నిష్కలం శాంభవం యత్తద్రూపం రూపముచ్యతే।
తద్భావనాస్పదం బ్రహ్మన్భావలింగం ప్రకీర్తితం॥

తా॥ సచ్చిత్సుఖాత్మకంబును, శాంతంబును, ఆదిమధ్యాంత రహితంబును, నిష్కలంబును, కరచరణాద్యవయవ రహితంబునై యఖండమగు నే శివరూపము గలదో దానిని భావింప నాస్పదమైనది భావలింగమని చెప్పఁబడును.

మూ॥ భావగ్రాహ్యం మనోతీతం భావాభావ కరంశివం। ౪౨
కలాసర్గకరం సత్యం భావలింగం ప్రకీర్తితం॥

తా॥ భావముననె గ్రహింపఁ దగినదియు, మనసునకు నతీతమైనదియు, భావాభావముల గలిగించునదియు, సర్వకలలను సృజించునదియు భావలింగమని చెప్పఁబడును.

మూ॥ ప్రత్యాహృతేంద్రియగ్రామై రమనస్కపదాస్పదైః। ౪౩
పదేతురీయాతీతాఖ్యే భావనీతుంతు యోగిభిః॥

తా॥ విషయముల మీఁదినుండి యింద్రియముల నాకర్షించి మనసును మరచిన యోగులు తురీయాతీతమునందు భావలింగము భావింపవలయు.

మూ॥ విస్మృతేతర భావానుభావితాఖండ తత్త్వకైః। ౪౪
యోగిభిర్భావ్యతేనిత్యం భావలింగం మహాత్మభిః॥

తా॥ ఇతర పదార్థముల నెల్ల మరచి, యఖండమగు శివతత్త్వమును భావించునట్టి మహాత్ములగు యోగులచే నెల్లపుడు భావలింగస్వరూపం బనుభవింపఁ బడుచుండును.

మూ॥ భావలింగాను భావాత్తపరానం దామృతాబ్ధయః। ౪౫
నిస్సీమ నిర్భరానంద జీవన్ముక్తా సనంశయః॥

తా॥ భావలింగము ననుసంధానము చేయుటచే నిరతిశయా
ందమను నమృత సముద్రమునొంది ప్రపంచ సంబంధమగు వాంఛయు,
ననమరణంబుల వలని భయంబును, తాపత్రయము వలని కలవరంబు
లేని మహానుభావులు జీవన్ముక్తులని చెప్పం బడుచుందురు.

సూ॥ జ్యోతీరూపం ప్రాణలింగం హృదయాబ్జేప్రతిష్ఠితం।
హృదయేవాభ్రువోర్మధ్యేతురీయేధ్యేయమాస్తికైః॥ ౪౭

తా॥ జ్యోతిర్మయమగు ప్రాణలింగము హృదయకమలమునం
న్నది. ఆలింగమును హృదయమునందుగాని, కనుబొమలనడుమ
ాని ధ్యానముచేయవలయు.

సూ॥ ధ్యానస్యశంభోఃపూజాయాస్థానమిష్టంభవేద్బహిః।
జాగ్రద్దశాయాం సంసేవ్యం భోగమోక్ష ఫలార్థిభిః॥ ౪౮

తా॥ జాగ్రద్దశయందు సాధకుడు వెలుపట పరమేశ్వరుని ధ్యానము
చేయను, పూజింపను స్థానమైనది యిష్టలింగమగును. కావున భోగ
మోక్షములను గోరువార లిష్టలింగమును సేవింపవలయు.

సూ॥ తథైవాన్తరగంస్థానం ప్రాణలింగం ప్రకీర్తితం।
సేవ్యమేతత్తురీయేస్యాద్భవబంధ ముముక్షుభిః॥ ౪౯

తా॥ ఆవిధముననే అంతఃకరణమునందు పరమేశ్వరుని పూజింప
ను ధ్యానము సేయను స్థానమైనది ప్రాణలింగమగును. కావున, బంధ
ముక్తిని గోరువారు ప్రాణలింగమును తురీయమను దశయందు సేవింప
వలయు.

సూ॥ ఇష్టం స్థూల తనోర్ధార్యం ప్రాణం సూక్ష్మతనోఃస్మృతం।
భావాఖ్యం కారణస్యైవం తనుత్రయగతం త్రయం॥ ౫౦

తా॥ స్థూల శరీరమునకు నిష్టలింగంబును, సూక్ష్మ శరీరము
నకు ప్రాణలింగంబును, కారణ శరీరమునకు భావలింగంబును నిట్లు
మూడు శరీరములకు మూడు లింగములును ధార్యములగును.

ప్ర॥ ఇష్టప్రాణ భావములను మూడు లింగములును స్థూ
సూక్ష్మ కారణములను మూడు శరీరము లకును సంబంధించి
యిపుడిందుఁ జెప్పఁబడియెను. ఈయర్థము ఇతర గ్రంథముల యందు
గలదు. ఇట్లుండగా, ఈగ్రంథముననే కొంచెములోగడ ఇష్టలింగ
జాగ్రద్దశయందు సేవనీయ మనియు, ప్రాణలింగము తురీయదశయం
సేవనీయ మనియు, భావలింగము తురీయాతీత దశయందు భావనీ
మనియు చెప్పఁబడి యున్నది. ఇది యెట్లుకుదురును?

ఏలందురేని, స్థూల సూక్ష్మ కారణములను మూడుశరీర
లకును జాగ్రత్తు, స్వప్నము, సుషుప్తియను మూడవస్థలు సంబంధి
యున్నవి. ఈమూడుగాక, తురీయము, తురీయాతీతమునని మఱి
రెండుదశలు యోగులకుమాత్రమే వేద్యములై యున్నవని శాస్త్ర
లయందు గలదు గాని, స్వప్నావస్థకు గోచరమగు సూక్ష్మశరీర
నకు సంబంధించిన ప్రాణలింగము సుషుప్తికన్న నతీతమగు తురీయ
యందు ధ్యానింపఁ బడుటయు, సుషుప్తదశకు గోచరమగు కార
శరీరమునకు సంబంధించిన భావలింగము సర్వాతీతమగు తురీయాతీ
మునందు భావింపఁ బడుటయు నెట్లు సంభవించును?

ఉ॥ స్వప్నదశ సూక్ష్మశరీరము నకును, సుషుప్తిదశ కారణశ
రమునకును సంబంధించినవైనను, ఆరెండుదశలు నుపాసనకు నుపయో
గించునవి కావు, ఏలనగా, సుషుప్తిదశయందు నజ్ఞానమే ప్రకాశించు
చుండుటను, స్వప్నదశయందు బాహ్యలక్షజ్ఞానము తిరస్కృత మగుటను
నారెండుదశలు నుపాసనకు నుపయోగింపవు

ఇఁక తురీయదశయందు ప్రాణలింగము ధ్యానింపఁబడినను
శ్లో॥ స్వప్నస్సమాధిరితియు క్తధియామభిన్నః॥ స్వప్నదశకు సమాధి
కిని నధిక భేదము లేదని పెద్దలంగీకరించియున్నారుగాన తురీయమను
సమాధియందు సూక్ష్మశరీరమునకు సంబంధించిన ప్రాణలింగము
ధ్యానింపఁబడుట విరుద్ధము కానేరదు. అట్లే కారణశరీరమునకు సం

బంధించిన భావలింగము తురీయాతీతమునందు భావింపఁబడుటయు విరోధింపదు. ఏలనగా, తురీయాతీతమం దైనను నాత్మ లేకుండదుగదా ఆత్మయున్నవరకు నాతనికి కారణశరీరమెట్లు విడుచును? విడువదు. కావున కారణశరీరమునకు సంబంధించిన భావలింగము తురీయాతీతమునందు భావింపఁబడుట యుచితమేయగును. ఇదిగాక స్థూలసూక్ష్మకారణములను మూఁడుశరీరములు జాగ్రత్స్వప్నసుషుప్తులను మూడవస్థలయందు స్పష్టముగా గోచరించుటంజేసి యామూఁడవస్థలు మూడు శరీరములకు సంబంధించినవని చెప్పఁబడుచున్నవిగాని యాశరీరములు నాయా యవస్థలయందుమాత్రమే యుండుగాని యితరావస్థలయందు నుండవను నియమము లేదు. కావున నిట్టి శంకకు నవకాశము లేదు.

మూ॥ ఆణవం మాయికంచైవ కార్మికంచ యథాక్రమం।
మలత్రయమనాదీదం తనుత్రయ గతంభవేత్॥ ౫౧

తా॥ ఆణవము, మాయికము, కార్మికము నను ననాదులగు నీమూఁడుమలములును, కారణము, సూక్ష్మము, స్థూలమునను మూఁడు శరీరముల నాశ్రయించియుండును.

మూ॥ తనుత్రయగతానాది మలత్రయమిదం గురుః।
దీక్షాత్రయేణ నిర్దగ్ధ్వాలింగత్రయ ముపాదిశేత్॥ ౫౨

తా॥ గురువు మూఁడుశరీరముల ననాదిగా నాశ్రయించియున్న యీమూఁడు మలములను వేధా మనుక్రియలను మూఁడు దీక్షలచే దహించి యిష్టప్రాణభావములను మూఁడులింగములను నామూఁడు శరీరములకు ధరింపఁజేయవలయు.

మూ॥ పూజయన్నిష్టలింగంతు నిధ్యాయన్ ప్రాణలింగకం।
భావయన్భావలింగం వై మృత్యుపాశాంశ్ఛినత్తిసః॥ ౫౩

తా॥ ఇష్టలింగమును పూజించుచును, ప్రాణలింగమును ధ్యానించుచును, భావలింగమును భావించుచును నుండువాడు మృత్యుపాశములను ఛేదించి ముక్తినొందును.

మూ॥ సర్వదేవ మయంలింగం తస్మిన్నాథాత్ శివస్స్వయం।
అనుగ్రహాయ వసతి తస్మాల్లిగం ప్రపూజయేత్॥

తా॥ లింగము సర్వదేవాత్మకమైనది. అట్టిలింగమునందు ప శ్వరుఁడు లోకానుగ్రహము గోరి వసించుచున్నాఁడు. కావున, లిం గమును పూజింపవలయు.

మూ॥ పృథివ్యాం యాని తీర్థాని పుణ్యాన్యాయతనాని చ।
లీయన్తే లింగమూలేతు తస్మాల్లింగం ప్రపూజయేత్॥

తా॥ భూమియందుగల సకలతీర్థంబులును లింగము యొ మొదట గలవు, గావున లింగమును బూజింపవలయు.

మూ॥ ఆకాశం లింగమిత్యాహుః పృథివీతస్య పీఠికా।
ఆలయస్సర్వ భూతానాం లయనాల్లింగ ముచ్యతే॥
యస్తు పూజయతే నిత్యం లింగం త్రిభువనేశ్వరం।
ససర్వమోక్ష రాజ్యస్య క్షిప్రంభవతి భాజనం॥

తా॥ ఆకాశమే లింగంబును దానికి భూమియె పీఠంబును సకలభూతకోటికి నావాసంబుగానను, సర్వమునకు లయస్థానము నను లింగమని చెప్పఁబడును. అట్టిలింగమును పూజించువాఁడు మగుమోక్షసామ్రాజ్యమునకును పాత్రుఁడగును.

మూ॥ సర్వేలింగమయాలోకాస్సర్వం లింగేప్రతిష్ఠితం।
తస్మాత్సం పూజయేల్లింగం యదిచ్ఛేత్సిద్ధిమాత్మనః॥

తా॥ సర్వలోకంబులును లింగరూపంబులు. సర్వంబును మునందు నిలిచియున్నది. కావున మోక్షసిద్ధిని కోరినవాఁడు మును బూజింపవలయు.

మూ॥ హన్యాత్కృద్ధోపిచాకాశం క్షుధార్తః ఖాదయేద్విషం।
త్యక్త్వాలింగార్చనం మూఢైర్నో భక్తవ్యంకదాచన॥

తా॥ కోపించి యాకాశంబును గొట్ట నారంభించుట యెట్లు నిరర్థకమో, ఆకలిగొని విషము భక్షించినచో నదియెట్టు లనర్థకరమో అట్లె అశుచ్యాది సమయములయందైనను లింగార్చనము సేయక భుజింపగూడదు. అట్లు భుజించెనేని యది నిరర్థకమేగాక యనర్థకరంబు నగునని యెఱుంగవలయు.

మూ॥ శివలింగస్వరూపంచ మహిమానంచ శాశ్వతం।
న్యబోధయం దేవగురో కిముతశ్రోతు మిచ్ఛసి॥ ౬౦

తా॥ ఓబృహస్పతీ! నీకు శివలింగముయొక్క స్వరూపమును మహిమనుగూడ దెలిపితిని. ఇఁకమీద నెద్దాని వినఁగోరుదువో అడుగుము.

ఇతి శ్రీచంద్రజ్ఞాన ఉత్తరభాగే
శివశాసనే
క్రియాపాదే
తృతీయ పటలః



అథ
చతుర్థ పటలః

బృహస్పతిరువాచ = బృహస్పతి తిరుగా నిట్లని యడిగెను.

మూ॥ కరుణాకరసర్వజ్ఞ భక్తానుగ్రహతత్పర।
సర్వాగమామృతపథేఽనంతరుద్రనమోస్తుతే॥ ౧
ధన్యోస్మి శివలింగస్య వైభవాకర్ణనాదహం।
లక్షణం [illegible] నుగ్రహాత్॥ ౨

తా॥ దయాశాలివి, సర్వజ్ఞుఁడవు, భక్తుల ననుగ్రహింపఁజేయ శక్తిగలవాఁడవును, సర్వమగు నాగమామృతమునకు సాగరమ్ముతీరు వాఁడవును నగు నోయనంతరుద్రా! నీకు నమస్కారము. శివ్వులైన యొక్క వైభవము వినుటంజేసి యేను ధన్యుండనైతి. ఇఁక జం మాహాత్మ్యముం దెలిపి యనుగ్రహింపుము.

మూ॥ అహోనిబోధయామ్యద్య శృణుజంగమవైభవం।
నిగూఢమాగమాంతేషు యజ్ఞాత్వామృతమశ్నుతే॥

తా॥ ఓబృహస్పతీ! ఆశ్చర్యజనకమైన జంగమవైభ నీకు దెలిపెదను. వినుము. ఆగమాంతములయందు రహస్యము యీమహిమను వినినవాఁడు ముక్తి నొందును.

మూ॥ జంగమం స్థావరం చేతి శంభోరూపద్వయం స్మృతం।
స్థావరంచ స్వయం వ్యక్తం ప్రతిష్ఠితమితిద్విధా॥
స్వయం వ్యక్తం తత్రభవేత్కాశీవిశ్వేశ్వరాదికం।
ప్రతిష్ఠితం కర్షణాద్యైస్సంస్కృతం మానుషైర్భవేత్।

తా॥ స్థావరము, జంగమము నని పరమేశ్వరునకు రెండు ములు గలవు. అందు స్వాయంభువము, ప్రతిష్ఠితము నని స్థా రెండు విధములు. కాశీవిశ్వేశ్వరలింగము మొదలైనవి స్వాయం ములును, మనుష్యులు కర్షణాదిసంస్కారములతో ప్రతిష్ఠించిన ములు ప్రతిష్ఠితములు నగును.

మూ॥ జంగమం ద్వివిధం ప్రోక్తం మాంత్రికం సహజంత్వితి।
మాంత్రికం మంత్రసామర్థ్యాదావాహిత ముదీరితం॥
ధ్రియమాణం మహాన్నైవైశ్వరలింగాదికం యథా॥
సహజం జంగమం మాహేశ్వర ఇత్యభిధీయతే॥

తా॥ మాంత్రికమనియు, సహజమనియు జంగమ రెండు విధములు. అందు మంత్ర సామర్థ్యమువలన నావా

సేయఁబడిన చరలింగములు. అనగా మహాశైవులు ధరించునవి. తది తరులు పీఠముమీదనునిచి పూజింపగ్రహించిన బాణలింగము మొద లైనవియు మాంత్రికములని, చెప్పఁబడును. ఇఁక మాహేశ్వరుఁడే సహజజంగమరూపమని చెప్పఁబడును.

మూ॥ మాహేశ్వరశ్చరోభక్తశ్శైవో జంగమ ఇత్యపి।
సహజస్యాభిధానాఽ భవంతీశ్వరశాసనాత్॥ ౮

తా॥ మాహేశ్వరుఁడు, చరుఁడు, భక్తుఁడు, శైవుఁడు జంగ ముఁడు, శివయోగి యనునీ మొదలైనవి పర్యాయపదములగును.

మూ॥ బ్రహ్మచారీ గృహీచైవ నిరాభారీతి తేత్రయః।
యథోత్తరం విశిష్యన్తే పూజనీయాయథావిధి॥ ౯

తా॥ ఆమాహేశ్వరులు బ్రహ్మచారియనియు, గృహస్థుఁడనియు నిరాభారియనియు మూఁడువిధములుగా నుందురు. వీరిలో బ్రహ్మచారి కన్న గృహస్థుఁడును, గృహస్థునికన్న నిరాభారియు నధికులు. గాన వారిని తగునట్లు పూజింపవలయు.

మూ॥ వక్ష్యామిభక్తిచిహ్నాని ప్రీతిరుద్రాక్షధారణే।
భస్మత్రిపుండ్రేవిశ్వాసశ్శ్రద్ధాపంచాక్షరేశుభే॥ ౧౦
ఆసక్తిశ్శివశబ్దేచాత్యాదరోలింగధారణే।
భక్తాంతరే పరాప్రీతిశ్శివకార్యేమనోజయః॥ ౧౧
శైవశాస్త్రేపరాశ్రద్ధాతదభ్యాపనమన్వహం।
స్వయమధ్యయనంచాపి భక్తలక్ష్మాణిసిళ్చను॥ ౧౨

తా॥ ఇప్పుడు భక్తిచిహ్నములు చెప్పెద వినుము. అవి యెవ్వి యనిన, రుద్రాక్షధారణమునందుఁ బ్రీతియు, భస్మత్రిపుండ్రమునందు విశ్వాసంబును పంచాక్షరమంత్రమునందు శ్రద్ధయు, శివశబ్దమునందు నాసక్తియు, శివలింగధారణమునందు నత్యాదరంబును, శివభక్తునందు పరమానురాగంబును, శివకార్యంబునందు పరమోత్సాహంబును,

శివాగమములయందు నధికవిశ్వాసంబును, శివాగమముల
జెప్పుటయు, తాను జదువుచుండుటయు నను నివి శివభక్తు
లని నిశ్చయింపుము.

మూ॥ తేషాం బాహ్యాని చిహ్నాని దశసంతి బృహస్పతే।
ప్రథమం భస్మరుద్రాక్షలింగధారణమీరితం॥
ద్వితీయం గురుసేవాచ శివస్తోత్రం తృతీయకం।
నామోచ్చారణమీశస్యచతుర్థం పరికీర్తితం॥
పంచమం దేవదేవస్య పూజనం సముదీరితం॥
షష్ఠం శివాగమార్థాను సంధానమితిచోదితం॥
తథాశివపురాణానాం శ్రవణం సప్తమంవిదుః।
నమస్కారస్తు భక్తానామష్టమం ప్రథితంఖలు॥
నవమం శివభక్తానాం గృహాభోజనమీరితం।
దానంచదశమంజ్ఞేయం శివభక్తేగురావపి॥
ఏవంబాహ్యానిచిహ్నాని కథితానిద శైవతు॥

తా॥ ఓబృహస్పతీ! ఆభక్తులకు బాహ్యచిహ్నము
గలవు. వానిలో భస్మ రుద్రాక్ష శివలింగధారణము మొదటి
సేవ రెండవది. శివస్తోత్రము మూడవది. శివనామసంకీర్తనమ
వది. శివపూజ ఐదవది. శివాగమములలోని యర్థము ననుసం
ఆఱవది. శివపురాణములను వినుట యేడవది. భక్తులకు న
రము సేయుట యెనిమిదవది. తనయింటియందు శివభక్తులను
జేయుట తొమ్మిదవది. శివభక్తులకును, గురువునకును
సేయుట పదియవది. ఇవి బాహ్యములగు భక్తిచిహ్నము
గ్రహింపుము.

మూ॥ త్రీణ్యాంతరాణిచిహ్నాని కథితాని మహాత్మనాం॥

[illegible] ప్రథమోజపః।

పూజాచమానసీజ్ఞేయా ద్వితీయా పరమేశితుః॥ ౧౯
సాక్షాత్కారస్తృతీయస్తు స్వాంతరే పరమేశితుః॥

తా॥ ఈచెప్పిన బాహ్యచిహ్నములుగాక, భక్తులకు నభ్యంతర చిహ్నములు మూడు గలవు. వానిలో మానసికమగు జపము మొదటిది. పరమేశ్వరునకు మానసపూజసేయుట రెండవది. తనహృదయమునందు పరమేశ్వరరూపము నెప్పుడు భావించుచుండుట మూడవదియు నగును.

మూ॥ అంతరాణ్యపిబాహ్యానియేషాంసంతియదాపునః। ౨౦
తదాపరాణిచిహ్నాని దశ తేషాంభవన్తిహి॥
కంఠేవికారః ప్రథమం గద్గదాఖ్యం ద్వితీయకం॥ ౨౧
జిహ్వాస్పందస్తృతీయంతుస్ఫురణంత్వోష్ఠయోరపి।
కంపనంచశరీరస్యచతుర్థం భక్తిలక్షణం॥ ౨౨
రోమాంచఃపంచమంజ్ఞేయం షష్ఠస్స్వేదోపికీర్తితం।
స్ఖలనం సప్తమంజ్ఞేయమష్టమం బాష్పనిర్గమః॥ ౨౩
రోదనం నవమంచిహ్నం దశమం పారవశ్యకం।
ఏతానిదశచిహ్నానిభక్తేరుక్తాని శూలినా॥ ౨౪
ఉక్తాన్యేతానిచిహ్నానియేషాంసంతి మహాత్మనాం।
తే భక్తాశ్శంకరేజ్ఞేయాస్సర్వలోకైకపావనాః॥ ౨౫

తా॥ ఈచెప్పఁబడిన యాంతరచిహ్నములు, బాహ్యచిహ్నములును గలవారలకు మఱియుఁ బదిలక్షణములు గలుగును. అవి యెవ్వియనిన, కంఠమునందు వికారము గలుగుట మొదటిది. గద్గదస్వరము రెండవది. నాలుక, పెదవులును గదలుచుండుట మూడవది. శరీరము వడకుట నాల్గవది. రోమములు గగుర్పొడుచుట యైదవది చెమట గలుగుట యాఱవది. తొట్రుపాటు ఏడవది. కన్నీరు వెల్వడుట యెనిమిదవది. రోదనము తొమ్మిదవది. మైమఱచుట పదియవది.

ఈపదియును నంతరంగభక్తిచిహ్నములగును. ఇట్టి లక్షణములు
శివభక్తులు సర్వలోకమును పవిత్రము గావింతురు.

మూ॥ అపారోభక్తమహిమాతద్వక్తుం కేనశక్యతే।
స్వభక్తాన్దేవ దేవోపి యత్స్వస్మా న్మను తేఽధికాన్॥

తా॥ అనంతమగు శివభక్తుల మహిమమును వచింప నెవ్వరిక
ఏలన, పరమేశ్వరుండును తనభక్తులు తనకంటెనధికులని తలంచు
డుగదా?

మూ॥ భిన్దన్తి శైలానుదధీన్పిబన్తి
వ్యత్యాస యన్తి క్షితి మన్తరిక్షం।
తృణీకృతబ్రహ్మ పురన్దరాణాం
కిందుష్కరం శంకర కింకరాణాం॥

తా॥ శివభక్తులు పర్వతముల భేదించుచున్నారు. సముద్ర
పానము చేయుచున్నారు. భూమ్యాకాశములను తలక్రిందు సేయు
న్నారు. బ్రహ్మేంద్రాదులను తృణముగాదలంచు శంకరకింకరు
నసాధ్యమగుపని యేమికలదు? పరశురాముడు క్రౌంచగిరిని భేది
టయు, అగస్త్యుడు సముద్రముల పానము సేయుటయు, ఆమహర్షి
హైమవతీ వివాహసమయమునందు, సకల భూతకోటియు హి
త్పాంతము సేరుటచే నుత్తరపుదిశను క్రుంగినభూమిని శివా
తానుమాత్రము దక్షిణపుదిశ కేగి సరిపరుచుటయు మొదలగు కృ
ములు శివభక్తి ప్రభావముననే చేసిరిగాన శివభక్తుల మహిమ
వచింపశక్యముగాదని భావము.

మూ॥ అగస్త్యః కుంభజన్మాతు శివభక్త్యై వ కేవలం।
పపౌసముద్రమతులం శివశక్త్యైవ బృంహితః॥

తా॥ కడవయందుఁ బుట్టిన యగస్త్యుండు కేవలము శివ
చేతనే తనయందు శివునిశక్తి ప్రవేశించుటంజేసి సకలమగు సము
మును పానముచేసెను.

మూ॥ పితృహత్యాదిమోక్షాయ యేషాం వైపర్యవస్యతి ।
ఘటితాఘటనాస్సర్వే ప్రసిద్ధాఉత్తమోత్తమాః॥ ౨౯

తా॥ శివభక్తులుచేసిన పితృహత్యయు మోక్షమునకు సాధనమగుచున్నది. ఎట్లన, పూర్వకాలమున, కాటకోటడనునొక గొల్లవాఁడు మేకపెంటికను లింగముగా భావించి పాలతోనభిషేకము సేయుచుండగా వానితండ్రివచ్చి నవ్వుచు నామేకపెంటికను కాలితోదన్నెను అదిగాంచి వానిపుత్రుండు కోపించి గండ్రగొడ్డలితో తనతండ్రి తల డొల్లి నేలపడునట్లు వ్రేసెను. దానితో తనదు సంసారవ్యాఘ్రంబు తలయు దెగిపోయెనో యన నాకాటకోటండు శివానుగ్రహంబును జేసి ముక్తుండయ్యెను. అని పురాణగాథగలదు. మఱియు ఘటితమైనదాని విఘటనసేయుటయందును, విఘటనము గలవానిని సంఘటన సేయుటయందును శక్తిగలవారు శివభక్తులని యెఱుంగనగును.

మూ॥ అణుర్మహత్వంసంయాతి మహచ్చాణుత్వమావ్రజేత్ ।
స్థలంజలధితాంయాతి జలధిస్స్థలతాంవ్రజేత్ ॥ ౩౦

సంకల్పమాత్రతోయేషాం శివానుభవశాలినాం ।
మహిమావాఙ్మనోదూరస్తేషాం కైర్వక్ష్యతేకథం॥ ౩౧

తా॥ శివానుభవము గల మహనీయుల యొక్క సంకల్పమాత్రముచేత అణువు మహత్తుగాను, మహత్తు అణువుగాను, స్థలము సముద్రముగాను, సముద్రము స్థలముగాను నగును. అట్టి మహాత్ములయొక్క వాఙ్మనసులకు నందని మహిమము నెవ్వారేవిధమునఁ జెప్పఁగలరు? ఎవరలును నెట్లును జెప్పఁజాలరు.

మూ॥ తస్మాత్సర్వోత్తమాభక్తాశ్శివేనైవోదితంపురా ।
యద్యదిచ్ఛంతిమేభక్తాస్త్రైలోక్యేపిచదుర్లభం ॥ ౩౨
తత్సద్యస్సాధయిష్యామి వ్రతమేతత్సదామమ ।

తా॥ కావున, నాభక్తులు సర్వాధికులనియు, నాభక్తు దురో అది త్రైలోక్యంబున నందరానిదైనను దానినప్పుడె నా నా వ్రతమనియు శివుఁడె చెప్పియుండెను.

మూ॥ ఐహికాముష్మికాభోగా మోక్ష స్తత్సంగతో భవేత్।
భక్తసంగస్తు సర్వేషాం సర్వకామఫలప్రదః ॥
తత్పాదపాంసుభిః పూతం భవనం చేతరద్వనం ॥

తా॥ ఐహికములు నాముష్మికములు నగు భోగము మోక్షంబును భక్తసేవచే కలుగును. భక్తజనసాంగత్యము సక లకు సర్వఫలంబుల నొసంగును. మఱియు, శివభక్తుల పాదధూ పవిత్రమైనదే భవనమనియు, కడమది వనమనియు ననఁబడును.

మూ॥ తద్యథాశక్తి సంపూజ్యాశ్శివభక్తాహి తేప్సునా।
యదమీమానుషాకారాః ప్రత్యక్షపరమేశ్వరాః॥

తా॥ శివభక్తులు మనుష్యరూపముదాల్చిన ప్రత్యక్షపరమేశ్వ రులేగాన తనకు హితము గోరినవాఁడు శివభక్తులను శక్తికొలది ఎ ప్పుడు పూజించుచుండవలయు.

మూ॥ భక్తేఽధికాస్వేష్టలింగాదుత్తమాభక్తిరుచ్యతే।
భక్తేష్టలింగయోస్తుల్యామధ్యమేతినిగద్యతే॥
భక్తేన్యూనాస్వేష్టలింగాత్కనిష్ఠాభక్తిరీర్యతే।
తస్మాద్బుధఃకుశలోనిత్యముత్తమాం భక్తిమాశ్రయేత్॥

తా॥ తన యిష్టలింగముమీఁదికన్న భక్తునందు నధికభక్తిగ యుంట యుత్తమభక్తియని చెప్పఁబడును. తన యిష్టలింగముమీఁ భక్తునిమీఁదను సమానమగు భక్తిగలిగియుంట మధ్యమభక్తి యెన్నఁబడును. తనయిష్టలింగముకంటె భక్తునందు తక్కువభక్తిగ యుంట కనిష్ఠభక్తియని చెప్పఁబడును. కావున బుద్ధిమంతుఁడు ఉత్త భక్తినె సంపాదింపవలయు. మాహేశ్వరుని నె యధికముగాఁ బూ వలయుననుట.

మూ॥ సర్వతీర్థాభిషేకాచ్చ సర్వయజ్ఞవిధానతః।
సర్వదేవారాధనాచ్చ భక్తపూజాగరీయసీ॥ ౩౮

తా॥ సకలపుణ్యతీర్థములయందు స్నానము చేయుటకంటెను, సర్వయజ్ఞములుసలుపుటకంటెను, సర్వదేవతలనుపూజించుటకంటెను, శివభక్తులను పూజించుట అధికఫలప్రదమగును.

మూ॥ భక్త్యావంకురితాయాం బంధుమతిర్భక్తపుంగవే భవతి।
తస్యాంతు పుష్పితాయాం భక్తే నరనాథభావనోదేతి॥ ౩౯
ఫలితాయాం కిల తస్యాం భక్తస్సాక్షాచ్ఛివస్స్ఫురతి।
ఏవంభక్తివిశేషాత్పుంసాం భక్తోహిభాసతేబహుధా॥ ౪౦

తా॥ శివభక్తి యంకురించినమీఁద శివభక్తుఁడు బంధువుఁడుగా దోఁచును. ఆభక్తి యధికమైనప్పుడు భక్తుఁడు ప్రభువుగాదోఁచును. మఱియు నాభక్తి సంపూర్ణమైనప్పుడు శివభక్తుఁడు సాక్షాత్తు శివుఁడుగానె దోఁచును. ఇట్లు తనకుగల భక్తియొక్క తారతమ్యమువలన శివభక్తుఁడు నానావిధములుగా గనఁబడుచుండును.

మూ॥ తస్మాద్గ్రాహ్యం ధనం భూయస్తస్మైదేయంచ సర్వదా।
భక్తాద్భక్తాయ నాన్యస్మాదిత్యేవం శివశాసనం॥ ౪౧

తా॥ ధనమును భక్తునివల్లనె గ్రహింపవలయు. భక్తునకే ఇయ్యవలయుగాని యితరునివల్ల గ్రహించుటయు, ఇతరునకు నిచ్చుటయుఁ గూడదని శివశాసనము గలదు.

మూ॥ యస్తుమల్లాంఛనధరస్సచపూజ్యోయథాహ్యహం।
భక్తద్రోహీమమద్రోహీత్యేతద్ధి శివశాసనం॥ ౪౨

తా॥ నాలాంఛనములైన భస్మరుద్రాక్షశివలింగములను ధరించినవానిని నన్నుఁ బూజించినట్లు పూజింపవలయు. నాభక్తునకు ద్రోహము చేసినవాఁడు నాకు ద్రోహము చేసినవాడే యగునని శివశాసనము గలదు.

మూ॥ బంధవోమమభక్తాస్స్యుర్భక్తానాంబంధురస్మ్యహం।
ఇతినిశ్చయవాన్భక్త ఇత్యే తచ్ఛివశాసనం॥

తా॥ నాకు శివభక్తులే బంధువులు. నేను శివభక్తులకే
వుఁడను. అను నిశ్చయభావముగలవాఁడు భక్తుఁడగుగాని యి
నాభక్తుఁడుగాఁడని శివశాసనము గలదు.

మూ॥ కాంక్షేప్రసాదం భక్తానాం భక్తాఏవగతిర్మమ।
భక్తదాస్యంభావనీయమిత్యేతచ్ఛివశాసనం॥

తా॥ నేను శివభక్తుల యనుగ్రహము గోరుచున్నాను.
శివభక్తులుదక్క వేరుగతిలేదు. నేను శివభక్తులకు దాసుఁడను.
భక్తుఁడెల్లపుడు భావించుచుండవలయునని శివశాసనము గలదు.

మూ॥ దూరేవిలోక్యమద్భక్తా నభిగమ్యాభివాద్యచ।
గృహమానీయ యష్టవ్యమిత్యేతచ్ఛివశాసనం॥

తా॥ దూరమునందుండగానె నాభక్తులనుచూచి యె
నమస్కరించి, యింటికి గొనివచ్చి, శక్తికొలది పూజింపవల
శివశాసనము గలదు.

మూ॥ భక్తోలోకహితార్థీస్యాదహంభక్తహితేరతః।
ఇతిభక్తాన్సుయష్టవ్యమిత్యేతచ్ఛివశాసనం॥

తా॥ భక్తుఁడు లోకహితము గోరువాఁడు. నేనైననో
హితమును గోరువాఁడను. ఈనిశ్చయము నెఱింగి భక్తులను
బూజింపవలయునని శివశాసనము గలదు.

మూ॥ మద్భక్తానసమర్చ్యైవ మత్పూజాక్రియతేయది।
సాపూజావిఫలైవస్యాదిత్యేతచ్ఛివశాసనం॥

తా॥ నాభక్తులను బూజింపక నన్నుమాత్రము పూజించి
అట్టిపూజవ్యర్థమేయగునని శివశాసనము గలదు.

మూ॥ తదాత్మహితమాకాంక్షమాణో భక్తాన్ ప్రపూజయేత్।
తేషాం యథా మనస్తృప్తిస్సైవ పూజా నిగద్యతే॥ ౪౮

తా॥ కావున, తనకు మేలుకోరినవాఁడు భక్తులను పూజింపవలయు. భక్తుల మనస్సు సంతోషపెట్టుటయే వారిని పూజించుటయని యెఱుంగవలయు.

మూ॥ ఇదం తే భక్తమాహాత్మ్యం భోగమోక్షార్థసిద్ధిదం॥
అబ్రువం సంగ్రహేణాథ కిమన్యచ్ఛ్రోతుమిచ్ఛసి॥ ౫౦

తా॥ భోగమోక్షసాధనమగు శివభక్తమహిమమును సంగ్రహముగా నీకిపుడు చెప్పితిని. ఇఁకమీఁద నెద్దాని వినఁగోరుదువో తెలుపుము.

ఇతి శ్రీచంద్రజ్ఞానే
ఉత్తరభాగే
శివశాసనే
క్రియాపాదే.
చతుర్థః పటలః.

పంచమః పటలః
ఆరభ్యతే.

బృహస్పతిరువాచ = బృహస్పతి తిరుగా నిట్లని యడిగెను.

మూ॥ అశేషజ్ఞాననిలయ లోకానుగ్రహతత్పర।
అనంతమహిమాంభోధేఽనంతరుద్ర నమోస్తుతే॥ ౧

తా॥ సకలజ్ఞానములకు స్థానమైనవాఁడవును, లోకముల ననుగ్రహింప నాసక్తి గలవాఁడవును, అనంత మహిమమునకు సాగరముం బోలువాఁడవు నగు నోయనంత రుద్రుఁడా, నీకునమస్కారము.

మూ॥ మహిమాన మిహానంతం భక్తానాం శివయోగినాం।
కృతకృత్యోస్మి సంజాత ఆకర్ణ్య శ్రీమదాననాత్॥

తా॥ శివధ్యాన పరులగు భక్తులయొక్క యనంతమగు మమునుమీవలన విని కృతార్థుఁడనైతిని.

మూ॥ శుశ్రూషురద్య భూమానంపాద తీర్థప్రసాదయోః।
తమప్యావేద్య విశ్వేశకృప యానుగృహాణమాం॥

తా॥ ఇప్పుడు పాదతీర్థముయొక్కయు, ప్రసాదముయొక్క మహిమమును వినగోరు చున్నానుగాన దయతో వీనినిగూడ యనుగ్రహింపుము.

అనంతరుద్ర ఉవాచ = నావిని యనంతరుద్రుఁడిట్లనియె.

మూ॥ శ్రుణుతే కథయిష్యామి పాదతీర్థ ప్రసాదయోః।
స్వరూపమపి మాహాత్మ్యమీశ్వ రేణ ప్రకాశితం॥

తా॥ పాదతీర్థ ప్రసాదములస్వరూపమును, మాహాత్మ్య పూర్వమీశ్వరుండు తెలిపియుండెను. దానిని నీకుఁ జెప్పుచున్నా వినుము.

మూ॥ పాదతీర్థంత్రిథా శంభోర్గురుజంగ మయోరపి।
దీక్షాశిక్షా జ్ఞానమితి త్రిసంజ్ఞం తద్భవత్యహో॥

తా॥ గురుపాదోదకము, శివపాదోదకము, మహేశ్వర పా దకమునని పాదతీర్థము మూఁడువిధములు. ఈమూడిటికిని దీక్షాపా దకమనియు, శిక్షాపాదో దకమనియు, జ్ఞానపాదో దకమనియు మా పేర్లుగలవు.

మూ॥ పాదతీర్థం సదా పేయం భవబంధ ముముక్షుభిః।
గురోరపీవ లింగస్య చరస్యాపి విశేషతః॥

తా॥ సంసారబంధముక్తిని గోరువారు గురువుయొక్కయు, ఇష్టలింగముయొక్కయు, మాహేశ్వరునియొక్కయు పాదోదకమును పానము సేయుచుండవలయు. ఎట్లన,

మూ॥ గురోశ్చరస్యచాలాభ ఇష్టలింగ పదోదకం।
లబ్ధ్వా గుర్వాది పాదోదం భావయేన్మనసైవతత్॥ ౭

తా॥ గురువుగాని, మాహేశ్వరుఁడుగాని యిద్దఱును దొరకనప్పుడు ఇష్టలింగపాదోదకమునే గురుచరుల పాదోదకముగాగూడ భావించి యద్దానినే పానము సేయవలయు.

మూ॥ చరవర్జం గురోర్లాభేలబ్ధ్వాగురుపదోదకం।
గురుజంగమపాదోదం లబ్ధవానితిభావయేత్॥ ౮

తా॥ మాహేశ్వరుఁడు దొరకక గురుఁడుమాత్రమే లభించినప్పుడు గురుపాదోదకమునే మాహేశ్వరపాదోదకముగా గూడ భావించి గ్రహించి గురుచరుల పాదోదకమును గ్రహించితిననియే భావింపవలయు.

మూ॥ గురోశ్చరస్యలాభేచలబ్ధ్వాచరపదోదకం।
తదేన గురుపాదోదమితి మత్వాపిబేత్తదా॥ ౯

తా॥ ఇఁక గురుఁడు, మాహేశ్వరుఁడు నిద్దఱును సంభవించినప్పుడు మాహేశ్వరపాదోదకమునే గ్రహించి యదియే గురుపాదోదకంబునని భావింపవలయు. ఇష్టలింగమెల్లప్పుడును సన్నిహితమేగాన గురుచరులు సంభవించినను, సంభవింపకున్నను ఇష్టలింగపాదోదకము నిత్యము గ్రాహ్యమని భావము.

మూ॥ పాద్యం దత్వావిభోస్తస్యగృహ్ణీయాత్పాదతోజలం।
శతధారేణమంత్రేణపంచాక్షరయుతేనచ॥ ౧౦

ధృత్వాశిరసిపాదాంబుమహత్ఫలమవాప్నుయాత్।
ఋతం సత్యమితిప్రోక్య నాలఫలమస్నుతే॥ ౧౧

తా॥ పరమేశ్వరుని పాదములయందు పాద్యమొసఁగి యా మును శతధారమను మంత్రమును, పంచాక్షరీమహామంత్రమును చుచు శిరమున జల్లుకొనునెడ మహాఫలంబు గలుగును. ఆజలం బుతగ్ంసత్యం అనుమంత్రముతో పానముచేయునెడ అనంతఫ గలుగును.

మూ॥ అకాలమృత్యుమథనం సర్వవ్యాధివినాశనం।
సర్వపాపోపశమనం శంభోః పాదోదకం శుభం॥

మంగళం సర్వమాంగల్యం సర్వపావనపావనం।
దుష్టగ్రహోపశమన మిష్టసిద్ధిప్రదాయకం॥

సర్వదుఃఖప్రశమనం సర్వోపద్రవనాశనం।
సర్వసిద్ధిప్రదం సద్యస్సర్వేషాం ముక్తిదాయకం॥

తా॥ పరమేశ్వరుని పాదోదకమెట్టిదనిన, అకాలమృత్యు శమింపఁజేయునదియు, సర్వవ్యాధులను దొలగించునదియు సకల ములనడంచునదియు, సర్వమంగళకరములలో నెల్లమంగళకరమైన పావనములలో నెల్ల పావనమైనదియు, దుష్టగ్రహములను బారద నదియు, ఇష్టసిద్ధి నొసఁగునదియు, సర్వదుఃఖముల వారించునది సర్వోపద్రవములఁ బోకార్చునదియు, సర్వసిద్ధుల గలిగించునది ముక్తి నొసఁగునదియు నగునుగాన నిట్టిదింకొక్కటి లేదు.

మూ॥ ఏకమూర్తేస్త్రయోభాగాః గురుర్లింగంచజంగమః।
తదేవం గుణకం గ్రాహ్యం గురుజంగమయోరపి॥

తా॥ గురులింగజంగమములు మూడు నీశ్వరరూపము గురుచరుల పాదోదకంబు నిట్టిదేయని గ్రహింపవలయు.

మూ॥ శోషణం పాపసంకస్య దీపనం జ్ఞానతేజసః।
గురోః పాదోదకం చైవ సంసారద్రుమనాశనం॥

తా॥ లోకమునందు బురుదను పలచనగాఁ జేయుటయు, దీపము నార్పుటయు, చెట్లనుఁ బెంచుటయు, జలముయొక్క స్వాభావ గుణమైయున్నది. గురుని పాదజలమైననో పాపమను బురద నెండించుచును, జ్ఞానమనుదీపమును వెలుగఁజేయుచును, సంసారమనువృక్షమును నశింపఁజేయుచునున్నది. ఇది యెంత చిత్రమో? చూడుము.

మూ॥ సర్వతీర్థాభిషేకేయాశుద్ధిర్మనసిజాయతే।
గురోరంఘ్రిస్పర్శజలే శిరసాధారితేహిసా॥ ౧౭

తా॥ సకలతీర్థములయందు స్నానముచేయగా నెట్టి పవిత్రత గలుగునో గురుని పాదజలమును శిరమున ధరింపగా నట్టి పవిత్రత సంభవించును.

మూ॥ సప్తసాగరపర్యన్తం తీర్థస్నాన ఫలంసచా।
గురోరంఘ్రి పయోబిందు సహస్రాంశం నపూరయేత్॥ ౧౮

తా॥ సప్త సముద్రముల వరకుగల సకల తీర్థములయందు స్నానము సేయుటంజేసి గలుగుఫలము గురుని పాదతీర్థముయొక్క యొకబిందువులోని సహస్రాంశమునైన బోలనేరదు.

మూ॥ చరపాదోద మహిమావర్ణితుంకేన శక్యతే॥
తద్విమోచయితుం సద్యశ్శక్నుతే యచ్చరాచరం॥ ౧౯

తా॥ మాహేశ్వరపాదోదకముయొక్క మహిమను వర్ణింప నెవ్వరితరమగును? ఏలన, మాహేశ్వర పాదోదకము చరాచరాత్మకమగు జగమునంతను ముక్తినొందింపఁ జాలినదిగదా?

మూ॥ అథవక్ష్యే ప్రసాదస్య రూపంతద్వైభవంశృణు।
గురులింగ జంగమానాం భుక్తశేషః ప్రసాదకః॥ ౨౦

తా॥ ఇఁకమీఁద ప్రసాదముయొక్క స్వరూపమును, మహిమమును చెప్పుచున్నాను. వినుము. గురులింగ జంగమముల భుక్తశేషము ప్రసాదమని చెప్పఁబడును.

మూ॥ శుద్ధశిద్ధ ప్రసిద్ధాఖ్యస్ఫుహి ముక్త్యైకసాధనః।
ద్వయోస్త్రయాణాం వాలాభే గ్రాహ్యోయం పాదతీర్థ

తా॥ ఇంక, శివప్రసాదము శుద్ధమనియు, గురుప్రసా సిద్ధమనియు, చరప్రసాదము ప్రసిద్ధమనియు, జెప్పఁ బడుచుండు ప్రసాదమే ఇట్టి ముక్తికిఁబరమ సాధనమైనది. గురుచరు లిద్దఱు వారిలో నొక్కరుమాత్రముగాని సంభవించినప్పుడు లోగడ పాదతీర్థముంబలె ప్రసాదముగూడ గ్రహింపవలయు. అనగా, గ చరులిద్దఱు సంభవింపనప్పుడు శివప్రసాదమునె త్రివిధప్రసాద భావించి గ్రహింపవలయును. గురుచరులిద్దఱు సంభవించిన చర ప్రసాదమునె గురుప్రసాదముగాగూడ భావించి గ్రహింప యును. చరుడులేక గురుఁడుమాత్రము సంభవించినప్పుడు గురు మునె చరప్రసాదముగాగూడ భావించి గ్రహింపవలయునని యెఱు వలయును.

మూ॥ శివేనభుక్తంభుంజీయాత్తత్పీతంహిజలంపిబేత్।
శివాఘ్రాతం సదాజిఘ్రేదేషధర్మస్సనాతనః॥

తా॥ శివుఁడు భుజించిన ప్రసాదమునే భుజింపవలయు శివుఁడు పానముసేసిన జలమునే పానముసేయవలయును. శివుఁడా ణించిన పుష్పాదికమునె వాసనచూడవలయును. అనఁగా శివు నర్పింపక యేదైన ననుభవింపరాదనుట. ఈధర్మము సనాతనమై శ్రు॥ రుద్రేణాత్తమశ్నన్తిరుద్రపీతంపిబన్తి రుద్రాఘ్రాతం జిఘ్ర అనుజా బాలశ్రుతియు నీయర్థమును దెలుపుచున్నది.

మూ॥ భుంజతేయేతు సమ్మూఢా స్త్వంబికాయాసమర్పితం।
తేభుంజతేక్రిమీనేనాంస్యధోగచ్ఛంతి శాశ్వతం॥

తా॥ ఇఁక నేమూఢులు పరమేశ్వరునకు నర్పింపని పదార్థ భుజింతురో వారలు క్రిములను, పాపములను భుజించువారై శా మగు నధోగతిని పొందుదురు.

శ్రు॥ త్రిగుస్ఫీత మశ్నీయాద్యదిపాప్మం శివానర్పితం భుంక్త్వా అఘం భుంక్త్వాఽధోగచ్ఛతి అని కారకశ్రుతియు నీయర్థమును నిర్ధారణ చేయుచున్నది.

మూ॥ పత్రంపుష్పంఫలంతోయమన్నపానాద్యమౌషధం।
అసమర్ప్యనభుంజీతభగవన్తం సదాశివం॥ ౨౪

తా॥ పత్రము, పుష్పము, ఫలము, జలము, అన్నపానములు, ఔషధము మొదలైనవానిలో నేదైనను పరమేశ్వరునకు నర్పింపక గ్రహింపఁగూడదు.

మూ॥ శబ్దస్పర్శారూపరసాగంధోమన్తవ్యమేవచ
అసమర్ప్యనభుంజీత భగవన్తముమాపతిం॥ ౨౫

తా॥ శబ్దము, స్పర్శము, రూపము, రసము, గంధము మన్తవ్యమునను సర్వేంద్రియవిషయములనుగూడ పరమేశ్వరునకు నర్పించియే యనుభవింపవలయుగాని యర్పింపక యనుభవింపఁగూడదు.

మూ॥ యదింద్రియాగతం కించిద్యత్సుఖం తచ్ఛివార్పితం।
తత్ప్రసాదంచ భోక్తవ్యం తదింద్రియముఖేనచ॥ ౨౬

తా॥ ఏయింద్రియమునకు విషయోపభోగముచే నేసుఖము గలుగునో, అదియంతయు శివార్పితము సేసి యది శివప్రసాదమను భావముతోనె యాయాయింద్రియములచే ననుభవింపవలయు.

మూ॥ సంయోగేషువియోగేషుచాణుమాత్రసుఖానిచ।
ఇష్టలింగే సమర్ప్యైవతాని భుజ్యాన్నిరంతరం॥ ౨౭

తా॥ విషయములయొక్క సంయోగవియోగములయందు సంభవించు నేమాత్రమైన యల్పసుఖములనైనను నిష్టలింగమునకు నర్పించియే యనుభవింపవలయు.

మూ॥ సమర్పణం ద్విధాప్రోక్తం స్థూలసూక్ష్మవిభేదతః।
యచ్ఛబ్దాద్యవిభాగేనైవేష్టలింగే సమర్ప్యతే॥
ద్రవ్యంతత్స్థూలమిత్యుక్తమర్చాంగంతత్ప్రకీర్తితం॥

తా॥ స్థూలమనియు, సూక్ష్మమనియు సమర్పణము రెండు విధములు. ఇందు శబ్దాదులగు విషయములను వేర్వేరుగా నర్పింపక దితమగు ద్రవ్యముమాత్రము నర్పించుట స్థూలమని చెప్పఁబడును.

మూ॥ శబ్దాదివిషయాయత్ర భావేనైవనచాన్యథా॥
సమర్ప్యతే రూపమేవతద్ధిస్థూలంప్రకీర్తితం॥

తా॥ ఎప్పుడు శబ్దాదివిషయములు విభాగముచే నర్పింప నను నవి యన్నియు భావముచేతనే యర్పింపఁబడుచు రూ మాత్రమే క్రియచే నర్పింపఁబడునో అదియే స్థూలమని యెఱు వలయు.

మూ॥ అర్చాంగం స్థూలమిత్యుక్తం సూక్ష్మంస్యాద్భావభోగికం॥
పదార్థభోగావసరే శబ్దాదీనాంవిభాగతః।
సమర్పణం హితత్సూక్ష్మమిదంస్యాత్సార్వకాలికం॥

తా॥ ఈచెప్పిన స్థూలార్పణము పూజాంగమగును. ఇఁక భోగికమైనది సూక్ష్మమని చెప్పఁబడును. భావభోగికమనగా ప మున ననుభవించునప్పుడెల్ల శబ్దాదుల నాయాయింద్రియగతము యాచారాది లింగములకు నర్పించుట సూక్ష్మార్పణమని చెప్పఁబ ఇది శబ్దాదివిషయముల ననుభవించునప్పుడెల్ల చేయవలసినది సార్వకాలికమగుచున్నది.

మూ॥ యదాయేనేంద్రియేణవిషయోహ్యుపభుజ్యతే।
తదింద్రియగతేలింగేహ్యర్పణం సూక్ష్మమీరితం॥

తా॥ ఏసమయమునందు నేయింద్రియముచే నేవిషయము భవింపవలసివచ్చినను ఆవిషయము నెల్ల నాయా యింద్రియగతము నాచారాదిలింగములకు నర్పించుటయే సూక్ష్మార్పణమగును.

మూ॥ సమర్పణ విశేషంయే భక్తా స్సమ్యగ్విజానతే।
శంభోః ప్రసాదమతుల మ్సశమంవిన్దతేహితే। 33

తా॥ ఇట్టి సమర్పణ విశేషమును ఏభక్తులు బాగుగా నెఱుంగుదురో వారు నిరుపమానమైన పరమేశ్వరుని ప్రసాదము ననాయాసముగా నొందఁగలరు.

మూ॥ సమర్పితః ప్రసాదైక కారణ త్వాన్మహేశితుః,
ప్రసాద త్వేన విఖ్యాతః పరమానంద దాయకః॥ 38

తా॥ పరమేశ్వరునకు సమర్పించిన పదార్థము పరమేశ్వరుని ప్రసాదమునకు సాధనమైనదిగాన ప్రసాదమని వ్యవహరింపఁ బడుచున్నది. ఇదియే పరమానంద ప్రదమగును.

మూ॥ ఋతంసత్యం పరం బ్రహ్మామృతమిత్యపి గీయతే।
ప్రసాద స్తస్యమహిమా కేనవావర్ణ్యతే కథం॥ 3౫

తా॥ ఋతమనియు, సత్యమనియు, బ్రహ్మమనియు, అమృతమనియుఁ నీప్రసాదము కీర్తింపఁ బడుచున్నది. ఎట్లన, శ్రు॥ ఋతంత్వా సత్యేన, సత్యంత ర్త్వేన ఈమొదలగు శ్రుతులు ఋతమనియు, సత్యమనియు దెల్పుచున్నవి. శ్రు॥ అన్నంబ్రహ్మ, అనుశ్రుతి అన్నము బ్రహ్మమని చెప్పుచున్నది. శ్రు॥ ప్రాణేనివిష్టోఽమృతం జుహోమి ఈమొదలగు శ్రుతులు ప్రసాదము నమృతమని ప్రశంసించుచున్నవి ఇట్టిప్రసాదము యొక్కమహిమము నెవ్వఁడైననెట్లు వర్ణింపఁగలఁడు?

మూ॥ గురూచ్ఛిష్టం పురోడాశం చరస్యాపి విశేషతః।
చరగుర్వోః ప్రసాద స్తద్ధ్రువం పావిత్ర్యదాయకః॥ 3౬

తా॥ గురూచ్ఛిష్టము పురోడాశమగును. విశేషించి చరుని ప్రసాదంబు నట్టిదియెయగును. కావున గురుచరుల యొక్కప్రసాదము పావిత్ర్య ప్రదమైనది.

మూ॥ ప్రసాదమహిమాచిన్త్యః ప్రోక్తో దేవగురోతవ।
గోపనీయః ప్రయత్నేన కిమన్యచ్ఛ్రోతు మిచ్ఛసి॥

తా॥ ఓబృహస్పతీ, నీకు అచింత్యమగు ప్రసాదము యొక్క మహిమము తెలిపితిని. ఇది నాస్తికులకు తెలియక పడకుండునట్లు కాపాడదగినది. ఇంక దేనిని వినగోరుచున్నావో అడుగుము.

ఇతిశ్రీచంద్రజ్ఞాన ఉత్తరభాగే
శివశాసనే
క్రియాపాదే
పంచమఃపటలః.

—ooooo—

షష్ఠః పటల ఆరభ్యతే.

బృహస్పతిరువాచ = బృహస్పతి యిట్లనియె.

మూ॥ అపరిమేయప్రభావాఢ్య జగదీశ నమోస్తుతే।
శ్రుత్వాపరిసాదభూమానం కృతకృత్యోస్మిసాంప్రతం॥

తా॥ అప్రమేయమగు ప్రభావముగలవాఁడవును, జగదీశ్వరుఁడవునగు నోయనంతరుద్రుఁడా, నీకు నమస్కారము. ప్రసాదము యొక్క మహిమమును విని కృతకృత్యుఁడనేనైతిని.

మూ॥ షష్ఠస్యభస్మనశ్చాపియన్మాహాత్మ్యమనుత్తమం।
తదప్యావేద్యకృపయాధన్యం సంపాదయాద్యమాం॥

తా॥ అయినను అష్టావరణములలో నాఱవదియగు భస్మము యొక్కమహిమమునుగూడదెలిపి యింకను నన్ను ధన్యునిగావింపుము.

అనంతరుద్రఉవాచ = నావిని యనంతరుద్రుఁ డిట్లనియె.

మూ॥ బ్రహ్మన్నావేదయిష్యామి భస్మసంపాదనం తథా।
ధారణం వైభవంచాపి సావధానమనాశ్శృణు॥

తా॥ ఓబృహస్పతీ, నీకు భస్మమును సంపాదించు విధమును, ధరించుమార్గమును, మాహాత్మ్యమునుగూడ దెలుపుచున్నాను. అవధానచిత్తుఁడవై వినుము.

మూ॥ విద్యాశక్తిస్సమస్తానాంశక్తిరిత్యభిధీయతే।
గుణత్రయాశ్రయావిద్యాసావిద్యాచ తదాశ్రయా॥ ౪

తా॥ సకలమైనవానిలో విద్యాశక్తి ముఖ్యమైనదని చెప్పఁబడుచున్నది. అట్టి విద్యాశక్తి త్రిగుణములను, త్రిగుణములు విద్యాశక్తిని పరస్పరము నాశ్రయించియుండును.

మూ॥ గుణత్రయమిదంధేనుర్విద్యాభూద్గోమయం శుభం।
మూత్రంచోపనిషత్ప్రోక్తం కుర్యాద్భస్మతతఃపరం॥ ౫

తా॥ గోవు గుణత్రయరూపమైనది. గోమయము విద్యాశక్తియగును. గోమూత్రము ఉపనిషత్తు అని చెప్పఁబడును. కావున నట్టి గోమయ గోమూత్రములచే భస్మమును సంపాదింపవలయు. ఎట్లన,

మూ॥ పంచాక్షరేణమంత్రేణధేనుం తత్రాభిమంత్రయేత్।
అష్టోత్తరశతేనాథప్రాశయేత్తుజలంతృణం॥ ౬
ఉపోష్యచచతుర్దశ్యాంశుక్లేకృష్ణేఽథవావ్రతీ।
పరేద్యుఃప్రాతరుత్థాయశుచిర్భూత్వాసమాహితః॥ ౭
కృతస్నానోధౌతవస్త్రఃపయోర్ధ్వంచసృజేచ్ఛగాం।

తా॥ పంచాక్షరీమంత్రముతో గోవును మంత్రించి తరువాత ఆమంత్రముతోనె నూరుమార్లు మంత్రించి గడ్డినిమేపి, జలముత్రాగింపవలయు. శుక్లపక్షమునగాని, కృష్ణపక్షమునగాని చతుర్దశినాడు ఉపవాసముండి వ్రతము నవలంబించి మరునాడు ప్రాతఃకాలముననె లేచి, పరిశుద్ధుఁడై మనసుచు నవధానముతోనునిచి, స్నానముచేసి, మడిపంచలు గట్టుకొని, గోవును నీరు ద్రాగింపవలయు.

మూ॥ ఉత్థాప్యగాంప్రయత్నేన గాయత్ర్యా మూత్రమాహరేత్। ౮
సౌవర్ణేరాజతేతామ్రేధారయేన్మృణ్మయేఘటే॥

ప్రాఙ్ముఖేఽథవలా శేవాపాత్రే గోశ్శృంగఏవవా॥
ఆదధీతహిగోమూత్రం మూలమంత్రేణ గోమయం।
అభూమిపాతంగృహ్ణీయాత్ పాత్రేపూర్వోదితేగ్రహే॥

తా॥ నీరు ద్రాగి పండుకొనినతరువాత కొంతసేపటికి గో
లేపి బంగారు, వెండి, రాగి, మొదలైనవానితో చేసిన పాత్రము
మృణ్మయపాత్రమునగాని, తామరాకు దొన్నెలోగాని, ఆవు
నందుగాని గాయత్రీమంత్రముతో గోమూత్రమునుబట్టి, యిట్టి
ముననె మూలమంత్రము జపించుచు గోమయమును క్రిందఁబడ
గ్రహింపవలయు.

మూ॥ గోమయంఁశోధయే ద్విద్వా న్మూలమంత్రాష్టకేనచ।
దశజప్తేనమంత్రేణ గోమూత్రస్థాన్య వర్జనం॥

తా॥ మూలమంత్రము నెనిమిదిమార్లు జపించుచు గోమ
మును శోధించి దానిలోని యితరవస్తువుల తొలగింపవలయు.

మూ॥ భవాయనమ మంత్రేణ గోమూత్రం గోమయేక్షిపేత్।
శర్వాయ నమఇత్యేవం పిండానాంచ చతుర్దశ॥
కుర్యాత్సం శోష్యకిరణై స్సప్తమూలేనచాహరేత్॥
విదధ్యాదథ పూర్వోక్తపాత్రే గోమయ పిండకాన్॥

తా॥ భవాయనమః అనుమంత్రముతో గోమూత్ర
గోమయమునందు నుంచవలయు. శర్వాయనమః అను మంత్రము
చుచు పదునాలుగు పిడకలుచేసి యెండఁబెట్టి యేడుమార్లు మూల
మంత్రము జపించుచు వానిని తీసి మృణ్మయపాత్రలో నుంచవలె

మూ॥ శైవోక్తేనైవ విధినాప్రతిష్ఠాప్యాగ్ని మర్చయేత్।
పిండాంశ్చ నిక్షిపేత్తత్ర ఆద్యన్త ప్రణవేనతు॥
షడక్షరస్య మంత్రస్య వ్యావృత్తస్యతథాక్షరైః
స్వాహానైర్జుహుయా త్తత్ర వర్ణైర్హోమ యుక్పిండకాన్।

తా॥ శివాగ్ని సంస్కారముతో నగ్నినిప్రతిష్ఠించి, పూజించి షడక్షర మంత్రములోని యొక్కొక యక్షరమునకు నాద్యంతముల యందు బ్రణవముచేర్చి స్వాహాంతముగా నాయక్షరములతో నీపిడక లను నగ్నియందు హోమముచేయ వలయు.

మూ॥ మూలేనైవాజ్యభాగాచ ప్రతిక్షిపేదేవ సంయతః।
తతోనిధనపతయే త్రయోవింశం జుహోతిచ॥
హోతవ్యాః పంచబ్రహ్మాఖ్యా నమోదేవా యశంభవే॥ ౧౬

తా॥ మూలమంత్రముతో నాజ్యభాగముల నుంచవలయు. తరువాత, నిధనపతయేనమః అని మొదలగు నిరువదిమూడు మంత్రములతో హోమముచేయవలయు, అనంతరము పంచబ్రహ్మ మంత్రములతోను నీశ్వరు నుద్దేశించి హోమము చేయవలయు.

మూ॥ ఇతిసర్వాహుతీర్హుత్వాచతుర్థ్యంతైశ్చమంత్రకైః॥ ౧౭
భవశ్శర్వోమృడోరుద్రోహరశ్శంభుర్మహేశ్వరః॥
ఏతైశ్చజుహుయాద్విద్వాన్మూలమంత్రాష్టకం తథా॥ ౧౮
శివాయత్రియహోమశ్చస్విష్టకృన్మూలమంత్రతః।
ఇత్థంశేషంతునిర్వర్త్యపూర్ణపాత్రోదకం తథా॥ ౧౯
అష్టోత్తరశతేనాథ తర్పయేచ్ఛుద్ధమానసః।

తా॥ అని యాహుతులనెల్ల హోమముచేసి భవాయనమః, శర్వాయనమః, పశుపతయేనమః, మృడాయనమః, రుద్రాయనమః, హరాయనమః, శంభవేనమః, మహేశ్వరాయనమః అను నెనిమిది మంత్రములతోను, శివాయనమః అని మువ్మారును, స్విష్టకృన్మంత్ర ముతోను హోమముచేసి, పూర్ణపాత్రములోని యుదకముతో నూటయెనిమిదిమార్లు తర్పణము సేయవలయు.

మూ॥ పంచబ్రహ్మాణి మంత్రైశ్చ తజ్జలం శిరసిక్షిపేత్॥
దశవారం తుజప్త్వేనదిక్షుతోయంవినిక్షిపేత్॥ ౨౦

శైవానాం దక్షిణాందత్వాశాం త్యైపుళకమాహరేత్।
ఆహరిష్యామి శైవానాం సర్వేషాం కర్మగుప్తయే।
జాతవేదసమేనంత్వాంపుళకైశ్ఛాదయామ్యహం॥
మంత్రేణానేనతంవహ్నింపుళకైశ్ఛాదయేత్తతః॥

తా॥ పంచబ్రహ్మమంత్రములతో పూర్ణపాత్రలోని మును శిరమునఁ జల్లుకొని, పంచబ్రహ్మమంత్రములతో నాజ పదిమార్లు మంత్రించి దిక్కులయందుఁ జల్లవలయు. శైవులక ణల నొసఁగి, వరిపొట్టు తీసికొనివచ్చి ఓయగ్నీ. సకలమైన శై ముల సంరక్షణకై నిన్ను వరిపొట్టుతో గప్పుచున్నాను. అను గల 'ఆహరిష్యామి అను మంత్రముతో నాయగ్నిని వరిపొట్టుతో వలయు.

మూ॥ త్రిదినంజ్వలనస్థిత్యై ఛాదనంపుళకం స్మృతం॥
శైవాంశ్చభోజయేద్భక్త్యా స్వయంభుంజీతవాగ్యతః॥
భస్మాధిక్య మభీప్సంస్తు చాధికం గోమయం హరేత్।
దినత్రయేణ యదివా ఏకస్మిన్దివసేఽథవా॥
తృతీయేవా చతుర్థేవా ప్రాతస్స్నాత్వా సితాంబరః॥
శుక్లభాస్వద్యజ్ఞసూత్రశ్శుద్ధభస్మాను లేపనః।
మూలమంత్రం సముచ్చార్య పుళకం భస్మసంత్యజేత్।

తా॥ మూడుదినములదనుక నగ్నియారిపోకుండుటకై వరిపొ గప్పవలయును. తరువాత, శివభక్తులను భుజింపఁజేసి తాను భుజ వలయు. భస్మమధికముగా గావలయునని యెంచువాఁడు గోమయ నధికముగా గ్రహించి లోగడ చెప్పిన చొప్పున హోమము చే వలయు. మరునాడుగాని, మూడవనాడుగాని, నాల్గవనాడుగాని ప్రా తఃకాలమున స్నానముచేసి మడిపంచలు గట్టుకొని, శుక్లయజ్ఞోప ములను శుద్ధభస్మమును ధరించినవాఁడై మూలమంత్రము జపించు కాలిన వరిపొట్టును దొలఁగింప వలయు.

మూ॥ తతశ్చావాహనముఖా నుపచారాంస్తు షోడశ,
కృత్వాహృత్య తథా నైవం తతోఽగ్నిముపసంహరేత్॥ ౨౭

తా॥ తరువాత నావాహనము మొదలుగా షోడశోపచారములతో శివాగ్నిని పూజించి యథావిధిగా శివాగ్ని నుపసంహరింపఁ జేయవలయు.

మూ॥ సద్యాదికేన మంత్రేణ గృహ్ణీయాద్భస్మ చోత్తమం,
తదనంతర మంత్రేణ ప్రమృజ్యచతతః పరం॥ ౨౮
సంయోజ్య గంధసలిలైః కపిలామూత్రకేణవా,
చంద్రకుంకుమ కస్తూరీముశీరం చందనంతథా॥ ౨౯
అగరు ద్వితయంచైవ చూర్ణయిత్వాతు సూక్ష్మతః,
ప్రణవేనాహరే ద్విద్వాన్ బృహతోసటకానథ॥ ౩౦
అఘోర మంత్రతశ్చాథ దశజప్తేన మూలతః॥

తా॥ సద్యోజాత మంత్రముతో నాభస్మమును గ్రహించి వామదేవమంత్రముతో మెదిపి, చందినీ అత్తరుతోగాని, గోమూత్రముతోగాని తడిపి, దానియందు పచ్చకర్పూరము, కుంకుమపువ్వు, కస్తూరి వట్టివేళ్లు, మంచిగంధపుచూర, తెల్లయగుకు, నల్లయగురు ననువానిని మెత్తగా చూర్ణముచేసి ప్రణవముతో భస్మమునందుఁ జేర్చి యఘోరమంత్రము మూలమంత్రము పదిమార్లు మంత్రించుచు నుండలుగాఁ జేయవలయు.

మూ॥ విధాన్తరం ప్రవక్ష్యామిభస్మసంపాదనంలఘు॥ ౩౧
సద్యేనగోశకృద్గ్రాహ్యం వామేనత్వభిమంత్రయేత్,
అఘోరేణదహేత్పిండం గ్రాహ్యం తత్పురుషేణతు॥ ౩౨
నిత్యమీశానమంత్రేణస్వాంగేధార్యం ప్రయత్నతః॥

తా॥ భస్మసంపాదనమునెడ లఘుపద్ధతిని చెప్పెద వినుము. సద్యోజాతమంత్రముతో గోమయము గ్రహించి, వామదేవమంత్ర

ముతో పిడకలుచేసి యెండించి, అఘోరమంత్రముతో భ
తత్పురుషమంత్రముతో భద్రపరిచి, ఈశానమంత్రముతో
చుండవలయు.

మూ॥ శాంతికం పౌష్టికం భస్మకామదంచ త్రిధాభవేత్।
గోమయం యోనిసంబద్ధం యద్ధస్తేనైవగృహ్యతే।
బ్రహ్మమంత్రైశ్చసందగ్ధం తచ్ఛాంతిక మిహోచ్యతే।

తా॥ ఈ భస్మము శాంతికమని, పౌష్టికమని, కా
మూడువిధములుగానున్నది. ఎట్లన, గోమయమును గోవుయో
వెడలునప్పుడే చేతితో గ్రహించి పంచబ్రహ్మమంత్రములతో
భస్మముచేసినది శాంతికమని చెప్పఁబడును.

మూ॥ సావధాన స్సుగోయోని నిస్సృతం గోమయంతుయత్
అంతరిక్షేగృహీత్వాతఃషడంగేనదహేత్తతః॥
పౌష్టికంతుసమాఖ్యాతం కామదంతుతతశ్శృణు॥

తా॥ గోమయమును గోవుయోనినుండి నెడలినదానిని
బడకుండునట్లు జాగ్రతతో నడుమన గ్రహించి, షడంగమం
లతో హోమముచేయునెడ నది పౌష్టికమని చెప్పంబడును.
కామదంబెట్టిదనిన వినుము.

మూ॥ సుశుద్ధేభూతలే దైవాత్పతితం గోమయంతుయత్।
ప్రాసాదేనదహేదేవమేతత్కామదముచ్యతే॥

తా॥ పరిశుద్ధమగు స్థలముమీఁద బడియున్న గోమయము
గొనివచ్చి ప్రాసాదమంత్రముతో గాల్చి సిద్ధపరిచినది కామద
చెప్పఁబడును.

మూ॥ శివాగ్నిజనితం భస్మశస్తం స్యాచ్ఛివయోగినాం॥
త్రైవర్ణికానాం సర్వేషా మగ్నిహోత్రసముద్భవం।
విరజానలజంచైవ ధార్యంభస్మమహామునే॥

మూ॥ ఔపాసనసముత్పన్నం గృహస్థానాం విశిష్యతే॥
సమిదగ్నిసముత్పన్నం ధార్యం వై బ్రహ్మచారిణాం॥ ౩౯
శూద్రాణాం శ్రోత్రియాగార పచనాగ్నిసముద్భవం।
అన్యేషామపి సర్వేషాం ధార్యం దావానలోద్భవం॥ ౪౦

తా॥ శివాగ్నియందు సిద్ధపరిచిన భస్మము శివయోగులకు ముఖ్యమైనది. బ్రహ్మక్షత్రియవైశ్యులకు నగ్నిహోత్ర సముద్భవంబును, విరజాగ్నిజాతంబును నగుభస్మము గ్రాహ్యమగును. గృహస్థులకు నౌపాసనాగ్నిలోనిది గ్రాహ్యమగును. బ్రహ్మచారులకు సమిద్ధోమంబున జన్మించినది యుచితమగును. శూద్రులకు శ్రోత్రియుల యింటియందుఁబచనాగ్నియందు గలిగినది యర్హమగును. తక్కవారికివనవహ్నిజనితము ధార్యమగును.

మూ॥ భస్మస్నానవిధింవక్ష్యే హ్యశేషాఘౌఘనాశనం।
భస్మముష్టిం సమాదాయ సంహితామంత్రమంత్రితం॥ ౪౧
మస్తకాత్పాదపర్యంతం భస్మస్నానం సమాచరేత్॥

తా॥ ఇఁకను, సకలపాపములను నశింపఁజేయునట్టిభస్మస్నానవిధిని చెప్పుచున్నాను వినుము. పిడికెఁడు భస్మమును తీసికొని, సంహితామంత్రములతో మంత్రించి శిరసు మొదలుకొని పాదముల వరకు భస్మస్నానము సేయవలయు. ఎట్లన,

మూ॥ ఈశేన పంచధాభస్మనికిరేన్మూర్ధ్ని యత్నతః॥ ౪౨
ముఖేచతుస్తత్పురుషే ణాఘోరేణాష్టధాహృది।
వామేన గుహ్యదేశేతు త్రిదశస్థానభేదతః॥ ౪౩
అష్టధా సద్యమంత్రేణ పాదముద్ధూళ్య యత్నతః।
సర్వాంగోద్ధూళనంకుర్యా త్పంచభిర్బ్రహ్మభిః పునః॥ ౪౪

తా॥ ఈశానమంత్రముతో శిరమునందు నైదుమార్లుభస్మము చల్లుకొనవలయును. తత్పురుషమంత్రముతో ముఖమునందు నాలుగు

మార్లు భస్మము దాల్పవలయును. తరువాత, అఘోరమంత్రముతో హృదయమునందు నెనిమిదిమార్లు భస్మము ధరింపవలయు. అనంతరము, వామదేవమంత్రముతో గుహ్యమునందు పదమూడుమార్లు భస్మము ధరింపవలయు. అటుతరువాత, సద్యోజాత మంత్రముతో పాదములమీద నెనిమిదిమార్లు ధరింపవలయు. అనంతరము తిరిగి పంచబ్రహ్మమంత్రములతోనె భస్మమును సర్వాంగోద్ధూళనము చేసికొనవలయు.

మూ॥ ఉద్ధూళనం తతః కార్య మవకుంఠన మేవచ
త్రిపుండ్రంచేతి విఖ్యాతం త్రివధం భస్మధారణం॥ ౪౫

తా॥ ఉద్ధూళనము, అవకుంఠనము, త్రిపుండ్రము నని భస్మధారణము మూడువిధములు.

మూ॥ పంచభి ర్బ్రహ్మభిర్వాపి మూలమంత్రేణవా పునః
సమ్మన్త్ర్య నిర్జలం భస్మ తేన లింపే త్సుసంయుతః॥ ౪౬
సర్వాంగ మాపాదశిఖ ముద్ధూళన మిదంస్మృతం

తా॥ పంచబ్రహ్మ మంత్రములతోగాని, పంచాక్షరీమహామంత్రముతోగాని మంత్రించినపొడిభస్మమును పాదములు మొదలుకొని సిగవరకు నలదుకొనుట యుద్ధూళన మని చెప్పఁ బడుచున్నది.

మూ॥ భస్మనా మంత్రితేనైవ సజలే నానులేపనం॥
అవకుంఠన మాఖ్యాతం త్రిపుండ్ర మథ కీర్త్యతే॥ ౪౭

తా॥ అట్లె సజలభస్మమును మంత్రించి దానితో శరీరమునందంతట నలదుకొనుట అవకుంఠన మని చెప్పఁబడును. ఇంక మీఁద, త్రిపుండ్రమును చెప్పుచున్నాను వినుము.

మూ॥ ద్వాత్రింశత్థ్సానకేవాథ షోడశస్థానకేఽథవా॥ ౪౮
అష్టస్థానే తథాచైవం పంచస్థానేష్వ యోజయేత్॥

తా॥ ముప్పదిరెండుస్థానములయందుగాని, పదునారుస్థానముల యందుగాని, ఎనిమిదిస్థానములయందుగాని, అయిదుస్థానములయందు గాని భస్మత్రిపుండ్రమును ధరింపవలయు.

మూ॥ ఉత్తమాంగేలలాటేచ కర్ణయోర్నేత్రయోర్ద్వయోః॥ ౮౯
నాసావక్త్రగళేష్వేవ మంసద్వయమనన్తరం
కూర్పరేమణిబంధేచ హృదయేపార్శ్వయోర్ద్వయోః॥ ౯౦

నాభౌగుహ్యద్వయేచైవ ఊర్వోస్స్ఫిగ్బిమ్బజానుషు।
జంఘాద్వయేచపాదౌచ ద్వాత్రింశత్థానముత్తమం॥

తా॥ ముప్పదిరెండు స్థానము లెవ్వియనిన, శిరము, ముఖము రెండుచెవులు, రెండుకన్నులు, ముక్కు, నోరు,మెడ, రెండు భుజ ములు, రెండు మోచేతిమడతలు, రెండుచేతుల మనికట్టులు, రొమ్ము రెండుపార్శ్వములు, బొడ్డు, పురుషచిహ్నము, గుదము, రెండు తొడలు, రెండుపిరుదులు,రెండు మోకాళ్లు, రెండు పిక్కలు, రెండు పాదములు, చేరి ముప్పదిరెండు స్థానములగును ఇన్నిటియందు ధరించుట ముఖ్యపక్షము.

మూ॥ అష్టమూర్త్యష్టవిద్యేశ దిక్పాలవసుభిస్సహ॥ ౯౧

తా॥ అష్టమూర్తులు, అష్టవిద్యేశ్వరులు, అష్ట దిక్పాలకులు, అష్టవసువులును చేరి ముప్పది యిద్దరు నీముప్పదిరెండు స్థానము లకు నధిదేవతలగుదురు.

మూ॥ ధరోధ్రువశ్చ సోమశ్చ ఆపశ్చైవానలోనిలః॥ ౯౨
ప్రత్యూషశ్చ ప్రభాతశ్చ వసవోఽష్టా వుదీరితాః॥

తా॥ ధరుఁడు, ధ్రువుఁడు, సోముఁడు, జలము, అగ్ని, వాయువు ప్రత్యూషము, ప్రభాతము, నను నీయెనమండ్రు నష్టవసువు లగుదురు. భూమ్యాది పంచమహాభూతములు లైదు, సూర్యుఁడు, చంద్రుఁడు,

యజమానుడు ననునీమొదలుగు నష్టమూర్తు లగుదురు. అనం
శుడు, సూక్ష్మేశుడు, శివేశుడు, ఏకనేత్రేశుడు, ఏకరుద్రేశు
త్రిమూర్తీశుడు, శ్రీకంఠేశుడు, శిఖండకేశుడు, ననునీమొదలుగు
నష్టవిద్యేశు లగుదురు.

మూ॥ ఏతేషాం నామమంత్రేణ త్రిపుండ్రం ధారయేద్బుధః॥ గీ॥

తా॥ భూమ్యైనమః అనునీ మొదలుగా వీరినామమంత్రములతో
నాయాయా ముప్పదిరెండు స్థానములయందును త్రిపుండ్రములను
ధరింపవలయు.

మూ॥ విదధ్యాత్షోడశస్థానే త్రిపుండ్రంచ సమాహితః
శీర్షకేచ లలాటేచ కర్ణే చాంసద్వయేపిచ॥ గీ॥
కూర్పరే మణిబంధేచ హృదయే నాభిపార్శ్వయోః
పృష్ఠే చైవం ప్రతిష్ఠాయాం జపేత్తత్రాధిదైవతం॥ గీ॥

తా॥ ఇక పదునారు స్థానము లెవ్వియనిన, శిరము, ముఖము
రెండుచెవులు, రెండుభుజములు రెండుమోచేతిమడతలు, రెండుమ
కట్టులు, హృదయము, నాభి, రెండుపార్శ్వములు, వీపు, ఆధారము నను
చోట్లను త్రిపుండ్రకము ధరింప నగును, ఇందు నధిదేవత లెవ్వరనిన,

మూ॥ శివం శక్తించ సాదాఖ్య మీశం రుద్రాఖ్యమేవచ
నాసత్యో దస్రకశ్చైవ మశ్వినౌ ద్వౌ సమీరితౌ॥ గీ॥
వామాదినవశక్తీశ్చ ఏతా షోడశదేవతాః॥

తా॥ శివుడు, శక్తి, సాదాఖ్యుడు, ఈశుడు, రుద్రుడు
నాసత్యుడు, దస్రుడు ననునశ్వినీదేవత లిద్దఱు, వామ, జ్యేష్ఠ
రౌద్రి, కాళి, కలవికరణి, బలవికరణి, బలప్రమథిని సర్వభూతదమని
మనోన్మని, అను తొమ్మిదిమంది శక్తులతోగూడ నీపదునార్వుర
పదునాలుస్థానములకు నధిదేవత లగుదురు.

మూ॥ అథవామూర్ధ్నివక్త్రేచ కర్ణయో ర్ఘ్రాణకేతథా॥ ౫౭
బాహుద్వయేచ హృదయే నాభ్యామూర్వోర్యుగేతథా।
జానుద్వయేచపదయోః పృష్ఠభాగేచషోడశ॥ ౫౮

తా॥ షోడశస్థానములకు పక్షాంతరముగలదు. ఎట్లన, శిరము, ముఖము, చెవులు, ముక్కు, రెండుచేతులు, హృదయము, నాభి, రెండుతొడలు, రెండు మోకాళ్లు, రెండుపాదములు, వీపునను పదునాఱుస్థానములయందును ధరింపవలయు.

మూ॥ శివస్స్కందశ్చ చంద్రార్కౌ విఘ్నేశో విష్ణురేవచ।
శ్రీశ్చైవహృదయేతద్వత్ తథానాభౌ ప్రజాపతిః॥ ౫౯
నాగాశ్చ నాగకన్యాశ్చ ఋషయో ఋషికన్యకాః॥
పాదయోశ్చ సముద్రాశ్చ తీర్థం పృష్ఠేపిచస్మృతాః॥

తా॥ ఈస్థానములకు నధిదేవతలెవ్వరనిన, శిరమునందు శివుఁడు ముఖమునందు స్కందుఁడు, కర్ణములయందు సూర్యచంద్రులు, నాసికయందు విఘ్నేశుఁడు, బాహుద్వయమునందు విష్ణువును, హృదయమునందు లక్ష్మి, నాభియందుప్రజాపతి, రెండుతొడలయందు నాగములు నాగకన్యలును, రెండుమోకాళ్ళయందు ఋషులు ఋషికన్యలును, పాదములయందు సముద్రములును, వీపునందు తీర్థములును నధిదేవతలగుదురు.

మూ॥ ఏవంవా షోడశస్థాన మష్టస్థాన మథోచ్యతే।
శిరస్థానంలలాటంచ కర్ణద్వయ మనంతరం॥ ౬౧
అంసయుగ్మంచ హృదయం నాభి రిత్యష్టమం భవేత్

తా॥ ఇది యొకపదునాఱు స్థానములపక్షము. ఇఁక నెనిమిది స్థానము లెవ్వి యనిన వినుము. శిరము, లలాటము, రెండుచెవులు, రెండుబుజములు, హృదయము, నాభి యని యెనిమిదిస్థానము లగును.

మూ॥ బ్రహ్మాచ ఋషయ స్సప్త దేవతాశ్చ ప్రకీర్తితాః॥౬౨

తా॥ ఈయెనిమిది స్థానములకు బ్రహ్మ, సప్తమహర్షులు చేరి యెనమండుగురు నధిదేవత లగుదురు.

మూ॥ అథవా మస్తకం బాహూ హృదయం నాభిరేవచ
భస్మస్థానాని కీర్త్యన్తే పంచబ్రహ్మాణి దేవతాః॥౬౩

తా॥ ఇంక నైదుస్థానము లెవ్వియనిన, ముఖము, రెండుచేతులు, హృదయము, నాభి, యనునవి యైదుస్థానములు. వీనికి పంచబ్రహ్మములు నధిదేవతలగుదురు.

మూ॥ యథాసంభవ మాకుర్యా ద్దేశకాలాద్య పేక్షయా
ఉద్ధూళనే ప్యశక్తశ్చే త్త్రిపుండ్రాదీని కారయేత్॥౬౪

తా॥ ఈచెప్పినపక్షములలో దేశకాలములనుబట్టి యేదేనో విధముగా త్రిపుండ్రములను ధరింపవలయును. భస్మోద్ధూళనమున శక్తిలేనివాఁడు త్రిపుండ్రములను మాత్రమైన ధరింపవలయు.

మూ॥ ఊర్ధ్వపుండ్రం భవే త్సామ మధ్యపుండ్రం యజూంషిచ
అధఃపుండ్ర మృచ స్సాక్షా త్తస్మా త్పుండ్రం త్రియాయుషం॥

తా॥ త్రిపుండ్రమునందు పైరేఖ సామవేదంబును, నడిమిరేఖ యజుర్వేదంబును, క్రిందిరేఖ ఋగ్వేదంబును నగుగాన త్రిపుండ్రము త్రియాయుష మనిచెప్పఁబడును.

మూ॥ అగ్నిరిత్యాదిభి ర్మంత్రై ర్జాబాలోపనిషద్గతైః
సర్వై రుద్ధూళనం కార్యం భస్మనా సజలేనచ॥౬౬

తా॥ జాబాలోపనిషత్తునందుగల అగ్నిరితిభస్మ, ఈ మొదలగుమంత్రములతో భస్మోద్ధూళనమును, సజలభస్మావకుంఠనమును చేయవలయు.

మూ॥ త్రియాయుషేణ మంత్రేణ బుధైస్త్రిర్యక్త్రిపుండ్రకం
ధార్యం సదా ద్విజశ్రేష్ఠై ర్ధార్మికై ర్వేదపారగైః॥ ౬౭

తా॥ త్రియాయువ మనుమంత్రముతో ధార్మికులు, వేదవిదులు నగుబ్రాహ్మణశ్రేష్ఠు లెల్లపుడు త్రిపుండ్రమును ధరింపవలయు.

మూ॥ మేధావీ త్యాదినావాపి బ్రహ్మచారీ దినేదినే
భస్మనా సజలేనైవ ధారయేచ్ఛ త్రిపుండ్రకం॥౬౮

తా॥ త్రియాయువ మనుమంత్రముతో గాని, మేధావీభూయా సం, అనుమంత్రముతో గాని సజలభస్మముతో బ్రహ్మచారి త్రిపుండ్రమును ధరింపవలయును.

మూ॥ త్రియంబకేణ మంత్రేణ ప్రణవేన శివేనచ ।
గృహస్థశ్చ వనస్థశ్చ ధారయేచ్ఛ త్రిపుండ్రకం ॥ ౬౯

తా॥ త్రియంబకం యజామహే అనుమంత్రముతో గాని, ప్రణవ పంచాక్షరితో గాని, గృహస్థుఁడును వానప్రస్థుఁడును భస్మముతో త్రిపుండ్రమును ధరింపవలయును.

మూ॥ ఓంకారేణ త్రిరుక్తేన సహంసేన త్రిపుండ్రకం
ధారయే ద్భిక్షుకో నిత్య మిత్యేత చ్ఛివశాసనం॥ ౭౦

తా॥ హంసమంత్రముతో గూడినప్రణవముతో యతి భస్మము ధరింపవలయు. ఈచెప్పిన దంతయు శివశాసనమే యగును.

మూ॥ భస్మ జ్యోతి స్సమామ్నాత మవశ్యం తస్య ధారణాత్ ।
సంసారసాగరం తీర్త్వా కైవల్య ఫల మశ్నుతే॥ ౭౧

తా॥ భస్మము జ్యోతిస్సు అని చెప్పఁబడుచున్నది. దీనిని ధరించినవాఁడు సంసార సముద్రమును దాటి కైవల్యము నొందును.

మూ॥ భస్మసంధారణాదేవ సర్వతీర్థఫలం భజేత్
భస్మసంధారణా త్సర్వం భస్మీభవతి కిల్బిషం॥ ౨౨

తా॥ భస్మమును ధరింపగా సర్వతీర్థములయందు స్నానము చేయగా గలుగునట్టి ఫలము లభించును. భస్మము ధరింపగా సర్వ పాపంబులును భస్మమై పోవును.

మూ॥ భస్మేదం శాంభవం జ్యోతి స్త్వద్ధానా ద్ధ్యాత ఈశ్వరః
భస్మసందర్శనాదేవ శివదర్శన మశ్నుతే॥ ౨౩

తా॥ శివునిజ్యోతిస్సే భస్మముగాన భస్మమును ధ్యానము చేయుఁగా శివుని ధ్యానముచేసిన ఫలంబును, భస్మమును దర్శింపఁగా శివునిదర్శించినఫలంబును గలుగును.

మూ॥ భూతప్రేతపిశాచాశ్చ మహారోగాశ్చ దుస్సహాః
భస్మదర్శనమాత్రేణ పలాయన్తే నసంశయః॥ ౨౪

తా॥ భూతప్రేతపిశాచములు, సహింపరానిరోగములు, భస్మమును జూచినంతనే పరుగిడును.

మూ॥ భూతవిద్రావణే పాపసంహృతౌ ముక్తిసాధనే
న భస్మనోఽన్య త్సదృశ మిత్యేత చ్ఛివశాసనం ౨౫

తా॥ భూతప్రేతాదులను శారదోలునెడను, పాపములను సంహరించునెడను, ముక్తిని సాధించునెడను భస్మముతో సమానమైనది వేరొకటి లేదని శివశాసనము గలదు.

మూ॥ భస్మనోమహిమా గణ్యా స్సవక్తుం కేన శక్యతే
తథాపికశ్చి ద్గదితః కి మన్య చ్ఛ్రోతు మిచ్ఛసి॥ ౨౬

తా॥ ఓబృహస్పతీ, భస్మముయొక్క మహిమ మనంతము, దానిని దెలుప నెవ్వరితరము, అయినను కొంచెము దెలిపితిని. ఇంక దేనిని వినదలతువో దెలుపుము.

ఇతి శ్రీచంద్రజ్ఞాన ఉత్తరభాగే శివశాసనే
శ్రీయుగ్మపాదే షష్ఠపటలః.

సప్తమఃపటల ఆరభ్యతే.

బృహస్పతిరువాచ—బృహస్పతి యిట్లని యడిగెను.

మూ॥ అపారమహిమాధార కరుణాభరణోజ్జ్వల
ధన్యోస్మి భస్మనోఽచిన్త్యమహిమ్నః పరివేదనాత్ ॥ ౧

తా॥ అనంతమగు మహిమమునకు నాధారభూతుఁడవును, కరుణ యనునాభరణముతో వెలుంగుచున్న వాఁడవును నగు నోయనంతరుద్రుఁడా, భస్మముదగు మహిమమును వినినందున నేను ధన్యుఁడనైతిని.

మూ॥ రుద్రాక్షమహిమానంచ విబోధ్య కృపయా విభో
శిష్యం మా మనుగృహ్ణీష్వ సురాసురనమస్కృత॥ ౨

తా॥ దేవాసురులచే నమస్కరింపబడిన యోయనంతరుద్రుడా, రుద్రాక్షమహిమమునుగూడ దెలిపి యనుగ్రహింపుము.

అనంతరుద్రఉవాచ—నావిని యనంతరుద్రుఁ డిట్లని యానతిచ్చెను.

మూ॥ గీష్పతే తే ప్రవక్ష్యామి రుద్రాక్షాణాం యథోదయం
ధారణం మహిమానంచ శ్రుణు ష్వైకాగ్రచేతనః॥ 3

తా॥ ఓబృహస్పతీ, నీకు రుద్రాక్షములయుత్పత్తిని ధారణవిధిని, మహిమమును దెలుపుచున్నాను అవహితచిత్తుఁడవై వినుము.

మూ॥ త్రిపురాణాం వధార్థాయ విభునా శంభునా పురా
ఉన్మీలితాని చక్షూంషి దివ్యం వర్షసహస్రకం॥ ४

తా॥ పూర్వకాలమున పరమేశ్వరుఁడు త్రిపురముల సంహరింపనెంచి పెక్కుకాలము కన్నులదెరచికొని యుండెను.

మూ॥ ఉభాభ్యాం చారుపక్ష్మభ్యాం పతితా జలబిందవః
తత్రాశ్రుబిందవో జాతా మహారుద్రాక్షవృక్షకాః॥ ౫
స్థావరత్వ మనుప్రాపు ర్భక్తానుగ్రహకారణాత్

తా॥ అప్పుడు పరమేశ్వరుని కంటిరెప్పలనుండి జలబిందువు నేలపై బడియెను. ఆజలబిందువులు భక్తులయనుగ్రహార్థమై స్థా రూపము నొంది మహారుద్రాక్షవృక్షములుగా ప్రభవించెను.

మూ॥ దృష్ట్వా రాత్రౌ దివా పాపం దివారాత్రికృతం హరేత్ ।
శ్రోత్రియాయ సవత్సాయా ధేనో ర్దానేన యత్ఫలం
తత్ఫలం లక్షగుణితం దర్శనా ల్లభతే నరః॥
పునస్తు కోటిగుణితం ఫలం తత్స్పర్శనా ద్భజేత్
తస్య కోటిశతం పుణ్యం లభతే ధారణా న్నరః॥

తా॥ ఆవృక్షములవలన గల్గినబీజములు రుద్రాక్షము లగు ఇట్టిరుద్రాక్షమును రాత్రి చూచునెడ పగలుచేసిన పాపము నశించు పగటికాలమునఁ జూచునెడ రాత్రికాలమునఁ జేసినపాపము చును. శ్రోత్రియునకు దూడతోఁగూడినగోవును దానముచేయగ గలుగుపుణ్యముకంటె లక్షగుణిత మగుపుణ్యము రుద్రాక్షమును దర్శి చినంతమాత్రమున గలుగును. కోటిగుణిత మగుపుణ్యము రుద్రా క్షమును స్పృశించినంతన గలుగును. నూరుకోట్ల గోదానము ఫలము రుద్రాక్షమును ధరించినంతన గలుగును.

మూ॥ లక్షకోటిసహస్రాణి లక్షకోటిశతానిచ
తజ్జపా ల్లభతే పుణ్యం రుద్రాక్షై ర్భక్తిమా న్నరః॥

తా॥ రుద్రాక్షములతోఁ జపముసేయునెడ లక్షకోటి సహ గోదానముల పుణ్యము లభించును

మూ॥ రుద్రాక్షాణాంతు భద్రాక్ష ధారణేస్యాన్మహాఫలం ।
ధాత్రీఫలప్రమాణంతు శ్రేష్ఠమేత దుదాహృతం ।
బదరీఫలమాత్రంతు మధ్యమంప్రోచ్యతేబుధైః ।
అధమంచణమాత్రంస్యా దతివిద్ధిప్రహస్యతే ॥

తా॥ భద్రాక్షమును ధరించినను మహాఫలము గలుగును. ఉసిరికకాయ పరిమాణముగల రుద్రాక్షము శ్రేష్ఠమైనది. రేగుబండం తదిమధ్యమము, శనగగింజంతది కనిష్ఠము. అనియెఱుంగునది.

మూ॥ బ్రాహ్మణా క్షత్రియా వైశ్యా శ్శూద్రాశ్చేతి శివాజ్ఞయా ।
వృక్షా జాతాః పృథివ్యాంతు తజ్జాతీయాశ్శుభాక్షకాః॥ ౧౨

తా॥ రుద్రాక్షవృక్షములలో శివాజ్ఞచే బ్రాహ్మణక్షత్రియాది వర్ణవిభాగములు గలవు. దానింబట్టి యావిభాగము, ఆచెట్లవలన గలిగిన రుద్రాక్షబీజములకును గలవు.

మూ॥ శ్వేతాస్తు బ్రాహ్మణాజ్ఞేయాః క్షత్రియా రక్తవర్ణకాః॥
పీతా వైశ్యాస్తు విజ్ఞేయాః కృష్ణాశ్శూద్రా ఉదాహృతాః॥ ౧౩

తా॥ వీనిలో తెల్లనివి బ్రాహ్మణజాతియనియు, ఎఱ్ఱనివి క్షత్రియజాతియనియు, పచ్చనివి వైశ్యజాతియనియు, నల్లనివి శూద్రజాతియనియు నెఱుంగవలయు. ఈతెలుపు మొదలగువర్ణములు రుద్రాక్షవృక్షములకు మాత్రమె యుండునని కొందఱును, రుద్రాక్షములకును గలవని మఱికొందఱును నభిప్రాయపడుచున్నారు

మూ॥ బ్రాహ్మణో బిభృయా చ్ఛ్వేతాన్ రక్తాన్ రాజాతు ధారయేత్
పీతాన్ వైశ్యస్తు బిభృయాత్ కృష్ణాన్ శూద్రస్తు ధారయేత్॥

తా॥ బ్రాహ్మణుఁడు తెల్లనివానిని, క్షత్రియుఁడు ఎఱ్ఱనివానిని, వైశ్యుఁడు పచ్చనివానిని, శూద్రుఁడు నల్లనివానిని ధరింపవలయు. ఇచట నభిప్రాయభేదమునుబట్టి, తెల్లని రుద్రాక్షవృక్షములవల్లగలిగిన రుద్రాక్షములను బ్రాహ్మణుఁడు ధరింపవలయునని మొదలుగా కొందఱును, తెల్లనిరుద్రాక్షములనే బ్రాహ్మణుఁడు ధరింపవలయునని మొదలుగా మఱికొందఱును నర్థము చెప్పుచున్నారు. బృహజ్జాబాలమునందు॥ రుద్రాక్షాన్ శ్వేతానేవ బిభృయాత్ స్మృతత్ర సమ్మర్శః,

అన్నియుండుటంబట్టి, తెల్లనివి దొరకనప్పుడు నెర్రనివిగాని, నల్లని గాని ధరింప నగును.

మూ॥ తామ్రాః స్నిగ్ధా దృఢాః స్థూలాః కంటకైస్సంయుతాః శుభాః
క్రిమిదష్టం ఛిన్నభిన్నం కంటకైర్హీనమేవచ ౧౫
వ్రణయుక్తమవృత్తంచ షడ్రుద్రాక్షాణి వర్జయేత్॥

తా॥ ఎఱ్ఱనివి, నునుపైనవి, గట్టివి, లావైనవి, ముండ్లుగలవియు నగు రుద్రాక్షములు శ్రేష్ఠములు. పురువుగొరికినది, పగిలినది, ముండ్లులేనిది, పుచ్చినది, వర్తువలేనిది యగు రుద్రాక్షములు కూడవు.

మూ॥ స్వయమేవ కృతద్వారం రుద్రాక్షం స్యాదిహోత్తమం ౧౬
యత్తు పౌరుషయత్నేన కృతం తన్మధ్యమం భవేత్॥

తా॥ దానియంతన బెజ్జముగల రుద్రాక్షము శ్రేష్ఠమైనది. పురుషప్రయత్నముచే రంధ్రము వేయఁబడినది మధ్యమ మగును.

మూ॥ సమాః స్నిగ్ధా దృఢాః వృత్తాః క్షౌమసూత్రేణ ధారయేత్।
సర్వగాత్రేణ సామ్యేన సామాన్యాని విచక్షణః॥

తా॥ సమానమైన పరిమాణముగలవి, నునుపైనవి, గుండ్రనివి సమానములైన ముఖములుగలవి యగు రుద్రాక్షములను పట్టుదారముతోఁగూర్చి ధరింపవలయు॥

మూ॥ నికషే హేమరేఖేవ యస్య రేఖా ప్రదృశ్యతే॥ ౧౮
తదక్షముత్తమం విద్యాత్తద్ధార్యం శివపూజకైః॥

తా॥ పరిపిడిరాతియందు పరవగా, నేరుద్రాక్షముయొక్క రేఖ సువర్ణరేఖవలె కనఁబడునో ఆరుద్రాక్షము శ్రేష్ఠమైనది. అట్టిదానిని శివపూజాపరులు ధరింపవలయు.

మూ॥ శిఖాయా మేకరుద్రాక్షం త్రింశత్తు శిరసా వహేత్। ౧౯
ద్వాత్రింశత్తు గళే దద్యాత్ బాహ్వోష్షోడశషోడశ ॥
ద్వాదశంమణిబంధేపి స్కంధే పంచశతం వహేత్॥ ౨౦
అష్టోత్తర శతై ర్మాలాం జపయజ్ఞే ప్రకల్పయేత్॥

తా॥ శిఖయందు నొక్కరుద్రాక్షమును, శిరమున ముప్పది రుద్రాక్షములను, కంఠమునందు ముప్పదిరెండిటిని, బాహువులయందు పదునాఱు పదునాఱును, మనికట్టులయందు పంద్రెండు పండ్రెండును, కంఠమునందు నేనూటిని ధరింపవలయు. నూటయెనిమిది రుద్రాక్షములుగల మాలికను జపయజ్ఞమునకై యేర్పరుచుకొనవలయును.

మూ॥ ద్విసరం త్రిసరంవాపి సరాణాం పంచకంతువా॥ ౨౧
సరాణాం సప్తకంవాపి బిభృయా త్కంఠదేశతః॥

తా॥ రెండుగాని మూడుగాని అయిదుగాని ఏడుగాని సరములుగల రుద్రాక్షములను కంఠమునందు ధరింపవలయు.

మూ॥ మకుటే కుండలేచైవ కర్ణికాహారకేషుచ॥ ౨౨
కేయూరకటకేచైవ కుక్షిబంధే విశేషతః॥

తా॥ కిరీటము, కుండలములు, హారములు, కేయూరములు కడియములు, కుక్షిబంధము మొదలగు నాభరణములయందు ముఖ్యముగా రుద్రాక్షములను ధరింపవలయు.

మూ॥ సుప్తే పీతే సదాకాలం రుద్రాక్షా న్ధారయే న్నరః॥ ౨౩
త్రిశతం త్వధమం పంచశతం మధ్యమ ముచ్యతే ।
సహస్ర ముత్తమం ప్రోక్త మేవంభేదేన ధారయేత్। ౨౪

తా॥ నిద్రించునప్పుడు, నీరు త్రావునప్పుడు మొదలుగా సర్వ కాలములయందును రుద్రాక్షములను ధరింపవలయును. మున్నూర

రుద్రాక్షములను ధరించుట అధమము. ఏనూరుధరించుట మధ్యమము సహస్రము ధరించుట యుత్తమ మగును. కావున నిందు నేదే విధమున ధరింపవలయు,

మూ॥ శిర సీశానమంత్రేణ కంఠే తత్పురుషేణచ।
అఘోరాఖ్యేన మంత్రేణ కరయో ర్ధార యేత్సుధీః॥
పంచాశదక్షసహితాం వ్యోమవ్యాపీతి చోదరే॥

తా॥ శిరమున నీశానమంత్రముతోను, కంఠమునందు తత్పురుష మంత్రముతోను, చేతులయందు నఘోరమంత్రముతోను, ఉదరమునందు వ్యోమవ్యాపిమంత్రముతోను రుద్రాక్షములను ధరింపవలయును.

మూ॥ పంచబ్రహ్మభి రంగైశ్చ త్రిమాలా పంచ సప్తచ॥
అథవా మూలమంత్రేణ సర్వా ణ్యక్షాణి ధారయేత్॥

తా॥ పంచబ్రహ్మ మంత్రములతోను, షడంగ మంత్రములతోను మూడుపేరులు, అయిదుపేరులు, ఏడుపేరులుగల మాలికలను ధరింపవలయు. అట్లుగాక, మూలమంత్రముతోను నన్నిచోట్లను రుద్రాక్షములను ధరింపవలయును.

మూ॥ ఏకవక్త్రంతురుద్రాక్షం పరతత్త్వస్వరూపకం ॥
తద్ధారణాత్పరేతత్త్వే లీయతేవిజితేంద్రియః।

తా॥ ఏకముఖముగల రుద్రాక్షము పరతత్త్వస్వరూప మైనది. దానిని ధరించినవాఁడు ఇంద్రియనిగ్రహముగలవాఁడై పరతత్త్వము మునందు లయించును.

మూ॥ ద్వివక్త్రంచైవ రుద్రాక్ష మర్ధనారీశ్వరాత్మకం॥
ధారణా దర్ధనారీశః ప్రీయతే తస్యనిత్యశః॥

తా॥ రెండుముఖములుగల రుద్రాక్షము అర్ధనారీశ్వరస్వరూప మైనది. దీనిని ధరించునెడ నర్ధనారీశ్వరుఁ డెల్లపుడు సుప్రసన్నుండై యుండును.

మూ॥ త్రివక్త్రి మనల స్సాక్షాత్ స్త్రీహత్యాం దహతి క్షణాత్ ॥

త్రిముఖం చైవరుద్రాక్ష మగ్నిత్రయ ముదాహృతం ।
తద్ధారణేన హుతభు క్తుష్యతి స్ఫటకామద॥ 30

తా॥ మూడుముఖములుగల రుద్రాక్షము సాక్షాత్తుగా అగ్ని స్వరూప మైనది. దీనిని ధరించునెడ క్షణమాత్రమున స్త్రీహత్యా దోషమును దహించును. మఱియు, మూడుముఖములు గలరుద్రాక్షము త్రేతాగ్నిస్వరూప మైనది. దానిని ధరించునెడ నగ్నిహోత్రుఁడు సంతుష్టుండై సర్వకామంబుల నొసంగుచుండును,

మూ॥ చతుర్ముఖంతు రుద్రాక్షం బ్రహ్మరూప ముదాహృతం ।
పంచవక్త్రంతు రుద్రాక్షం పంచబ్రహ్మస్వరూపకం॥ 31
పంచవక్త్రి స్స్వయంబ్రహ్మ బ్రహ్మహత్యాం వ్యపోహతి॥
తస్య ధారణమాత్రేణ సంతుష్యతి సదాశివః॥ 32

తా॥ నాల్గుముఖములుగల రుద్రాక్షము చతుర్ముఖబ్రహ్మస్వరూప మైనది. అయిదుముఖములుగల రుద్రాక్షము పంచబ్రహ్మస్వరూప మైనది, అయిదుముఖములుగల రుద్రాక్షము ధరించునెడ బ్రహ్మహత్యాదోషము తొలంగును. దానిని ధరించినమాత్రన శివుండు సంతోషించును.

మూ॥ షడ్వక్త్రకంతు రుద్రాక్షం కార్తికేయాధిదైవతం । 33
వినాయకాధిదైవంచ దత్తేఽవిఘ్నం శ్రియం పరాం॥

తా॥ ఆఱుముఖములుగల రుద్రాక్షమునకు వినాయకుండును, కుమారస్వామియు నధిదేవత లగుదురు. ఇద్దానిం ధరించునెడ నవిఘ్నంబును, శ్రియము గలుగును.

మూ॥ సప్తవక్త్రంతు రుద్రాక్షం సప్తమాత్రధిదైవతం ।
తద్ధారణేన సుప్రీతా జయం దదతి మాతరః ౩౪

తా॥ ఏడుముఖములు గలరుద్రాక్షమునకు సప్తమాతృక లధిదేవత లగుదురు. ఈరుద్రాక్షను ధరించినవానియెడ మాతృకలు సుప్రసన్నలై జయము నొసంగుదురు,

మూ॥ అష్టవక్త్రంతు రుద్రాక్షం దిగధీశాధిదైవతం ।
వస్వష్టకప్రియంచైవ గంగాప్రీతికరం శుభం॥ ౩౫
తద్ధారణా దిమే ప్రీతా దదతే తస్య వాంఛితం॥

తా॥ ఎనిమిదిముఖములుగల రుద్రాక్షమునకు నష్టదిక్పాలకులును, అష్టవసువులును, గంగాదేవియు నధిదేవత లగుదురు. గాన దీనిని ధరించినవానియెడ వీరు సుప్రీతులై కోరిక లొసంగుచుందురు.

మూ॥ నవవక్త్రంతు రుద్రాక్షం నవశక్త్యధిదైవతం॥ ౩౬
తస్య ధారణమాత్రేణ ప్రీయన్తే నవశక్తయః॥

తా॥ తొమ్మిదిముఖములుగల రుద్రాక్షమునకు నవశక్తు లధిదేవత లగుదురు, దానిని ధరించునెడ నవశక్తులు సంతసింతురు.

మూ॥ దశవక్త్రన్తు రుద్రాక్షం యమదైవ ముదాహృతం॥ ౩౭
తథా స్యప్రీతిజనకం ధారణే నాత్ర సంశయః॥

తా॥ పదిముఖములుగల రుద్రాక్షము నకు యముం డధిదేవత యగును. దానిని ధరించునెడ నద్దేవుండు సంతసించును.

మూ॥ ఏకాదశముఖం చాక్షం రుద్రైకాదశదైవతం॥ ౩౮
త దింద్రదైవతం ప్రోక్తం సదా సౌభాగ్యవర్ధనం॥

తా॥ పదునొకండు ముఖములు గలరుద్రాక్షమునకు నేకాదశ రుద్రులును, దేవేంద్రుండును నధిదేవత లగుదురు. దీనిని ధరించునెడ నెల్లప్పుడు సౌభాగ్యము సంపాదించుచుండును.

మూ॥ రుద్రాక్షం ద్వాదశముఖం మహావిష్ణుస్వరూపకం। ౩౯
ద్వాదశాదిత్యదైవంచ దేవతాప్రీతివర్ధనం॥

తా॥ పండ్రెండుముఖములుగల రుద్రాక్షమునకు మహావిష్ణుమూర్తియు, ద్వాదశాదిత్యులును నధిదేవత లగుదురు. దానిని ధరించునెడ నాయాదేవతలు సుప్రసన్ను లగుదురు.

మూ॥ త్రయోదశముఖం చాక్షం కామదం శుద్ధిదం శుభం ౪౦
తస్య ధారణమాత్రేణ కామదేవః ప్రసీదతి॥

తా॥ పదమూడుముఖములుగల రుద్రాక్షము సర్వకామంబుల నొసఁగుటయగాక పావిత్ర్యంబు గలిగించును. దానిని ధరించునెడ మన్మథుండు సుప్రసన్నుం డగును.

మూ॥ చతుర్దశముఖం చాక్షం రుద్రనేత్రసముద్భవం। ౪౧
సర్వవ్యాధిహరంచైవ సదారోగ్య మవాప్నుయాత్ ॥

తా॥ పదునాలుగుముఖములుగలరుద్రాక్షము సర్వవ్యాధులను దొలగించి యెల్లపుడు నారోగ్యము నొసఁగుచుండును.

మూ॥ తన్ముఖం రుద్ర మిత్యాహు స్తద్బిందు స్సర్వదేవతాః। ౪౨
రుద్రాక్షధారణా త్సద్య స్సర్వపాపైః ప్రముచ్యతే॥

తా॥ రుద్రాక్షముయొక్కముఖము రుద్రుఁడే యగును. అం దున్నబిందువు సర్వదేవతలు నగుదురు. కావున రుద్రాక్షమును ధరింపగానె సర్వపాపములు తొలంగును.

మూ॥ రుద్రాక్షధారణం పుణ్యం కేనవా సదృశం భవేత్। ౪౩
సహస్రం ధారయే ద్యస్తు రుద్రాక్షాణాం ధృతవ్రతః।
సురాసురా నమ స్త్యేనం యథా రుద్ర స్తథైవ సః॥ ౪౪

తా॥ రుద్రాక్షధారణము మహాపుణ్యప్రద మైనది. దీనితో సమానమైనది వేరొక్కటి లేదు. వేయి రుద్రాక్షముల ధరించువానిని జూచి దేవాసురులు నమస్కరించుచుందురు. ఆపురుషుండు రుద్రతుల్యుం డగును.

మూ॥ అభావేతు సహస్రస్య బాహ్వోః షోడశ షోడశ । ౪౫
ఏకం శిఖాయాం కరయో ర్ద్వాదశ ద్వాదశ ద్వయోః।
ద్వాత్రింశ త్కంఠదేశేతు ప్రత్యేకం కర్ణయోశ్చ షట్। ౪౬
ఉర స్యష్టోత్తరశతం చత్వారింశచ్చ మస్తకే।
ధారయే ద్యస్తు రుద్రాక్షం రుద్రవ త్పూజ్యతే సదా॥ ౪౭

తా॥ వేయిరుద్రాక్షములను ధరింపఁజాలనియెడ చేతులయందు పదునాఱుపదునాఱు, సిగయం దొక్కటియు, మనికట్టులయందు పంౘ్రెండుపంౘ్రెండును, మెడయందు ముప్పదిరెంటిని, చెవులయందు నాఱేసిటిని, వక్షమునందు నూటయెనిమిదింటిని ధరించినవాఁడును రుద్రునివలె పూజింపఁబడుచుండును.

మూ॥ ముక్తాప్రవాళ స్ఫటిక రౌప్యవైడూర్య కాంచనైః
ధారయే ద్యస్తు రుద్రాక్షా న్సరుద్రో నాత్ర సంశయః ౪౮

తా॥ ముత్యములు, పవడములు, స్ఫటికములు, వైడూర్యములు, వెండిపూసలు, బంగరుపూసలు, మొదలగువానిలో రుద్రాక్షములను గూడ జేర్చి ధరించినవాఁడును రుద్రసముఁడే యగును.

మూ॥ కేవలంవాపి రుద్రాక్షా న్రుద్రముద్రా న్బిభర్తి యః
తం నస్పృశన్తి పాపాని తమాంసీవ విభావసుం॥ ౪౯

తా॥ రుద్రచిహ్నములుగల రుద్రాక్షములనుమాత్రమైన నెవ్వఁడు ధరించునో వానిని, సూర్యుని చీకటులు స్పృశింపనియట్లు పాపము లంటనేరవు.

మూ॥ రుద్రాక్షమాలయా జప్తో మంత్రోఽనంతఫలప్రదః
అరుద్రాక్షజపః పుంసాం తావన్మాత్రఫలప్రదః॥ ౫౦

తా॥ రుద్రాక్షమాలికతో జపించినమంత్రము అనంతఫలంబు నొసంగును. కడమవానితో జపించినమంత్రము ఎన్నిమార్లు జపము సేయబడునో అంతమాత్రపుఫలమునే యొసఁగును.

మూ॥ యస్యాంగే నాపిరుద్రాక్ష ఏకోపి బహుపుణ్యదః
తస్య జన్మ నిరర్థం స్యా త్త్రిపుండ్రరహితం యథా ౫౧

తా॥ ఎవ్వనిశరీరమునందు బహుపుణ్యప్రద మైనరుద్రాక్ష మొక్కటియేని లేకుండునో వానిజన్మము భస్మత్రిపుండ్రము ధరింపని వాని జన్మమువలె నిష్ప్రయోజన మైన దగును.

మూ॥ మూర్ధ్ని విన్యస్య రుద్రాక్షం యస్స్నాతి మతిమా న్నరః
గంగాస్నానఫలం తస్య జాయతే నాత్ర సంశయః ౬౨

తా॥ ఏబుద్ధిమంతుఁడు శిరమున రుద్రాక్షము నుంచికొని స్నానము సేయునో వానికి గంగాస్నానఫలము గలుగును, ఇందు సందియము లేదు.

మూ॥ పూజయే ద్యస్తు రుద్రాక్షం కృత్వా తోయాభిషేచనం।
యత్ఫలం లింగపూజాయాం త దేవాప్నోతి నిశ్చితం॥ ౬౩

తా॥ మఱియెవ్వఁడు రుద్రాక్షమును జలముతో నభిషేకము చేసి పూజించునో వానికి శివలింగపూజాఫలము నిశ్చయముగా గలుగును.

మూ॥ రుద్రాక్షమహిమాపారః కశ్చి దుక్తో మయాఽనఘ।
గోపనీయః ప్రయత్నేన కిమత శ్శ్రోతు మిచ్ఛసి॥ ౬౪

తా॥ ఓబృహస్పతీ, రుద్రాక్షమహిమము అనంతమైనది. ఇందు గొంత నీకు దెలిపితిని. దీనిని రహస్యముగా నుంచికొని గాపాడుము. ఇంక దేని వినఁగోరెదవో తెలుపుము.

ఇతిశ్రీచంద్రజ్ఞాన ఉత్తరభాగే
శివశాసనే
క్రియాపాదే
సప్తమః పటలః

అష్టమఃపటల ఆరభ్యతే

బృహస్పతి రువాచ = బృహస్పతి తిరుగానిట్లని యడిగెను.

మూ॥ అనుత్తరజ్ఞాననిధే పరానందసుధాంబుధే।

శ్రీమదీయముఖాంభోజా న్మకరందమివ స్రుతం॥

మహిమాన మిహాకర్ణ్య రుద్రాక్షాణా మనుత్తమం।
సంతృప్తో వివశశ్చాస్మి ధన్యోఽస్మి సురసత్తమ॥
శ్రీమత్పంచాక్షరస్యాపి విధానం మహిమోన్నతిం।
ఉపదిశ్య కృపాదృష్ట్యా విలోక్యాఽనుగృహాణ మాం॥

తా॥ సర్వోత్తమ మగుజ్ఞానమునకు నిధివిని, పరానందామృతమునకు సముద్రముంబోలిన వాఁడవును నగు నోయనంతరుద్రుఁడ! మీముఖకమలమునుండి వెల్వడినమరందముంబోలు రుద్రాక్షమహిమమును విని సంతృప్తినొంది పరవశుండనై కృతార్థుండ నైతిని. ఇఁక శ్రీపంచాక్షరమహామంత్రముయొక్క విధానమును, మహిమమును దెలిపి యనుగ్రహింపుము.

అనంతరుద్ర ఉవాచ = అనంతరుద్రుం డిట్లని యానతిచ్చెను.

మూ॥ అధునా తే ప్రవక్ష్యామి పంచాక్షరమనోః పరం
స్వరూపం మహిమానంచ పురశ్చర్యావిధిం క్రమాత్॥

తా॥ ఓబృహస్పతీ, నీ కిపుడు శ్రీపంచాక్షరమహామంత్రముయొక్క స్వరూపమును, ప్రభావమును, పురశ్చర్యావిధినిగూడ క్రమముగా చెప్పుచున్నాను వినుము.

మూ॥ ఆదౌ నమః ప్రయోక్తవ్యం శివాయేతి తతఃకృతం
సైషా పంచాక్షరీ విద్యా సర్వశ్రుతి శిరోగతా॥
శబ్దజాతస్య సర్వస్య బీజభూతా సమాసతః
ఆదౌ శివముఖోద్గీర్ణా సా తస్యైవాఽత్మవాచికా॥
తప్తచామీకరప్రఖ్యా పీనోన్నతపయోధరా
చతుర్భుజా త్రినయనా బాలేందుకృతశేఖరా॥
పద్మోత్పలధరా సౌమ్యా వరదాభయపాణికా
సర్వలక్షణసంపన్నా సర్వాభరణభూషితా॥
సిద్ధపద్మాసనాసీనా నీలకుంచితమూర్ధజా

తా॥ మొదట, నమః అనియు, తరువాత, శివాయ అనియుం జేర్చినచో పంచాక్షరీవిద్య అగును. ఈవిద్య సకలవేదాంతములయం

జెప్పఁబడుచున్నది. ఈవిద్య సమస్తమైన శబ్దజాతమునకు మూలమైనది, ఈవిద్య మొదట శ్రీపరమేశ్వరుని ముఖకమలమునుండి వెల్వడినది. ఇయ్యది శ్రీపరమేశ్వరతత్త్వము నేబోధించును. ఈవిద్య, పుటము వేసిన బంగరువంటి కాంతిగలదియు, పీనోన్నతస్తనయు, చతుర్బాహు పరిమండితయు, త్రిణేత్రయు, బాలశశాంక మౌళియు, కమలమును, కలువపూవును ధరించినదియు, శాంతరూపయు, వరాభయముద్రలను దాల్చినదియు, సర్వలక్షణములతోఁగూడినదియు, సర్వాభరణములచే నలంకృతయు, సిద్ధపద్మాసనమున గూర్చుండినదియు, ముడువఁబడిన నల్లని వెండ్రుకలు గలదియుగా భావింపవలయును.

మూ॥ ఇయం ప్రణవపూర్వా షడక్షరీత్యపి గీయతే।
ద్విజైరియంతు జప్తవ్యా నిత్యం ప్రణవపూర్వికా
స్త్రీ, భిశ్శూద్రైశ్చ జప్తవ్యా నమోంతా ప్రణవంవినా॥ ౧౦

తా॥ ఈమంత్రమునకు ముందు ప్రణవమును గూర్చినప్పుడు ఇది షడక్షరియనియుఁ జెప్పబడుచుండును. ఇటనుటంబట్టి, ప్రణవము సర్వమంత్ర సాధారణమగుటచే లెక్కయందుఁ జేరదుగాన ప్రణవముతోఁగూడినదానికని పంచాక్షరియను సంజ్ఞయే ముఖ్యమనియు, ప్రణవమునుగూడ లెక్కయందుఁ జేర్చుకొను రెండవపక్షమునందు దీనికి గౌణముగా షడక్షరియని సంజ్ఞకూడ చెల్లుచుండుననియు గ్రహింపవలయును.) బ్రహ్మక్షత్రియవైశ్యులీమంత్రమును ప్రణవముతోఁగూడనె జపింపవలయును. స్త్రీలును, శూద్రులును ప్రణవమును వదలిపెట్టి, శివాయనమః, అని జపింపవలయును.

మూ॥ వామదేవ ఋషిశ్చాస్య పంక్తిశ్ఛంద ఉదాహృతః ౧౧
దేవతా సశివస్సాక్షా త్ప్రథమం బీజ ఉచ్యతే॥
శక్తి ర్ద్వితీయవర్ణశ్చ న్యాస శ్చైవం షడక్షరైః
ధ్యాత్వా సంపూజ్య మనసి ధ్యాత్వా పరమేశ్వరం॥ ౧౨
జపం కుర్యా త్ప్రయత్నేన ధ్యాయత్ సాంబం త్రియంబకం।

మహిమాన మిమాకర్ణ్య రుద్రాక్షాణా మనుత్తమం।
సంతృప్తో వివశశ్చాస్మి ధన్యోఽస్మి సురసత్తమ॥
శ్రీమత్పంచాక్షరస్యాపి విధానం మహిమోన్నతిం।
ఉపదిశ్య కృపాదృష్ట్యా విలోక్యాఽనుగృహాణ మాం॥

తా॥ సర్వోత్తమ మగుజ్ఞానమునకు నిధివిని, పరానందామృతమునకు సముద్రముంబోలిన వాఁడవును నగు నోయనంతరుద్రుఁడా! మీముఖకమలమునుండి వెల్వడినమరందముంబోలు రుద్రాక్షమహిమమును విని సంతృప్తినొంది పరవశుండనై కృతార్థుండ నైతిని. ఇఁక శ్రీపంచాక్షరమహామంత్రముయొక్క విధానమును, మహిమమును దెలిపి యనుగ్రహింపుము.

అనంతరుద్ర ఉవాచ = అనంతరుద్రుం డిట్లని యానతిచ్చెను.

మూ॥ అధునా తే ప్రవక్ష్యామి పంచాక్షరమనోః పరం
స్వరూపం మహిమానంచ పురశ్చర్యావిధిం క్రమాత్॥

తా॥ ఓబృహస్పతీ, నీ కిపుడు శ్రీపంచాక్షరమహామంత్రముయొక్క స్వరూపమును, ప్రభావమును, పురశ్చర్యావిధినిగూడ క్రమముగా చెప్పుచున్నాను వినుము.

మూ॥ ఆదౌ నమః ప్రయోక్తవ్యం శివాయేతి తతః కృతం
సైషా పంచాక్షరీ విద్యా సర్వశ్రుతి శిరోగతా॥
శబ్దజాతస్య సర్వస్య బీజభూతా సమాసతః
ఆదౌ శివముఖోద్గీర్ణా సా తస్యైవాఽఽత్మవాచికా॥
తప్తచామీకరప్రఖ్యా పీనోన్నతపయోధరా
చతుర్భుజా త్రిణయనా బాలేందుకృతశేఖరా॥
పద్మోత్పలధరా సౌమ్యా వరదాభయపాణికా
సర్వలక్షణసంపన్నా సర్వాభరణభూషితా॥
సిద్ధపద్మాసనాసీనా నీలకుంచితమూర్ధజా

తా॥ మొదట, నమః అనియు, తరువాత, శివాయ అనియుఁ జేర్చు నేకపంచాక్షరీవిద్య అనఁబడును. ఇది సమస్తవేదశాస్త్రములయం

జెప్పఁబడుచున్నది. ఈవిద్య సమస్తమైన శబ్దజాతమునకు మూలమై నది, ఈవిద్య మొదట శ్రీపరమేశ్వరుని ముఖకమలమునుండి వెల్వడినది. ఇయ్యది శ్రీపరమేశ్వరతత్త్వమునే బోధించును. ఈవిద్య, పుటము వేసిన బంగరువంటి కాంతిగలదియు, పీనోన్నతస్తనయు, చతుర్బాహు పరిమండితయు, త్రినేత్రయు, బాలశశాంక మౌళియు, కమలమును, కలువపూవును ధరించినదియు, శాంతరూపయు, వరాభయముద్రలను దాల్చినదియు, సర్వలక్షణములతో గూడినదియు, సర్వాభరణములచే నలంకృతయు, సిద్ధపద్మాసనమున గూర్చుండినదియు, ముడువఁబడిన నల్లనివెండ్రుకలు గలదియుగా భావింపవలయును.

మూ॥ ఇయం ప్రణవపూర్వా షడక్షరీత్యపి గీయతే॥

ద్విజై రియంతు జప్తవ్యా నిత్యం ప్రణవపూర్వికా

స్త్రీ, భి శ్శూద్రైశ్చ జప్తవ్యా నమోంతా ప్రణవంవినా॥ ౧౦

తా॥ ఈమంత్రమునకు ముందు ప్రణవమును గూర్చినప్పుడు ఇది షడక్షరియనియుఁ జెప్పబడుచుండును. ఇటనుటంబట్టి, (ప్రణవము సర్వమంత్ర సాధారణమగుటచే లెక్కయందుఁ జేరదుగాన ప్రణవముతో గూడినదానికిని పంచాక్షరియను సంజ్ఞయే ముఖ్యమనియు, ప్రణవమునుగూడ లెక్కయందుఁ జేర్చుకొను రెండవపక్షమునందు దీనికి గౌణముగా షడక్షరియని సంజ్ఞకూడ చెల్లుచుండుననియు గ్రహింపవలయును.) బ్రహ్మక్షత్రియవైశ్యు లీమంత్రమును ప్రణవముతో గూడనె జపింపవలయును. స్త్రీలును, శూద్రులును ప్రణవమును వదలిపెట్టి, శివాయనమః, అని జపింపవలయును.

మూ॥ వామదేవ ఋషిశ్చాస్య పంక్తి శ్ఛంద ఉదాహృతః ౧౧

దేవతా సశివస్సాక్షా త్ప్రథమం బీజ ఉచ్యతే॥

శక్తి ర్ద్వితీయవర్ణశ్చ న్యాస శ్చైవం షడక్షరైః

ధ్యాత్వా సంపూజ్య ముని శ్చాహ్యోవా పరమేశ్వరం॥ ౧౨

జపం కుర్యా త్ప్రయత్నేన ధ్యాయన్ సాంబం త్రియంబకం।

సహస్రంవా తదర్ధంవా శతంవాథజపేన్మనుం॥
ఏవం యః కురుతే నిత్యం సశివోహి నసంశయః

తా॥ ఈమహామంత్రమునకు వామదేవుఁడు ఋషి, పం
ఛందస్సు, శివుఁడు దేవత, ప్రణవము బీజము, నకారము శక్తి, మ
రము కీలకము, మంత్రములోని యాఱువర్ణములతో కరన్యాస
హృదయాదిన్యాసము చేయవలయును. హృదయమునందుగా
ఙ్ఞాహ్యమునగాని పరమేశ్వరుని పూజించి, పార్వతీసహితుఁడగు
మేశ్వరుని ధ్యానము సేయుచు వేయిమార్లుగాని, ఏనూరుమార్లుగా
నూరుమార్లుగాని యీమంత్రమును జపము సేయవలయు. ఇట్లు ప్ర
దినము నెవ్వఁడు జపము సేయుచుండునో వాఁడు కేవలము శివుఁడ
నిస్సంశయముగా దలంపవలయు.

మూ॥ అస్యాః పంచవిధా వర్ణాః ప్రస్ఫురద్రశ్మిమండలాః।
పీతః కృష్ణ స్తథా ధూమ్రః శ్వేతాభో రక్తఏవచ।

పృథక్ప్రయోజ్యా యద్యేతే బిందునాద విభూషితాః॥
అర్ధచంద్రాకృతి ర్బిందు ర్నాదో దీపశిఖాకృతిః।

తా॥ ఈమంత్రములోని యైదువర్ణములును ప్రకాశించు
కిరణపుంజముగలవై యైదువిధములుగా నుండును. వానిలో నకా
పచ్చనిది, మకారము నల్లనిది, శికారము ధూమ్రవర్ణమైనది. వా
రము తెల్లనిది, యకారము ఎఱ్ఱనిదియు నగును. ఈవర్ణము
బిందువును నాదమును గూర్చునెడ వీనిని వేర్వేరుగనె ప్రయో
వలయును. బిందువు అర్ధచంద్రాకారంబునను, నాదము దీప
రూపంబునను నుండును.

మూ॥ గౌతమోఽత్రి స్సురాభాద్య విశ్వామిత్ర స్తథాంగిరాః॥
భారద్వాజశ్చ వర్ణానాం క్రమశో ఋషయ స్స్మృతాః॥

తా॥ గౌతముఁడు, అత్రి, విశ్వామిత్రుఁడు, అంగిరుఁడు, భారద్వాజుఁడు ననువారు మంత్రములోని నైదువర్ణములకు క్రమముగా ఋషు లగుదురు.

మూ॥ గాయత్ర్యానుష్టు ప్త్రిష్టుప్చ ఛందాసి బృహతీ విరాట్। ౧౭
ఇంద్రో రుద్రో హరి ర్బ్రహ్మ స్కంద స్తేషాంచ దేవతాః॥

తా॥ గాయత్రి, అనుష్టుప్పు, త్రిష్టుప్పు, బృహతి, విరాట్టు ననునవి నైదువర్ణములకు ఛందస్సులు. ఇంద్రుఁడు, రుద్రుఁడు, హరి బ్రహ్మ, స్కందుఁడు ననువారు దేవతలు నగుదురు.

మూ॥ పంచబ్రహ్మముఖా న్యాహుః స్థానం తేషాం సురోత్తమ। ౧౮
పూర్వాది చోర్ధ్వపర్యన్తం నకారాది యథాక్రమం।
ఉదాత్తః ప్రథమో వర్ణ శ్చతుర్థశ్చ ద్వితీయకః　౧౯
పంచమ స్స్వరిత శ్చైవ మధ్యమో విహత స్స్మృతః॥

తా॥ సద్యోజాతాదిపంచబ్రహ్మముఖములు నైదక్షరములకు క్రమముగా స్థానము లగును. తూర్పు మొదలగునాలుగుదిక్కులు నూర్ధ్వదిశయు నైదువర్ణములకు క్రమముగా దిక్కులగును. నకారాదులలో మొదటిది, రెండవది, నాలవదియు నగువర్ణములు ఉదాత్తస్వరంబును, అయిదవది స్వరిత మనుస్వరంబుగలదియు, నడిమివర్ణము అనుదాత్తస్వరముగలదియు నగును.

మూ॥ మూలవిద్యా శివం చైవ సూత్రం పంచాక్షర స్తథా॥　౨౦
నామా న్యస్య విజానీయా చ్ఛైవం తద్ధృదయం మతం।

తా॥ మూలవిద్య, శివము, సూత్రము, పంచాక్షరము నని యీమహామంత్రమునకు. నామములు ఈమంత్రము శివునకు హృదయమగును. ముఖ్యమైనద నుట.

మూ॥ నకారః శిర ఉచ్యేత మకారస్తు శిఖోచ్యతే॥　౨౧
శికారః కవచం తద్వ ద్వాకారో నేత్రముచ్యతే।

యకారో౽స్త్రం నమ స్స్వాహా వషట్ హుం వౌషట్
ఫడిత్యపిచ వర్ణానాం మన్త్రాంగత్వం యథాతథా॥

తా॥ నకారము శిరోమంత్రంబును, మకారము శిఖామం
బును, శికారము కవచమంత్రంబును, వాకారము నేత్ర మంత్రంబు
యకారము అస్త్రమంత్రంబును, నగును. ఈయైదువర్ణంబులును క్ర
ముగా నమః స్వాహా, వషట్, హుం, వౌషట్, ఫట్, అను మంత్రా
గంబులును నగు.

మూ॥ వర్ణం దైవతం తథా శక్తి రాధారం ఛందఏవచ।
ఋషి స్థ్సానం బ్రహ్మచాథ ఆయుధాని తథైవచ।
కలాగుణంచ చక్రంచ ప్రకాశం కరణంతథా।
వాయు ర్జ్ఞానేంద్రియా ణ్యేవం షోడ శైతే క్రమోదితా॥

తా॥ వర్ణము, దైవము, శక్తి, ఆధారము, ఛందస్సు, ఋషి
స్థానము, బ్రహ్మము, ఆయుధము, కల,గుణము, చక్రము, ప్రకాశ
కరణము, వాయువు, జ్ఞానేంద్రియము నని ప్రతివర్ణమునకు పదునా
రొప్పున గలవు.

మూ॥ నకారం పీతవర్ణంస్యా ద్బ్రహ్మాస్త్రం చాధిదైవతం
సావిత్రీశక్తి రిత్యుక్తా చాధారం పృథివీ తథా
అనుష్టుప్ఛం దసాయుక్తం వాసిష్ఠార్షం తథైవహి॥
స్థానం పశ్చిమతోవక్త్రం సద్యోజాతంతు బ్రహ్మకం
ఆయుధం వజ్రమేవోక్తం కలా నివృత్తిరేవచ।
గుణం కఠినమేవోక్తం చతురశ్రక్రమేణతు
జ్వలదగ్నిప్రకాశంతు కరణం మనఏవచ।
ప్రాణవాయు సమాయుక్త మింద్రియాణాంచ గంధకం
ఇత్యేవం షోడశానాంతు నకారక్షర ముచ్యతే॥

తా॥ నకారమునకు వన్నె పసిమి, అధిదైవము, బ్రహ్మ
శక్తి సావిత్రి, ఆధారము భూమి, ఛందస్సు అనుష్టుప్పు, ఋషి

ష్టుడు, స్థానము పశ్చిమముఖము, బ్రహ్మము సద్యోజాతము, ఆయుధము వజ్రము, కల నివృత్తి, గుణము కాఠిన్యము, చక్రము చతురశ్రము, ప్రకాశము అగ్ని, కరణము మనస్సు, వాయువు ప్రాణము, జ్ఞానేంద్రియము ఘ్రాణము, అని యెఱుంగునది.

మూ॥ మకారం జలరూపంచ దైవం విష్ణు స్తథైవచ
లక్ష్మీ శ్శక్తిరితి ప్రోక్తా ఆధారం జలమేవచ॥ 30
త్రిష్టుప్ఛందస్సమాయుక్తం విశ్వామిత్రోఋషి స్తథా
స్థాన ముత్తరతో వక్త్రం బ్రహ్మవై వామదేవకం॥ 31
ఆయుధం పద్మమేవోక్తం ప్రతిష్ఠాఖ్యకలాయుతం
గుణానాం ద్రవసంయుక్తం చక్ర మర్ధసుధాకరః 32
సోమస్యైవ ప్రకాశేన కరణం బుద్ధిసంయుతం
అపానవాయుసంయుక్తం రసం జ్ఞానేంద్రియం భవేత్॥ 33
ఇత్యేవం షోడశానాంతు మకారాక్షర ముచ్యతే

తా॥ మకారమునకు వర్ణము జలరూపము, దైవము విష్ణువు, శక్తి లక్ష్మి, ఆధారము జలము, ఛందస్సు త్రిష్టుప్, ఋషి విశ్వామిత్రుడు, స్థానము ఉత్తరముఖము, బ్రహ్మము వామదేవుడు, ఆయుధము పద్మము, కల ప్రతిష్ఠ, గుణము ద్రవము, చక్రము అర్ధచంద్రాకారము, ప్రకాశము చంద్రదీప్తి, కరణము బుద్ధి, వాయువు అపానము, జ్ఞానేంద్రియము నాలుక, యని గ్రహింపవలయు.

మూ॥ శికారం వహ్నిరూపంతు రుద్ర స్తత్రాధిదైవతం॥ 34
గౌరీ శ్శక్తిసమాయుక్త మాధారం చాగ్ని రేవచ 35
ఉష్ణిక్ఛందస్సమాయుక్తం జమదగ్నిఋషి స్తథా॥
స్థానం దక్షిణతో వక్త్రం మఘోరం బ్రహ్మచైవహి 36
స్వస్తికాయుధ మేవోక్తం విద్యానామ కలాపిచ॥
గుణం దీప్త్యనుసంయుక్తం చక్రం త్రివిధమేవచ 37
[illegible] ప్రకాశేన కరణం త్వహమాకృతిః॥

ష్ఠుఁడు, స్థానము పశ్చిమముఖము, బ్రహ్మము సద్యోజాతము, ఆయుధము వజ్రము, కల నివృత్తి, గుణము కాఠిన్యము, చక్రము చతురశ్రము, ప్రకాశము అగ్ని, కరణము మనస్సు, వాయువు ప్రాణము, జ్ఞానేంద్రియము ఘ్రాణము, అనియెఱుఁగునది.

మూ॥ మకారం జలరూపంచ దైవం విష్ణు స్తథైవచ
లక్ష్మీ శ్శక్తిరితిప్రోక్తా ఆధారం జలమేవచ॥ ౩౦
త్రిష్టుప్ఛం దస్సమాయుక్తం విశ్వామిత్రోఋషి స్తథా
స్థాన ముత్తరతో వక్త్రం బ్రహ్మవై వామదేవకం॥ ౩౧
ఆయుధం పద్మమేవోక్తం ప్రతిష్ఠాఖ్యకలాయుతం
గుణానాం ద్రవసంయుక్తం చక్ర మర్ధసుధాకరః ౩౨
సోమస్యైవ ప్రకాశేన కరణం బుద్ధిసంయుతం
అపానవాయుసంయుక్తం రసం జ్ఞానేంద్రియం భవేత్॥ ౩౩
ఇత్యేవం షోడశానాంతు మకారాక్షర ముచ్యతే

తా॥ మకారమునకు వర్ణము జలరూపము, దైవము విష్ణువు, శక్తి లక్ష్మి, ఆధారము జలము, ఛందస్సు త్రిష్టుప్, ఋషి విశ్వామిత్రుఁడు, స్థానము ఉత్తరముఖము, బ్రహ్మము వామదేవుఁడు, ఆయుధము పద్మము, కల ప్రతిష్ఠ, గుణము ద్రవము, చక్రము అర్ధచంద్రాకారము, ప్రకాశము చంద్రదీప్తి, కరణము బుద్ధి, వాయువు అపానము, జ్ఞానేంద్రియము నాలుక, యని గ్రహింపవలయు.

మూ॥ శికారం వహ్నిరూపంతు రుద్ర స్తత్రాధిదైవతం॥ ౩౪
గౌరీ శక్తిసమాయుక్త మాధారం చాగ్ని రేవచ
ఉష్ణి క్ఛందస్సమాయుక్తం జమదగ్నిఋషి స్తథా॥ ౩౫
స్థానం దక్షిణతో వక్త్రే మఘోరం బ్రహ్మచైవహి
స్వస్తికాయుధ మేవోక్తం విద్యానామ కలాపిచ॥ ౩౬
గుణం దీప్త్యనుసంయుక్తం చక్రం త్రివిధమేవచ
తటితాంతు ప్రకాశేన కరణం త్వహమాకృతిః॥ ౩౭

వ్యానవాయు సమాయుక్తం నేత్రేంద్రియ సమన్వితం
ఇత్యేవం షోడశానాంతు శికారాక్షర ముచ్యతే॥

తా॥ శికారమునకు వర్ణము అగ్నిరూపము, అధిదైవత
రుద్రుఁడు, శక్తి గౌరి, ఆధారము అగ్ని, ఛందస్సు ఉష్ణిక్కు, ఋ
జమదగ్ని, స్థానము దక్షిణముఖము, బ్రహ్మము అఘోరుఁడు, ఆ
ధము స్వస్తికము, కల విద్య, గుణము దీప్తి, చక్రము త్రికోణ
ప్రకాశము మెఱుపు, కరణము అహంకారము, వాయువు వ్యాన
జ్ఞానేంద్రియము నేత్రము, నని గ్రహింపవలయు.

మూ॥ వాకారం వాయురూపంస్యా దధిదైవత మీశ్వరం
అంబికాస్యా న్మహాశక్తి ర్వాయు శ్చాధారమేవచ॥
బృహతీ ఛందసాయుక్తం ఋషిః కాశ్యపఏవచ
స్థానం పూర్వాననం ప్రోక్తం బ్రహ్మ తత్పూరుషం భవేత్
ఆయుధం బిందురూపంతు కలా శాంతి స్తథైవచ
గుణ స్స్పర్శఇతిప్రోక్తం షడశ్రం చక్రమేవచ॥
ప్రకాశ మింద్రనీలస్య చిత్తంతు కరణం భవేత్
ఉదానవాయుసంయుక్తం చర్మ జ్ఞానేంద్రియం భవేత్॥
ఇత్యేవం షోడశానాంతు వాకారాక్షర ముచ్యతే

తా॥ వాకారమునకు వర్ణము వాయురూపము, అధిదై
మీశ్వరుఁడు, శక్తి అంబిక, ఆధారము వాయువు, ఛందస్సు బృహ
ఋషి కాశ్యపుడు, స్థానము పూర్వముఖము, బ్రహ్మము తత్పు
షము, ఆయుధము బిందువు, కల శాంతి, గుణము స్పర్శము, చక్ర
షట్కోణము, ప్రకాశము ఇంద్రనీలకాంతి, కరణము చిత్తము, వాయు
ఉదానము, జ్ఞానేంద్రియము త్వక్కు, నని యెఱుంగవలయు.

మూ॥ యకారం వ్యోమరూపంతు దైవంచైవ సదాశివః।
ఉన్మనీ శక్తిరేవోక్తా ఆధారం వ్యోమచోచ్యతే॥

జగతీ ఛందసాయుక్తం భరద్వాజో ఋషిస్తథా। ౪౪
స్థాన మూర్ధ్వముఖం విద్యా ద్బ్రహ్మ చేశానమేవచ॥
ఆయుధానాంతు శూలంస్యా చ్ఛాంత్యతీతా కలాపిచ॥ ౪౫
గుణానాంచైవ శూన్యం స్యాత్ప్రకాశం చంద్రికామణేః
కరణం ప్రకృతేరూపం సమానో వాయురేవచ॥ ౪౬
శబ్దో జ్ఞానేంద్రియాణాంచ ఇత్యేతే షోడశక్రమాత్
యకారాక్షర మిత్యుక్తం నభూతో నభవిష్యతి॥ ౪౭

తా॥ యకారమునకు వర్ణము వ్యోమరూపము, అధిదైవము సదాశివుఁడు, శక్తి ఉన్మని, ఆధారము ఆకాశము, ఛందస్సు జగతి, ఋషి భరద్వాజుఁడు, స్థానము ఊర్ధ్వముఖము, బ్రహ్మము ఈశానాఖ్యము, ఆయుధము శూలము, కల శాంత్యతీత, గుణము శూన్యము, ప్రకాశము చంద్రకాంతమణికాంతి; కరణము ప్రకృతిరూపము, వాయువు సమానము, జ్ఞానేంద్రియము శ్రోత్రము నని యెఱుఁగునది. ఈమంత్రముతో సమానమైన దింకొక్కటి లేదు.

మూ॥ ఏకమేవ ప్రధానంతు పంచాక్షర మితి స్మృతం
కామ్య సిద్ధిప్రయోగేన ప్రత్యక్షం పంచధా భవేత్। ౪౮
తతః ప్రస్తారకం ప్రోక్తం వింశత్యేకశతం భవేత్
ఏవం పంచాక్షరోత్పత్తి ర్గురోర్వక్త్రేణ లభ్యతే॥ ౪౯

తా॥ ఈపంచాక్షర మహామంత్ర మొక్కటియే ప్రధానమైనది. కామ్యప్రయోగముల విషయమై యిందు నొక్కొకయక్షరము నైదేసివిధము లగును. ఈయక్షరములను ప్రస్తారముసేయగా నూటయిరువదియొక్కవిధము లగును. ఈపంచాక్షరమంత్రముల యుత్పత్తిని గురుముఖముననె యెఱుంగవలయు.

మూ॥ మంత్రం పంచవిధం ప్రోక్తం కర్మ చాష్టవిధం భవేత్
పరే పంచాక్షరోత్పత్తిః పునస్తత్రైవ లీయతే॥ ౫౦

తా॥ ఈమంత్రము ప్రధానభేదము లైదు గలిగియుండు
దీనికి నెనిమిదివిధము లైన కర్మములయందు వినియోగము గలదు
శాంతికము, పౌష్టికము, వశ్యము, ఆకర్షణము, ద్వేషణము, ఉచ్చా
టనము, స్తంభనము, మారణమునని వినియోగము లెనిమిది
గ్రహింపవలయు.

మూ॥ సప్తకోటి మహామంత్రా రూపవక్త్రై రనేకథా
పంచాక్షరే ప్రలీయన్తే పున స్తస్మా ద్వినిర్గతాః॥ గీ॥

తా॥ ఒక్కొక్కటియు ననేకవిధములుగా నున్న సప్తకోటి
మహామంత్రములును నీపంచాక్షర మంత్రమునుండియె బుట్టి
తిరుగ దీనియందె లయ మొందుచున్నవి.

మూ॥ ఆజ్ఞాహీనం క్రియాహీనం శ్రద్ధాహీనం బృహస్పతే
అజప్తం దక్షిణాహీనం సదాజప్తంచ నిష్ఫలం॥ గీ॥

తా॥ గురునాజ్ఞలేక చేసినది, హోమాదిక్రియారహితమైనది
శ్రద్ధారహితమైనది, జపము సేయనిది, దక్షిణ లేనిది, ఎల్లపుడు
జపముచేసినది యగుమంత్రము నిష్ఫల మగును. హోమాదిక్రియ
లేక, చేసినది ఎల్లపుడు జపము చేసినదియు నిష్ఫలము లనగా కామ్య
ఫలమునుమాత్ర మొసగ వనియు, మోక్షఫలము నొసగును
నిస్సంశయ మనియు గ్రహింపవలయు.

మూ॥ ఆజ్ఞాసిద్ధం క్రియాసిద్ధం శ్రద్ధాసిద్ధ మిదంతథా
దక్షిణాసిద్ధమపిచ మంత్ర మేత న్మహాఫలం॥ గీ॥

తా॥ గురునాజ్ఞనొంది చేసినది, హోమాదిక్రియలతోఁ జేసి
నది, శ్రద్ధతోఁ జేసినది, గురుదక్షిణ నొసఁగి చేసినది యగుమంత్రము
గొప్పఫలము నొసఁగును,

మూ॥ దీక్షాపూర్వం గురో ర్లబ్ధ్వా మంత్ర మాజ్ఞాం సమాహితః
సంకల్ప్యాచ జపే న్నిత్యం పురశ్చరణపూర్వకం॥ గీ॥

తా॥ ఈమంత్రమును గురునివద్ద దీక్షాపూర్వముగా గ్రహించి
గురునాజ్ఞనొంది, పురశ్చరణము చేసి ప్రతిదినము జపముసేయవలయు

మూ॥ యావజ్జీవం జపే న్నిత్యం మష్టోత్తరసహస్రకం
అనశ్నం స్తత్పరో భూత్వా సయాతి పరమాంగతిం॥ ౫౫

తా॥ ప్రతిదినము వేయినెనిమిదిచొప్పున భోజనమునకు ముందు శివధ్యానపరుఁడై యావజ్జీవము జపము సేయునెడ ముక్తిని పొందును.

మూ॥ జపే దక్షరలక్షం వైచతుర్గుణిత మాదరాత్
యుక్తాశీ సంయమీ యస్స పౌరశ్చరణిక స్స్మృతః॥ ౫౬

తా॥ నక్తభోజనాదులు చేయుచు నియమముతో యుగసంఖ్యనుబట్టి నాలుగుఅక్షరలక్షలు మంత్రమును జపముచేసి, దానికి దశాంశము హోమము, హోమమునకు దశాంశము తర్పణము తర్పణమునకు దశాంశము మాహేశ్వరభోజనము చొప్పున చేసినవాఁడు పురశ్చరణ చేసినవాఁ డగును.

మూ॥ యః పురశ్చరణం కృత్వా నిత్యజాపీ భవేత్పునః
తస్య నాస్తి సమోలోకే ససిద్ధ స్సిద్ధిదో భవేత్॥ ౫౭

తా॥ ఏజనుఁడు పురశ్చరణముసేసి ప్రతిదినము నీమంత్రమును జపము సేయుచుండునో వానితో సమానమైనవాఁడు లేడు, అట్టివాఁడు సిద్ధినిపొంది యితరులకును నిష్టసిద్ధి నొసగుచుండును.

మూ॥ స్నానం కృత్వా శుచౌ దేశే బద్ధ్వా రుచిర మాసనం
శంకరం హృది సంచింత్య స్వగురుం తద్గురూం స్తథా॥ ౫౮
ప్రాఙ్ముఖోదఙ్ముఖోవాపి మౌనీ చైకాగ్రమానసః
విశోధ్య పంచతత్త్వాని దహనప్లావనాదిభిః। ౫౯
మంత్రిన్యాసాదికం కృత్వా సకలీకృతవిగ్రహః
దేవం దేవీయుతం ధ్యాయే త్ప్రాణాపానౌ నియమ్యచ॥ ౬౦

తా॥ స్నానము చేసి, ధౌతవస్త్రముల ధరించి, పవిత్రమైన చోట చిత్రాసనము మొదలగు వానియందు తూర్పుముఖముగాగాని ఉత్తరముఖముగాగాని కూర్చుండి, శివుని దలంచి తనగురువును గురుని

గురులను స్మరించి, మౌనము నవలంబించి, యేకాగ్రచిత్తుడై శరీరగతములగు పంచభూతములను దహనము, శోషణము, స్నానము, అమృతీకరణము అను సంస్కారములచే శోధించి, మంత్రన్యాసాదులచే సకలీకరణము చేసికొని, ప్రాణాపానములను నిరోధించి యంబికాసహితుఁడగు దేవదేవుని ధ్యానము చేయవలయు.

మూ॥ విద్యాం స్థానం స్వరం రూపం ఋషిం ఛందోఽధిదైవతం
బీజం శక్తిం తథావాచ్యం స్మృత్వా పంచాక్షరం జపేత్

తా॥ విద్యను, స్థానమును, స్వరమును, రూపమును, ఋషిని, ఛందమును, దైవతమును, బీజమును, శక్తిని, అర్థమును స్మరించి పంచాక్షరీమహామంత్రమును జపము సేయవలయును,

మూ॥ ఉత్తమం మానసం జప్య ముపాంశుం మధ్యమం విదుః
అధమం వాచికం ప్రాహు రాగమార్థవిశారదాః॥

తా॥ మానసికజపము ఉత్తమంబును, ఉపాంశుజపము మధ్యమంబును, వాచిక జపము అధమంబును నగును.

మూ॥ ఉత్తమం రుద్రదైవత్యం మధ్యమం విష్ణుదైవతం
అధమం బ్రహ్మదైవత్య మిత్యాహు రనుపూర్వశః॥

తా॥ మానసజపము రుద్రదైవత్యమైనది ముఖ్యము, ఉపాంశుజపము విష్ణుదైవత్యము రెండవపక్షము, వాచికజపము బ్రహ్మదైవత్యము మూడవపక్షము, నని యెఱుంగవలయు.

మూ॥ యదుచ్చనీచస్వరితై శ్శబ్దై స్స్పష్టపదాక్షరైః
మంత్ర ముచ్చారయే ద్వాచా వాచికోఽయం జపః స్మృతః

తా॥ ఉదాత్తానుదాత్తాది స్వరములతో పదములలోని యక్షరములు స్పష్టముగా నితరునకు వినంబడునట్లు మంత్రమును జదువుచుండుట వాచికజపము అని చెప్పఁబడుచున్నది.

మూ॥ జిహ్వామాత్రపరిస్పందా దీషదుచ్చారితోఽపివా
అపరై రశ్రుతస్స్వన శ్రుతో వోపాంశు రుచ్యతే॥

తా॥ నాలుకమాత్రము కదలించుచు నితరునకుచప్పిడి వినపడకుండునట్లు మెల్లగా మంత్రమును జపముసేయుటయే ఉపాంశు జపము అని చెప్పఁబడుచున్నది,

మూ॥ ధియా యదక్షరశ్రేణ్యా వర్ణా ద్వర్ణం పదా త్పదం
శబ్దార్థచింతనం భూయః కథ్యతే మానసోజపః॥ ౬౬

తా॥ మంత్రములోని వర్ణములను, పదములను, మనసుననే దలంచుచు శబ్దార్థములనుగూడ మనసునను భావించుచు నాలుక గదలింపకయే సేయు జపము మానసికమని చెప్పఁబడుచున్నది.

మూ॥ వాచిక స్త్వేకఏవస్యా దుపాంశు శ్శత ముచ్యతే
సహస్రం మానసంప్రోక్తం సగర్భ స్తచ్ఛతాధికః॥ ౬౭

తా॥ వాచికముగాఁ జేసినజపము చేసినంతనేఫలము నొసఁగును. ఉపాంశువుగా. జేసినది చేసినదానికన్న నూరురెట్లఫలము నొసఁగును, మానసికముగాఁ జేసినదైనను చేసినదానికన్న వేయి రెట్లఫలము నొసఁగును. సగర్భమైనజపము దానికంటె నూరురెట్ల ఫలము నొసఁగును.

మూ॥ ప్రాణాయామ సమాయుక్త స్సగర్భో జప ఉచ్యతే
ప్రాణయామేన రహితో హ్యగర్భో జపఉచ్యతే॥ ౬౮,

తా॥ ప్రాణాయామములతోఁగూడ, జేసినజపము సగర్భమనియు ప్రాణాయామము లేనిది యగర్భమనియుఁ జెప్పఁబడుచున్నది,

మూ॥ చత్వారింశ త్సమావృత్తిం ప్రాణాయామంతు సంస్మరేత్
మంత్రం మంత్రార్థవిధిమా నశక్తి శ్శక్తితో జపేత్॥ ౬౯

తా॥ నలుబదియెనిమిది మాత్రలకాలము ప్రాణము నిలుపుట ప్రాణాయామ మగును. మంత్రమును, మంత్రార్థమును మంత్రోము జపము చేయవలసినవిధానమును దెలిసికొని శక్తిలేనివాఁడైనను తన శక్తికొలది జపముసేయవలయును.

మూ॥ పంచకం త్రిక మేకంవా ప్రాణాయామం సమాచరేత్
అగర్భంవా సగర్భంవా సగర్భస్తు ప్రశస్యతే॥ ౭౦

సగర్భాదపి సాహస్రం సధ్యానో జపఉచ్యతే
ఏషు పంచవిధేష్వేవ కర్తవ్య శ్శక్తితో జపః 20

తా॥ ఐదుమార్లుగాని, ముమ్మార్లుగాని, ఒక్కమాఱుగాని ప్రాణాయామము సేయవలయు. అగర్భముగా గాని, సగర్భముగా గాని జపము సేయవలయు. వీనిలో సగర్భము శ్రేష్ఠమైనది, సగర్భ మనగా ప్రాణాయామముతో గూడఁ జేసినది, దీనికంటె ధ్యానముతో గూడఁ జేసినది యుత్తమము. చెప్పినవిధమున, వాచికము, ఉపాంశువు, మానసికము, సగర్భము, ధ్యానసహితముననిని జపవిధి యైదు విధములు. వీనిలో తనశక్తినిబట్టి యేదేనొకవిధమున జపము సేయవలయు.

మూ॥ అంగుళ్యా జపసంఖ్యానా దేకమేక ముదాహృతం
రేఖయాష్టగుణం వింద్యా త్పుత్రజీవై ర్దశాధికం॥ 21
శతం స్యా చ్ఛంఖమణిభిః ప్రవాళైస్తు సహస్రికం
స్ఫటికై ర్దశసాహస్రం మౌక్తికై ర్లక్షముచ్యతే॥ 23
పద్మాక్షై ర్దశలక్షంతు సౌవర్ణైః కోటిరుచ్యతే
కుశగ్రంథ్యాచ రుద్రాక్షై రనంతంఫల ముచ్యతే॥ 24

తా॥ జపముసేయునప్పుడు వ్రేళ్లతో లెక్కబెట్టునెడ చేసినంతయే ఫలము గలుగును, వ్రేలికణుపులలోని రేఖలతో జపముసేయునెడ నెనిమిదిరెట్ల ఫలంబును, పుత్రజీవివిత్తనములతోఁ జేయునెడ పదిరెట్లఫలంబును, శంఖములతోను, మణులతోను జేయునెడ నూరురెట్ల ఫలంబును, పవడములచేతఁ జేయునెడ వేయిరెట్లఫలంబును, స్ఫటికములతోఁ జేసినయెడ పదివేలరెట్లఫలంబును, ముత్యములతో నైనయెడ లక్షరెట్లఫలంబును, తామరపూసలతో నైనచో పదిలక్షలరెట్లఫలంబును, బంగరుపూసలతోఁ జేయునెడ కోటిగుణితంబగు ఫలంబును, దర్భముళ్లతోను రుద్రాక్షములతోను సేయునెడ నపరిమితమగుఫలంబును గలుగును.

మూ॥ త్రింశదక్షైః కృతామాలా ధనదా జపకర్మణి
సప్తవింశతిసంఖ్యాకై రక్షైః పుష్టిప్రదా భవేత్॥ ౭౫
పంచవింశతిసంఖ్యాకైః కృతా ముక్తిం ప్రయచ్ఛతి
అక్షైస్తు పంచదశభి రభిచారఫలప్రదా॥ ౭౬

తా॥ జపముసేయునెడ ముప్పదిపూసలతోఁ జేసినమాలిక ధనము నొసఁగును. ఇరువదియేడుపూసలతోఁ జేసినది పుష్టి నొసఁగును. ఇరువదియైదిటితోఁ జేసినది ముక్తి నిచ్చును. పదునైదుపూసలతో జేసినది యభిచారఫలము నొసఁగును.

మూ॥ అంగుష్ఠం మోక్షదం విద్యా త్తర్జనీ శత్రునాశినీ
మధ్యమా ధనదా శాంతిం కరో త్యేవ హ్యనామికా॥ ౭౭
కనిష్ఠా కర్షణే ప్రోక్తా జపకర్మణి గీష్పతే
అంగుష్ఠేన జపే జ్జప్యమన్యై రంగుళిజస్సహ॥ ౭౮
అంగుష్ఠేనవినా జప్యం కృతం తదఫలం యతః

తా॥ అంగుష్ఠముతో జపముసేయునెడ మోక్షము గలుగును చూపుడు వ్రేలితో జపముసేయునెడ శత్రువులు నశింతురు. నడిమివ్రేలితో జపముసేయునెడ ధనము లభించును. అనామికతో జపము సేయునెడ శాంతి కలుగును. ఆకర్షణకృత్యమునందు చిటికెనవ్రేలితో జపము సేయవలయును. ఏవిషయమై జపముసేసినను నాయావానికిఁ జెప్పఁబడినవ్రేలితోను బొటనవ్రేలితోనుగూడ జపముసేయవలయు. బొటనవ్రేలులేక చేసినజపము నిష్ఫలమగును.

మూ॥ గృహే జపం సమం విద్యాత్ గోష్ఠే శతగుణం భవేత్॥ ౭౯
పుణ్యారణ్యే తథారామే సహస్రగుణ ముచ్యతే
అయుతం పర్వతే రమ్యే నద్యాం లక్ష ముదాహృతం॥ ౮౦
కోటిం దేవాలయే ప్రాహు రనంతం శివసన్నిధౌ

తా॥ గృహమునందు చేసినజపము చేసినదానితో సమమైన ఫలము నొసగును. గోవులుండుచోట చేసినజపము చేసినదానికంటె నూరురెట్లఫలము నొసఁగును. పుణ్యమగునరణ్యమునగాని, తోటలోఁ గాని చేసినజపము వేయిరెట్లఫలము నొసఁగును. పర్వతమునందుఁ జేసిన జపము పదివేలరెట్లఫలము నిచ్చును. నదియందుఁ జేసినది లక్షగుణిత మగుఫలము నిచ్చును. దేవాలమునందుఁ జేసినజపము కోటిగుణిత మగు ఫలము నిచ్చును. శివునిసన్నిధియందుఁ జేసినది యనంతఫలము నిచ్చును.

మూ॥ యదిష్టలింగం సంపశ్య న్వామహ స్తస్థితం పరం।
జపతే తత్ఫలం వక్తుం నమయా శక్యతే ద్విజ॥

తా॥ ఎడమచేతియందు నిష్టలింగము నిడికొని యద్దాని జూచుచు చేసినజపమునకు నెట్టిఫలము లభించునో అది చెప్ప నాకు శక్యముగాదు.

మూ॥ సూర్య స్యాగ్నే ర్గురో రిందో ర్దీపస్యచ జలస్యచ।
విప్రాణాంచ గవాంచైవ సన్నిధౌ శస్యతే జపః॥

తా॥ సూర్యుఁడు, అగ్ని, గురువు, చంద్రుఁడు, దీపము, జలము, విప్రులు, గోవులు నను వారికి నెదురుగా జపము చేయునెడ శ్రేష్ఠ మగును.

మూ॥ తత్పూర్వాభిముఖం వశ్యం దక్షిణం చాభిచారికం।
పశ్చిమం ధనదం విద్యా దుత్తరం శాంతిదం భవేత్॥

తా॥ తూర్పుముఖముగా గూర్చుండి జపముసేయునెడ వశ్యము గలుగును. దక్షిణముఖముగా గూర్చుండి జపము సేయునెడ మారణము మొదలగు నాభిచారిక క్రియలు సిద్ధించును. పడమరముఖముగా గూర్చుండి జపముసేయునెడ ధనము వచ్చును. ఉత్తరముఖముగా గూర్చుండి జపముసేయునెడ శాంతి గలుగును.

మూ॥ ఉష్ణీషీ కంచుకీ నగ్నో ముక్తకేశో గళావృతః
అపవిత్రకరోఽశుద్ధో విలప న్నజపే త్క్వచిత్॥ ౮౪

తా॥ తలపాగ బెట్టికొనిగాని, చొక్కా తొడిగికొనిగాని, దిగంబరుడుగాగాని, వెండ్రుకలు విరియఁబోసికొనిగాని చేతుల నపవిత్రములగా నిడికొనిగాని, అపవిత్రుఁడుగా నుండిగాని విలపించుచునుగాని జపము సేయగూడదు.

మూ॥ క్రోధం మదం క్షుధాం తంద్రాం నిష్ఠీవనవిజృంభణే।
దర్శనంచ శ్వనీచానాం వర్జయే జ్జపకర్మణి॥ ౮౫
ఆచామే త్సంభవే తేషాం స్మరే త్సాంబం త్రియంబకం।
జ్యోతీంషిచ ప్రపశ్యేద్వా కుర్యాద్వా ప్రాణసంయమం॥ ౮౬

తా॥ జపము సేయునప్పుడు కోపమును, మదమును, ఆకలిని, ఆలస్యమును, ఉమియుటను, ఒడలువిరుచుటను, నీచులనుజూచుటను విడువవలయు, ఇవి యుండగూడ దనుట, ఆకస్మికముగా ఃట్టివి సంభవించునెడ ఆచమనముచేసి పార్వతీపరమేశ్వరులను స్మరింపవలయు. సూర్యాదిజ్యోతిస్సుల నైనజూచి ప్రాణాయామమైన జేయవలయును.

మూ॥ అశ్నానశ్చ శయానశ్చ గచ్ఛ న్నుత్థితఏవవా॥ ౮౭
రథ్యాయాం మశివేస్థానే నజపే త్తిమిరాంతరే
ప్రసార్య నజపే త్పాదౌ కుక్కుటాసనఏవవా॥ ౮౮
యానశయ్యాధిరూఢోవా చింతావ్యాకులితోపివా
సదాచారో జప న్నుర్వ్యాం భ్యాయ స్భద్రిం సమశ్నుతే॥ ౮౯

తా॥ భుజించుచును, పండుకొనియు, నడుచుచును, నిలుచుండియు, వీధియందును, అపవిత్రమగు చోటను, చీకటియందును, జపము సేయఁగూడదు, కాళ్లు జాపుకొని గాని, గొంతు కూర్చుండి గాని, వాహనముమీఁదను శయ్యమీఁదను నుండిగాని, చింతా

గ్రస్తుఁడైగాని, జపము సేయఁ గూడదు. సదాచారముతోఁ గూడి జపము సేసినను, హోమ సేసినను, ధ్యానము సేసినను శుభము నొందును,

మూ॥ రహస్య మన్య ద్వక్ష్యామి గోపనీయ మిదం శ్రుణు
నవాచ్యం యస్యకస్యాపి నాస్తిక స్యాథవా పశోః॥ ౯౦

సదాచారవిహీనస్య పతిత స్యాంత్యజస్యవా
పంచాక్షరా త్పరం నాస్తి పరిత్రాణం కలౌయుగే॥ ౯౧

తా॥ నీకు నింకొకరహస్యము చెప్పుచున్నాను, దీనినినాస్తికుఁడైన పశుప్రాయున కెవ్వనికినిఁ జెప్పకుము, ఈకలియుగమునందు సదాచారము లేనివాఁడుగాని, పతితుఁడుగాని, అంత్యజుఁడుగాని యేలాటివానికైనను రక్షకమైనది పంచాక్షరముకన్న వేరొక్కటి లేదు,

మూ॥ గచ్ఛత స్తిష్ఠతో వాపి స్వేచ్ఛయా కర్మ కుర్వతః
అశుచేర్వా శుచేర్వాపి మంత్రోఽయం నచనిష్ఫలః॥ ౯౨

తా॥ నడుచుచుగాని నిలుచుండిగాని, యథేచ్ఛములగు పనుల సేయుచుగాని, శుచియైగాని, యశుచియైగాని, యెట్లుజపము సేసినను నీపంచాక్షరమహామంత్రము నిష్ఫలము గానేరదు,

మూ॥ అనాచారవతాం పుంసా మవిశుద్ధషడధ్వనాం।
అనాదిష్టోఽపి గురుణా మంత్రోఽయం నచనిష్ఫలః॥ ౯౩

తా॥ సదాచారము లేనివారికైనను, షడధ్వశోధనము నొందనివారికైనను, గురునిచే నుపదేశము నొందకయె జపము సేయువారికైనను నీమంత్రము నిష్ఫలము గానేరదు.

మూ॥ అంత్యజస్యాపి మూఢస్య మూర్ఖస్య పతితస్యచ।
నిర్మర్యాదస్య నీచస్య మంత్రోఽయం నచనిష్ఫలః॥ ౯౪

తా॥ అంత్యజుడుగాని, మహాక్షుద్రుడుగాని, పతితుడుగాని, హద్దు లేనివాఁడుగాని, నీచుడుగాని యేలాటివానికైనను నీమంత్రము నిష్ఫలము గానేరదు.

మూ॥ సర్వావస్థాగతస్యాపి మయి భక్తిమత స్సదా।
సిధ్య త్యేవ నసందేహో నాపరస్యతు కస్యచిత్॥ ౯౫

తా॥ ఏవిధమగుదుస్థితియం దున్నవాఁడైన నాయందు భక్తి గలవానికి నీమంత్రము నిస్సంశయముగా సిద్ధించును. అంతియెగాని యెంతసదాచారము గలవాఁడైనను భక్తిరహితునకు నెంతమాత్రము సిద్ధింపనేరదు.

మూ॥ నలగ్నతిథి నక్షత్రవారయోగాదయో ద్విజ।
అస్యాత్యంత మపేక్ష్యా స్స్యు ర్నైవ సుప్తో నపాశితః॥ ౯౬
నకదాచన కస్యాపి రిపురేష మహామనుః।
సిద్ధోవాఽథసుసిద్ధోవా సాధ్యోవాథ భవిష్యతి॥ ౯౭

తా॥ ఈమంత్రమునకు లగ్నము, తిథి, నక్షత్రము, వారము, యోగము ననునవి మంచివిగా నుండితీరవలయు నను నియమంబును లేదు. ఈమంత్రము సుప్తము, పాశితము మొదలుగా మంత్రశాస్త్రోక్తదోషములుగలది గాదు. ఈమంత్రము మొకప్పుడును నెవ్వానికిని వైరియగునది గాదు. సిద్ధముగాని, సుసిద్ధముగాని, సాధ్యముగాని యగును.

మూ॥ సిద్ధేన గురుణాదిష్ట స్సుసిద్ధఇతి కథ్యతే।
అసిద్ధేనాపి వాదత్త స్సిద్ధ స్సాధ్యస్తు కేవలం॥ ౯౮
అసాధిత స్సాధితోవా సిధ్యత్యేవ నసంశయః।
శ్రద్ధాతిశయయుక్తస్య శిష్యే మంత్రోత్తమోనరే॥ ౯౯

తా॥ మంత్ర సిద్ధి నొందిననరునిచే నుపదేశింపఁబడు నెడ నీమం
త్రము సుసిద్ధ మగును. మంత్రసిద్ధి నొందనిగురునిచే నుపదేశింపఁబడు
నెడ నిది సిద్ధ మగును, ఇది ఉపదేశములేనివానికి తానంతన సాధ్య
మగును. శివునందును, మంత్రమునందును, గురునందును శ్రద్ధగలవానికి
సాధించినను, సాధింపకున్నను సిద్ధించునది యగును,

మూ॥ తస్మా న్మంత్రాంతరాం స్త్యక్త్వా సాపాయా నధికారతః
ఆశ్రయే త్పరమాంవిద్యాం హృద్యాం పంచాక్షరీం బుధః॥

తా॥ కాఁబట్టి, అపాయకరములైన యితరమంత్రములను వదలి
పెట్టి యీపంచాక్షరమహామంత్రమునె యాశ్రయింపవలయు.

మూ॥ మంత్రాంతరేషు సిద్ధేషు మంత్రఏష నసిధ్యతి
అస్మి న్సిద్ధే మహామంత్రే తేపి సిద్ధా భవంతిహి॥ ౧౦౦

తా॥ ఇతరమంత్రములు సిద్ధించు నెడ నీమంత్రము సిద్ధింపదు
ఈమహామంత్రము సిద్ధించు నెడ నామంత్రము లన్నియు సిద్ధించును.

మూ॥ అపారో మహిమా శైవపంచాక్షరమహామనోః
నవక్తుం విధినాశక్య స్సంక్షిప్యోక్తో మయాఽనఘ॥ ౧౦.

తా॥ శైవపంచాక్షరమహామంత్రముయొక్క మహిమ మన
తము, దీనిని చతుర్ముఖుఁడైనను చెప్పఁజాలఁడు. అయినను దీనిని సం
నేను సంగ్రహరూపమున దెలిపితిని.

మూ॥ ఇదంహి శైవదీక్షాయా మహదావరణాష్టకం
ప్రథితం సర్వవిద్యాసు ప్రత్యేకమపి ముక్తిదం॥ ౧౦

గదితం త్వయి సంప్రీత్యా భువనానుజిఘృక్షయా
బృందారకకులాచార్య కిమన్యచ్ఛ్రోతు మిచ్ఛసి॥

తా॥ ఈయెనిమిదియు శైవమహాదీక్షకు గొప్పయావరణము లని చెప్పఁబడుచున్నవి, వీనిలో నొక్కటొక్కటియు ముక్తి నొసఁగఁ జాలునని సకలవిద్యలయందును జెప్పఁబడియున్నది. దేవతాగురుండ వగు నోబృహస్పతీ, నీయందగు ప్రేమముచేతను, లోకానుగ్రహము గోరియు నీకు వీనిమహిమమును దెలిపితిని. ఇంక దేని వినగోరుచు న్నావో తెలుపుము.

ఇతి శ్రీ చంద్రిజ్ఞాన ఉత్తరభాగే శివశాసనే
క్రియాపాదే అష్టమః పటలః.

నవమః పటల ఆరభ్యతే.

గీష్పతి రువాచ—బృహస్పతి తిరుగా నిట్లని యడిగెను.

మూ॥ సర్వాగమార్థసారజ్ఞ సర్వభూతదయాపర।
జగదుద్ధరణోన్నిద్రా నంతరుద్ర నమోస్తు తే॥ ౧

తా॥ సర్వశాస్త్రార్థముల నెఱింగినవాఁడవును, సర్వప్రాణుల యందును దయగలవాఁడవును, జగము నుద్ధరించునెడ జాగరూకుఁ డవై యున్నవాఁడవునునగు నోయనంతరుద్రుఁడా, నీకు నమస్కారము చేయుచున్నాను.

మూ॥ అష్టావరణ మాహాత్మ్య మనంతశ్రుతిచోదితం।
శ్రీమన్ముఖాదిహాకర్ణ్య పరాంతృప్తిమవాప్నువం॥ ౨

తా॥ అనంతములగు వేదములయందుఁ జెప్పఁబడుచున్నయష్టా వరణముల యొక్క మహిమమును మీముఖకమలమునుండి విని పరమానందము నొందితిని.

మూ॥ ఆచారాణాంచ పంచానాం స్వరూపం వినిబోధ్యమాం ।
అనుగృహ్ణీష్వ కృపయా సురాసురనమస్కృత ॥ 3

తా॥ దేవాసురులచే నమస్కరింపఁబడుచున్నయో యనంత రుద్రుఁడా, దయతో పంచాచారములయొక్క స్వరూపమును గూడ దెలిపి నన్ను ననుగ్రహింపుము.

అనంతరుద్ర ఉవాచ—నావిని యనంతరుద్రుఁ డిట్లని యానతిచ్చెను.

మూ॥ లింగాచార స్సదాచార శ్శివాచార స్తథైవచ ।
గణభృత్యాచారకౌచ పంచాచారాః ప్రకీర్తితాః ॥ ౪

తా॥ లింగాచారము, సదాచారము, శివాచారము, గణాచారము, భృత్యాచారము నని పంచాచారములు చెప్పఁబడుచున్నవి.

లింగాచారము.

మూ॥ గురుణా దత్తలింగాద్వై నాస్తి దైవం మహీతలే ।
ఇతిభావానుసంధానం లింగాచార స్స ఉచ్యతే॥

తా॥ తనకు గురుం డొసఁగిన లింగముకంటె నింకొక దైవము లేదను నిశ్చయము గలిగి యుండుట లింగాచార మని చెప్పఁబడు చున్నది.

మూ॥ ధర్మార్జితేన ద్రవ్యేణ యత్సంతర్పణ మన్వహం
గురులింగజంగమానాం సదాచారఇతి స్మృతః॥

తా॥ ధర్మము దప్పకుండ నార్జించినద్రవ్యముతో ననుదినము గురులింగజంగమముల నారాధించుట సదాచారమని చెప్పఁబడు చున్నది.

మూ॥ శివఏవ పరంబ్రహ్మ పంచకృత్యపరాయణం
నతతో౽న్యాగతిరితి శివాచారోహి కీర్తితః॥ ౭

తా॥ సృష్టి స్థితి, లయము, తిరోధానము, అనుగ్రహము
నను పంచకృత్యముల నాచరించుచున్న శివుఁడే పరంబ్రహ్మము. ఆదే
వునికంటె వేరొకగతి లేదనునిశ్చయము శివాచారమని చెప్పఁబడు
చున్నది.

మూ॥ శివస్య శివభక్తస్య శివధర్మాదికస్యచ
నశృణోతిచ యన్నిందాం సగణాచార ఉచ్యతే॥ ౮

తా॥ శివుఁడు, శివభక్తుఁడు. శివధర్మము, శివశాస్త్రముఁ
మొదలగువానియొక్క నిందను వినకుండుట గణాచార మని చెప్పఁ
బడును.

మూ॥ శివభక్తజనా స్సర్వే వరిష్ఠాః పృథివీతలే
తేషాం భృత్యోహ మితి య ద్భృత్యాచార ఇతిస్మృతః॥ ౯

తా॥ శివభక్తు లందఱు సర్వోత్తములు, వారికి నేను భృత్యు
డను ననునిశ్చయము గలిగియుండుట భృత్యాచార మని చెప్పఁబడును

మూ॥ ఇహోక్తానాంచ పంచానా మాచారాణాం సురోత్తమ
ప్రకారాంతర మస్త్యత్ర వక్ష్యే తదపిచ శ్రుణు॥ ౧౦

తా॥ ఓబృహస్పతీ, ఇచ్చటఁ జెప్పిన పంచాచారములకును
ప్రకారాంతరము గలదు, దానినిగూడ చెప్పుచున్నాను వినుము,

మూ॥ లింగాచారం ప్రవక్ష్యామి ప్రథమం మంగళాలయం ।
క్రియా వేధా మన్వభిఖ్య దీక్షాంతస్థిత మూర్తయః ॥ ౧౧
ఏకవింశతిదీక్షాఖ్య లింగాచారఇతి స్మృతాః ॥

తా॥ ఇందు లింగాచారమును చెప్పుచున్నాను వినుము.

క్రియాదీక్ష, వేధాదీక్ష, మనుదీక్ష అను నీమూడు దీక్షలలో నొక్క

కటియు నేడేసి యవాంతరదీక్షలు గలిగి యుండునుగాన నీయిరువది యొక్క దీక్షలును చేరి లింగాచార మని చెప్పఁబడును.

మూ॥ ఆజ్ఞోపమాచ కలశై రభిషేకా తతఃపరం ॥ ౧౨

స్వస్తికారోహణం భూతేః పట్టమాయత్తమేవచ ।

స్వాయత్తమితి సప్తైతాః క్రియాదీక్షాంతరా మతాః॥ ౧౩

తా॥ ఆజ్ఞాదీక్ష, ఉపమాదీక్ష, అభిషేకదీక్ష, స్వస్తికారోహణదీక్ష, భూతిపట్టాఖ్యదీక్ష, ఆయత్తదీక్ష, స్వాయత్తదీక్ష, అను నీయేడును క్రియాదీక్షలో చేరును.

మూ॥ సమయ శ్చాప్యసంసార స్తత్త్వజ్ఞాన మనుగ్రహః ।

అధ్యాత్మశుద్ధవిద్యేచ సప్త వేధాంతరా స్మృతాః॥ ౧౪

తా॥ సమయదీక్ష, అసంసారదీక్ష, తత్త్వజ్ఞానదీక్ష, అనుగ్రహదీక్ష, అధ్యాత్మదీక్ష, శుద్ధవిద్యదీక్ష అను నీయేడును వేధాదీక్షలో చేరినవి యగును.

మూ॥ దృఢవ్రత మహింసాచ తస్మై పంచేంద్రియార్పణాం । ౧౫

ఏకాగ్రచిత్తసంపత్తిః పరతత్త్వే సదారతిః ॥

లింగే నిజమనోలీనం సద్యోముక్తిశ్చ శాశ్వతీ ॥ ౧౬

ఏవం సప్తవిధాదీక్షా మనుదీక్షాగతాస్స్మృతాః ॥

తా॥ దృఢవ్రతదీక్ష, అహింసదీక్ష, పంచేంద్రియార్పణదీక్ష, ఏకాగ్రచిత్తదీక్ష, పరతత్త్వనిష్ఠదీక్ష, లింగమనోలయదీక్ష, సద్యోముక్తిదీక్ష అనునీయేడును మనుదీక్షలో నంతర్భూతము లైనవి.

ప్ర॥ కారణోత్తరమునఁ జెప్పినదీక్షలకు నిచట జెప్పఁబడినవానికిని భేదము కనఁబడుచున్నది. ఇది యెట్లు?

ఉ॥ కారణోత్తరమునఁ జెప్పఁబడియున్నవానికి, నిందుగలవానికిని కొన్నినామభేదములును, కొంత క్రమభేదంబును గలిగియు

మాట నిజమే. అయినను, వేధామనుక్రియలు మహాదీక్ష లనుటయు వీనిలో నొక్కటొక్కటి యేడేసివిధము లనుటయు భేదించి యుండ లేదు. అవాంతరదీక్షలలో కొంచెము భేదము గనంబడినను నాగమ భేదమునుబట్టి యట్టిభేద ముండుట సహజమేగాని విపరీతముగాదు.

ప్ర॥ అవాంతర దీక్షలలోనను భేదమువచ్చినప్పుడు ఏది ప్రమాణమని గ్రహింప వలయు?

ఉ॥ వీనిలో రెండువిధములును ప్రమాణసిద్ధములెగాన నిందే దియు నప్రమాణ మనంగూడదు.

ప్ర॥ ఇందు రెండును ప్రామాణికములేయగునెడ వీనిలోనెద్దాని ననుష్ఠింపవలయు?

ఉ॥ ఈరెండు విధములును ప్రామాణికములె యగుటంజేసి వీనిలో నేవిధమునైన గ్రహించియాచరింపవచ్చును. అదిగాక, సంప్ర దాయసిద్ధముగా నేవిధము వడవడిలో నున్నదో ఆవిధమునైన నాచ రింపవచ్చును. కావున, నీస్వల్పభేదము ఆచరణకు బాధకము గానే రదని గ్రహింపవలయు.

సదాచారము.

మూ॥ సదాచారం ప్రవక్ష్యామి సావధానమనా శృణు ౧౭
ఆచారఏవ సర్వేషా మలంకారాయ కల్పతే॥
ఆచారహీనః పురుషో లోకే భవతి నిందితః।
జ్ఞానేనాఽచారయుక్తేన ప్రసీదతి మహేశ్వరః॥ ౧౮

తా॥ ఓబృహస్పతీ, ఇంకమీదసదాచారమునుచెప్పుచున్నాను. అవధానముతోవినుము. ఆచారమే యెల్లజనులకు నలంకార మగును. ఆచార ఆచారము లేనిమనుజుడు లోకమున నిందింపఁబడుచుండును. ఆచార ముతో గూడినజ్ఞానముండినను పరమేశ్వరుం డనుగ్రహించును.

మూ॥ శివస్య భక్తి రాధార ఆచార స్సర్వదేహినాం।
ఆచారః పరమోధర్మ ఆచారః పరమంధనం॥ ౧౯
జ్ఞాన మాచారహీనంచే న్నత ద్భవతి సిద్ధయే।
శృణు తస్మి న్సదాచారే శీల మష్టవిధం భవేత్॥ ౨౦

తా॥ శివునకు భక్తియాధారంబగు (భక్తిలేనిచోట శివుఁడుండఁడనుట) జనుల కందఱకును నాచారమె ఆధారం బగును. ఆచారమె పరమధర్మ మగు, ఆచారమె పరమధనంబు నగును. ఆచారము లేకుండునెడ జ్ఞానంబును ముక్తిసాధనము గానేరదు. అట్టిసదాచారమునందు శీల మెనిమిదివిధములుగా నుండును. అది యెట్లన.

మూ॥ అంకురం ప్రథమం జ్ఞేయ ముత్పన్నంచ ద్వితీయకం।
ద్విదళంచ తృతీయంస్యా త్ప్రవృద్ధంచ చతుర్థకం॥ ౨౧
సప్రకాండం పంచమం స్యా త్సశాఖం షష్ఠముచ్యతే।
సపుష్పం సప్తమం జ్ఞేయం సఫలం చాష్టమం మతం॥ ౨౨

తా॥ అంకురము మొదటిది, ఉత్పన్నము రెండవది, ద్విదళము మూడవది, ప్రవృద్ధము నాల్గవది, సప్రకాండము అయిదవది, సశాఖము ఆఱవది, సపుష్పము ఏడవది, సఫలము ఎనిమిదవదియు నగును.

మూ॥ సదాచారోఽష్టశీలాఢ్య స్సేవితః కల్పపాదపః।
సద్భక్తానాం సుమనసాం దదాతీష్టం ఫలం మహత్॥ ౨౩

తా॥ ఈచెప్పఁబడినయెనిమిదిశీలములతోఁ గూడిన సదాచారమనుకల్పవృక్షము సేవింపఁబడినదై సద్భక్తు లనుదివిజులకు గొప్పదియగునభీష్టఫలము నొసఁగు చుండును.

మూ॥ అంకురాఖ్యం ప్రవక్ష్యామి బీజభూతం సమాసతః।
గురుకారుణ్యకలితమడధ్వన్యాస శోభితా॥ ౨౪
తను స్స్వీయ... ప్రా... తే... ... తే।

తా॥ అంకుర మను మొదటిశీలమును చెప్పుచున్నాను వినుము గురునికరుణచే షడధ్వశుద్ధితో గూడిన శైవదీక్ష గలతనశరీరము అప్రాకృత మైనదని భావించుట అంకురశీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ దీక్షితై రేవ దారాద్యైః స్సహావాసో యదాత్మనః॥ ౨౫
శీల ముత్పన్న మిత్యుక్తం గ్రాహ్యా మేత ద్విచక్షణైః

తా॥ శైవదీక్షనొందిన భార్య, భృత్యులు మొదలగువారితో గూడియుండుట ఉత్పన్న మను రెండవశీల మగును.

మూ॥ లాంఛనానాంహి శైవానాం భస్మాదీనా మనారతం॥ ౨౬
ధారణం త్వప్రమాదేన ద్విదళం శీల ముచ్యతే॥

తా॥ భస్మత్రిపుండ్రము, రుద్రాక్షములు మొదలగు శైవచిహ్నములు ప్రమాదము లేకుండ నెల్లపుడు ధరించుచుండుట ద్విదళమను మూడవశీల మగును.

మూ॥ యన్నిత్యం శివధర్మాణాం మాహాత్మ్యస్య విభావనం॥ ౨౭
ప్రవృద్ధం శీలమిత్యుక్తం భక్తే ర్వృద్ధికరం శ్రుతం॥

తా॥ ఎల్లపుడు శివధర్మములయొక్క మహిమమును భావించుచుండుట ప్రవృద్ధ మను నాల్గవశీల మగును. ఇయ్యది భక్తిని వృద్ధి నొందించునది యగును.

మూ॥ ఇష్టలింగ మనభ్యర్చ్య స్థీయతే యదభోజనం॥ ౨౮
స్కంధకాండ మిదం శీలం విజ్ఞేయం భక్తిసాధనం॥

తా॥ ఇష్టలింగమును పూజింపనిది భుజింపకుండుట యేదికలదో అదియే స్కంధకాండమను నైదవశీల మగును.

మూ॥ ఇష్టలింగానర్పితస్య ద్రవ్యస్యాగ్రహణంహి యత్॥ ౨౯
శీలం శాఖాఖ్య మిత్యుక్త మవర్జ్యం భక్తితత్పరైః॥

తా॥ ఇష్టలింగమునకు నర్పింపని పదార్థమును గ్రహింపకుం డుటయే సశాఖ మను నాజవశీల మగును. భక్తినిష్ఠులు దీనిని విడువం జనదు.

మూ॥ శివార్పితప్రసాదస్య యత్పరిత్యాగవర్జనం॥ 30
సపుష్పం శీలమిత్యుక్తం విజ్ఞేయం చైతదుత్తమం॥

తా॥ శివునకు నర్పించిన ప్రసాదమును పరిత్యజింపకుండుట సపుష్పమను నేడవశీల మగును.

మూ॥ గురులింగజంగమానాం యదేకత్వేన భావనం॥ 31
సఫలం శీల మిత్యుక్తం సద్యస్సిద్ధికరం పరం॥

తా॥ గురువు, లింగము, మాహేశ్వరుఁడు నను మూడిటికి భేదము లేదని భావించుట సఫలమను నెనిమిదవశీల మగును. ఇది యప్పుడె సిద్ధి నొసఁగును.

మూ॥ య స్సదాచార మష్టాంగం భక్తినిష్ఠో నిషేవతే॥ 32
స సద్యస్సిద్ధి మాప్నోతి పరాం శంభో రనుగ్రహాత్॥

తా॥ భక్తిశాలి యగు నేజనుఁడు ఇట్లు అష్టాంగములుగల సదాచారము నాచరించునో వాఁడు శివుని యనుగ్రహమువలన శైవల్యముక్తి నొందును.

శి వా చా ర ము.

మూ॥ శివాచార మతో వక్ష్యే శృణుష్వావహితో మునే॥ 33
ద్రవ్యక్షేత్రగృహాదీనాం షోడశానాం విశోధనం
శివశాస్త్రోక్తమార్గేణ శివాచారఇతి స్మృతః॥ 34

తా॥ ఇఁక మీఁద శివాచారమును జెప్పుచున్నాను. వినుము. ద్రవ్యము, క్షేత్రము, గృహము మొదలగు పదునాఱు వస్తువులను

శివాగమములయందుఁ జెప్పినవిధమున శుద్ధిగావించుట శివాచారమని చెప్పఁబడుచున్నది.

మూ॥ భక్తహస్తగతంవాపి భస్మనావా విశోధితం
ఫలమూలాదికం గ్రాహ్యం ద్రవ్యశుద్ధి రియం మతా॥ 3౫

తా॥ పండ్లు, గడ్డలు మొదలగువస్తువులను భక్తులచేతినుండిగాని, భస్మముచే శోధించిగాని గ్రహింపవలయు. ఇదియె ద్రవ్యశుద్ధి యనిచెప్పఁబడును.

మూ॥ నందిముద్రావధిశిలా దార్వాదిపరిశోధితం
క్షేత్రం భక్తిపరై ర్గ్రాహ్యం క్షేత్రశుద్ధిః ప్రకీర్తితా॥ 3౬

తా॥ నందిముద్రగల శిలలుగాని, దారువులుగాని హద్దులు గలిగియున్న క్షేత్రమునె భక్తియుక్తులు గ్రహింపవలయును. ఇదియె క్షేత్రశుద్ధి యని గ్రహింపవలయు.

మూ॥ భక్తైస్తు నిర్మితంవాపి శివలీలాంకితంతువా
వేశ్మ భక్తైః పరిగ్రాహ్యం గృహశుద్ధి స్సమీరితా॥ 3౭

తా॥ భక్తులు నిర్మించినదిగాని, చిత్రరూపములైన శివలీలలతో నొప్పినదిగాని యగుగృహమున నివసింపవలయు, ఇదియె గృహశుద్ధియని చెప్పఁబడును.

మూ॥ భక్తేన నిర్మితంవాపి శివలీలాంకితంతువా
భాండజాతం పరిగ్రాహ్యం భాండశుద్ధిః ప్రకీర్తితా॥ 3౮

తా॥ భక్తులు నిర్మించినవిగాని, శివలీలలు చెక్కినవిగాని యగు పాత్రములను గ్రహింపవలయును, ఇది భాండశుద్ధి యగుచున్నది,

మూ॥ భక్తలోకసమానీతం భస్మనా సంస్కృతంతువా
తృణాదికం పరిగ్రాహ్యం తృణశుద్ధి రితీరితా॥ 3౯

తా॥ భక్తజనము గొని వచ్చినదిగాని, భస్మచల్లినదిగాని యగు తృణము మొదలగుదానిని గ్రహింపవలయు. ఇది తృణశుద్ధి యాగును.

మూ॥ భక్తియుక్తసమానీతం విభూత్యా సంస్కృతంతు వా
కాష్ఠం వ్రతస్థైః స్సంగ్రాహ్యం కాష్ఠశుద్ధి స్సమీరితా॥

తా॥ భక్తులు తెచ్చినవిగాని, విభూతిచల్లి శుద్ధిచేసినవిగా యగు కాష్ఠములను గ్రహింపవలయు' ఇది కాష్ఠశుద్ధి యగును.

మూ॥ భక్తారామే సముత్పన్నై ర్భస్మనా సంస్కృతైస్తు వా
భక్తైస్తు సాధితేనాపి విభూత్యా సంస్కృతేనవా॥
నాగవల్లీదళైః పూగై శ్చూర్ణేనచ సమన్వితం
గ్రాహ్యం భక్తై స్త్విత్తాంబూలం వీటికాశుద్ధి రీరితా॥

తా॥ భక్తులతోటలలోనివికాని, భస్మముజల్లి శుద్ధిచేసినవిగా యగుతమలపాకులు, పోకలును, భక్తజనులు గాల్చినదిగాని, భస్ముతో శుద్ధిచేసినదిగాని యగు సున్నమును గ్రహింపవలయు. ఇయ్య వీటికాశుద్ధి యగును.

మూ॥ శివదీక్షాన్వితైః పక్వ మభక్తానవలోకితం
భోజ్యం భక్తైః పరిగ్రాహ్యం పాకశుద్ధి రియం మతా॥

తా॥ శివదీక్షగలవారు సిద్ధపరిచినదియు, దీక్షలేనివారు చూ నిదియు నగు భోజనపదార్థమునె గ్రహింపవలయు. ఇయ్యది పా శుద్ధి యగును

మూ॥ ఘృతం దధి పయ స్తక్రం మాహిషం చావికం త్యజేత్
గవ్యంతు, సర్వదా గ్రాహ్యం రసశుద్ధి రియంమతా॥

తా॥ నేయి పెరుగు, పాలు, మజ్జిగ యను వానిని గేదెవిగా మేకలవిగాని, గొర్లవిగాని గ్రహింపక ఆవునేయి, ఆవుపెరుగు మొ లగువానిని గ్రహింపవలయు, ఇది రసశుద్ధి యని చెప్పఁబడును,

మూ॥ పునర్భవనిదానోక్తకామ్యకర్మ విసర్జనాత్
జన్మరాహిత్యసంపత్తి ర్భవశుద్ధి ర్నిగద్యతే॥

తా॥ జన్మాంతరమునకు గారణములైన కామ్యకర్మములను వదలిపెట్టుటవలన జన్మరాహిత్యము చేసికొనుట భవశుద్ధి యనిచెప్ప బడుచున్నది.

మూ॥ సర్వభూతదయాళుత్వం పాంచభౌతిక సంస్కృతిః
భూతదూషణరాహిత్యం భూతశుద్ధి స్సమీరితా॥ ౮౬

తా॥ సర్వభూతములయందును దయగలిగియుండుటయు, నేప్రాణికిని బాధ కలిగింపకుండుటయు, శరీరగతములగు పంచభూతములను భూతశుద్ధిచే సంస్కరించుటయు భూతశుద్ధియని చెప్పఁబడును.

మూ॥ సర్వకామా న్సము జ్ఝిత్య శివభావానుభావనం
చేతసా యత్సర్వకాలం భావశుద్ధి స్సమీరితా॥ ౮౭

తా॥ సర్వవిధములైన కోరికలను విడిచిపెట్టి చిత్తముచే శివభావమునే భావించుచుండుట భావశుద్ధి యగును.

మూ॥ పద్భ్యాం పిపీలికాదీనాం నయథా హింసనం భవేత్॥
గమనంహి పరిగ్రాహ్యం మార్గశుద్ధి రియంమతా॥ ౮౮

తా॥ కాలిక్రింద చీమలు మొదలైనవి నలిగిపోకుండునట్లు నడుచుట మార్గశుద్ధి యగును.

మూ॥ శాస్త్రసంచోదితే కాలే నిశ్శబ్దేచ మనోరమే
శివలింగారాధనం యత్కాలశుద్ధి రిహోదితా॥ ౮౯

తా॥ నిశ్శబ్దమై మనోజ్ఞమైనదియు, శాస్త్రవిహితమైనదియు నగు కాలమునందు శివలింగము నారాధింపవలయు. ఇది కాలశుద్ధి యగును.

మూ॥ అనృతం పరుషం కుత్సం బీభత్సం డాంభికంచ యత్
విసర్జనం తద్వాచామో వాక్శుద్ధి రితికథ్యతే॥ ౯౦

తా॥ అసత్యమైనది, కఠినమైనది. నిందార్థక మైనది, ఏవన్న గలిగించునది, డంబార్థకమైనదియు నగు వాక్యమును విడిచిపెట్టుట వాక్శుద్ధి యని చెప్పఁబడుచున్నది.

మూ॥ ఆసనే శయనే యానె గోష్ఠ్యాం సర్వత్ర సర్వదా
సద్భక్తజనసాంగత్యం జనశుద్ధి స్సమీరితా॥ గీ॥

తా॥ కూర్చుండియున్నపుడుగాని, పండుకొనియున్నప్పుడుగాని, త్రోవనడుచునపుడుగాని, గోష్ఠియందుగాని అంతట నెల్లప్పుడును భక్తజనులతోఁ గూడియుండుట జనశుద్ధియని చెప్పఁబడును.

మూ॥ బ్రహ్మన్నయం శివాచార స్సర్వశాస్త్రేషు గోపితః
ఏత దాచరణా న్మర్త్య శ్శివసాయుజ్య మశ్నుతే॥ గీ॥

తా॥ ఓబృహస్పతీ, ఈశివాచారము సర్వశాస్త్రములయందును రహస్యముగాఁ జేప్ప బడియున్నది. దీని నాచరించిన వాఁడు శివసాయుజ్యము నొందును.

గణాచారము.

మూ॥ గణాచార మతోవక్ష్యే భోగమోక్షైకసాధనం
అనుష్ఠితో భక్తగణై ర్గణాచార ఇతీరితః॥ గీ॥

తా॥ ఇఁకను గణాచారమును చెప్పుచున్నాను వినుము. ఈ భుక్తిముక్తుల నొసఁగును, భక్తగణము లాచరించినదిగాన నిది గణాచారమని చెప్పఁబడుచున్నది.

మూ॥ సర్వోత్తమే గణాచారే సద్యస్సిద్ధికరే పరే
శీలానితు చతుష్షష్టి ర్వర్తన్తే తాని సంశృణు॥ గీ॥

తా॥ శీఘ్రముగా ముక్తినొసఁగునదిగాన సర్వోత్తమమైన గణాచారమునందు అఱువదినాలుగు శీలములు గలవు. వానిని చెప్పుచున్నాను. వినుము.

మూ॥ భక్తిస్తిష్ఠేన యద్వాచా యథార్థస్యైవ భాషణం
తత్సత్యం సర్వశాస్త్రేషు ప్రథమం శీల ముచ్యతే॥ ౫౫

తా॥ భక్తిష్ఠుఁడగువాఁడు నిజమునె చెప్పవలయు, ఈసత్య భాషణమె సర్వశాస్త్రములయందు మొదటి శీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ నవాచ్య మప్రియం సత్యం నాసత్యంచ ప్రియం వదేత్
బ్రూయా త్ప్రియంచ యత్సత్యం ద్వితీయం శీలముచ్యతే॥

తా॥ నిజమైన దైనను అప్రియమైనవాక్యమును పలుకగూడదు, ప్రియమైన దైనను నిజముగానిమాటను చెప్పఁగూడదు. కావున ఎది కి ప్రియమైనదియు, సత్యమైనదియు నగువాక్యమునె పలుకవలయు, ఈప్రియసత్యవచనము రెండవశీల మగును.

మూ॥ వేదాగమపురాణానాం ధర్మజ్ఞానైక బోధినాం
పఠనం ప్రత్యహం యత్ర తృతీయం శీల మీరితం॥ ౫౭

తా॥ ధర్మమును జ్ఞానమును బోధించునట్టి వేదములను, ఆగమములను, పురాణములను ప్రతిదినము పఠించుట మూఁడవశీలమని చెప్పఁబడును.

మూ॥ శివస్య శివభక్తానాం గురోరపి విశేషతః।
ప్రశంసనం యదశ్రాంతం చతుర్థం శీల ముచ్యతే॥ ౫౮

తా॥ శివుని శివభక్తులను, గురుని, నెల్లప్పుడు ప్రశంసించుచుండుట నాల్గవశీల మగును.

మూ॥ అన్యేషాంచైవ దేవానాం మానుషాణాంచ జాతుచిత్।
ప్రశంసావర్జనం యత్ర త్పంచమం శీల ముచ్యతే॥ ౫౯

తా॥ ఇతరులైనదేవతలనుగాని, మనుష్యులనుగాని, యొకప్పుడైన ప్రశంసింపకుండుట యైదవశీల మగును.

మూ॥ కదాచి త్కుత్ర చిద్వా య దాత్మస్తుతి విసర్జనం।
తత్షష్ఠం శీలమిత్యుక్తం సర్వశాస్త్రైకసమ్మతం॥ ౬౦

తా॥ ఒకప్పుడైన నెక్కడోనైన ఆత్మస్తుతి చేసికొనకుండుట ఆఱవశీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ దేవతానాం మనుష్యాణాం నిర్గుణాంచ జాతుచిత్।
గర్హావిసర్జనం యత్తత్సప్తమం శీల ముచ్యతే॥ ౬౧

తా॥ దేవతలనుగాని, మనుష్యులనుగాని ఎటువంటివారినైన నిందింపకుండుట యేదిగలదో అది యేడవశీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ త దేతద్వాచికం శీల ముక్తం సప్తవిధం మయా।
అథ పాణిగతం యత్తు శీలం వక్ష్యామి తచ్ఛృణు॥ ౬౨

తా॥ ఇట్లు, వాక్కునకు సంబంధించిన యేడువిధములగు శీలములను జెప్పితిని. ఇంకమీద పాణికి సంబంధించినశీలమును చెప్పెద వినుము.

మూ॥ గురుసర్వేశభక్తానాం క్రియతే యా నమస్కృతిః।
శీల మష్టమ మిత్యుక్త మఖిలాగమబోధితం॥ ౬౩

తా॥ గురునకు, శివునకు, శివభక్తులకును నమస్కరించుట యెనిమిదవశీల మగును.

మూ॥ పూజాపరికరాణాం యత్సంపాదన మహర్నిశం।
శీలం నవమమిత్యుక్తం శివాగమవిశారదైః॥ ౬౪

తా॥ పూజకు నుపయోగించుపుష్పములు, బిల్వపత్రము మొదలగువానిని సంపాదించుకొనుట తొమ్మిదవశీల మగుచున్నది.

మూ॥ రుద్రాక్షమాలయా నిత్యం మూలమంత్రజపోఽన్వహం।
దశమం శీల మిత్యుక్త మఖిలాఘవిశోధనం॥ ౬౫

తా॥ రుద్రాక్షమాలికతో మూలమంత్రమును జపించుచుం డుట పదియవశీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ గురో ర్మాహేశ్వరాణాంచ భవానీవల్లభస్యచ।
ఆరాధనం ప్రత్యహం తచ్ఛీల మేకాదశం స్మృతం॥ ౬౬

తా॥ ప్రతిదినము గురుని, శివుని, మాహేశ్వరులను పూజించు చుండుట పదునొకండవశీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ గురవే శివభక్తేభ్య శ్శివధర్మాయ భక్తితః।
యథాశక్తి కృతందానం ద్వాదశం శీల ముచ్యతే। ౬౭

తా॥ గురునకు, శివభక్తులకు, శివధర్మమునకును శక్తికొలది దానముసేయుట పండ్రెండవశీల మగును.

మూ॥ ఏవం పంచవిధం శీలం పాణిసంబద్ధ మీరితం।
అథ పాదగతం వక్ష్యే శీల మాగమచోదితం। ౬౮

తా॥ ఇట్లు చేతికి సంబంధించిన యైదువిధము లగుశీలములు చెప్పితిని. ఇఁక, పాదములకు సంబంధించినశీలములను చెప్పుచున్నాను వినుము.

మూ॥ గురో ర్మాహేశ్వరస్యాభిగమనం క్రియతేహి యత్।
తత్త్రయోదశ మిత్యుక్తం శంభునా సర్వవేదినా॥ ౬౯

తా॥ గురుని, మాహేశ్వరుని నెదుర్కొనుట యేదికలదో అదియే పదమూఁడవశీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ గురో ర్మాహేశ్వరస్యాపి క్రియతే యత్ప్రదక్షిణం।
భక్తిభావయుతేనైవ గదితం తచ్చతుర్దశం॥ ౭౦

తా॥ భక్తియుక్తుఁడై గురునకు మాహేశ్వరునకు ప్రదక్షిణము సేయుట పదునాల్గవశీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ పూజాపరికరాణాంహి సంపాదనచికీర్షయా।
భక్తేన గమ్యతేనిత్యం తత్పంచదశకం మతం॥ ౨౧

తా॥ భక్తిగలవాఁడైపూజాపరికరములను సంపాదించుకొనుటకై చరించుట పదునైదవశీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ గురో రపీష్టలింగస్య పూజార్థం స్థిరమాసనం।
తత్ షోడశకమిత్యుక్తం దేవదేవేన శూలినా॥ ౨౨

తా॥ గురుని, ఇష్టలింగమును, మాహేశ్వరులనుపూజించుటకై కూర్చుండుట పదునాఱవశీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ ఏవం పాదగతం శీలం చతుర్విధ మితీరితం
త్వక్సంబద్ధ మతోవక్ష్యే తచ్ఛృణుష్వావధానతః॥ 23

తా॥ ఇట్లు పాదములకు సంబంధించిన నాలుగువిధములగు శీలములను జెప్పితిని. ఇఁకను, త్వక్కునకు సంబంధించిన శీలమును చెప్పుచున్నాను వినుము,

మూ॥ నిత్యం యదిష్టలింగస్య స్పర్శనం త్వవియోగతః
తత్సప్తదశకం ప్రోక్తం వపుస్సార్థకతాస్పదం॥ ౨౪

తా॥ ఇష్టలింగము నవినాభావముగా నెల్లపుడు స్పృశించుచుండుట పదునేడవశీల మగును, ఇది శరీరమునకు సార్థక్యమును గలిగించును.

మూ॥ ఇష్టలింగ స్పర్శజన్య రోమాంచసమలంకృతిః
అష్టాదశం శీలమితి కథ్యతే శీలవేదిభిః ౨౫

తా॥ ఇష్టలింగముదగు స్పర్శమువలన రోమాంచము గలిగియుండుట పదునెనిమిదవ శీల మగును,

మూ॥ త్వక్సంబద్ధ మిదం శీలం ద్వివిధం పరికీర్తితం
చక్షుర్గతం ప్రవక్ష్యామి శృణు వత్సావధానతః॥ ౨౬

తా॥ ఇట్లు చర్మమునకు సంబంధించిన రెండువిధములగు శీలములను జెప్పితిని. ఇకను చక్షువునకు సంబంధించినశీలము చెప్పుచున్నాను వినుము.

మూ॥ అశ్రాంతం సానురాగం యదిష్టలింగ నిరీక్షణం
ఏకోనవింశకం శీల ముక్త మాగమవేదిభిః॥ ౨౭

తా॥ ఎల్లపుడు ననురాగముతో నిష్టలింగమును నిరీక్షించుట పందొమ్మిదవ శీల మగును.

మూ॥ ఇష్టలింగేక్షణోద్భూ తానంద బాష్పసముద్గమః
వింశం శీలం వ్యిర్దిష్టం స్పష్టం చంద్రార్ధమౌళినా॥ ౨౮

తా॥ ఇష్టలింగమును నిరీక్షించుచుండుటచే ఆనందబాష్పము గలిగియుండుట యిరువదవశీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ ఏవం తే ద్వివిధంశీలం చక్షుస్సంబద్ధ మీరితం
అథ జిహ్వాగతం వక్ష్యే శృణు శ్రద్ధాసమన్వితః॥ ౨౯

తా॥ ఓబృహస్పతీ, ఇట్లు నీకు చక్షురింద్రియమునకు సంబంధించిన రెండువిధము లగుశీలములను జెప్పితిని. ఇఁకను, జిహ్వేంద్రియమునకు సంబంధించిన శీలములను చెప్పుచున్నాను వినుము.

మూ॥ నివేదిత ప్రసాదీయ రసాస్వాదో యదన్వహం।
ఏకవింశక మిత్యుక్త మథ ఘ్రాణగతం శృణు॥ ౩౦

తా॥ నివేదించినప్రసాదముయొక్క రుచి నాస్వాదించుట యిరువదియొక్కటవ శీల మగును. ఇక, నాసికాగత మగుశీలమును చెప్పుచున్నాను వినుము.

మూ॥ నిర్మాల్యగంధపుష్పాది సౌరభాఘ్రాణనం పరం।
ద్వావింశకం సమాఖ్యాత మథ శ్రోత్రగతం శృణు॥ ౩౧

తా॥ శివునకు నర్పించినగంధపుష్పాదులయొక్క పరిమళమును వాసనజూచుట యిరువదిరెండవశీల మగును. ఇఁక, శ్రోత్రగత మగు శీలము చెప్పుచున్నాను వినుము.

మూ॥ గురో శ్శివస్య భక్తానాం స్తోత్రాకర్ణన మన్వహం।
తత్త్రయోవింశకం ప్రోక్త మాగమేషు కపాలినా॥ ౨౨

తా॥ గురునియొక్కయు, శివునియొక్కయు, భక్తులయొక్కయు మహిమమునుదెలుపు స్తోత్రములను వినుచుండుట యిరువదిమూడవ శీల మగును.

మూ॥ గురో శ్శివస్య భక్తానాం నిందానాకర్ణనంహి యత్।
తచ్చతుర్వింశకం ప్రోక్తం కాయికంతు తతశ్శృణు॥ ౨౩

తా॥ గురుచరేశ్వరులనిందను వినకుండుట యేదికలదో అది యిరువదినాల్గవశీల మగును. ఈరెండును శ్రోత్రేంద్రియమునకు సంబంధించినవి. ఇఁకను కాయమునకు సంబంధించినశీలములను చెప్పుచున్నాను. వినుము.

మూ॥ గురోరిష్టలింగస్య చరస్యైవ ప్రసాదతః।
కాయశోధన మేతద్ధి తప స్స్యా త్పంచవింశకం॥ ౨౪

తా॥ గురుచరులయొక్కయు, ఇష్టలింగముయొక్కయు ప్రసాదముచే శరీరమునకు శుద్ధి గలిగించుటయె తపమని చెప్పఁబడును. ఇదియె యిరువదియైదవశీల మగుచున్నది.

మూ॥ నిషిద్ధవిషయేభ్యశ్చ యదింద్రియవినిగ్రహః।
షడ్వింశం శీలమిత్యుక్త మాగమాన్తేషు శంభునా॥ ౨౫

తా॥ నిషిద్ధములగు శబ్దాదివిషయములమీఁదికి బోవుచుండునట్టి యింద్రియములను నిగ్రహించుట యిరువదియాఱవశీల మని చెప్పఁబడుచున్నది.

మూ॥ అస్పృశ్యస్య స్వసంస్పర్శ స్స్నానం నీరేణ భస్మనా।
శౌచం హి సప్తవింశం స్యాచ్ఛీల మాగమచోదితం॥ ౨౬

తా॥ తాకగూడని వస్తువులను తాకకుండుటయు, జలస్నానము భస్మస్నానము ననునవియు శౌచ మనఁ జెప్పఁబడును. ఇదియె యిరువది యేడవశీల మగును.

మూ॥ ఆసనే శయనే గోష్ఠ్యాం భవిసంబంధవర్జనం।
అష్టావింశ మిదం శీలం నిర్దిష్టం శౌచసాధనం॥ ౨౭

తా॥ కూర్చుండినప్పుడు, పండుకొనినప్పుడు, గోష్ఠియందును భవిసంబంధము లేకుండుట యిరువది యెనిమిదవ శీల మని చెప్పబడుచున్నది. ఇది పరిశుద్ధికి సాధనమైనది యగును.

మూ॥ కాయికం పంచధా ప్రోక్తం ముక్తిప్రాప్త్యేకసాధనం।
అథ మానసికం వక్ష్యే శీల మేకమనా శ్శృణు॥ ౨౮

తా॥ శరీరమునకు సంబంధించినవియు, మోక్షసాధనములు నగు నైదుశీలములను జెప్పితిని. ఇకను, మనసునకు సంబంధించిన వానిని చెప్పుచున్నాను, వినుము.

మూ॥ నిషిద్ధభోగవిషయే యత్సంకల్పవివర్జనం।
బ్రహ్మచర్యం హి తచ్ఛీలం త్రింశ మాగమచోదితం॥ ౨౯

తా॥ నిషిద్ధములగు భోగములవిషయమైన సంకల్పమును వదలుట బ్రహ్మచర్య మగును. ఇయ్యది ముప్పదియవ శీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ కామం భక్తిరతో కుర్యాద్విషయేషు నజాతుచిత్।
ఏకత్రింశ మిదం శీలం నిష్కామత్వం ప్రకీర్తితం॥ ౩౦

తా॥ భక్తియెడనె కోరికను వహింపవలయుగాని విషయభోగ
ముల నెడ కోరికను వహింపఁగూడదు. ఇదియె నిష్కామత్వ మగును.
ఇయ్యది ముప్పదియొక్కటవశీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ వహేత్ క్రోధ మధర్మేతు నవైరిషు కదాచన।
ద్వాత్రింశక మిదంశీల మక్రోధం ముక్తిసాధనం॥

తా॥ క్రోధమును నధర్మముమీదనే యుపయోగింపవలయుగాని
దానిని శత్రువులమీద నుపయోగింపగూడదు. ఇది యక్రోధమని
చెప్పఁబడును. ఇయ్యది ముప్పదిరెండవశీల మగును.

మూ॥ నధనాదౌ వహేల్లోభం శివస్యారాధనే వహేత్।
అలోభాఖ్యమిదం శీలం త్రయస్త్రింశం సమీరితం॥ ౯౨

తా॥ అట్లే లోభమును శివారాధనము నెడనే వహింపవలయు
గాని ధనాదులయెడ వహింపగూడదు. ఇది యలోభమని చెప్పఁ
బడును. ఇది ముప్పదిమూడవ శీలమని యెఱుఁగవలయు.

మూ॥ మోహం భక్తజనే కుర్యాన్న కాంతాయాం సుతేషువా।
అమోహాఖ్య మిదంశీలం చతుస్త్రింశం ప్రకీర్తితం॥ ౯౩

తా॥ మోహమును భక్తులవిషయమునను ధరింపవలయు. అం
తియెకాని దానిని భార్యా పుత్రాదులయెడ ధరింపఁగూడదు. అ
మోహము అని యెన్నఁబడు నీశీలము ముప్పదినాల్గవది యగును.

మూ॥ మాత్సర్యం కరణేష్వేవ నజనేషు వహేత్క్వచిత్।
అమాత్సర్య మిదంశీలం పంచత్రింశం సమీరితం॥ ౯౪

తా॥ మాత్సర్యమును ఇంద్రియములమీద వహింపవలయునే
గాని జనులయెడ వహింపఁగూడదు. అమాత్సర్య మనునీశీలముముప్ప
దియైదవది యగును.

మూ॥ మదం మాయాజయే కుర్యాత్ నధర్మే నాపి సంపది।
అమదాఖ్యమిదం శీలం షట్త్రింశ మితి కీర్తితం॥ ౯౫

తా॥ మాయను జయించు విషయమునను యహంకారము చాల్పవలయుగాని దానిసిథర్మము నెడగాని, సంపత్తు విషయమునగాని థరింపఁగూడదు. అమద మనునీశీలము ముప్పదియాఱవదియగును.

మూ॥ గుణాగుణ విమర్శస్య త్యాగో యస్తు గురౌ చరే।
సప్తత్రింశం సమాఖ్యాతం శీల మాగమ వేదిభిః॥ ౯౭

తా॥ గురుచరులవిషయమున గుణదోషముల విమర్శింపఁగూడదు. ఇది ముప్పదియేడవశీల మని చెప్పఁబడుచున్నది.

మూ॥ ప్రాణినో యస్య కస్యాపి బాధస్యాకరణంహి యత్।
అహింసాఖ్య మిదం శీల మష్టత్రింశం సమీరితం॥ ౯౭

తా॥ ఏప్రాణికి బాధకలిగింపకుండుట అహింసయని చెప్పఁబడుచున్నది. ఇయ్యది ముప్పదియెనిమిదవశీల మగును.

మూ॥ ప్రాణిదుఃఖస్య వీక్షాయా మక్షమత్వం దయాభిదం।
శీలం ప్రసిద్ధ మేకోనచత్వారింశం ప్రకీర్తితం॥ ౯౮

తా॥ ప్రాణిదగు దుఃఖమును జూడఁజాలకుండుట దయయని చెప్పఁబడుచుండును. ఇయ్యది ముప్పదితొమ్మిదవశీల మగును.

మూ॥ క్రియాయాం వచనేవాపి యత్పరస్మాత్స్వతోపివా।
హ్రీంత్యా శీలమిదం ప్రోక్తం చత్వారింశం త్రిశూలినా॥ ౯౯

తా॥ పనిచేయు నెడను, మాటాడు నెడను పరునివలనగాని, తన వలనగాని లజ్జగలిగియుండుట యేది గలదో అది నలుబదియవశీల మని చెప్పఁబడుచున్నది.

మూ॥ రిపౌ నిజసుతేవాపి యద్వైషమ్యావివర్జనం।
ఆర్జవాఖ్యం శీలమేకచత్వారింశం ముదాహృతం। ౧౦౦

తా॥ పుత్రునియందును శత్రునియందును నేకవిధముగా నుండుటఆర్జవమని చెప్పఁబడును. ఇయ్యదినలుబదియొకటవశీలమగును.

మూ॥ ఆగమే నిగమే చైవ విశ్వాసో యద్గురావది తే।
శ్రద్ధాఖ్యం శీల మేతద్ద్విచత్వారింశం సమీరితం॥ ౧౦

తా॥ ఆగమమునందును, వేదమునందును, గురువచనమునందున్ను విశ్వాసము గలిగియుండుట శ్రద్ధయని చెప్పఁబడును. ఇది నలుబది రెండవశీల మగును.

మూ॥ ఆపద్యపి దురంతాయాం ధర్మస్య యదవర్జనం।
ధృత్యాఖ్యం శీల మేతత్త్రిచత్వారింశం ప్రకీర్తితం॥ ౧౦

తా॥ గొప్పయాపదయందైనను ధర్మమును విడువకుండుట ధృతియని చెప్పఁబడును. ఇయ్యది నలుబదిమూడవశీల మగును.

మూ॥ అదూషణం వైరిజనే ష్వపకారపరేష్వపి।
శీలం క్షమాభిధం చతుశ్చత్వారింశం సమీరితం॥ ౧౦

తా॥ శత్రుజను లపకారము సేయుచున్నను వారిని దూషింపకుండుట క్షమయని చెప్పఁబడును. ఇది నలుబదినాల్గవశీల మగును.

మూ॥ భోగప్రయుక్తవాంఛాయా రాహిత్యం యద్ధి మానసే।
భోగాసక్తిచ్యుతిః పంచచత్వారింశం సమీరితం॥ ౧౦

తా॥ చిత్తమునందు భోగములవిషయమైన కోరిక లేకుండుట భోగానాసక్తి యని చెప్పఁబడును: ఇది నలుబదియైదవశీల మగును.

మూ॥ క్రియాయాం వచనేవాపి ప్రమాదరహితస్థితిః।
ధీర్యాశీలం తదిహ షట్చత్వారింశం వినిశ్చితం॥ ౧౦

తా॥ ధర్మక్రియ చేయునెడగాని, వచనము నెడగాని ప్రమాదము లేకుండనుండుట ధీ అని చెప్పఁబడును. ఇయ్యది నలుబదియాఱవశీల మగును.

మూ॥ శివాన్య వస్తువిషయ సంకల్పపరివర్జనం।
శీలం దమాభిధం సప్తచత్వారింశం ప్రకీర్తితం॥ ౧౦

తా॥ శివునికన్న నితరమైన వస్తువును గూర్చి సంకల్పము లేకుండుట దమమని చెప్పఁబడును.

మూ॥ అన్యూన ధర్మానుష్ఠానం పరద్రవ్యా పరిగ్రహః।
అస్తేయాఖ్యం శీల మష్టచత్వారింశ ముదాహృతం॥ ౧౦౭

తా॥ ధర్మములను కొదవ లేకుండనాచరించుటయు, పరధనము నపహరింపకుండుటయు అస్తేయమని చెప్పఁబడును. ఇది నలుబది యెనిమిదవశీల మగును.

మూ॥ అలబ్ధవస్తువిషయవ్యసనాభావసుస్థితిః।
సంతుష్టి శ్శీల మేకోన పంచాశత్కం వినిశ్చను॥ ౧౦౮

తా॥ లభింపని వస్తువుల విషయమున వ్యసనము లేకుండుట సంతుష్టి యగును. ఇయ్యది నలుబది తొమ్మిదవశీల మని చెప్పఁబడు చున్నది.

మూ॥ పారమేశ్వరయో ర్నిత్యం స్మరణం నామరూపయోః।
జీవన్ముక్తిప్రదం శీలం పంచాశత్కం సమీరితం॥ ౧౦౯

తా॥ పరమేశ్వరుని నామరూపముల నెల్లపుడు స్మరించుచుండుట యేఁబదియవశీలమని చెప్పబడుచున్నది. ఇయ్యది జీవన్ముక్తి నొసఁగుచు.

మూ॥ శంభునామగుణాదీనాం చింతనం యదనారతం।
శీలం పాశహరం త్వేకపంచాశత్కం ప్రకీర్తితం॥ ౧౧౦

తా॥ పరమేశ్వరుని కల్యాణగుణములను నెల్లపుడు చింతించుచుండుట యేఁబదియొకటవ శీల మగును, ఇది జన్మపాశమును పోగొట్టును.

మూ॥ భావ్యమానం సదాశంభోః పాదసంవాహనాదికం।
పాదసేవన మేత ద్ద్విపంచాశత్క ముదాహృతం॥ ౧౧౧

తా॥ ఎల్లపుడు పరమేశ్వరునకు పాదములు వత్తుచున్నట్లు భావించుట పాదసేవన మగును. ఇయ్యది యేఁబదిరెండవశీల మగును

మూ॥ అర్చనం మానసం యత్తాన్య శ్శంభో ర్వావాహనాదినా।
శీలం త్విదం గీయతే త్రిపంచాశత్క ముదాహృతం॥ ౧౧౨

తా॥ మనస్సునందే పరమేశ్వరుని నావాహనాదులచే పూజి
చుట యేబదిమూడవశీల మగును.

మూ॥ శంభుపాదాబ్జయో ర్నిత్యం ప్రణామో మానసోహి యత్।
శీల మేతత్కిల చతుఃపంచాశం సంప్రకీర్తితం। ౧౯౩

తా॥ మనస్సునను శివునిపాదకమలములకు నెల్లప్పుడు నమ
స్కారము సేయుచుండుట యేబదినాల్గవది యగుశీలమని చెప్పఁబడు
చున్నది.

మూ॥ కైంకర్యకరణం శంభో ర్మనసా సర్వదాహి యత్।
దాస్యం శీల మిదం పంచపంచాశమితి భాషితం॥ ౧౯౪

తా॥ మనసునను యెల్లపుడు శివునకు కైంకర్యము సేయు
చున్నట్లు భావించుచుండుట దాస్య మగును. ఇయ్యది యేఁబదియై
దవశీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ శంభోః కల్యాణరూపస్య సఖతాభావనం హియత్।
సఖ్యాఖ్యం శీల మేత త్షట్పంచాశమితి నిశ్చితం॥ ౧౯౫

తా॥ కల్యాణరూపుఁడగు పరమేశ్వరునకు తాను సఖుఁడనని భావిం
చుట సఖ్యమగును. ఇది యేఁబదియాఱవశీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ బంధమోచనజాతస్య కృత్స్నస్యేశే సమర్పణం।
ఆత్మార్పణమిదం సప్తపంచాశం సంప్రచోదితం॥ ౧౯

తా॥ తనను బంధమునుండి విడిపించి ముక్తుని చేయుభారము
నంతను నీశ్వరునందె యుంచుట ఆత్మార్పణ మగును. ఇయ్యది యే
బదియేడవశీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ యజ్జపో మూలమంత్రస్య మనసా క్రియతే సదా।
ఏతచ్ఛీలం సేవ్య మష్టపంచాశ మవధారితం॥ ౧౯

తా॥ మనసుననే మూలమంత్రము నెల్లపుడు జపించుచుండుట
యేఁబదియెనిమిదవశీలమని చెప్పఁబడుచున్నది.

మూ॥ శంభో ర్హృది దివ్యరూపానుసంధానం క్రియతే హ్యది
ధ్యానాఖ్యం శీల మేకోనషష్టికం పరికీర్తితం॥ ౧౯

తా॥ హృదయమునందు పరమేశ్వరుని దివ్యరూపము

సంధానము చేయుట ధ్యాన మగును. ఇయ్యది యేబదితొమ్మిదవ శీలమని చెప్పఁబడుచున్నది,

మూ॥ ధ్రియతే తైలధారావ దవిచ్ఛిన్నం తదేవయత్
ధారణాఖ్యం శీలమిదం షష్టికం సముదాహృతం॥ ౧౧౯

తా॥ తైలధారవలె తెంపులేని ధ్యానమును ధరించియుండుట ధారణఅని చెప్పఁబడును. ఇది అరువదియవ శీలమగును.

మూ॥ నివాతదీపవ ద్ధ్యానే చేతసో యదవస్థితిః।
సమాధ్యాఖ్యం శీల మేకషష్టికం సంప్రచోదితం॥ ౧౨౦

తా॥ ధ్యానము చేయునప్పుడు గాలిలేనిచోట నున్నదీపము వోలె చిత్తము కదలకుండుట సమాధి యనంబడును ఇది అరువదియొక్కటవ శీల మగును.

మూ॥ సోహంభావేన విశ్వేశం ధ్యాయన్ కృత్యాని సర్వతః
తదింద్రియముఖేనైవ క్రియమాణాని భావయన్॥ ౧౨౧
యత్సంచరతి తచ్ఛీలం ద్విషష్టిక ముదాహృతం

తా॥ తాను పరమేశ్వరుఁడనని ధ్యానించుచు తాఁజేయు కృత్యములను నీశ్వరునింద్రియములద్వారా చేయఁబడుచుండునట్లు భావించుచుండుట యరువదిరెండవ శీలమని గ్రహింపవలయు,

మూ॥ అపరిచ్ఛిన్న రూపానుసంధానం యన్మహేశితుః॥ ౧౨౨
శీలముక్తం గీష్వతే త్రిషష్టికం సంప్రచోదితం।

తా॥ అపరిచ్ఛిన్నమై, సర్వవ్యాపకమైన పరమేశ్వరరూపమును ధ్యానము సేయుట అరువదిమూఁడవ శీలమని యెఱుంగవలయు,

మూ॥ అనంతరూపం దేవస్య భావయ న్నిజరూపతః॥ ౧౨3
శివానందవశా ద్విశ్వ మాత్మానం విస్మరన్నపి
య త్తిష్ఠ త్యచల శ్శీలం చతుష్షష్టిక మీరితం॥ ౧౨౪

తా॥ అనంతమగు నీశ్వరరూపమును తనరూపముగానె భావించుచు, శివానందానుభవమువలన జగమును, తనను గూడ మరచియుండుట యరువదినాల్గవశీలమని చెప్పఁబడుచున్నది

మూ॥ యశ్చతుష్షష్టిశీలాఢ్య శ్శివఏవ నచాపరః।
ఏతదభ్యాసయోగేన శివసాయుజ్య మశ్నుతే॥ ౧౨౪

తా॥ ఇట్టి యఱువదినాలుఁగు శీలములు గలవాఁడు శివుఁడే గాని యన్యుఁడుగాఁడని యెఱుంగవలయు వీనిని యభ్యసించుచుండు వాఁడు శివసాయుజ్యము నొందును.

మూ॥ గణాచార ఇతిప్రోక్తో భృత్యాచార మతశ్శృణు।
భృత్యత్వం వీరభృత్యత్వం భృత్యాచారో ద్విధామతః॥ ౧౨౫

తా॥ ఇట్లు గణాచారమును దెలిపితిని. ఇఁకను భృత్యాచారమును చెప్పుచున్నాను వినుము. భృత్యత్వ మనియు, వీరభృత్యత్వ మనియు భృత్యాచారము రెండువిధములుగా నున్నది.

మూ॥ గురులింగజంగమానాం కైంకర్యాచరణంహి యత్।
భృత్యత్వమితి నిర్దిష్టం దేవదేవేన శంభునా॥ ౧౨౬

తా॥ గురులింగజంగమములకు పరిచర్య చేయుట భృత్యత్వ మని చెప్పఁబడియెను.

మూ॥ దేశికాయ తనుం చిత్తం శంభవేచ ధనంతథా।
జంగమాయ సమర్ప్యైవం మహోత్సాహసమన్వితః॥ ౧౨౭
ముక్తిమేవ పరాం కాంక్షమాణో యఃదవతిష్ఠతే।
తన్మతం వీరభృత్యత్వం శివానుగ్రహసాధనం॥ ౧౨౮

తా॥ తనశరీరమును గురునకు, తనచిత్తమును శివునకు, తన ధనమును మాహేశ్వరులకు నర్పించి, మహోత్సాహములోఁగూడి తనకు కైవల్యముక్తియే కావలయునని కోరుచుండుట వీరభృత్యత్వ మని చెప్పఁబడును. ఇయ్యది శివానుగ్రహమునకు పరమసాధనమైనది.

మూ॥ ఇత్యేవం కథిత స్తుభ్యం పంచాచార వినిర్ణయః।
నిగమాగమసారోఽయం ముక్తిప్రాప్త్యైకసాధనః॥ ౧౩౦
నాశిష్యా యోపదేష్టవ్యో నాభక్తాయ కదాచన।
నాపుత్రాయచ వక్తవ్యో నశ్రద్ధాగహితాయచ॥ ౧౩౧
గోపనీయః ప్రయత్నేన కిమత శ్శ్రోతు మిచ్ఛసి॥

తా॥ ఇట్లు నీకు పంచాచారనిర్ణయము చెప్పితిని. ఇయ్యది సకలమైన నిగమాగమములయొక్క సారముగాన మోక్షప్రాప్తికి నిదియె పరమసాధన మగుచున్నది, దీనిని శిష్యుడుగానివానికిగాని, భక్తిలేనివానికిగాని, పుత్రుఁడుగానివానికిగాని, శ్రద్ధలేనివానికిగాని దెలుపక జాగరూకత్వో గాపాడుము. ఇంక దేని విన (గోరుదువో తెలుపుము.

ఇతిశ్రీచంద్రజ్ఞాన ఉత్తరభాగే
శివశాసనే
పంచాచారనిర్ణయోనామ
నవమః పటలః.

దశమః పటలః.
ఆరభ్యతే.

బృహస్పతిరువాచ—బృహస్పతి తిరుగా నిట్లని యడిగెను.

మూ॥ సర్వభద్ర గుణోపేత నాదరివేయ పరిష్కృతే ।
జగదుద్ధరణోన్నిద్రా౽నంతరుద్ర నమో౽స్తుతే॥ ౧

తా॥ సకల మగు మాంగల్యగుణములు గలవాఁడవును, సర్పములచే నలంకరింపఁబడినవాఁడవును, జగమును గాపాడు పనియందు జాగరూకుఁడవును నగు నోయనంతరుద్రుఁడా! నీకు నమస్కారము చేయుచున్నాఁడను.

మూ॥ ఆగమేషు నిగద్యన్తే శైవభేదా స్త్వనేకధా । ౨
చత్వారః క్వచిదుచ్యన్తే తథా సప్తేతిహి క్వచిత్॥
దశైతిచ క్వచిత్ప్రోక్తాః కథ్యన్తే క్వచిదన్యథా॥ 3
సంగృహ్య తానిహబ్రూహి పరిష్కార మనామయం॥

తా॥ ఆగమముల యందు శైవ భేదములు నాల్గని యొక్క
చోటను, ఏడని యింకొక్కచోటను, పదియని వేరొక్కచోటను, మఱి
కొన్నివిధముల మఱియొకచోటను నిట్టు లనేకవిధములుగాఁ జెప్పఁబ
చున్నవి. వానిని సంగ్రహించి సంశయము నివర్తించునట్లు పరిష్క
రించి తెలుపుము.

అనంతరుద్ర ఉవాచ—నావిని యనంతరుద్రుం డిట్లనియె.

మూ॥ అధునా తే ప్రవక్ష్యామి శైవభేద మనుత్తమం ।
అనాదిశైవం ప్రథమ మాదిశైవం ద్వితీయకం ॥
పూర్వశైవం తృతీయంస్యా న్మిశ్రశైవం చతుర్థకం ।
శుద్ధశైవం పంచమంస్యాత్ షష్ఠంవై మార్గశైవకం॥
సామాన్యం సప్తమం జ్ఞేయం వీరశైవమథాష్టమం ॥
అథతల్లక్షణం వక్ష్యే యథావ దనుపూర్వతః ॥

తా॥ ఓబృహస్పతీ, ఇపుడు నీకు శైవభేదములను చెప్పె
వినుము. ఎట్లనిన, అనాదిశైవము మొదటిది, ఆదిశైవము రెండవ
పూర్వశైవము మూడవది, మిశ్రశైవము నాల్గవది, శుద్ధశైవము ఐ
దవది, మార్గశైవమాఱవది, సామాన్యశైవ మేడవది, వీరశైవ మెనిమి
దవది, ఇట్లు శైవ మెనిమిదివిధములు, క్రమముగా వీని లక్షణము
చెప్పుచున్నాను వినుము.

మూ॥ అనాదిశైవ శ్శంభు స్స్యా దథ తస్య గణా అపి।
తా॥ శివుండే అనాదిశైవుఁ డగును, తరువాత నద్దేవునిగణ
ములును ననాదిశైవులనియె పేర్కొనఁబడుచుందురు

మూ॥ ఆదిశైవాస్తు విజ్ఞేయాః కౌశికాద్యా మహర్షయః॥
కౌశికః కశ్యపశ్చైవ భరద్వాజాత్రి గౌతమాః।
ఆదావేతే మహేశస్య పంచవక్త్రేషు దీక్షితాః

తా॥ కౌశికుడు మొదలగు మహర్షులు ఆదిశైవులని చెప్పంబడు
చున్నారు. ఎట్లన, కౌశికుఁడు, కశ్యపుఁడు, భరద్వాజుఁడు, అత్రి, గౌత

ముడు నను నైదుగురు మహర్షులును మహేశ్వరుని యైదుముఖముల యందు దీక్షను పొందియుండిరి. గాన నామహర్షులు ఆదిశైవులని చెప్పంబడుచుందురు.

మూ॥ గురో ర్ముఖా ద్దీక్షితాహి తద్గోత్రా శ్చాన్యగోత్రిణః।
ఆగమాం తోక్తవిధయా శాంభవవ్రతసేవినః॥ ౯
వేధా మను క్రియాభిఖ్య దీక్షాత్రయ విధానతః।
లింగత్రయ పరిస్ఫూర్జ దంగత్రితయ శోభినః॥ ౧౦
ఆదిశైవా ఇతిభువి నిగద్యన్తే బృహస్పతే॥

తా॥ ఈ చెప్పిన పంచగోత్రిములవారును, నితర మహర్షిగోత్రములవారును శివాగమముల యుత్తర భాగములయందుఁ జెప్పఁబడిన శాంభవవ్రతము ననలంబించి, వేధామను క్రియలను మూడు దీక్షలను గ్రహించి, స్థూల సూక్ష్మ కారణములను మూడు శరీరములయందును నిష్టప్రాణభావములను మూడులింగములను ధరించిన వారును ఆదిశైవులనియె చెప్పబడుచుందురు.

మూ॥ మహేశస్య ప్రతిష్ఠాయా ముత్సవే స్నపనాదిషు॥ ౧౧
ఆచార్యత్వేఽప్యధికృతా ఆదిశైవా జగన్నుతాః।

తా॥ లోకారాధ్యు లగునీయాదిశైవులు శివుని ప్రతిష్ఠించుట, కల్యాణోత్సవము చేయించుట, కుంభాభిషేకము చేయించుట మొదలగు వానియందు నాచార్యత్వమున నధికారము గలిగియుందురు.

మూ॥ పూర్వశైవాహి విజ్ఞేయాః కానీనాస్తు హారద్విజాః॥ ౧౨
అనూఢాసుహి కన్యాసు ప్రభూతాః పంచగోత్రిణః।

తా॥ వివాహము చేసికొనని విప్రకన్యలయందు పుట్టినవారగుటచే కానీనులని చెప్పంబడుచున్నవారును, కాశికాదిపంచగోత్రిముల వారును నగు హారద్విజులు పూర్వశైవులని చెప్పంబడుచుందురు.

మూ॥ దీక్షాణామిహ శైవీనాం పూర్వభాగోదితాత్మనాం॥
(గ్రహణాగ్రహణాభ్యాంచ ద్వివిధాస్తే శివద్విజాః।

తా॥ శివాగమముల పూర్వభాగములయందుఁ జెప్పంబడి శైవదీక్షలను (గ్రహించువారు గొందఱును, (గ్రహింపనివారు మఱికొందఱును నిట్లు శివద్విజులు రెండువిధములుగా నుండుదురు.

మూ॥ పూర్వకాండోక్తదీక్షాభి స్సంస్కృతా స్తే హ్యలింగినః॥
స్వార్థే పరార్థే యజనేఽధికృతా స్తే భవన్తిహి॥

తా॥ శివాగమపూర్వకాండమునఁ జెప్పఁబడిన శైవదీక్షలను (గ్రహించినవారును, లింగధారణదీక్ష నొందనివారును నగు శివద్విజులు స్వార్థపరార్థమునగు పూజయందు నధికారము గలిగియుందురు.

మూ॥ అర్చకత్వేహి దేవస్య కైంకర్యాకరణేపిచ॥
శివాగార పరిష్కారేఽధికృతా స్తే సురార్చిత॥

తా॥ ఓబృహస్పతీ! ఆశివద్విజులు శివునిపరార్థపూజయందును శివుని పరిచారకత్వమునందును, శివాలయము పరిశుభ్రము సేయుటయందును నధికారము గలిగియుందురు.

మూ॥ నాచార్యత్వేఽప్యధికృతిః (ప్రతిష్ఠాదిషు కర్మసు॥
దీక్షితానా మపిహ్యేషాం కానీనత్వా దసంశయం।

తా॥ శివద్విజులు దీక్షనొందినను, వీరు కానీనులుగాన శివ(ప్రతిష్ఠాదికృత్యములయెడ నాచార్యత్వమున నధికారము గలుగదు.

మూ॥ అథ యేఽదీక్షితాఏవ పరార్థయజనే రతాః॥
తేహి దేవలకాః ప్రోక్తాస్సర్వకర్మవిగర్హితాః॥
శివాగారా దన్యదేశే తేషాం స్పర్శోపి దోషదః॥

తా॥ ఇంక శైవదీక్షను గ్రహింపకయే పరార్థపూజయందు (ప్రవర్తించు శివద్విజులు దేవలకులని చెప్పంబడుచుందురు. వీరలు

కర్మములయందును ననర్హులే యగుదురు. శివాలయమునదక్క నితర మగుచోట వీరిని తాకినను దోషం బంటును.

మూ॥ శివార్చకత్వా దేతేషాం శైవత్వేపి పరిస్ఫుటం।
అదీక్షిత జనానర్హా పరార్థయ జనాదపి॥ ౧౯
తథావిధ జనానర్హా శివద్రవ్యస్య భక్షణాత్।
శివకైంకర్య విషయ శ్రద్ధాలోపాదిదోషతః॥ ౨౦
తన్మలా ఇత్యుదీర్య న్తే సర్వశైవేషు గీష్పతే।
తేషు శైవే ష్వవద్యత్వా త్తన్మలాఇతి విశ్రుతాః॥ ౨౧

తా॥ ఈ శివద్విజులు శివార్చకులుగాన శైవులే యైనను, శైవ దీక్షను పొందనివారు సేయఁగూడని పరార్థపూజను చేయుటవలనను, శైవదీక్షపొందనివారు గ్రహింపరాని శివద్రవ్యమును భక్షించుట వల నను, శివుని పరిచర్యసేయునెడ నశ్రద్ధాది దోషములవలనను నెల్లశైవు లలో వీరు తన్మలులు అని చెప్పంబడుచుందురు. శైవులందఱలోనను వీరు నిందితులుగా నున్నకతన తన్మలులని పిలువఁ బడుచుందురు. తన్మల శబ్దమే తద్భవమున తంబళశబ్ద మయ్యెనని యెఱుంగునది. ఈ యర్థము స్కాందమునందును నిరూపింపఁబడియున్నది.

మూ॥ వంశపారంపర్యయోగా చ్ఛివవిప్రేషు దీక్షితాః।
పూర్వకాంక్షోక్త విధయా పూర్వశైనాః ప్రకీర్తితాః॥ ౨౨
అథయే త్వదీక్షితాఏవ పరార్థయ జనే రతాః।
తన్మలాఇతి శైవేషు కథ్యన్తే వాసవార్చిత॥ ౨౩

తా॥ ఇట్లు వంశపరంపరగా శివాగమములయొక్క పూర్వభాగ మునఁ జెప్పఁబడు దీక్షల నాచరించు శివద్విజులు పూర్వశైవులనియు, దీక్ష గ్రహింపకయే పరార్థపూజ నాచరించు శివద్విజులు తన్మలులనియు గ్రహింపవలయు.

మూ॥ మిశ్రశైవ మథోవక్ష్యే సురాచార్య శృణుష్వతత్ ।
ఆదిత్య మంబికాం విష్ణుం గణనాథం మహేశ్వరం ॥
ఏకపీఠే సన్నివేశ్య మిశ్రీకృత్యాఽర్చయన్తియే ।
మిశ్రశైవా ఇతిహి తే ప్రోచ్యన్తే మిశ్రపూజనాత్ ॥

తా॥ ఓ బృహస్పతీ, ఇంక, మిశ్రశైవమును చెప్పుచున్నా వినుము. సూర్యుని, అంబికను, విష్ణుని, గణపతిని, మహేశ్వరు చేర్చి, ఒక పీఠముననే యునిచి పూజించువారు మిశ్రశైవులని చె బడుదురు. మహేశ్వరునితో నితరదేవతలను గలిపి పూజించుట మిశ్రశైవులని నుడువంబడుచున్నారు.

మూ॥ నైతేషాం శివదీక్షాస్యా న్నశివాధిక్యభావనా ।
భస్మరుద్రాక్షధరణా చ్ఛైవత్వం మిశ్రపూజనాత్ ॥
మిశ్రత్వం విద్యతేయస్మా న్మిశ్రశైవాః ప్రకీర్తితాః ॥

తా॥ మిశ్రశైవులకు శైవదీక్షగాని, శివాధిక్యభావముగాని య డదు. భస్మరుద్రాక్షము లను శైవచిహ్నములను ధరించుటవలన శై త్వంబును, మిశ్రపూజవలన మిశ్రత్వంబును గలదుగాన వీరు మిశ్రశై లని యెన్నంబడుచున్నారు.

మూ॥ అన్తశ్శాక్తం బహిశ్శైవం సభామధ్యేతు వైష్ణవం ॥
మిశ్రితం దృశ్యతే యస్మా న్మిశ్రశైవాః ప్రకీర్తితాః ॥

తా॥ వీరికి శక్త్యాధిక్య భావముండుటచే లోపల శాక్తలక్షణ బును, భస్మరుద్రాక్షములు ధరించుటచే బాహ్యమున శైవలక్షణంబు సభామధ్యంబున గోవిందనామ స్మరణముచే వైష్ణవలక్షణంబును మి ముగా నున్నందుసను వీరు మిశ్రశైవు లగుదురు.

మూ॥ శుద్ధశైవ మతో వక్ష్యే ప్రసిద్ధం సుమనోర్చిత॥
భస్మరుద్రాక్ష ధరణాత్మక పౌరాణదీక్షయా।
దీక్షితా శ్శివలింగైక పూజా తత్పరచేతసః॥

శివపారమ్యవిశ్వాసా శ్శివభావానుభావినః।
శుద్ధశైవాఇతి భువి నిగద్యన్తే బృహస్పతే॥ 30

తా॥ ఓ బృహస్పతీ! ఇఁక శుద్ధశైవమును చెప్పుచున్నాను. వినుము. భస్మరుద్రాక్షధారణరూప మైనపురాణోక్తదీక్ష ధరించి శివలింగమునుమాత్రమే పూజించువారై, శివాధిక్యమునందు విశ్వాసము గలిగి శివభావమును భావించుచుండువారు శుద్ధశైవులని చెప్పంబడుదురు

మూ॥ మార్గశైవం ప్రవక్ష్యామి ముక్తిసన్నిధిమార్గకం।
నిగమాగమాంతగదిత దీక్షాత్రియ పరిగ్రహః॥ 31
షట్థ్సలజ్ఞానసంపత్తి ష్షట్కాలశివపూజనం।
ఏకవింశతిసాహస్ర యుతషట్శతసంఖ్యయా॥ 32
షడక్షరీజపో నిత్యం లింగాంగైక్యవిభావనం।
ధర్మోఽయం మార్గశైవానామీశ్వరేణ ప్రకీర్తితః॥ 33

తా. ఓసురాచార్యా! మార్గశైవమును చెప్పుచున్నాను వినుము. ఇయ్యది ముక్తికి సన్నిధిమార్గమైన కారణమున మార్గశైవమని చెప్పంబడుచున్నది. దీని లక్షణమెట్టిదనిన, ఉపనిషత్తులయందును, శివాగమోత్తరభాగములయందును జెప్పఁబడిన వేధామను క్రియలను మూడు దీక్షలను గ్రహించుటయు, షట్స్థల జ్ఞాననిష్ఠయు, ప్రతిదినము షట్కాల శివపూజనంబును, ఇరువదియొక్కయారునూర్ల సంఖ్య గల షడక్షరీజపంబును, లింగాంగైక్యానుసంధానంబును నియ్యవి మార్గశైవులకు ధర్మములని యీశ్వరునిచేఁ జెప్పంబడియెను.

మూ॥ ఆదిశైవేన తౌల్యేపి దీక్షాదీనాం పరిగ్రహే 34
విశిష్టానాంహి ధర్మాణాం శీఘ్రముక్తిప్రదాయినాం।
నిరంతరానుష్ఠానం య న్మార్గశైవే విశిష్యతే.

తా. మార్గశైవమునందు దీక్షలు ఆదిశైవముతో సమానములే యయినను శీఘ్రముక్తినొసగు నుత్తమధర్మములు; ఇందు సందులేకుండ

జేయుట విశేషమగుననని యెఱుంగునది.

మూ॥ సామాన్యశైవం వక్ష్యామి తచ్ఛృణుష్వాఽవధానతః। ౩౫
శాక్తాద్యాస్స్వస్వపవైతే మత పంచకవర్తినః॥
అధ్వశోధనసంస్కారా ద్గాయత్రీగ్రహణాదపి॥ ౩౬
సామాన్యశైవాఇతిహి నిగద్యన్తే ధరాతలే.

తా॥ ఓ బృహస్పతీ! సామాన్య శైవమును చెప్పుచున్నాను వినుము అధ్వశోధన సంస్కారమును సంగ్రహరూపముగా గ్రహించుటను, శివతత్త్వప్రతిపాదకమైన సావిత్రీమహామంత్రమును గ్రహించుటవలనను శాక్తమతము మొదలుకొని వైదుమతములలో నుండువారును సామాన్యశైవు లను పేరు గలిగియుందురు.

మూ॥ వీరశైవం ప్రవక్ష్యామి విదితం శ్రుతితంత్రయోః॥ ౩౭
శ్రౌతం స్వతంత్రమితి త ద్ద్వివిధం పరికీర్తితం।
వర్ణాశ్రమాయధర్మాఢ్యం శ్రౌత మి త్యభిధీయతే॥ ౩౮
తదీయధర్మరహితం స్వతంత్రమితి కథ్యతే॥

తా॥ ఇంకమీద వీరశైవమును చెప్పుచున్నాను వినుము, శ్రౌతమనియు, స్వతంత్రమనియు వీరశైవము రెండువిధములుగా నున్నది. అందు వర్ణాశ్రమ ధర్మములుగలది శ్రౌత మనియు, వర్ణాశ్రమ ధర్మములు లేనిది స్వతంత్రమనియుఁ జెప్పంబడుచుండును.

మూ॥ ఆగమోత్తరకాండోక్త దీక్షాణాం యః పరిగ్రహః॥ ౩౯
సమాన ఆదిశైవేన విశేష మిహ సంశృణు॥
ఇష్టలింగవియోగేవా వ్రతానాంవా పరిచ్యుతౌ॥ ౪౦
తృణవ త్ప్రాణసంత్యాగ ఇతి వీరవ్రతంమతం॥

తా॥ ఆగమముల యుత్తర కాండములయందుఁ జెప్పంబడు దీక్షలను గ్రహించుట ఆదిశైవమునకు, వీరశైవమునకు సమానమే

యగును. ఇఁక నిందుగలవిశేష మేమనిన, ఇష్టలింగము నష్టమైనను, వ్రతములకు లోపము సంభవించినను తృణముంబలె ప్రాణము విడుచుట వీరవ్రత మగును.

మూ॥ భక్త్యుత్సాహవిశేషోపి వీరత్వమితి కథ్యతే॥ ౪౧
వీరవ్రతసమాయోగా ద్వీరశైవం ప్రకీర్తితం॥

తా॥ భక్త్యుత్సాహ మధికముగా నుండుటయు వీరవ్రతమని చెప్పఁబడుచున్నది. ఇట్టి వీరవ్రతము గలిగియుండుటచే వీరశైవ మని చెప్పఁబడియెను.

మూ॥ పున స్త్రివిధ మేతద్ధి సామాన్యాది ప్రభేదతః॥ ౪౨
సామాన్యంచ విశేషశ్చ నిరాభారీతిచ త్రిధా।

తా॥ ఈవీరశైవము తిరిగి మూఁడు భేదములు గలదైయుండును. ఆభేదము లెవ్వియనిన, సామాన్యము, విశేషము, నిరాభారి యని గ్రహింపవలయును.

మూ॥ అథ లక్షణ మేతేషాం క్రమా ద్వక్ష్యామి సంశృణు॥ ౪౩
ఇష్టాదిలింగత్రితయ స్యైకీభావేన చార్చనం।
గురౌ మహేశ్వరే స్వేష్టలింగేచ సమభావనా॥ ౪౪
త్రికాలం లింగపూజాచ సంభవద్భిః పదార్థకైః।
సామాన్య వీరశైవస్య ధర్మోఽయం పరికీర్తితః॥ ౪౫

తా॥ ఇంకమీఁద వీని లక్షణమును చెప్పుచున్నాను వినుము. ఇష్టప్రాణభావములను మూఁడు లింగముల నేకముగానె పూజించుట. గురునందు, మహేశ్వరునందు, ఇష్టలింగమునందును సమదృష్టి గలిగి యుండుట, సంభవించిన పదార్థములతో మూఁడుకాలములయందు లింగము బూజించుటయు ననునివి సామాన్యవీరశైవము దగు ధర్మములని యెఱుంగునది.

మూ॥ విశిష్టధర్మానుష్ఠానా ద్విశేషశ్చ సపవహి ౪౬
ఏకం మాహేశ్వరంవాపి ద్వావా త్రీ న్స్వోపాసనం॥

భోజయిత్వాపి తచ్ఛేషం భుంజీయా దప్రమాదతః।
షట్కాలం లింగపూజాచ నియతైస్తు పదార్థకైః.

తా॥ విశిష్ట మగుధర్మమును. నడిచినందున సామాన్యవీరశై వి శేషవీరశైవుఁడనఁబడును. విశిష్టధర్మము లెవ్వియనిన, ప్రతిది నొక్కరినో, ఇర్వురనో, లేక ముప్వురనో మాహేశ్వరులను భు జేసి శేషమును భుజంచుటయు, ప్రతిదినము నియమముతో నాయా ములయందు నిష్టలింగమును పూజించుటయు విశిష్ట ధర్మములగు.

మూ॥ ద్రోణపుష్పం బిల్వపత్రం కరవీర మథాపివా
మల్లికోత్పలపున్నాగ జాత్యాది కుసుమానివా॥

మూ॥ ఏష్వేకం త్రీణి ద్వావాపి హ్యర్పయేన్నియమాన్వితః।
ఏవం చరిష్యే నియమా నహ మాప్రాణ సంచరాత్॥
నాన్యథా. బిభృయాం ప్రాణానితి యో నియమ స్మృతః।
ఇత్యాదినియమై ర్యుక్తో విశేషఇతి కథ్యతే॥

తా॥ తుమ్మిపువ్వు, మారేడుదళము, గన్నేరుపువ్వు, పూవు, నల్లగలువ, మొదలగువానిలో ప్రతిదినము నొక్కటినో టినో ఆఱిటినో నియమముతో నర్పింపవలయు. నియమ మెట్టి ప్రాణముండువరకు నే నిట్టులాచరింతును, లేనిచో ప్రాణము అనువ్రతము నియమమని చెప్పఁబడును. ఇట్టి నియమములు గల విశేషవీరశైవుఁడని చెప్పఁబడును.

మూ॥ తురీయాశ్రమసేవీతు నిరాభారీతి చోచ్యతే.
స్వతంత్రే త్యక్తదారాది ర్నిరాభారీతి కథ్యతే॥
ముండీవా జటిలోవాపి దండకాషాయసంయుతః।
స్వతంత్రే వీరశైవేతు నిరాభారీ చరే న్మహీం॥

తా॥ నాల్గవ యాశ్రమము నవలంబించినవాఁడు నిరాభా చెప్పఁబడును. స్వతంత్రవీరశైవమునందు దారపుత్రగృహాదులను

నాఁడు నిరాభారియని చెప్పఁబడును. జడలను దాల్చిగాని, బోడితల గలిగిగాని దండమును, కాషాయవస్త్రములను ధరించి స్వతంత్రవీరశైవమునందు నిరాభారి పుడమిని జరింపవలయు.

మూ॥ శిఖాయజ్ఞోపవీతాఢ్యః దండకాషాయచేలవాన్।
వైదికే వీరశైవేతు నిరాభారీతి సస్మృతః॥ ౫౩
స్వేష్టలింగావియోగస్తు సమాన ఉభయో స్మృతః।

తా॥ శ్రౌతమగు వీరశైవమున నున్న నిరాభారి శిఖాయజ్ఞోపవీతములను, దండమును, కషాయవస్త్రములను ధరింపవలయు. ఇష్టలింగమును విడువకుండుట యిద్దఱకును సమానధర్మమె యగును.

మూ॥ నిస్పృహో నిజలింగైక్యో భిక్షాశీ భయవర్జితః। ౫౪
మానీ భూతదయాయుక్తో నిరాభారఇతి స్మృతః।

తా॥ నిష్కాముఁడును, లింగాంగైక్యానుసంధానము గలవాఁడును, భిక్షాహారము భుజించువాఁడును, భయరహితుండును, మానవ్రతియు, భూతదయగలవాఁడును నగువాఁడు నిరాభారియని చెప్పంబడును.

మూ॥ కంథాకమండలుధరో భూతిరుద్రాక్షసంయుతః॥ ౫౫
దండకౌపీనధారీచ నిరాభారీతి గీయతే॥

తా॥ శీతబాధానివృత్తికై కంథను (కుడితి) కమండలమును భస్మరుద్రాక్షములను, దండమును, కౌపీనమును ధరించినవాఁడు నిరాభారియని చెప్పఁబడును.

మూ॥ నిరాభారాశ్రమస్థస్య సంభవే తస్య సన్నిధౌ॥ ౫౬
గ్రాహ్యోఽయ మాశ్రమ స్తస్య ముఖాద్ధి ప్రణవోపిచ।

తా॥ నిరాభారాశ్రమస్థుఁడు సంభవించునెడ నట్టివాని సన్నిధియందు నీయాశ్రమము గ్రహింపవలయు. వాని ముఖమునుండియె ప్రణవోపదేశము నొందవలయు.

మూ॥ అసంభవే తాదృశస్య శివాగారేఽథవాపునః॥ ౫౭
బిల్వమూలే పరిగ్రాహ్యో భవ తీశ్వరశాసనాత్।

తా॥ నిరాభారాశ్రమస్థుఁడు దొరకనియెడల శివాలయమున శివునిసన్నిధియందుగాని, బిల్వవృక్షమూలంబునగాని గ్రహింపవలయునని యీశ్వరశాసనంబు గలదుగాన నట్లు గ్రహింపవలయు.

మూ॥ ప్రణవే జప్యమానేపి సూక్ష్మపంచాక్షరాత్మని॥ ౫౮
స్థూలపంచాక్షర శ్శైవో నవర్జ్యో యతిభి స్సదా॥

తా॥ యతులు సూక్ష్మపంచాక్షరమైన ప్రణవమును జపించుచున్నను, స్థూలపంచాక్షరమైన శైవమంత్రమును పరిత్యజింపఁగూడదు.

మూ॥ ఆదేః పూర్వస్య శుద్ధస్య తథైనం మార్గవీరయోః॥ ౫౯
సవిశేష శ్శివాద్వైత శ్శ్రుతీనాం సమ్మతో మతః॥

తా॥ ఆదిశైవమునకు, పూర్వశైవమునకు, శుద్ధశైవమునకు, మార్గశైవమునకు, వీరశైవమునకును శ్రుతిసమ్మతమైన విశిష్టశివాద్వైతము మత మగుచున్నది.

మూ॥ మిశ్రస్య శుద్ధాద్వైతాఖ్యో మతస్తు పరికల్పితః॥ ౬౦
సామాన్యస్య విశిష్టోఽయం శక్త్యాద్యద్వైతపవహి ॥

తా॥ మిశ్రశైవమునకు శుద్ధాద్వైత మనుమతము పరికల్పితమగును. సామాన్యశైవమునకైననో శక్తివిశిష్టాద్వైతము, విష్ణువిశిష్టాద్వైతము మొదలైనవి మతములని యెఱుంగునది.

మూ॥ ఆదే ర్మార్గస్య వీరస్య ప్రేతకర్మ నవిద్యతే॥ ౬౧
దహనంచైవ సాపిండ్యం నైతేషాం సమ్మతే తతః।

తా॥ ఆదిశైవమునకు, మార్గశైవమునకు, వీర శైవమునకును ప్రేతకర్మము లేదు, గావున వీరలకు దహనము, సాపిండ్యంబును గూడదు.

మూ॥ పూర్వాదీనాంతు ప్రేతత్వం తత్ప్రియుక్తంహి కర్మచ॥ ౬౨
విశిష్యతే యత [illegible] శాంభవే వ్వరః॥

తా॥ పూర్వశైవులు మొదలగువారి కైననో త్రేతత్వముగలదు గాన త్రేతత్వమూలక మగు దహనాదికర్మము గలిగియున్నది. అది యేలన, వీరికి ముక్తిప్రద మైనశాంభవదీక్ష లేదు. పూర్వ శైవులకు శైవదీక్ష యున్నను నయ్యది పరార్థపూజయందు నధికారము గలిగించునే యేర్పడినదిగాన నాదీక్ష వారికి త్రేతత్వ ప్రయుక్తకర్మమును దొలగింపఁ జాలదనుట.

మూ॥ ఆచారభేదమూలాస్తే శైవభేదా స్సమీరితాః॥ ౬౩
ప్రధానమేకమేవ స్యా త్సర్వవిద్యాసమన్వితం।
నిర్గతోపపదం శైవం విదితం మునిపుంగవ॥ ౬౪

తా॥ ఓబృహస్పతీ, ఆచారభేదమును మూలీకరించుకొని యేర్పడిన శైవభేదములను దెల్పితిని. సర్వవిద్యా సమన్వయముగల ముఖ్యమైన శైవమొక్కటె యగును. అద్దానికి కేవలము శైవమనియె పేరు గలదుగాని ఉపపదములేదు. ఇయ్యది ప్రసిద్ధమైనది.

మూ॥ య దాగమాంతవిశ్రాన్తం శైవదీక్షాభిశోభితం।
అంగత్రితయసంబద్ధం లింగత్రయవిరాజితం॥ ౬౫
వర్ణాశ్రమాయధర్మాఢ్యం షట్స్థలజ్ఞానసంయుతం।
విశిష్ట మష్టావరణైః పంచాచారాభిమండితం॥ ౬౬
సద్యః పాశక్షయకరం కర్మజ్ఞానసముచ్చయం।
మహేశ్వరప్రతిష్ఠాది కృత్యాచార్యత్వశోభితం॥ ౬౭
జగద్గురుత్వాధికృతం నిగమాగమసమ్మతం॥

తా॥ ప్రధానమగు నీశైవమతము దగులక్షణ మెట్టిదనిన, ఇందు శివాగమోత్తర భాగమునందుఁ జెప్పబడిన వేధామనుక్రియాదీక్షలు గలవు. స్థూల సూక్ష్మకారణము లనుమూఁడు శరీరములకును నిష్టప్రాణ భావములను మూఁడులింగముల దగుసంబంధము గలిగియుండును, ఇందు

వర్ణాశ్రమధర్మములు విలసిల్లుచుండును. షట్ స్థలజ్ఞానసంపత్తియుం గలదు. అష్టావరణ పంచాచారంబులు నుండును. ఇందగు ధర్మములు బంధచ్ఛేదకరములై యుండును. కర్మజ్ఞానములు రెండును నిందు ముఖ్యములుగా కర్మజ్ఞానసముచ్చయము గలదు. శివప్రతిష్ఠాదులయెడ నాచార్యత్వంబును గలదు. జగద్గురుత్వాధికారంబును గలిగియుండును. ఈమతము నిగమాగమసమ్మతమైనది.

మూ॥ అథాపీదం తత్రతత్ర బహుధైవాభిధీయతే॥ ౬౯
త్రత్తద్గుణసమాయోగా త్తత్తన్నామాంకితం భవేత్.

తా॥ ఈ మతమునకు కేవలము శైవమనియే పేరు గలిగియున్నను నిది అనేకములగు పేర్లతో పిలువఁబడుచున్నది. ఆ యా గుణములనుబట్టి వివిధములగు పేర్లు గలుగనగును, ఎట్లన,

మూ॥ అనాదిసర్గసంచారా దనాదీదం నిగద్యతే॥ ౭౦
మతానా మిహ సర్వేషా మాద్యత్వా దపి గీష్పతే.
ఆదిశైవమితి ఖ్యాతం క్వచి ద్వేదవిదుత్తమ॥ ౭౧

తా॥ ఈశైవము అనాదియగు సృష్టినుండి ప్రచారము గలిగియున్న కారణమున అనాదిశైవ మనియుఁ గడమ యన్నిమతములకన్న మొదటిదగుటచే యాదిశైవ మనియుఁ జెప్పబడుచున్నది.

మూ॥ ముక్తి మార్గప్రధానత్వా న్మార్గశైవ మితి శ్రుతం। ౭౨
దేవతాంతర సంబంధవర్జనా చ్ఛుద్ధమిత్యపి॥

తా॥ మఱియు నీమతము ముక్తికి ముఖ్యమార్గమైనదిగాన మార్గశైవమని నుడువఁబడుచున్నది. మఱియు, నిత్యోపాసనయందు దేవతాంతరసంబంధము లేదుగాన శుద్ధశైవమనియుఁ జెప్పఁబడుచున్నది.

మూ॥ స్మార్తకర్మాభిసంబంధా న్మిశ్ర మిత్యపిచ క్వచిత్ ౭౩
వీరవ్రతసమాయోగా ద్వీరశైవమితి స్మృతం॥

తా॥ స్మార్తకర్మముతో సంబంధము గలిగియుండుటచే మిశ్ర శైవమనియు, ఇందు వీరవ్రతము లుండుటంబట్టి వీర శైవమనియుఁ జెప్పఁబడుచున్నది.

మూ॥ అభిధానా నీదృశాని గౌణానీతి విభావయ
ప్రధానస్యాఽస్య శైవస్య సర్వవిద్యా స్తుతస్యహి॥ ౭౪

తా॥ సకలవిద్యలయందుఁ బ్రశంసింపంబడుటచేఁ బ్రధానమైన యీ శైవమునకు నిట్టినామము లాయాగుణ సంబంధమువలన గలిగినవిగాన ముఖ్యములుగావని యెఱుంగునది.

మూ. ఇతి తే గీష్పతే సమ్య క్శైవభేద స్సమీరితః
పరిధానమపి శైవంచ కిమన్య చ్ఛ్రోతు మిచ్ఛసి. ౭౫

తా. ఓబృహస్పతీ శైవమతభేదంబులును, పరిధానమగు శైవంబును నీకు తెలిపితిని. ఇంక దేని వినఁగోరెదవో అడుగుము.

ఇతి శ్రీచంద్రజ్ఞానే ఉత్తరభాగే
శివశాసనే
శైవభేదోనామ
దశమః పటలః.

***

ఆరభ్యతే.

బృహస్పతి రువాచ—బృహస్పతి తిరుగా నిట్లని యడిగెను.

మూ॥ కంకాళధర సర్వజ్ఞ కాలకాల కృపానిధే ।
అనంతరుద్ర భగవ న్ప్రణతో స్మ్యనుగృహాణమాం.

తా॥ బ్రహ్మాదుల యస్థులను సొమ్ములుగా ధరించినవాఁడవును, సర్వజ్ఞుఁడవును, కాలాంతకుఁడవును. దయాసముద్రుఁడవు నగు నో యనంతరుద్రుఁడా? నమస్కరించుచున్నాను. అనుగ్రహింపుము.

మూ॥ శాంభవవ్రతనిష్ఠానాం శైవానాం ప్రయతాత్మనాం ।
ఆహ్నికం శ్రోతుమిచ్ఛామి విధానం బ్రూహ్యశేషతః.

తా॥ శాంభవవ్రతము నవలంబించిన శైవులయొక్కయాహ్నిక విధానమును వినగోరుచున్నాఁడనుగాన నద్దానిని సమగ్రముగా దెలుపుము.

అనంతరుద్రఉవాచ—అనంతరుద్రుం డిట్లని యానతిచ్చెను.

మూ॥ బ్రాహ్మే ముహూర్త ఉత్థాయ నేత్రయోరిష్టలింగకం ।
స్పర్శయ న్నీశ్వరం సాంబం ధ్యాత్వా కార్యం విచార్యచ.

తా॥ జనుఁడు బ్రాహ్మముహూర్తముననె మేల్కాంచి యిష్టలింగమును కనులకు నద్దుకొనుచు, అంబికాసహితుండగు పరమేశ్వరుని ధ్యానముచేసి పవలు చేయనగుపనుల నాలోచించుకొన వలయు.

మూ॥ బహిర్విదిశ మాగ్నేయీం గచ్ఛేదారా దతంద్రితః ।
శివసూత్రం యజ్ఞసూత్రం మూర్ధ్ని విన్యస్య వాససా.
పాత్రినృత్యచ శిరోన్యత్ర జలపాత్రం నిధాయచ ॥
విసృజ్యైవ విణ్మూత్రే శౌచంకుర్యా ద్విధానతః.

తా॥ తరువాత, బహిర్దేశమునకై యాగ్నేయ దిగ్భాగమున దూరముగాఁ బోవలయు. శివసూత్రమును, యజ్ఞసూత్రమును వెనుక నుంచి శిరమువ నునిచికొని యాశిరమునకు వస్త్రము జుట్టుకొని, పాత్రమును వేరొకచోట నునిచి, మలమూత్రములను విసర్జించి యథావిధిగా శౌచము చేసికొనవలయు.

మూ॥ తతో దంతా న్ధావయేచ్ఛ క్షీ రికంటకిశాఖయా।
అలాభే దంతకాష్ఠానా మష్టమ్యాదిదినేషుచ॥ ౬
అపాం ద్వాదశగండూషైః కుర్యా దాస్యవిశోధనం।
ఆచమ్యచాథనద్యాదావారుణస్నానమాచరేత్॥

తా॥ అనంతరము పాలుగలవి, ముండ్లు గలవియు నగు చెట్లపుడకతో పండ్లు తోమికొనవలయు. పుడక దొరకని యప్పుడును, పుడకతో తోమికొనగూడని వైన అష్టమి మొదలగుతిథులయందును నీటితో పండ్రెండుమార్లు పుక్కిలించి వైవవలయు. తరువాత నాచమనము చేసికొని నది మొదలగు వానియందు స్నానము చేయవలయు. ఎట్లనిన,

మూ॥ సోపవీత శ్శిఖాం బద్ధ్వా ప్రవిశ్యచ జలాంతరం।
శివతీర్థం విధాయాఽథ తన్మధ్యే స్నాన మాచరేత్॥ ౭
తా॥ జందెము నుపవీతముగా ధరించి సిగముడివైచికొని నీటిలోనఁ బ్రవేశించి, శివతీర్థము గావించి దాని నడుమ స్నానము చేయవలయు.

మూ॥ శివబ్రహ్మాంగవిద్యాంగై స్స్నానం కృత్వా విధానతః।
పంచబ్రహ్మశివాంగైశ్చ త్రిఃపఠే దఘమర్షణం॥ ౮
తా॥ శివమంత్రషడంగములు, బ్రహ్మాంగములు, విద్యాంగములు నగు మంత్రములతో స్నానముచేసి పంచబ్రహ్మాంగములు, శివాంగములు నగు మంత్రములతోగూడ అఘమర్షణసూక్తమును ముమ్మారు పఠింపవలయు.

మూ॥ దేవాదీం స్తర్పయిత్వాఽథ శివతీర్థంతు సంహరేత్।
అథార్ద్రవసనే త్యక్త్వా బిభృయా ద్ధౌతవాససీ॥ ౧౦
తా॥ అనంతరము స్నానాంగమైన దేవర్షిపితృతర్పణముగావించి శివతీర్థము నుపసంహరించి ఆర్ద్రవస్త్రములను విడిచి ధౌతవస్త్రములను ధరింపవలయు.

మూ॥ మజ్జయి త్వేష్టలింగంచ గృహీత్వా భసితం తతః।
భస్మస్నానం తతః కుర్యాత్సర్వదోషనివృత్తయే॥ ౧

తా॥ ఇష్టలింగమునకు మజ్జనము గావించి భస్మమును గ్రహిం
సర్వదోషపరిహారమునకై భస్మస్నానము చేయవలయు.

మూ॥ సర్వాంగోద్ధూళనం కుర్యాచ్ఛుష్కేణ సితభస్మనా।
సజలేనచ తేనాథ సర్వాంగ మవకుంఠయేత్॥ ౨

తా॥ మొదట పొడిభస్మముతో సర్వాంగోద్ధూళనము చేసి
వలయు. తరువాత తడిభస్మమును సర్వాంగములయందు నలదు
వలయు. ఇది యవకుంఠన మగును.

మూ॥ మూలతో మంత్రితేనాఽథ సజలేనైవ భస్మనా
బిభృయాచ్చ త్రిపుండ్రాణి ద్వాత్రింశత్ స్థానకేష్వపి॥

తా॥ అనంతరము తడిభస్మమును మూలమంత్రముతో మ
త్రించి, ముప్పదిరెండు స్థానములయందును త్రిపుండ్రములను ధరి
వలయును. ఆస్థానము లెవ్వియనిన.

మూ॥ ఉత్తమాంగే లలాటేచ కర్ణయో శ్నేత్రయో ర్ద్వయోః।
నాసావక్త్రగళేష్వేవ మంసద్వితయకేతథా ॥ ౧
కూర్పరే మణిబంధేచ హృదయే పార్శ్వయో ర్ద్వయోః।
నాభౌ గుహ్యద్వయేచైవ ఊర్వోస్స్ఫిగ్బింబజానుషు ॥ ౨
జంఘాద్వయేచ పదయోః ద్వాత్రింశత్ స్థాన ముత్తమం ॥

తా॥ శిరము, ముఖము, రెండు చెవులు, రెండు కన్నులు
ముక్కు, నోరు, మెడ, రెండు బుజములు, రెండు మోచేతి మడతలు
రెండు చేతులమనికట్టులు, రొమ్ము, రెండు పార్శ్వములు, బొడ్డు
పురుషచిహ్నము, గుదము, రెండు తొడలు, రెండు పిరుదులు, రెండు
మోకాళ్ళు, రెండు పిక్కలు రెండుపాదములు, చేరి ముప్పదిరెండు
స్థానములగును.

మూ॥ ధృత్వాచైవం త్రిపుంఢ్రాణి రుద్రాక్షా న్బిభృయాత్తతః ॥ ౧౬
సంధ్యాద్వయ ముపాసీత సావిత్రీమూలమంత్రగం॥

తా॥ ఈస్థానములయందు త్రిపుండ్రములను ధరించి తరువాత, రుద్రాక్షలను ధరింపవలయు. అనంతరము సావిత్రీసంధ్యను, శ్రీషడక్షరీ సంధ్యను నుపాసింపవలయు.

మూ॥ అర్చాం నిర్వర్తయే త్పశ్చా దరుణోదయ కాలికీం ॥ ౧౭
జపిత్వాథచ సావిత్రీం ప్రసిద్ధాం మంత్రమాతరం।
ఉపతిష్ఠే న్మహాదేవం భానుమండల మధ్యగం ॥ ౧౮

తా॥ తరువాత, అరుణోదయ కాలమున జేయదగిన శివపూజ నాచరింపవలయు. మంత్రమాతయగు సావిత్రీమంత్రమును జపించి, సౌరమండల మధ్యమున నున్న పరమేశ్వరునకు నుపస్థానము సేయ వలయు.

మూ॥ షడక్షరీం జపేచ్చాపి సమాహిత మనాయథా ।
ధ్యాయే ద్దేవంచ దేవీంచ ప్రాఙ్ముఖోవా ప్యుదఙ్ముఖః ॥ ౧౯

తా॥ అనంతరము, సమాహితచిత్తుడై శ్రీషడక్షరీ మంత్రమును జపింపవలయు. ఎట్లన, తూర్పుముఖముగాగాని, ఉత్తరముఖముగా గాని కూర్చుండి పరమేశ్వరుని, అంబికనుగూడ ధ్యానము చేయవలయు.

మూ॥ శ్వేతాదీ న్నకులీశాన్తా న్సశిష్యా న్ప్రణమే ద్గురూ౯
స్వగురుంచ పున ర్దేవం తతో నామాష్టకం జపేత్ ॥ ౨౦

తా॥ శ్వేతాచార్యుడు మొదలుకొని నకులీశునివరకు గలయోగాచార్యులను వారిశిష్యులను, తనగురువును, పరమేశ్వరుని నమస్కరించి తరువాత పరమేశ్వరునినామాష్టకమును జపింపవలయును. ఎట్లనిన,

మూ॥ శివో మహేశ్వర శ్చైవ రుద్రో విష్ణుః పితామహః।

సంసారవైద్య స్సర్వజ్ఞః పరమాత్మేతిచాష్టకం॥ ౨౧

తా॥ శివుఁడు, మహేశ్వరుఁడుఁ రుద్రుఁడు, విష్ణువు, పితామహుఁడు, సంసారవైద్యుఁడు, సర్వజ్ఞుఁడు, పరమాత్మ అని యెనిమిదినామములు జపింపఁదగినవి.

మూ॥ పశ్చాత్కరౌచ ప్రక్షాళ్య కృత్వా చందనచర్చితౌ।
కరన్యాసం ప్రకుర్వీత కరశుద్ధిపురస్సరం॥ ౨౨

తా॥ అంతట, చేతులుకడిగికొని, వానికి మంచిగంధము నలఁది. యిట్లు ముందుగా కరశుద్ధి గావించి కరన్యాసము చేయవలయు.

మూ॥ స్థిత్యుత్పత్తిలయాభిఖ్యః కరన్యాసస్త్రిధా మతః
గృహస్థానాం స్థితిన్యాస ఉత్పత్తిర్బ్రహ్మచారిణాం॥ ౨౩
యతీనాంచ వనస్థానాం సంహృతిన్యాస ఇష్యతే।
విభర్తృకాయాశ్చ తథా సువాసిన్యాః స్థితిర్భవేత్। ౨౪
ఉత్పత్తిరుక్తః కన్యాయా అథతల్లక్షణం శృణు॥

తా॥ స్థితిన్యాసము, ఉత్పత్తిన్యాసము, లయన్యాసము నని కరన్యాసము మూఁడువిధములుగా నుండును. అందు గృహస్థులకు స్థితిన్యాసంబును, బ్రహ్మచారులకు నుత్పత్తిన్యాసంబును, యతులకు, వనస్థులకు లయన్యాసంబును, నుపయోగించును. మఱియు, పూర్వసువాసినికి లయన్యాసవబును, సువాసినికి స్థితిన్యాసంబును, కన్యకకు (వివాహము గానిదానికి) ఉత్పత్తిన్యాసంబును వినియోగింపవలయు. ఇంకమీఁద వానిలక్షణము చెప్పెద వినుము.

మూ॥ అంగుష్ఠాది కనిష్ఠాంతం స్థితిన్యాసఇతి స్మృతః। ౨౫
దక్షిణాంగుష్ఠ మారభ్య వామాంగుష్ఠాంత మేవ చ।
ఉత్పత్తిన్యాస ఆఖ్యాతో విపరీతస్తు సంహృతిః॥ ౨౬

తా॥ బొటనవ్రేలు మొదలుకొని చిటికెనవ్రేలువరకు క్రమముగా చేయునది స్థితిన్యాస మగును. కుడిచేతి బొటనవ్రేలు మొదలుకొని యెడమచేతిబొటనవ్రేలువరకు చేయునది ఉత్పత్తిన్యాసంబును, ఎడమ

చేతి బొటనవ్రేలు మొదలుకొని కుడిచేతి బొటనవ్రేలివరకు చేయునది సంహృతిన్యాసంబు నగును.

మూ॥ వర్ణా ననుక్రమా న్న స్యే న్న కారాదీ న్సబిందుకా౯
అంగులీషు శివం న్యస్య తలయోరపి పృష్ఠయోః॥ ౨౭
అస్త్రన్యాసం తతః కుర్యా ద్దశది క్ష్వస్త్రమంత్రితః।

తా॥ నకారము మొదలుకొని యకారమువరకు బిందువుతో గూడిన, నం, ఈ మొదలగు వర్ణములను వ్రేళ్ళయందు న్యసింపవలయు. చేతులలోపలిభాగమునను, వెలుపలిభాగమునను శివ అను పదమును న్యసింపవలయు. తరువాత అస్త్రమంత్రముతో పది దిక్కులయందును అస్త్రన్యాసమును చేసికొనవలయు.

మూ॥ పంచభూతాత్మికాః పంచ నివృత్త్యాదికలాః పునః। ౨౮
త త్తచ్చిహ్నా యుతాః స్మృత్య క్పంచభూతాధిపైస్సహ
హృత్కంఠతాలు భ్రూమధ్యబ్రహ్మరంధ్రేషు భావయేత్॥ ౨౯

తా॥ పంచభూతస్వరూపములైన నివృత్తిమొదలగు నైదుకలలను వానిచిహ్నములతోగూడను పంచభూతాధిపతులతో గూడను క్రమముగా హృదయము, కంఠము, దవడలు, భ్రూమధ్యము, బ్రహ్మరంధ్రము నను స్థలములయందు క్రమముగా భావనచేయవలయు.

మూ॥ విద్యాం పంచాక్షరీం తాసాం శోధనార్థాయ సంజపేత్
ప్రాణవాయుం నిరుధ్యాథ గుణసంఖ్యానుసారతః॥ 30
భూతగ్రంథిం తతశ్ఛిన్ద్యా ద స్త్రేణైవాఽస్త్రముద్రయా।

తా॥ ఈపంచకలలను శోధించుటకై పంచాక్షరీమహామంత్రమును జపింపవలయు. తరువాత ప్రాణవాయువును నిరోధించి అస్త్రముద్రనుబట్టి అస్త్రమంత్రముతో భూతగ్రంధిని భేదింపవలయును.

మూ॥ నాడ్యా సుషుమ్నయాత్మానం ప్రేరితం ప్రాణవాయునా॥
నిర్గతం బ్రహ్మరంధ్రేణ యోజయే చ్ఛివతేజసా ।

తా॥ ప్రాణవాయువుచేత ప్రేరితుఁడై బ్రహ్మ రంధ్రమును వెల్వడిన జీవాత్మని సుషుమ్నానాడిచేత శివతేజముతోఁగూర్పవలయు.

మూ॥ వాయునాచ విశోష్యైవ దేహం కాలాగ్నినా దహేత్॥
అమృతప్లావనం కృత్వా భస్మీభూతస్య తస్యవై ।
తతోవిద్యామయం దేహం సంభూతమితి భావయేత్॥

తా॥ పాంచభౌతికమైన తనశరీరమును వాయుబీజము నుచ్చరించుచు వాయువుచేత శోషణము గావించి, అగ్నిబీజము నుచ్చరించుచు వాయువుచేత శోషణముగావించి, అగ్ని బీజము నుచ్చరించుచు కాలాగ్ని చేత దహనముగావించి భస్మీభూతమైనదని భావించి, ఆ భస్మము నమృతబీజము నుచ్చరించుచు నమృతముచేత ముంపఁబడినట్లు భావింపవలయు. అనంతరము విద్యారూపమగు శరీరము కలిగినట్లు భావింపవలయు.

మూ॥ తతో విద్యామయే తస్మిన్దేహే దీపశిఖాకృతిం ॥
శివా న్నిర్గత మాత్మానం బ్రహ్మరంధ్రేణ యోజయేత్।

తా॥ తరువాత, విద్యారూపమగు నాశరీరమునందు జీవాత్మను దీపశిఖరూపముతో శివునినుండి వెల్వడిన వానిగా భావించి బ్రహ్మరంధ్రమున జేర్పవలయు.

మూ॥ అన్తర్దేహం ప్రవిష్టంతం ధ్యాత్వా హృదయపంకజే ।
పునశ్చామృత వర్షేణ సించే ద్విద్యామయం వపుః ॥

తా॥ జీవాత్మ శరీరములోపల ప్రవేశించి హృదయకమలమునందు నున్నట్లు భావించి తిరుగా అమృతవర్షముచేత విద్యారూపమగు శరీరమును తడుపవలయు.

మూ॥ పునః కుర్యా త్కరన్యాసం కరశుద్ధిపురస్సరం।
దేహన్యాసం తతః కుర్యా దంగన్యాసం యథావిధి॥ ౩౬

తా॥ అనంతరము తిరుగా కరశుద్ధి పూర్వకముగా కరన్యాసము చేసికొనవలయును, తరువాత, దేహన్యాసమును, అంగన్యాసమును చేసికొనవలయును.

మూ॥ వర్ణన్యాసం తతః కుర్యా ద్ధస్తపాదాది సంధిషు।
షడంగాని తతోఽన్యస్య దిగ్బంధంచ తదాచరేత్. ౩౭

తా॥ అందుమీద హస్తపాదాది సంధులయందు వర్ణన్యాసమును, షడంగన్యాసమును చేసి దిగ్బంధము గావింపవలయు.

మూ॥ ఏవం సమాసరూపేణ కృత్వా దేహాత్మ శోధనం।
శివభావ ముపాగమ్య శైవపంచాక్షరం జపేత్. ౩౮

తా॥ ఇట్లు సంగ్రహరూపముగా దేహశుద్ధి ఆత్మశుద్ధి చేసికొని శివభావమును పొంది శైవపంచాక్షరమును జపముసేయ వలయు.

మూ॥ అథ యస్యాస్త్యవసరో నాస్తివా మతివిభ్రమః।
సవిస్తీర్ణేన కల్పేన న్యాసకర్మ సమాచరేత్. ౩౯

తా॥ ఇదిగాక, న్యాసవిధానమునందు నాసక్తిగలవాడును, చిత్తవిభ్రమములేనివాడును, గొప్పవిధానముతో న్యాసపద్ధతి నాచరింపవలయు.

మూ॥ తత్రాద్యో మాతృకాన్యాసో బ్రహ్మన్యాస స్తతఃపరం।
తృతీయః ప్రణవన్యాస హంసన్యాస స్తదుత్తరః. ౪౦
పంచమః కథ్యతే సద్భి ర్న్యాసః పంచాక్షరాత్మకః.

తా. వానిలో మాతృకాన్యాసము మొదటిది, బ్రహ్మన్యాసము రెండవది. ప్రణవన్యాసము మూడవది, హంసన్యాసము నాల్గవది. పంచాక్షరన్యాసము అయిదవదియు నగును.

మూ॥ ఏతే ష్వేక మనేకంవా కుర్యాత్పూజాదికర్మసు.
యథా పూర్వోక్తమార్గేణ శివత్వం యేన జాయతే.

తా॥ పూజ జపము మొదలగునవి చేయబోవునప్పుడును ఈన్యాసముల నన్నిటిగాని కొన్నిటిగాని చేయవలయు. దేని కనిన, ఈన్యాసములను న్యసించుకొనినగాని శివత్వము కలుగ నేరదుగదా? శివత్వము కలుగుట దేనికనిన,

మూ॥ నాశివ శ్శివ మభ్యస్యే న్నాశివ శ్శివ మర్చయేత్.
నాశివస్తు శివం ధ్యాయే న్నాశివ శ్శివ మాప్నుయాత్.

తా. శివుఁడు గానివాడు శివమంత్రము జపింపఁగూడదు. శివుఁడు గానివాఁడు శివుని పూజింపఁగూడదు. శివుఁడు గానివాఁడు శివుని ధ్యానింపగూడదు. శివుఁడుగానివాఁడు శివుని పొందనేరఁడు.

మూ॥ తత శ్శైవీం తనుం కృత్వా జపే త్సాంగాం షడక్షరీం।

తా॥ కావున తనశరీరమును న్యాసాదులచే శివరూపమైనదాఁగాఁ జేసి సాంగ మగు షడక్షరిని జపింపవలయు.

మూ॥ ఓంకారవదనా దేవీ వాయకారభుజద్వయీ॥
శికారదేహమధ్యాచ నమకారపదద్వయీ।
పంచాక్షరీ పరావిద్యా సతారా లింగరూపిణీ॥
అధికారయుజాం తాశే ధ్యేయా సాయంత్రరూపిణీ॥

తా॥ పంచాక్షరీయంత్రము నెట్లులిఖించి ధ్యానము చేయవలయు ననిన ప్రణవమును ముఖమునందును, వాయకారములను రెండు భుజములయందును, శికారమును మధ్యభాగమునందును, నకారమకారములను పాదములయందును లిఖించి యాయావర్ణములే యాయా యవయవములుగాగలదిగను లింగరూపమున నున్నదిగాను పంచాక్షరీవిద్యను భా

నము చేయవలయు. ప్రణవమునందు నధికారముగలవారు పంచాక్షరీ యంత్రము నిట్లు ధ్యానము సేయవలయు.

మూ॥ తత్రాఽనధికృతానాంతు యంత్రం వక్ష్యామి సంశృణు॥ ४౫

తా॥ ఇఁక మీాద, ప్రణవమున నధికారము లేనివార లెట్లు పంచాక్షరీయంత్రమును లిఖించి ధ్యానము చేయవలయునో చెప్పుచున్నాను. వినుము.

మూ॥ శికారవదనా దేవీ వాయకారభుజద్వయీ॥ ४౬
విసర్గ దేహమధ్యాచ నమకారపదద్వయీ।
పంచాక్షరీ పరావిద్యా విత్తారా లింగరూపిణీ॥ ४౭
తారేఽధికారరహితై ర్ధ్యేయా సేయం భవే ద్ద్విజ॥

తా॥ శికారమును ముఖమునందును, వాకారయకారములను భుజములయందును, విసర్గమును దేహమధ్యమునందును, నకారమకారములను పాదములయందును లిఖించి యాయావర్ణములె యాయాయవయవములుగలదిగాను ప్రణవరహితయగు పంచాక్షరీవిద్య యిట్లె లింగరూపముగానున్నదిగా భావింపవలయు. ప్రణవమున నధికారము లేనివార లిట్లు పంచాక్షరీయంత్రము లిఖించి భావింపవలయు.

మూ॥ అఉమాశ్చైవ నాదశ్చ కలాచే త్యంశపంచకం।
మిళిత్వా ప్రణవో జజ్ఞే సూక్ష్మపంచాక్షరాత్మకః।
తథా నమశ్శివాయేతి స్థూల పంచాక్షరో భవేత్॥ ४౮
ప్రతిపాద్యే మహత్త్వేపి నానయో ర్విద్యతే భిదా।

తా॥ సూక్ష్మ పంచాక్షరమనియు, స్థూల పంచాక్షరమనియు పంచాక్షరీ మహామంత్రము రెండు విధములుగా నున్నది. ఎట్లన, అకారము, ఉకారము, మకారము, నాదము, కలయును నైదు భాగములును జేరి ప్రణవమయ్యెను. ఇదియే సూక్ష్మ పంచాక్షరమని

చెప్పఁబడుచున్నది. ఇందు మకారమే బిందువని గ్రహింపవలయు. అ
నమశ్శివాయ అనునది స్థూలపంచాక్షర మయ్యెను. ఈ రెండింటి
మునందును, మహిమయందును భేద మించుకైనను లేదు.

మూ॥ సూక్ష్మం మూలం భవేదస్య స్థూలం వివరణం మతం॥
తారేఽధికారయుక్తస్తు తారయుక్తం మనుం జపేత్।
జప న్ననధికారీతు తారం గచ్ఛే దధోగతిం॥

తా॥ ప్రణవము మూలరూపంబును, పంచాక్షరము వ్యాఖ్యా
రూపంబునని గ్రహింపవలయు. ప్రణవము నుచ్చరించు నధికార
గలవాఁడు ప్రణవముతోఁగూడిన పంచాక్షరీమహామంత్రమును జ
వలయును. ప్రణవోచ్చారణమున నధికారము లేనివాఁడు ప్రణవ
జపించునెడ నధోగతిని పొందును.

మూ॥ తారేణ తుల్యసారోఽపి సోఽయం పంచాక్షరో మనుః।
శాసనా ద్దేవదేవస్య లోకానుగ్రహకాంక్షిణః॥
ఆసీ జ్జప్యస్తు సర్వేషా మాజ్ఞా శంభో ర్గరీయసీ॥

తా॥ శైవపంచాక్షర మహామంత్రము ప్రణవము
నమానమైన మహిమముగలది యైనను లోకానుగ్రహముగోరు పర
శ్వరుని శాసనమువలన నెల్లరకు జపింపదగినది యయ్యెను. పరమే
నాజ్ఞ మీరరానిది.

మూ॥ శ్రీరుద్రాదీంశ్చ జప్త్వాఽథ వహ్న్యగారం ప్రవిశ్యతు॥
హోమం శివాగ్నౌ కుర్వీత శైవసంస్కారసంస్కృతే॥

తా॥ పంచాక్షరీమంత్రమును జపించి, శ్రీరుద్రము, శివసం
ల్పము మొదలగువానిని జపింపవలయు. తరువాత అగ్నిశాలను ప్ర
శించి, అష్టాదశశైవసంస్కారములచే సంస్కరింపఁబడిన శివాగ్ని యం

నిత్యోపాసనము నాచరింపవలయు. శివాగ్ని నెప్పుడు చేసికొనవలయు ననినఁ జెప్పుచున్నాఁడు.

మూ॥ స్థాలీపాకే పరివృత్తేతు గృహ్యాగ్నిం పరతోపివా ॥ ౫౪
శైవం సంపాద్య సంస్కారై స్తత్ర నిర్వర్తయే త్క్రియాః ।

తా॥ వివాహమున స్థాలీపాకము జరుగగానేగాని, తరువాత కొలదికాలమునకుగాని గృహ్యాగ్నిని సంస్కారముచే శివాగ్నిగావించి దానియందు నిత్యోపాసనాదులఁ జేయుచుండవలయు.

మూ॥ వైతానికంచ విధినా శైవంసంపాదయే న్మఖే ॥ ౫౫
నిత్యమౌపాసనం కర్మ శ్రౌతం తత్రైవ చేష్యతే ।
వైశ్వదేవాదిగార్హ్యాణి గృహ్యాశైవే సమాచరేత్ ॥ ౫౬

తా॥ అగ్నిష్టోమము చేసిననాఁడు శ్రౌతాగ్నిని శైవాగ్నిగా సంస్కారముచేసి నిత్యోపాసనాదులను, శ్రౌత కర్మములను దాని యందుఁ జేయవలయు. వైశ్వదేవము మొదలగు గార్హ్యకర్మములను శివాగ్నిగాఁ జేసిన గృహ్యాగ్నియందుఁ జేసికొనవలయు.

మూ॥ సమిధో హోమయోగ్యాస్తు వక్ష్యామి శృణుగీష్పతే ।
పాలాశఖాదిరాశ్వత్థ శమ్యుదుంబరజానమిత్ ॥ ౫౭
అపామార్గక దూర్వాశ్చ కుశాచేత్యపరే విదుః ।

తా॥ ఓబృహస్పతీ, హోమయోగ్యములైన సమిధలను చెప్పుచున్నాను వినుము. మోదుగు, చండ్ర, రావి, జమ్మి, అత్తి, ఉత్తరేణు, గరిక యనునవి సమిధలకు నుపయోగించును. దర్భలుకూడ నుపయోగించునని కొందఱిమతము.

మూ॥ సత్వచ స్సమిధః కార్యా ఋజుశ్లక్ష్ణసమా స్తథా॥ ౫౮
శస్తా దశాంగుళా స్సాస్తు ద్వాదశాంగుళకా స్తథా।

తా॥ సమిధలు పైచర్మముతోగూడినవియు, వంకరలేనివియు, నునుపైనవియు, పదిగాని, పండ్రెండుగాని యంగుళములపొడవుగలవియు ప్రశస్తము లగును.

మూ॥ ఆర్ద్రా శ్శుష్కా స్సమచ్ఛేద్యా స్తర్జన్యంగుళవర్తులాః॥ ౫౯
అపాటితా శ్చాఽద్విశాఖాః క్రిమిదోషనివర్జితాః।

తా॥ పచ్చివి, ఎండినవి, సమానముగా నరుకబడినవి, చూపుడు వ్రేలు లావుగలవి, క్రిందవ్రాలునట్లు కొట్టబడనివి, రెండేసి కొమ్మలు లేనివి, క్రిమిదోషములు లేనివి యగుసమిధల నుపయోగింప వలయు,

మూ॥ సమి త్పవిత్రం వేదశ్చ త్రయం ప్రాదేశసమ్మితం॥ ౬౦
ఇధ్మస్తు ద్విగుణః కార్య స్త్రిగుణాపరిధి స్స్మృతః॥

తా॥ సమిధ, పవిత్రము, వేదము ఈమూడును ప్రాదేశమాత్రముగా నుండవలయు, ఇధ్మము వీనికిమ్మడిగాను, పరిధి వీనికి ముమ్మడిగాను నుండవలయు.

మూ॥ స్మార్తే ప్రాదేశ ఇధ్మోవా ద్విగుణః పరిధిః స్మృతః ౬౧

తా॥ స్మార్తకర్మములయందు ఇధ్మము ప్రాదేశమాత్రముగాను, పరిధి దానికి నిమ్మడిగాను నుండినను జెల్లును.

మూ॥ అగ్నే రంగాని వక్ష్యామి నహోతవ్యంచ యేష్వపై।
అగ్నికర్ణే హుతం రోగం నాసికాయాం మనఃక్షయం॥ ౬౨
చక్షుషో ర్నిధనం కుర్యా త్కేశే దారిద్ర్య కృద్భవేత్।
హుతం శిరసి పాపం స్యా త్తస్మా జ్జిహ్వాసు హోమయేత్॥ ౬౩

తా॥ ఏభాగములయందు హోమము చేయగూడదో అట్టి యగ్నివగు నవయవములను చెప్పుచున్నాను వినుము, అగ్నియొక్క చెవియందు హోమము చేసినయెడ రోగము వచ్చును, నాసికయందు

హోమము చేసినచో మనసు చెడిపోవును, కన్నులయందు హోమము చేసినచో మరణము సంభవించును, వెండ్రికలయందు హోమము చేసినయెడ దారిద్ర్యము సంభవించును, శిరమున హోమము చేయు నెడ పాపము నశించును. కావున, జిహ్వాలయందే హోమము చేయ వలయు,

మూ॥ యత్ర కాష్ఠంతు తచ్ఛ్రోత్రం యత్ర ధూమస్తు నాసికా।
యత్రాఽల్పజ్వలనం నేత్రం యత్ర భస్మాని తచ్ఛిరః॥ ౬౪

తా॥ కాలనికట్టె యెచ్చటనుండునో అది చెవియగును. పొగ యుండుచోటు నాసిక యగును. కొద్దిమంట యుండుచోటు కన్ను లగును. భస్మ ముండుచోటు శిరమగును.

మూ॥ యత్రైవ జ్వలితో వహ్ని ర్జిహ్వా తత్రైవ కీర్తితా।
తా॥ ఇంక నెచట నగ్ని బాగుగా మండుచుండునో అది జిహ్వ యని గ్రహింపవలయు.

మూ॥ అగ్నికార్యం విధాయైవం కర్తవ్య మభివాదనం। ౬౫
ఆద్య మష్టాంశకం త్వేభిః కృత్వై రహ్నః స్సమాపయేత్।

తా॥ ఇట్లు అగ్నికార్యముచేసి పెద్దలకు నభివాదనముచేయవలయు నవనలత్రో పవలి మొదటిభాగమును గడుపవలయును.

మూ॥ భాగే ద్వితీయే నిగమా నభ్యసే దాగమానపి॥ ౬౬
ధ్యాపయేచ్చ శాస్త్రాణి సమిధాదీని చాహరేత్।
పుష్పాణి బిల్వపత్రాణి శ్రీగంధప్రముఖానిచ॥ ౬౭

తా॥ ఇంక, పవలి రెండవభాగమునందు వేదములను, శివాగమము నభ్యసింపవలయు. శాస్త్రములను శిష్యులకుఁ జెప్పవలయు. యియు, సమిధలను, పుష్పములను, బిల్వపత్రమును, శ్రీగంధము మొదలగు పూజాపరికరములను దెచ్చికొనవలయు.

మూ॥ అర్థసిద్ధ్యైచ కుర్వీత యత్నం భాగే తృతీయకే।
చతుర్థేచ తథాభాగే మధ్యాహ్నస్నానమాచరేత్॥ ౬౫

తా॥ తరువాత, పవలి మూడవభాగమునందు నర్థసిద్ధికై ప్రయత్నము చేయవలయు, నాల్గవభాగమునందు మధ్యాహ్నస్నానము చేయవలయును,

మూ॥ భస్మస్నానం విధాయాథ త్రిపుండ్రాణి యథావిధి।
యథాస్థానంచ రుద్రాక్షా న్ధృత్వాచ తదనంతరం॥ ౬౬
సంధ్యాద్వయ ముపాసీత సావిత్రీమూల మంత్రగం।

తా॥ జలస్నానముచేసి, భస్మస్నానము నాచరించి, భస్మత్రిపుండ్రములను ధరించి, రుద్రాక్షులనుగూడ ధరించి తరువాత, సావిత్రీసంధ్యను, పంచాక్షరీసంధ్యను నుపాసింప వలయు.

మూ॥ కర్తవ్యాః పంచయజ్ఞాశ్చ గృహిణా స్వహితైషిణా॥ ౬౭

తా॥ అనంతరము, తనకు హితముగోరు గృహస్థుడు పంచయజ్ఞములను చేయవలయు,

మూ॥ తతో మాధ్యాహ్నికీపూజా గుర్వీవా మహతీ లఘుః
కర్తవ్యాతు యథాశక్తి భక్తిసంసక్తచేతసా॥ ౬౮

తా॥ తరువాత, భక్తిగలవాడై తనశక్తికి దగినట్లు, మహాపూజగాని, గురుపూజగాని, లఘుపూజగాని మాధ్యాహ్నికపూజను చేయవలయు.

మూ॥ షట్సు కాలేషు సంపూజ్యం త్రిసంధ్య మథవా పునః।
ఇష్టలింగం మహేశస్య సర్వానిష్టనిషూదనం॥ ౬౯

తా॥ సర్వవిధము లగుననిష్టములను దొలగించు నీశ్వరునియిష్టలింగము ఆఱుకాలములయందుగాని లేక, మూడుకాలములయందుగాని పూజింపదగును.

మూ॥ అరుణ స్యోదయే భానో రుదయే సంగవే తథా।
మధ్యాహ్నేచ తథా సాయ మర్ధరాత్రే బృహస్పతే॥ 23
షట్కాల మర్చనీయంస్యా చ్ఛివలింగ మనామయం।

తా॥ అరుణోదయము, సూర్యోదయము, సంగవము, మధ్యాహ్నము, సాయంకాలము, అర్ధరాత్రము, ననునాఱు కాలముల యందును శివలింగము పూజింపఁదగినది.

మూ॥ అభోజనే త్వవసరా విధేయా హ్యన్యదాపరా॥ 24
లఘు ర్గురుర్వా మహతీ పూజా శక్త్యనుసారతః।

తా॥ భోజనమునకు ననుపయుక్తకాలమునందు నవసరపూజయు, భోజనార్థకాలమందు లఘుపూజగాని, గురుపూజగాని, మహాపూజగాని తనశక్తినిబట్టి యాచరింపవలయు.

మూ॥ పండితోవాథవా మూర్ఖః ప్రియోవా ద్వేష్యఏవవా॥ 25
సంప్రాప్తోయస్తు పూజాన్తే స స్వైవ శంభు ర్న సంశయః।

తా॥ పండితుఁడుగాని, మూర్ఖుఁడుగాని, ఇష్టుఁడుగాని, శత్రుఁడుగాని, శివపూజాన్తసమయమునకు వచ్చినవాఁడు శివుఁడేయని భావింపవలయు,

మూ॥ మాహేశ్వరంహి సద్భక్త్యా పూజయే ద్గృహమాగతం॥ 26
శివభక్తం సమారాధ్య ప్రసాద ముపభుజ్యచ।
సుఖమాస్థాయ నిశ్చిన్త స్తదన్నం పరిణామయన్॥ 27
స్తోత్రాణిచ మహేశస్య పురాణాని పఠేత్పునః।

తా॥ కావున, ఇంటికి వచ్చినమాహేశ్వరుని భక్తితో బూజింపవలయు, శివభక్తుని పూజించి, ప్రసాదమును సేవించి నిర్విచారముగా సుఖముగా గూర్చుండి భుజించినయన్నము జీర్ణించునట్లు శివస్తోత్రములను, శివపురాణములను పఠించుచుండవలయు,

మూ॥ ఆసాయ మథ కుర్వీత యత్నం పోష్యార్థసిద్ధయే॥ 28

తా॥ తరువాత, సాయంకాలముదాక, అర్థసిద్ధికై యత్నము చేసికొనవలయు,

మూ॥ సాయంతు వారుణం స్నానం నిర్వర్త్యాగ్నేయమేవవా।
ఉపాస్య పశ్చిమే సంధ్యే వహ్నికార్యం సమాప్యచ॥ ౭౯
వైశ్వదేవం విధాయాథ రాత్రిపూజాం సమాచరేత్।

తా॥ సాయంకాలమునందు జలస్నానము చేసిగాని లేక భస్మస్నానముమాత్రముగాని చేసి సాయంసధ్యల నుపాసించిఅగ్నికార్యము దీర్చికొని, వైశ్వదేవము గావించి రాత్రిపూజను నాచరింపవలయు.

మూ॥ అతిథించ సమారాధ్య ప్రసాద ముపభుజ్యచ।
పఠన్ స్తోత్రాణి వైశంభో స్తదన్నం పరిణామయన్॥ ౮౦
అధిశయ్యాఽభిరుచితాం శయ్యాం శంభుం శుచి స్మరన్
ధ్యాయన్ శయీత నిశ్చింత స్తతో నిద్రాసుఖం వ్రజేత్॥౮౧

త్రా॥ అప్పుడు, అతిథిని పూజించి, ప్రసాదమును సేవించి శివస్తోత్రములను పఠించుచు భుజించినయన్నము కొంచెము జీర్ణింపఁజేసి పాదప్రక్షాళనము చేసికొని పవిత్రుఁడై శివుని స్మరించుచు ధ్యానించుచు నిశ్చింతుఁడై నిద్రాసుఖము ననుభవింపవలయును.

మూ॥ శాంభవానా మనుష్ఠేయో ధర్మ స్తే వినిబోధితః।
ఏనం సమాచర న్మర్త్యో ముచ్యతే సర్వకిల్బిషైః॥ ౮౨

తా॥ శాంభవీయవ్రతము నవలంబించినవారు చేయనగు ధర్మము ను నీకు దెలిపితిని. ఈధర్మముల నాచరించినవాడు సకలపాపములనుండి ముక్తుఁడగును.

మూ॥ నాస్తిక్యా దథవాఽలస్యా ద్యో ధర్మం నని షేవతే।
సగర్హా మిహ సంప్రాప్య హీనయోనిషు జాయతే॥

తా. నాస్తిక్యమువలనగాని, మాంద్యమువలనగాని ధర్మమును సేవింపనియెడ వాఁడు ఈలోకమున నిందితుఁడగుటయెగాక హీనయోనులయందు జన్మించును.

ఇతి శ్రీచంద్రజ్ఞానే ఉత్తరభాగే
శివశాసనే
ఆహ్నిక విధిర్నామ
ఏకాదశః పటలః

ద్వాదశః పటల
ఆరభ్యతే.

బృహస్పతి రువాచ=బృహస్పతి తిరుగా నిట్లని యడిగెను.

మూ॥ భగవ స్సర్వధర్మజ్ఞ సర్వభూతహితేరత।
శాంభవానాం ముముక్షూణాం శంభుపాదాబ్జసేవినాం॥ ౧
వర్ణాశ్రమోచితాధర్మాః కథ మావశ్యకా విభో।
శాంభవవ్రత మేవోక్తం పరమం ముక్తిసాధనం। ౨
సత్యేవం వివిధై ర్ధర్మై ర్జ్ఞానప్రత్యూహకారిభిః।
భక్తానాం దేవదేవస్య కింఫలం సమనుష్ఠితైః॥ 3

తా॥ సర్వధర్మములను దెలిసినవాఁడవును, సర్వలోకములహిత మును గోరువాఁడవును నగునోయనంతరుద్రుఁడా? ముక్తినెగోరి శాంభవ వ్రతము నవలంబించి, శివునారాధించువారికి వర్ణాశ్రమధర్మము లెట్టు లావశ్యకము లగును? ఏలన, శాంభవదీక్ష యొక్కటియె ముక్తిసాధన మనిచెప్పఁబడియెను. ఇట్లుండగా, దేవదేవునిభక్తులకు జ్ఞానమునకువిఘ్న కరములైన యితరధర్మములతో ప్రయోజన ముండనేరదుగదా?

అనంతరుద్ర ఉవాచ=అని యడుగగా అనంతరుద్రుం డిట్లని యానతిచ్చెను.

మూ॥ గీష్పతే తేఽత్రవక్ష్యామి సావధాన మనా శ్శృణు।
ఇదం రహస్యం పరమం పరం సందిహతే బుధాః॥

తా॥ ఓబృహస్పతీ! నీవడిగిన యర్థమునుగూర్చి చెప్పుచున్నా సావధానచిత్తుడవై వినుము. ఈయంశము మిగుల రహస్యమైనది నిద్దానియెడ పండితులును సంశయించుచున్నారు.

మూ॥ జ్ఞానంహి పరమేశస్య గదితం ముక్తిదం మునే।
తత్కర్మసహితం ప్రోక్తం ముక్తిదానక్షమంత్వితి॥

తా॥ ఓగీష్పతీ! పరమేశ్వరుని జ్ఞానమే ముక్తిప్రదమని పలుచోట్ల చెప్పఁబడియున్నమాట నిజమే. కాని ఆజ్ఞానము కర్మసహితమైననే ముక్తినొసఁగునని గ్రహింపవలయు. ఇచట నిది తెలిసికొనవలయు. ఏమనిన, శ్రుతులయందు ముక్తికి సాధనమును చెప్పునప్పుడు శ్రు॥ తమేవం విదిత్వాఽతిమృత్యుమేతి నాన్యఃపంథా అయనాయ విద్యతే॥ ఆపరమాత్మను దెలిసికొనిననె ముక్తి లభించును. మోక్షమునకు నింకొక సాధనము లేదు అని చెప్పఁబడియెను. మఱియు, శ్రు॥ జ్ఞానాదేవతు కైవల్యం॥ జ్ఞానము వలననె మోక్షము లభించును గాని మోక్షమునకు వేరొకసాధనము లేదని యింకొక శ్రుతి నుడువుచున్నది.

ఇచ్చట జ్ఞానమనఁగా తనను తెలిసికొనుట యని కొందఱు తలంచుచున్నారు. కాని జ్ఞానమనగా, ఈశ్వరజ్ఞానమే యని గ్రహింపవలయునని యీగ్రంథమువలనఁ దెలియుచున్నది. వీనిలో శ్రుతిసమ్మతమేది యని ఆలోచించునెడ, శ్రు॥ ఈశం జ్ఞాత్వా అమృతాభవంతి॥ ఈశ్వరుని దెలిసికొనునెడ ముక్తులగుదురు. శివం జ్ఞాత్వా శాంతి మత్యంత మేతి॥ శివుని దెలిసికొనునెడ దుఃఖనివృత్తి నొందును. దేవం జ్ఞాత్వా ముచ్యతే సర్వపాశైః॥ పరమేశ్వరుని దెలిసికొనునెడ బంధవిముక్తి నొందును. ఈ మొదలగు శ్రుతుల నుబట్టి

పరమేశ్వరజ్ఞానమే మోక్షసాధనమని తెలియుచున్నది. గాన శివ జ్ఞానము ముక్తిప్రదమనుటయె శ్రుతిసమ్మతమని యేర్పడుచున్నది.

ప్ర॥ శివజ్ఞానమే ముక్తిప్రద మగుగాక, నాన్యః పంథాఅయ నాయ విద్యతే॥ ఈమొదలగుశ్రుతులనుబట్టిముక్తికి వేరొకమాత్రము లేదని తెలియుచున్నదిగాన కర్మమార్గము ముక్తిసాధనముగాదని యేర్పడుచున్నదిగదా?

ఉ॥ జ్ఞానమే ముక్తిప్రదమనుట నిజమేకాని జ్ఞానమనగా కర్మ సహితమైన జ్ఞానమే యని యీగ్రంథకారునియాశయమై యున్నది.

ప్ర॥ శ్రుతులయందు ముక్తికి జ్ఞానముకన్న వేరొండు సాధనము లేదని చెప్పఁబడియుండగా, ఇందు, కర్మసహితమైనజ్ఞానమే ముక్తిప్రద మనుట శ్రుతివిరుద్ధము గాదా?

ఉ॥ ఇది యెంతమాత్రము శ్రుతివిరుద్ధము గాదు. ఏలన, శ్రు॥ విద్యాంచాఽవిద్యాంచ యస్తద్వే దోభయగ్ంసహ త్నైతి బ్రహ్మవి త్పుణ్యకృచ్చ। సత్యేన లభ్య స్తపసా హ్యేషఆత్మా సమ్యగ్ జ్ఞానేన బ్రహ్మచర్యేణ నిత్యం॥ ఈమొదలగుశ్రుతులు కర్మముతో గూడిన జ్ఞానమే ముక్తిప్రదమగునని తెలుపుచున్నవి.

ప్ర॥ విద్యాంచా విద్యాంచ అను చోట విద్యయనగా జ్ఞానము అని గ్రహించి జ్ఞానము కర్మము నీరెండు చేరి మోక్షమునకు కార ణము లగునని కొంద ఱభిప్రాయపడుచున్నారు. గాని యిచ్చట విద్య యనగా ఉపాసనమే యని యర్థము గ్రహింపవలయు. ఇట్లు గ్రహించి నచో ఉపాసనము కర్మము నను నీరెండింటికే సముచ్చయముగలదు గాని జ్ఞానకర్మములకు సిద్ధింపదని యేర్పడుటలేదా?

ఉ॥ జ్ఞానము ఉపాసనారూపమేయనుట సిద్ధాంతము. ఈయర్థము శైవదీక్షాప్రభావమను వ్యాసమున విశదీకరింపఁబడియెనుగాన జ్ఞానకర్మ సముచ్చయవాదము నిర్వివాదమైనది.

అ॥ జ్ఞానకర్మములు రెండు చేరిననే మోక్షప్రదములగుననుట
నుపమానప్రమాణము దెలుపుచున్నాఁడు. ఎట్లనిన,

మూ॥ అపశ్య న్నంధకో దగ్ధః పశ్యన్నపహాతి పంగులః।
అంధపంగువ దన్యోన్యసాపేక్షే జ్ఞానకర్మణీ॥

తా॥ ఇల్లు కాలుచుండగా నందున్న గ్రుడ్డివాఁడు కనబడమి
నందు గాలి పోయెను. అందున్న కుంటివాఁడైననో తనకు నిల్లు కా
చున్నది కనబడినను తానందుండి వెడలిపోజాలమిచే నందె కా
పోయెను. ఇట్లు కుంటివాఁడు గుడ్డివాఁడును వీరలకు పరస్పరము స
వాసము లేమిచే నిర్వురు కాలిపోయిరి. కాని, వేరొకచోట నిల్లొ
కాలుచుండగాఁ జూచి కుంటివాఁడు గుడ్డివానికిఁ జెప్పెను. అది
గుడ్డివాఁడు కుంటివానిని తనమూపున నెక్కించుకొనెను. కుంటివా
ఎడమనుంచి కుడివైపునకు, అటనుంచి ముందునకు నడువుమని దా
దెలుపుచుండ నాప్రకారము గుడ్డివాఁడటనుంచి తప్పించుకొని న
నందున నిట్లిర్వురును ప్రాణములదక్కించుకొనిరి. జ్ఞానము కుంటివా
బోలినదియు, కర్మము గ్రుడ్డివానిం బోలినదియుగాన నీరెండును
కార్యసాధకము లగునని భావము.

మూ॥ కర్మ వైదిక మప్యేకే మన్యన్తే బంధకం జనాః
తత్తథా జ్ఞానరహితం ముక్తిదం జ్ఞానసంయుతం॥

తా॥ వైదికమగు కర్మంబును బంధజనకమే యనియెంచి
దలు కర్మసన్న్యాసమే మోక్షసాధనమని తలంచుచున్నారు గా
యట్లుగాదు, ఏమనగా, జ్ఞానరహితమైన కర్మమే బంధజనకం బు
జ్ఞానసహితమైన కర్మము ముక్తిప్రదమే యగుచున్నది,

ప్ర॥ నకర్మణా అనుశ్రుతి కర్మము మోక్షసాధనము గానే
నుడువు చున్నది, ఇట్లుండ నిచట కర్మము మోక్షసాధనమని
బడియెను. ఇది శ్రుతివిరుద్ధము గాదా?

ఉ॥ నకర్మణా అనుచోట కర్మము మోక్షసాధనము గాదనగా, జ్ఞాన రహితమైన కర్మమే మోక్షమునకు సాధనము గానేరదని గ్రహింప వలయును,

ప్ర॥ ఇట్టి యర్థ మీగ్రంథముననే గలదుగాన నీయర్థము శ్రుతి సమ్మత మెట్లగును?

ఉ॥ బృహదారణ్యమునందు॥ యోవా ఏత దక్షరం గార్గ్య విదిత్వాఽస్మిన్లోకే జుహోతి యజతే తప స్తప్యతే బహూని వర్షసహస్రాణి తదేవాస్య తద్భవతి యదిహ అనేవంవి న్మహాత్మ్యాం కర్మ కరోతి । తద్ధాస్యాం తతః క్షీయతే । ఏవ మాత్మానమేవ లోకముపాసీత। సయ ఆత్మానమేవ లోకముపాస్తే నాస్య కర్మ క్షీయతే॥ శివు నుపాసింపక చేయు హోమము, యజ్ఞము తపము ననునవి చేసినదానికి తగునంతఫల మిడునవియే యగును. గావున, జ్ఞానములేక చేసినకర్మము నశించును. అట్లుగాక ఈశ్వరు నుపాసించుచు చేసినకర్మమైననో నశింపనిదై శాశ్వతమగు ముక్తికే కారణ మగును, అని చెప్పఁబడి యున్నది. కావున, శ్రు॥ కర్మచితో లోకః క్షీయతే అను నీమొదలగు శ్రుతులయందు కర్మఫల మస్థిరమని చెప్పినదంతయు నీశ్వరోపాసన లేని కర్మము నుద్దేశించి చెప్పఁబడియెనని యెఱుఁగునది.

మూ॥ యద పీశ్వరనిధ్యాననిష్ఠావివశచేతసః।
నకర్మణా వినిర్బంధో విద్యతే పరమార్థతః॥ 2

తా॥ ఈచెప్పిన విధమునుబట్టి కర్మ మావశ్యకమైనను పరమేశ్వరుని ధ్యానించుచు చిత్తమును మరచినవానికి నిది చేసితీరవలయును నిర్బంధము లేదు.

మూ॥ తద వీశ్వరనిధ్యాననిష్ఠాభ్యాసపరస్యచ।
అవిస్మృతప్రపంచస్య సాధకస్య హితైషిణః॥
నభవేత్కర్మ సంత్యాజ్యం వర్ణాశ్రమనియంత్రితం॥

తా॥ అట్లయినను, ఈశ్వరధ్యానము నభ్యసించుచు ప్రపంచ
మును మరువనియంతవరకు వర్ణాశ్రమధర్మములు విడువఁగూడదు.

మూ॥ అనర్పితం యదీశాయ యదజ్ఞాన విచేష్టితం॥
ఫలాభిసంధిసహితం యత్త ద్బంధకరం మతం॥

తా॥ కర్మము జన్మహేతువని చెప్పఁబడుచున్నదిగదా య
యడుగుదువేని, వినుము. ఈశ్వరునకు నర్పింపనిదియు, అజ్ఞానము
చేసినదియు, ఫలకాంక్షతో నాచరింపఁబడినదియునగు కర్మముమాత్ర
జన్మహేతు వగునని యెఱుంగునది.

మూ॥ అర్పితం యన్మహేశాయ యచ్చజ్ఞానసమన్వితం॥
ఫలాభిసంధిరహితం యత్త న్ముక్తికరం మతం॥

తా॥ ముక్తిహేతువగు కర్మ మెట్టిదని యడుగుదువేని వినుము
పరమేశ్వరునకు నర్పించినదియు, జ్ఞానముతోఁగూడినదియు, ఫలకాం
తోఁ జేయఁబడనిదియు నగు కర్మము ముక్తికి కారణమగునని
కొనుము.

మూ॥ నకర్మణా మనారంభో ముక్త్యాస్స్యా న్మునిపుంగవ।
బుద్ధ్యాయుః కర్మసంత్యాగ స్సదోషాయ భవేద్ధ్రువం।
...కర్మ ధ్యానస్థం సు వ్రహా సస్థ పుష్పవత్।

తా॥ కర్మము నాచరింపకుండుసంతన ము. కి లభింపదు. బుద్ధి పూర్వకముగా కర్మవదలుట దోషప్రద మగును. చేతియందు పూవు నుంచికొని నిదురించునపుడు పూవు చేతినుండి దానియంతన జారిపోవు నట్లు ధ్యాననిష్ఠాపారవశ్యమున జగము మరచినవానినుండి కర్మము దానియంతన తొలఁగిపోవును. దీనింబట్టి బుద్ధిపూర్వక మగుకర్మ త్యాగము ప్రత్యవాయజనకమని విశదమైనది.

మూ॥ నయావ ల్లయమాప్నోతి చిత్తం శంభౌ పరాత్మని।
న తావ త్కర్మ సంత్యక్తుం యుజ్యతే సురసన్నుత। ౧౩

తా॥ మనస్సు ధ్యానాభ్యాసవశమున పరమేశ్వరునందు లయించువరకు కర్మమును విడుచుట యుచితముగాదు.

మూ॥ తస్మా ద్ధీకుశ లై ర్ధర్మ స్స్వస్వవర్ణాశ్రమోచితః॥
సాదరం సమనుష్ఠేయ స్త్వ న్యథా పతతిధ్రువం॥ ౧౪

తా॥ బుద్ధిమంతుఁడగువాఁడు తనవర్ణమునకు నాశ్రమమునకును విహితమగు ధర్మమును నతిశ్రద్ధతో నాచరింపవలయు. ఆచరింపని యెడ పతితుఁడగును.

మూ॥ త్య క్తవర్ణాశ్రమాచార స్త్వసిద్ధజ్ఞాన వైభవః।
పత త్యేవ నసందేహ శ్ఛిన్నస్వాధారశాఖవత్॥ ౧౫

తా॥ జ్ఞాననిష్ఠకుదరని దే వర్ణాశ్రమాచారములను వదలిపెట్టిన వాఁడు నధోలోకముల నొందును. ఎట్లన, చెట్టునెక్కినవాఁడు పట్టు కొమ్మ చిక్కకముందె కాలిక్రిందికొమ్మ విరుగునెడ క్రిందికిఁ బడునట్టులె యనియెఱుంగునది.

మూ॥ అతో వర్ణాశ్రమగతో నిగమాగమచోదితః।
అవశ్యం సమనుష్ఠేయ స్సతతం భక్తితత్పరైః॥ ౧౬

తా॥ కాఁబట్టి, నిగమాగమములయందుఁ జెప్పబడిన వర్ణాశ్రమ ధర్మమును భక్తినిష్ఠు లెల్లపుడు తప్పక యాచరింపవలయు,

ఇతి శ్రీచంద్రజ్ఞానే ఉత్తరభాగే
శివశాసనే.
వర్ణాశ్రమ ధర్మావశ్యకతా
కథనం నామ
ద్వాదశోఽధ్యాయః,

శివం



శ్రీశివాయ గురవేనమః

శ్రీచంద్రజ్ఞానే ఉత్తరభాగే

శివశాసనే చర్యాపాదే

ప్రథమః పటల

ఆరభ్యతే.

బృహస్పతిరువాచ=బృహస్పతి యిట్లని యడిగెను.

మూ॥ అనంతవిద్యానిలయ విలసత్కరుణాలయ
అనంతరుద్ర భగవ న్ప్రణతోఽస్మి జగద్గురో॥ ౧

తా॥ అనంతములగు విద్యలకు నివాసభూతుడవును, దయకు స్థానమైనవాడవును, జగద్గురుండవునునగు నోయనంతరుద్రుడా! నీకు ప్రణామములు చేయుచున్నాను.

మూ॥ శాంభవవ్రతమాహాత్మ్య మాగమాంతగతం శ్రుతం।
శాంభవవ్రతినాం ధర్మాః క్రియాపాదే హ్యశేషతః॥ ౨
శ్రీమన్ముఖాదధిగతా మయావహితచేతసా। ౩
అద్వైతవ్రతనిష్ఠానాం ద్విజానాం లింగధారిణాం।
కర్తవ్య మఖిలంబ్రూహి విధానం త్వైర్థ్వదైహికం।

తా॥ దేవా! మీవలన నిగమాగమాంతములయందు బ్రసిద్ధమైన శాంభవవ్రతముదగు మహిమమును, ఈవ్రతము నవలంబించిన వారిధర్మములను నిశ్శేషముగా క్రియాపాదమునందు వినియుంటిని. ఇక నీవ్రతము నవలంబించిన లింగధారులైనద్విజులకు నవసానవిధి నెట్టులాచరింపవలయునో అద్దానిని దెలుపుము.

అనంతరుద్ర ఉవాచ=నోవసి అనంతరుద్రు డిట్లనియానతిచ్చెను.

మూ॥ గీష్పతే ఽద్యవక్ష్యామి శ్రుణు హ్యేకమనా మునే।
శాంభవవ్రతనిష్ఠానా మవసానవిధిం పరం॥ ౪

తా॥ ఓ బృహస్పతీ! ఇపుడు నీకు శాంభవదీక్షితుల యవసాన
విధిని చెప్పుచున్నాను వినుము.

మూ॥ యేనైవ సంస్కృతో ముక్తిం వ్రతీ గచ్ఛే దసంశయం॥ ౫
యేనైవ సంస్కృతో యాయా దభక్తోపి పరాంగతిం
యేనైవ సంస్కృతో ముచ్యే ద్ధర్మహీనోపి తత్క్షణాత్॥ ౬

తా॥ ఏవిధానముతో సంస్కారము చేసిననే శాంభవదీక్షితుడు
నిస్సంశయముగా ముక్తిని పొందునో, ఏవిధానముతో సంస్కారము
చేసిననే భక్తిరహితుడును నుత్తమగతిని బెందునో, ఏవిధానముతో
సంస్కరించిననే ధర్మలోపముగలవాఁడును ముక్తుఁడగునో అట్టి యవ
సానవిధిని చెప్పుచున్నానని పూర్వశ్లోకముతో నన్వయము,

మూ॥ శాంభవవ్రతనిష్ఠానా మిష్టలింగైకసేవినాం
దేహావసానే కర్తవ్య శ్శివమేధవిధి ర్మహాన్॥ ౭

తా॥ శాంభవవ్రతము నవలంబించి యిష్టలింగము ధరించిన
వారలకు దేహావసానంబునందు శివమేధమను సంస్కారమును చేయ
వలయును,

మూ॥ శివేపరే ప్రతిష్ఠానాం మేధ ఆరాధనాత్మకః ౮
శివమేధఇతి ఖ్యాతః కరణీయో ముముక్షుభిః
విశిష్టః పితృమేధోఽయం శివమేధ ఇతీర్యతే॥

తా॥ ఈచెప్పబోవు విధానము పరశివునందుఁ బ్రవేశించిన వారి
నారాధించుటయే రూపముగాగలదిగావున శివమేధమని చెప్పబడు
చున్నది, ఉత్తమమైన పితృమేధముదగు ప్రశస్తమే శివమేధమని చెప్ప
బడుచున్నది.

మూ॥ శివభక్తౌ శివార్చయాం శివమేధే శివవ్రతే॥ ౯
శ్రద్ధాహీనోవసే న్నిత్యం నరకే కాలమక్షయం।

తా॥ శివభక్తియందు, శివారాధనమునందు, శివమేధసంస్కారమునందు, శైవదీక్షయందును నమ్మకములేనివాఁడు నరకమునందు నక్షయకాలము నివసించును,

మూ॥ శివలింగధరో విప్రో విపన్న స్తంనదాహయేత్, ౧౦
యదివాదాహయే త్తస్య బ్రహ్మహత్యా సదా భవేత్

తా॥ శివలింగము ధరించిన ద్విజుడు మృతినొందెనేని వానిశరీరమును దహనము చేయఁగూడదు, దహనము చేసెనా వాఁడు బ్రహ్మహత్యా పాతకము నొందును,

మూ॥ ప్రాకృతానాం మనుష్యాణాం దీక్షావిరహితాత్మనాం॥ ౧౧
దహనోపస్కృతః కార్య స్సంస్కారో హ్యవసానగః॥

తా॥ శైవదీక్షనొందని ప్రాకృతజనులకు దహనసంస్కారముతోఁగూడిన యవసానవిధిని జరుపవలయు.

మూ॥ శాంభవానాం ముముక్షూణాం సంస్కారాయైన చోదితః॥ ౧౨
పితృమేధే శ్రూయతేఽసౌ సమాధివిధి రుత్తమః।

తా॥ మోక్షముగోరి శాంభవదీక్ష నవలంబించినవారిని సంస్కరింపనే పితృమేధమునందు నుత్తమమగు సమాధివిధి వినబడుచున్నది.

మూ॥ పరమేశోపాసకానా మనావృత్తిమతాం నృణాం॥ ౧౩
అవసానవిధిః కార్య స్సమాధివిధి సంయుతః॥

తా॥ పరమేశ్వరు నుపాసించుచుంటచే పునరావృత్తిలేని జనులకు సమాధివిధానముతోఁగూడినయవసానవిధి యాచరింపవలయు.

మూ॥ గృహీవాథ యతిర్వాపి లింగధారీ తనుంత్యజేత్॥ ౧౪
నదహే త్తస్య దేహంతు సమాధౌ స్థాపయే త్సదా।

తా॥ గృహస్థుఁడుగాని, యతిగాని యేయాశ్రమమున నున్న వాఁడైనను లింగధారి దేహావసానమును పొందెనేని వానిశరీరము దహింపఁగూడదు. ఇఁక నేమిచేయవలయుననిన, సమాధియందు ప్రతిష్ఠింపవలయు.

మూ॥ సమాధి ర్మోక్షధర్మోయం ప్రేతధర్మాపవాదకః॥
సమాధిసంస్కృతే ష్వస్మా ద్ధర్మలోపో నశంక్యతే॥

తా॥ దహనసంస్కారము ప్రేతధర్మము. సమాధిసంస్కారమైననో మోక్షధర్మము. గాన నిది ప్రేతధర్మమైన దహనసంస్కారమునకు బాధకమైనది. కావున, నీసంస్కారమునొందినవారికి దహనసంస్కారములేమిచే కర్మలోపము ప్రాప్తించునని శంకింపఁగూడదు. ఎట్లన, విమతమునందు, అజ్ఞానులకు పితృమేధసంస్కారంబును పండితులకు బ్రహ్మమేధసంస్కారంబును జరుపఁబడుచున్నది. బ్రహ్మమేధసంస్కారము జరిగినవారికి పితృమేధసంస్కారము జరుగకుంటంబట్టి కర్మలోపమని శంకింపఁబడదు. అట్లే యని గ్రహింపవలయు.

ఇతి శ్రీచంద్రజ్ఞానే ఉత్తరభాగే
శివశాసనే చర్యాపాదే
శివమేధ ప్రశంసానామ
ప్రథమః పటలః,

చర్యాపాదే
ద్వితీయః పటల
ఆరభ్యతే.

గీష్పతిరువాచ=బృహస్పతి తిరుగా నిట్లని యడిగెను,

మూ॥ అనంతరుద్ర భగవ న్ననంతమహిమోన్నత
ఉచ్చిక్రిమిషుణా పుంసా కర్తవ్యం కింనిబోధమే॥ ౧

తా॥ అనంతమగు మహిమముచే నధికుఁడవగు నోయనంత రుద్రుఁడా! ప్రాణములు లేచిపోవునపుడు మనుజుఁ డేమిచేయవలయునో తెలుపుము,

అనంతరుద్ర ఉవాచ=అనవిని యనంతరుద్రుం డిట్లని యాన తిచ్చెను.

మూ॥ ఉచ్చిక్రమిషుణా పుంసా నివేశ్యేశే నిజంమనః
దానాది కర్తుం స్నాతవ్యం భస్మనావా జలేనచ॥ ౨

తా॥ మనుజుఁడు తనప్రాణములు నిలువవని తెలియగనే దానములు మొదలైనవి చేయుటకై భస్మస్నానముగాని, జలస్నాన భస్మ స్నానములను రెండిటిగాని చేయవలయు.

మూ॥ ధృత ధౌతాంబరేణోర్వ్యా మాసీనేన కుశాసనే
ఉద్ధూళనం త్రిపుండ్రంచ భూత్యా ధార్యం ప్రయత్నతః 3
రుద్రాక్షాణిచ ధార్యాణి యథోక్తం మునిపుంగవ.

తా॥ స్నానముచేసి యుదికినవస్త్రములను ధరించి నేలమీాద దర్భాసనముందుం గూర్చుండి భస్మోద్ధూళనమును. భస్మత్రిపుండ్రము లను రుద్రాక్షములను చెప్పినచొప్పున ధరింపవలయు,

మూ॥ భస్మరుద్రాక్షధారీతు మ్రియతే యో మహీతలే॥
రుద్రత్వ మాప్నుతే సోయం వాక్పతే నాత్రసంశయః॥ ౪

తా॥ ఓ వాచస్పతీ! భూమియం దెవ్వఁడు భస్మరుద్రాక్షముల ధరించి మృతినొందునో వాఁడు రుద్రత్వము నొందును. ఇందు సంశయము లేదు.

మూ॥ ఉత్క్రాంతిం భావినీం జ్ఞాత్వా నిమిత్తై స్సమనంతరం॥ ౫
యా తే అగ్న ఇతి స్వాత్మ న్యగ్నీ నారోపయే ద్గృహీ॥

తా॥ గృహస్థుఁడు భస్మరుద్రాక్షములను ధరించి తనకు ప్రాణోత్క్రాంతి కలుగునని తెలియగానె «యా తే అగ్నే» అనుమంత్రముతో అగ్నులను నాత్మారోపణము చేసికొన వలయు,

మూ॥ అగ్నిరిత్యాదిభి ర్మంత్రై ర్భస్మనాంగాని సంస్పృశేత్॥ ౬
ఆత్మ న్యారోపితస్యాస్య వహ్నేస్సంశమనాయవై
షడధ్వశుద్ధిః కర్తవ్యో హ్యప్సుహోమో యథావిధి॥ ౭

తా॥ అగ్నుల నాత్మారోపణము చేసికొని, అగ్నిరితిభస్మ ఇత్యాది మొదలగు మంత్రములు జదువుచు భస్మముతో తనయవయవములను దాకి, ఈవిధమున తనయందు నారోపించిన యగ్ని శాంతించుటకై అప్సుహోమమను కర్మమును చేయవలయు, అగ్ని నాత్మారోపణము చేసికొనినవారు అగ్నిశాంత్యికై కొన్ని మంత్రములతో జలమునందు హోమము చేయుటకు అప్సుహోమ మని పేరు,

మూ॥ హిరణ్యమథ గాంభూమిం శివలింగం సుపావనం
మాహేశ్వరేభ్యో దేయాని శివసాయుజ్య కాంక్షిణా॥ ౮

తా॥ మఱియు నప్పుడు హిరణ్యమును, గోవును, భూమిని శివలింగమును మాహేశ్వరులకు నియ్యవలయు,

మూ॥ అత్యుత్క్రాంతౌ ప్రవృత్తస్య సుఖోత్క్రమణసిద్ధయే
తుభ్యం సంప్రదదే ధేను మిమా ముత్క్రాంతి సంజ్ఞితాం॥ ౯

తా॥ ప్రాణోత్క్రాంతి నొందఁబోవునాకు సుఖముగా ప్రాణోత్క్రాంతి గలుగుటకై నీకు ఉత్క్రాంతి గోదానము నొసఁగుచున్నాను, అనునర్థముగల మంత్రముతో గోవును దానము చేయవలయు,

మూ॥ హిరణ్యగర్భసేవ్యస్య మహాదేవస్య తృప్తయే।
హిరణ్యం ప్రదదే తుభ్యం హేమబీజం మహాఫలం॥ ౧౦

తా॥ హిరణ్యగర్భుఁడనగా బ్రహ్మదేవుఁడు అతనికి సేవ్యుఁడగు పరమేశ్వరునిసంతృప్తికై హేమమునకు మూలమైనదియు, మహాఫలజనకమైనదియునగు హిరణ్యమును నీకు సమర్పించుచున్నాను. అనునర్థముగల యీమంత్రముతో హిరణ్యమును దానముచేయవలయు.

మూ॥ పునరావృత్తిరహిత శివసాయుజ్యసిద్ధయే।
ఇదంసంప్రదదే తుభ్యం శివలింగం సుపావనం॥ ౧౧

తా॥ పునరావృత్తిరహితమై శాశ్వతమైనశివసాయుజ్యము సిద్ధించుటకై బవిత్రమగు నీశివలింగమును నీకు నర్పించుచున్నాను. అనునర్థముగల మంత్రముతో శివలింగమును దానము చేయవలయు.

మూ॥ విశ్వంభరాశతాంగస్య విశ్వనాథస్య తృప్తయే
ఇమాం సంప్రదదే తుభ్యం పరాం విశ్వభరాం స్థిరాం॥ ౧౨

తా॥ భూమి రథముగాగల పరమేశ్వరుని సంతృప్తికొఱకు నీకు సుస్థిరమైనదగుటచే నిరతిశయమైనభూమిని దానముచేయుచున్నాను. అనునర్థముగల మంత్రముతోభూమిని దానము చేయవలయు.

మూ॥ దానాన్యేనం యథాశక్తి కృత్వాతత్త్వాని యోజయేత్।
ఆయుషః ప్రాణమిత్యాది మంత్రా న్సమ్యగనుస్మరః॥ ౧౩

తా॥ ఈవిధమున శక్తికొలది దానములనుచేసి శ్రు॥ ఆయుషః ప్రాణం సంతను మొదలగు మంత్రములను జదువుచు తత్త్వసంయోజనము చేసికొనవలయు.

మూ॥ సర్వాంగలింగసాహిత్యం తతః కుర్యాత్ప్రయత్నతః।
సర్వేష్వంగేషు సర్వత్ర సర్వదా సర్వతోముఖం॥ ౧౪
లింగం గురూపదేశేన జ్ఞాతం యత్తత్ప్రకాశతే।

తా॥ తరువాత, సర్వాంగలింగసాహిత్యమును చేసికొనవలయు. ఎట్లన, గురునియుపదేశముచే తెలిసి ప్రకాశించుచు సర్వాంగము లయందు నంతట నెల్లపుడు నేకవిధముగానుండు లింగమును భావింప వలయు.

మూ॥ ఏకమేవ పరంలింగ మంగేఽస్మి న్సుప్రతిష్ఠితం॥ ౧౫
సర్వతోముఖ మాభాతి నామరూప క్రియాత్మనా।

తా॥ మహాలింగ మొక్కటియె యీశరీరమున నుండి నామ రూపక్రియాత్మకమై యనేకవిధములుగా ప్రకాశించుచున్నది.

మూ॥ ఇష్టలింగతు బాహ్యాంగే ప్రాణలింగం తథా న్తరే॥ ౧౬
భావలింగం తథైవాస్మి న్నాత్మాంగే సుప్రతిష్ఠితం।
హృదయాంగే మహాలింగం శ్రోత్రాంగేతు ప్రసాదకం ౧౭
త్వగంగే చరలింగంతు దృగంగే శివలింగకం।
జిహ్వాంగే గురులింగంతు నాసికాంగే తథైవచ॥ ౧౮
ఆచారలింగమత్రాన్తం సుప్రతిష్ఠితమేవహి।
యథా జ్ఞానేంద్రియాంగేషు క్రమాల్లింగం ప్రతిష్ఠితం। ౧౯
తథా కర్మేంద్రియాంగేషు క్రమాల్లింగం ప్రతిష్ఠితం।
అప్రతర్క్య మనిర్దేశ్యం చేతనావాగగోచరం॥ ౨౦
సర్వశక్త్యపి సర్వజ్ఞం సచ్చిదానంద లక్షణం।
భావయన్నేతి తద్భావం భావపూతేన చేతసా॥ ౨౧

తా॥ స్థూలశరీరమునందు ఇష్టలింగమును, సూక్ష్మశరీరమునందు ప్రాణలింగమును, కారణశరీరమునందుభావలింగమును ధ్యానింపవలయు. హృదయమునందు మహాలింగమును, శ్రోత్రమునందు ప్రసాదలింగ మును, చర్మమునందు చరలింగమును, దృక్కునందు శివలింగమును,

జిహ్వయందు గురులింగమును, నాసికయందు ఆచార లింగమును భావింప వలయు, జ్ఞానేంద్రియములయం దున్నటులే యీలింగములు క్రమముగా కర్మేంద్రియములయందును నున్నటుల భావింపవలయు. మఱియు ఊహింప శక్యముగానిదియు, మనోవాక్కులకు గోచరింపని దియు, సర్వశక్తియుక్త మైనదియు, సర్వజ్ఞానాస్పద మైనదియు, సచ్చిదానందాత్మక మైనదియు, నగు మహాలింగమును భక్తిచే నిర్మలమగు చిత్తమున భావించుచు లింగరూపమునే పొందును.

మూ॥ గణా స్సంభో రనుజ్ఞాప్య ప్రాయశ్చిత్తం సమాచరేత్
యే వర్ణాశ్రమధర్మాణా మనాచరణసంభవాః॥ ౨౨
యే త్వష్టావరణన్యూనతాశ్రితా వ్రతలోపజాః।
యేచ పంచాచారలోపసంభూతా భక్తిలోపజాః॥ ౨౩
మనోవాక్కర్మజాదోషా స్తేషాంహి వినివృత్తయే
మాహేశసన్నిధౌ సర్వప్రాయశ్చిత్తం కరోమ్యహం। ౨౪
ఇతి సంకల్ప్య సంపూజ్య భక్త్యా గురుచరేశ్వరాన్।
సంతర్ప్య ధనవస్త్రాద్యైః పిబే త్తత్పాద తీర్థకం॥ ౨౫

తా॥ అప్పుడు గణానుజ్ఞనుపొంది ప్రాయశ్చిత్తముచేసికొనవలయు నెట్లన, వర్ణాశ్రమధర్మములను యథావిధిగా నడుపనికారణమున నెట్టి దోషములు సంభవించెనో, మఱియు అష్టావరణపంచాచారములను చెప్పినట్లు చేయనికారణమున నేమిదోషములు గలిగియుండెనో, ఇట్లే వ్రతలోపంబునను, భక్తిలోపంబునను నేయేదోషములు గలిగియుండెనో మనోవాక్కాయకర్మములవలన గలిగిన యాయాసర్వదోషములు నివర్తించుటకై మాహేశ్వరుల సన్నిధియందు సర్వప్రాయశ్చిత్తము చేసికొందునని సంకల్పించి, గురుచరేశ్వరులను భక్తిచే పూజించి, ధనముచే వస్త్రములచేతను వారిని సత్కరించి, గురుచరేశ్వరపాదతీర్థమును ప్రాశన చేయవలయు.

మూ॥ యస్య వక్త్రేఽన్త్యకాలేతు మాహేశ్వర పదోదకం
దీయతే సహిపూతాత్మా శివసాయుజ్య మృచ్ఛతి॥

తా॥ అవసానకాలమున నెవ్వని నోరియందు మాహేశ్వర పాదోదక ముంచఁబడునో వాఁడు పరమపవిత్రుఁడై శివసాయుజ్యమును బొందును.

మూ॥ శివనామ పఠ న్దివ్యం మహాలింగం విభావయన్
ప్రాయోపవేశం కుర్వీత శివలీనమనా స్స్వయం॥

తా॥ మఱియు నప్పుడు శివనామమును పఠించుచు మహాలింగమును భావించుచు చిత్తమును శివునందు లయమొందించి ప్రాయోపవేశము చేయవలయు, ప్రాణములు లేచిపోవునంతకు ధ్యాననిష్ఠుఁడై కూర్చుండి యుండుట ప్రాయోపవేశమని చెప్పఁబడును.

మూ॥ అనంతరం కర్ణమంత్రాన్ శ్రావయేయు స్సుతాదయః
షడక్షరం దక్షకర్ణే నిషద శ్చైవ శాశ్వతీః॥

తా॥ తరువాత, పుత్రులు మొదలగువారు కుడిచెవియందు షడక్షరిని, ఉపనిషత్తులనెడి కర్ణమంత్రములను వినిపింపవలయు.

మూ॥ కర్పూరం జ్వాలయే త్ప్రశ్చా దుత్క్రాంతి సమయేతదా
అణుః పంథే త్యర్చిరాదిగతిమంత్రం సముచ్చరన్॥

తా॥ తరువాత, ప్రాణోత్క్రాంతి సమయమునందు, అణుః పంథాః, అను అర్చిరాది గతి మంత్రమును పఠించుచు కర్పూరమును వెలిగింపవలయు.

ఇతి శ్రీచంద్రజ్ఞానే, శివశాసనే
చర్యాపాదే
ద్వితీయః పటలః.

తృతీయపటలః

ఆరభ్యతే.

బృహస్పతి రువాచ=బృహస్పతి యిట్లని యడిగెను.

మూ॥ అనంతరుద్ర భగవ న్నఖిలజ్ఞానభాసుర।
అనంతరం సముత్క్రాంతేః కార్యం కర్తు ర్వదస్వమే। ౧

తా॥ సర్వవిధములగు జ్ఞానములచే ప్రకాశించుచున్న యోయి యనంతరుద్రుఁడా! ఉత్క్రాంతి కలిగినతరువాత కర్త యేమిచేయవలయునో చెప్పుము.

అనంతరుద్ర ఉవాచ=నావిని యనంతరుద్రుఁడిట్లనియె.

మూ॥ ఆదౌ కర్తృక్రమం వక్ష్యే తచ్ఛృణు త్రిదశార్చిత।
పుత్రః పౌత్రః ప్రపౌత్రశ్చ పుత్రికాపుత్రఏవచ॥ ౨

తత్సుతో౽థవా దత్త స్తత్సంతాన స్తథైవచ।
ధనహారీ పతిః పత్నీ సపత్నీపుత్రఏవచ। ౩

పుత్రీ భ్రాతాచ తత్పుత్రః పితా మాతా స్నుషాతథా।
పౌత్రీ దౌహిత్రికాచాపి పౌత్రపత్నీచ తత్సుతా॥ ౪

దత్తస్యపత్నీ భగినీ భాగినేయశ్చ సోదరః।
మాతుస్సోదరఏవాపి సగోత్ర శ్శిష్యఏవచ। ౫

ఋత్విక్ భృత్యో గురుశ్చైవ సహాధ్యాయీ తథైవచ।
జామాతాచ సఖాచైవ రాజాచ క్రమశస్స్మృతాః॥ ౬

తా॥ ఓబృహస్పతీ, నీకు మొదట కర్తృక్రమమును దెలుపుచున్నాను వినుము. పుత్రుఁడు, పౌత్రుఁడు, వానికొడుకు, దౌహిత్రుఁడు, వానికొడుకు, దత్తుఁడు, దత్తునికొడుకు, ధనము చెందినవాఁడు, భార్యాభర్తలు నొకరికొకరును, సవతికొడుకు, కూతురు, దానికూతురు

పౌత్రుని భార్య, దానికూతురు, దత్తునిభార్య, చెల్లెలు, మేనల్లుడు, పదునాలుగు తరములు దాటనివాడు, తల్లికి సోదరుఁడు, సగోత్రుఁడు, శిష్యుఁడు, కూలికిఁ జేయువాఁడు, భృత్యుఁడు, గురువు, సహాధ్యాయి, అల్లుడు, సఖుఁడు, రాజు వీరు క్రమముగా కర్త లగుదురు.

మూ॥ ఉత్క్రాంత ప్రాణమాలోక్య కర్తా స్నాత్వా ధృతాంబరః ౭
ధృతత్రిపుండ్ర రుద్రాక్షః కర్మాధికృతిసిద్ధయే॥
కుర్యా ద్గణనమస్కారం దద్యాచ్చ ద్రవిణంతతః॥

తా॥ ప్రాణములు లేచిపోవగానె కర్తయైనవాఁడు స్నానముచేసి యుదికినవస్త్రములను ధరించి, భస్మరుద్రాక్షములను ధరించి, తనకు కర్మాధికారము సిద్ధించుటకై గణనమస్కారముచేసి దానములు చేయవలయు,

మూ॥ దీయతే యన్మృతాహే తత్సర్వపర్వసు దానతః ౮
విశిష్యతే తద్యథాశక్తి దద్యా ద్ద్రివిణ మాత్మజః॥

తా॥ మృతాహస్సునాఁడు చేసిన దానము సకల పర్వదినములయందుఁ జేసిన దానముకంటె నధికఫలప్రదమైనది కావున, కర్తయానాఁడు దానముచేయవలయు,

మూ॥ ఊర్ధ్వోచ్ఛిష్టాది సంప్రాప్తౌ విదధ్యా న్నిష్కృతింతదా॥ ౯
ప్రాజాపత్యప్రతినిధిం ద్రవ్యం దేయం హితైషిణా

తా॥ ప్రాణములు విడుచునప్పుడు వాంతి, విరేచనము మొద లగునవి సంభవించెనేని దానికి ప్రాయశ్చిత్తముగా, ప్రాజాపత్యమునకు బదులుగాఁ జెప్పిన ద్రవ్యమును దానము చేయవలయు,

మూ॥ ప్రాసాదేవాపి ఖట్వాయాం మృతౌకుర్యాచ్చ నిష్కృతిం॥ ౧౦
గాంవా హిరణ్యం దద్యాచ్చ ప్రాజాపత్య మథాపివా

తా॥ మేడమీదగాని, మంచముమీదగాని మరణము సంభవించునెడ దానికిఁ బ్రాయశ్చిత్తముగా, గోవునుగాని, హిరణ్యమునుగాని, ప్రాజాపత్యమునకు ప్రతినిధిగాఁ జెప్పిన ధనమునుగాని దానము చేయవలయు,

మూ॥ సిద్ధింగతస్యతు దివా కుర్యాత్సంస్కారమాత్మజః॥ ౧౧
పంచవింశఘటీపూర్వ మథ పర్యుషితం భవేత్

తా॥ మృతినొందినది మొదలుకొని యిరువదియైదు గడియలలోపల మృతునకు సమాధిసంస్కారము చేయవలయు,

మూ॥ దివావా యదివానక్తం వపుస్తద్య దసంస్కృతం॥ ౧౨
స్యాత్పర్యుషిత మస్యైవం కుర్యాత్సంస్కారమాదితః
పంచగవ్యేన సంస్నాప్య పావమాన్యాభిమంత్ర్యచ॥ ౧౩
జలేన స్నాపయిత్వాచ విధివన్నిఖనేత్తతః॥

తా॥ మృతినొందినతరువాత నిరువదియైదుగడియలలోపల శరీరమునకు సంస్కారము చేయనియెడ నాశరీరమునకు పర్యుషితదోషము సంభవించును. (పాచిపీనుగు అగునని భావము.) అట్లు సంభవించెనేని, దానికి నిట్లు సంస్కారము చేయవలయు. ఎట్లన, పవమానసూక్తములతో పంచగవ్యముతోను, జలముతోను, స్నానముచేయించి, తరువాత సమాధిసంస్కారము చేయవలయు,

మూ॥ గతప్రాణశరీరంతు శ్రీరుద్రాభిమనూన్వరాన్॥ ౧౪
సంస్నాప్యచాప్యలంకృత్య రుద్రాక్షై ర్భస్మనాపిచ॥
ఇష్టలింగం కరేన్యస్య సంపూజ్య సమనంతరం॥ ౧౫
పేటికాయాంచ విన్యస్య వృణుయా ద్వాహకాంస్తతః

తా॥ ప్రాణములేని శరీరమును శ్రీరుద్రాదులతో స్నానము చేయించి భస్మరుద్రాక్షములు ధరింపఁజేసి, యిష్టలింగమును చేతియం

దునిచి, పూజించి, యాలింగమును తిరుగ లింగకాయలోనునిచి వాళ్ల కులను వరింపవలయు,

మూ॥ మహోక్షో వృషభశ్చైవ నందీశో నందికేశ్వరః॥
ఏతైశ్చనామభి ర్యుక్తాంశ్చతుర స్తైశ్శరీరకం
విమానే సన్నివేశ్యాథ శివారామం నయేత్తదా॥

తా॥ మహోక్షుఁడు, వృషభుఁడు, నందీశుఁడు, నందికేశ్వ నను పేర్లతో నల్వురకు వరణలనొసఁగి వారిచే నీశరీరమును విమానమున ప్రవేశపెట్టించి శివారామమునకు గొనిపోవలయు,

ఇతి శ్రీచంద్రజ్ఞానే శివశాసనే
చర్యాపాదే
తృతీయః పటలః.

చతుర్థః పటలః

బృహస్పతి రువాచ=బృహస్పతి తిరుగా నిట్లనియడిగెను.

మూ॥ ప్రథమప్రవరానీక సేవ్యమాన పదాంబుజ।
అనంతరుద్ర విశ్వాత్మన్నీలకంఠ నమోస్తుతే॥

తా॥ ప్రమథశ్రేష్ఠులచే సేవింపఁబడుచున్న పాదకమలములు గల యోయనంతరుద్రుఁడా! నీకు నమస్కారము చేయుచున్నాను.

మూ॥ అనంతరాణి కృత్యాని కర్తవ్యా న్యఖిలాన్యపి
నిబోధయ మహేశాన శివారామప్రవేశనాత్॥

తా॥ శరీరమును శివారామమునకుఁ జేర్చినతరువాత చేయ వలసిన యన్నికృత్యములను తెలుపుచు,

అనంతరుద్ర ఉవాచ=నావిని యనంతరుద్రుఁ డిట్లనియె,

మూ॥ శివాలయ సమీపేవా శివారామేథవా పునః
బిల్వవృక్షస్య మూలేనా శివతీర్థ సమీపకే॥ 3
సమాధిం కారయిత్వాతాం తనుం తత్రయథావిధి
నిధాయ పూరయేద్గర్తం భస్మనా మృత్స్నయాపిచ॥ ౪
వస్త్రం సంధావయిత్వాత స్సచేలస్నాన మాచరేత్

తా॥ శివాలయము దగ్గరగాని, శివారామమునగాని' బిల్వ వృక్షము మొదటగాని, శివతీర్థమునకు సమీపమునగాని సమాధి నేర్పరిచి, ఆశరీరమును కల్పోక్తవిధానముతో నునిచి, భస్మచేతను, మృత్తుచేతను గర్తమును పూడ్చి, తన వస్త్రములనుదికికొని సచేల స్నానము చేయవలయు,

మూ॥ బ్రహ్మణస్వర్ణఘాతాది పాపాని వివిధానిచ॥ ౫
కేశా నాశ్రిత్యతిష్ఠన్తి తస్మా త్కేశా న్వపామ్యహం
మేరుమందరతుల్యాని పాపాని వివిధావిచ॥ ౬
కేశానాశ్రిత్య తిష్ఠన్తి తస్మాత్కేశా న్వపామ్యహం
ఇతిమంత్రేణ సంకల్ప్య కేశశ్మశ్రూణి వాపయేత్॥ ౭

తా॥ బ్రహ్మహత్య, స్వర్ణస్తేయము మొదలుగా నానావిధము లైన పాపములు కేశములనాశ్రయించుకొని యుండునుగాన వపనము చేయించికొందును. మేరువు, మందరము మొదలగు పర్వతములతోఁ పోల్పదగిన పాపములన్నియు కేశముల నాశ్రయించి యుండునుగాన వపనము చేయించికొందునను నర్థముగల శ్లోకములతోఁ సంకల్పము గావించి వపనము చేయించికొనవలయు.

మూ॥ అగ్నేరివ శిఖా యస్య విద్యాత్ జ్ఞానమయీశిఖా।
సశిఖీ త్యుచ్యతేవిద్వాన్నేతరే కేశధారిణః॥ ౮

తా॥ అగ్నికి శిఖ (జ్వాల) ఉండునట్లు ఎవ్వనికి జ్ఞానరూపమైన శిఖయుండునో వాఁడే శిఖియనిపించుకొనునుగాని జుట్టుమాత్రము పెట్టుకొనినవారు శిఖియను పేరునకు నర్హులు కానేరరు.

మూ॥ వపనానంతరం స్నాత్వా భూతిరుద్రాక్షసంయుతః।
గృహీత్వాచ గణానుజ్ఞాం దివ్యరూపాప్తయే పితుః॥ ౯
నవభిః పంచభిర్వాపి శోభితం వృషభైఃపరం
లింగంతు పితృనామాంకం సమాధౌ స్థాపయేత్తదా। ౧౦

తా॥ వపనము చేయించుకొనిన తరువాత స్నానముచేసి, భస్మ రుద్రాక్షములనుధరించి, గణానుజ్ఞనొంది, పితకు దివ్యరూపావాప్తి గలుగుటకై తొమ్మిదిగాని, అయిదుగాని వృషభములతోఁగూడిన లింగమును మృతుని పేరుతో సమాధిమీఁద స్థాపనము చేయవలయు

మూ॥ దశదానాని దద్యాచ్చ లింగంచ పరిపూజయేత్।
మృద్ఘట్టనోపజనితసంతాప స్యోపశాంతయే॥ ౧౧
క్షీరాదితర్పణం కార్య మాదశాహం తథాన్వహం।
ఇష్టాదీనిచ లింగాని పితరంచాపి తర్పయేత్॥ ౧౨
పితే నిత్యంప్రదద్యాచ్చ త్రిసంఖ్యా నుదకాంజలీన్।

తా॥ సమాధిమీఁద లింగమును ప్రతిష్ఠించునప్పుడు దశదానములనుచేసి లింగమును బూజింపవలయు. మృద్ఘట్టనమువలన గలిగిన సంతాపము శాంతించుటకై యిష్టప్రాణభావము లను మూఁడులింగములకు, పితకును క్షీరతర్పణము చేయవలయు. పితకు ప్రతిదినము ముమ్మారు జలాంజలుల నియ్యవలయు.

మూ॥ ప్రవిశ్య దీపసహితం భవనం జ్ఞాతిభిస్సహా॥ ౧౩
నగ్నప్రచ్ఛాదనాభిఖ్యం కుర్యా దారాధనం తతః॥

తా॥ దీపముతోగూడిన నిజగృహమును జ్ఞాతులతోగూడ ప్రవేశించి నగ్నప్రచ్ఛాదన మహానారాధనము సేయవలయు.

మూ॥ సమాధిస్థాపితం లింగ మాదశాహా న్నచాలయేత్॥ ౧౪
జంత్వాదిభి శ్చాలితేఽస్మి న్యథాస్థానం నిధాయతత్।
ప్రాణాయామత్రయం కృత్వా స్పృష్ట్వా తద్వ్యాహృతీర్జపేత్॥

తా॥ సమాధియందు బ్రతిష్ఠించినలింగమును పదిదినముల దనుక కదలింపగూడదు. జంతువులెవ్వియైన కదలించినయెడ నాలింగమును మునుపున్నచోటనిలిపి, మువ్మారు ప్రాణాయామముచేసి యాలింగమునుదాకి వ్యాహృతులను జపింప వలయు.

మూ॥ సమాధిస్థాపితం లింగ మాదశాహం ప్రపూజయేత్।
దశాహపూజావిధినా దివ్యరూపం ప్రజాయతే॥ ౧౬
ఆరాధనం తతః కార్యం దివ్యరూపవతః పితుః॥

తా॥ సమాధియందుఁ బ్రతిష్ఠించినలింగమును పదిదినముల దనుక పూజింపవలయు ఇట్లు పదిదినములదాక పూజించుటచే పితకు దివ్యరూపము ప్రాప్తించును. అట్లు దివ్యరూపము నొందినవానికి నారాధనము చేయవలయు.

మూ॥ ఏకోద్దిష్టవిధానేన రుద్రత్వం భవతిధ్రువం॥ ౧౭
తత్త్వసంయోజనేనైవ మహేశత్వం పునర్భవేత్।

తా॥ షోడశమున నేకోద్దిష్టముచేయుటచే పితకు రుద్రత్వము ప్రాప్తించును. తత్త్వసంయోజనము చేసినచో మహేశ్వరత్వము గలుగును.

మూ॥ ప్రథమేఽహ్ని తృతీయేచ పంచమే సప్తమేతథా॥ ౧౮
నవమైకాదశాహాన్నేశ్చ నవారాధన మాచరేత్।

తా॥ ప్రథమదినము, మూడవదినము, అట్లెఅయిదవ, ఏడు, తొమ్మిది పదునొకండు దినములయందు నాలుగు నవారాధనములు చేయవలయు.

మూ॥ అస ప్తమా జ్ఞాతయశ్చ కర్త్రాచ దశమేఽహని॥
వాపయిత్వాచ స్నాత్వాచ తేకుర్యుః క్షీరతర్పణం। ౧౯

తా॥ దశాహస్సునాడు ఏడుతరములలోని జ్ఞాతులును, క యును వపనముచేయించుకొని స్నానముచేసి, క్షీరతర్పణము చే వలయును,

మూ॥ దద్యాదేవ యథాశక్తి దశదానాని సంయతః।
ఉద్వాస్య సవృషంలింగం వసనేచ నిధాయతత్ ౨౦
తీర్థమానీయ పృథివీంగచ్ఛేతిచ మనుంపఠ౯
విసృజేత్తత్రిలింగంచ దివ్యరూప మనుస్మర౯ ౨౧

తా॥ లింగోద్వాసనము చేయఁబోవునపుడు దశదానములు చేసి, వృషభములతోఁగూడ లింగము నుద్వాసనముచేసి దానిని నూత్నవస్త్రమునందునిచి, తీర్థసమీపమునకు గొనిపోయి, పృథివీ గచ్ఛ అనుమంత్రము చదువుచు దివ్యరూపయుతుఁడగు పితను ధ్యా ముచేయుచు లింగమును జలమునందు విడువవలయు,

మూ॥ ఏవముద్వాస్యచ స్నాత్వా తిలామలకవారిభిః॥ ౨౨
గాణాపత్యాభిధం హోమం తథైవానందసంజ్ఞకం
కుర్యాత్పితుర్గణైస్సాక మానందసమవాప్తయే॥ ౨౩

తా॥ ఇట్లు, సమాధిలింగము నుద్వాసనచేసి, తిలామల స్నానము గావించి, తండ్రికి రుద్రగణముతో నానందముగలుగుట గాణాపత్యహోమము, ఆనందహోమము చేయవలయు,

మూ॥ ఏకాదశేఽహని స్నాత్వా విప్రాన్విజ్ఞా న్నిమంత్ర్యచ
రుద్రహోమం విధాయాథ వృషోత్సర్జన మాచరేత్॥ ౨౪
ఉత్సృజేద్వృషభం శ్వేతం రోహితం నీలమేవవా
తృప్త్యైవై నందికేశస్య శివసాన్నిధ్య సిద్ధయే॥ ౨౫

తా॥ పదనొకండవనాడు స్నానముచేసి పండితులగు మాహేశ్వరులను నిమంత్రించి, రుద్రహోమము చేసి, వృషోత్సర్జనము చేయవలయు, నందికేశ్వరుని తృప్తిచే పితకు శివసాన్నిధ్యము లభించుటకై తెల్లనిదిగాని, ఎర్రనిదిగాని, నల్లనిదిగానియగు నెద్దును లింగముద్రనునిచి విడువ వలయు,

మూ॥ ఆద్యమాసికముఖ్యాని షోడశారాధనానిచ
రుద్రగణారాధనంచ వృషోత్సర్గాభిధంతథా॥ ౨౬

ఆచారాదిక షడ్లింగ స్థలషట్కసమాశ్రియం
అనుత్తరంచ పంచాశద్రుద్రారాధన మాచరేత్॥ ౨౭

తా॥ ఆద్యమాసికము మొదలుకొని షోడశారాధనములను, రుద్రగణారాధనమును, వృషోత్సర్గారాధనమును, ఆచారాదిషడ్లింగములకు సంబంధించిన యాఱుస్థలముల నాశ్రయించియున్న పంచాశత్సంఖ్యాకులగు రుద్రులయారాధనమును చేయవలయు.

మూ॥ ఆద్య మేకాదశేఽహ్ని స్యా దూనేమా స్యూనమాసికం।
త్రైపక్షికం త్రిపక్షేస్యా దూనషాణ్మాసికంతథా॥ ౨౮

మాసిమధ్యే కించిదూనే కర్తవ్యం సంప్రకీర్తితం।
ప్రతిమాసం మృతాహస్సు ఊనాబ్దంచేతి షోడశ॥ ౨౯

తా॥ పదనొకండవనాడు చేయఁబడునట్టి యాద్యమాసికంబును పండ్రెండవనాడు బెట్టఁబడునట్టి యూనమాసికంబును, మూడవపక్షమునఁ జేయఁబడు త్రైపక్షికంబును, ఆఱవనెలలోపల చేయఁబడునట్టి యూనషాణ్మాసికంబును, ప్రతిమాసమున మృతాహస్సునాడు చేయఁబడు ద్వితీయమాసికము మొదలైనవి పదునొకండును, ఊనాబ్దికంబును చేరి పదునాఱగును. ఇవియె పదనొకండవనాడు ఏకోద్దిష్టముగాఁ చేయఁబడుచు షోడశమని చెప్పఁబడుచున్నవి.

మూ॥ ఆషోడశా న్నవైతస్య జీవభావో నివర్తతే.
షోడశారాధనం కార్య మేకోద్దిష్టవిధానతః॥ ౩౦

తా॥ షోడశము చేయువరకు మృతునకు జీవభావము నివర్తింప నేరదు. గాన, ఏకోద్దిష్టవిధానముతో షోడశము చేయవలయు.

మూ॥ అకృత్వా షోడశవిధిం నకార్యం తత్త్వయోజనం।
ద్వాదశేఽహ్ని పితు స్తత్త్వసంయోజనచికీర్షణా॥ ౩౧
అవశ్యంహి విధేయాని షోడశారాధనాన్యపి.
ఏకోద్దిష్టవిధానేన తత్త్వసంయోగసిద్ధయే॥ ౩౨

తా॥ షోడశమును బెట్టనిచో తత్త్వసంయోజనము చేయఁగూడదు. కాఁబట్టి పండ్రెండవనాడు తత్త్వసంయోజనము చేయఁబోవువాఁడు పదనొకండవనాఁడే యేకోద్దిష్ట విధానముతో షోడశారాధనములను చేయవలయు.

మూ॥ క్రియతే యదేక ముద్దిశ్య చైకోద్దిష్టం ప్రకీర్తితం।
విశ్వేదేవావాహనంచ నాభిశ్రవణకీర్తనం॥ 33
ప్రదక్షిణం విసర్గోవా సీమాంతగమనంనహి।

తా॥ పితామహాదులను వదలి పితనుమాత్ర ముద్దేశించి చేయఁబడునది యేకోద్దిష్ట మగును. ఏకోద్దిష్టమునందు విశ్వేదేవావాహనము, అభిశ్రవణము, ప్రదక్షిణము, విసర్జనము, ఆసీమాంతము ననునవి లేవు.

మూ॥ ఏకాదశేఽహ్ని మాహేశా న్ప్రదద్రూప తయార్చయేత్॥ ౩౪
యథాసంభవ మేతద్ధి రుద్రారాధన ముచ్యతే

తా॥ పదనొకండవనాడు పదనొకండుగురు లోపల సంభవించిన మాహేశ్వరులను రుద్రరూపులనుగా నర్చించుట రుద్రారాధనమని చెప్పఁబడుచున్నది.

మూ॥ వృషోత్సర్గ ఫలావాప్త్యై విప్రమేకం సమర్చయేత్॥ 35
వృషోత్సర్గాఖ్యారాధన మితీదం సంప్రచోదితం

తా॥ వృషోత్సర్జనము చేసినదాని ఫలము లభించుటకై యొక్క మాహేశ్వరుని నారాధించుట వృషోత్సర్గారాధనమని చెప్పబడు చున్నది,

మూ॥ ఆచారాదికషడ్లింగ స్థలషట్క సమాశ్రయః॥ 36
ఖడ్గేశాదిక పంచాశద్రుద్రారాధన మాచరేత్

తా॥ ఆచారలింగము మొదలగు నాఱులింగములకు సంబంధించిన యాఱుస్థలముల నాశ్రయించినవారగు ఖడ్గేశుఁడు మొదలగు యేఁబదిమందిరుద్రుల నారాధించుట పంచాశద్రుద్రారాధన మగును దీనినిగూడ నాచరింపవలయు,

మూ॥ చత్వార ష డ్దశ తథా రుద్రా ద్వాదశ షోడశ॥ 37
ద్వా విత్యాచారలింగాది స్థలషట్క సమాశ్రయాః

తా॥ ఏఁబదిమంది రుద్రులలో మొదటినుండి నల్వురు, అర్వురు, పదుగురు పన్నిద్దరు, పదునార్వురు, ఇర్వురును క్రమముగా ఆచారలింగస్థలము మొదలగు నాఱుస్థలములను నాశ్రయించియుందురు,

మూ॥ ఆధారాదిక షట్చక్రవర్తి షడ్లింగ సంశ్రయాః॥ 38
చతురాదిక సంఖ్యాధ్యా స్తత్తచ్చక్ర దళాశ్రితాః
షట్స్థలేషూపాస్యమానా వర్ణరూపతయా స్థితాః॥ 39
అర్చనీయాహి పంచాశద్రుద్రా షడ్లింగ తృప్తయే

తా॥ మూలాధారము మొదలగు నాఱుచక్రముల యందుండు నాచారాదిషడ్లింగముల నాశ్రయించినవారును, ఆచక్రములయందుగల నాలుగు మొదలగు. దళములయందు వర్ణరూపముతోనుండి షట్స్థలోపాసనయందు శాంభవదీక్షితులచే నుపాసింపఁబడుచున్నవారును

నగు పంచాశద్రుద్రులను షడ్లింగముల తృప్తికై యారాధింప వలయును,

మూ॥ ద్వాదశేఽహ్నితు కర్తవ్యం తత్త్వసంయోజనం పితుః॥ ౪౦
పురుషస్య చతుర్థస్య నివృత్యర్థం ప్రియత్నతః॥
తత్త్వాదియోజనేనైవ చతుర్థోఽపి నివర్తతే॥ ౪౧

తా॥ పండ్రెండవనాడు చతుర్థపురుషనివృత్తికై తత్త్వసంయోజనము చేయవలయు. ఏలన, తత్త్వకలాసంయోజనము చేయనిచో చతుర్థపురుషుఁడు నివర్తింపఁడు.

మూ॥ లింగాంగసంగిని మృతే సాపిండ్యం నవిధీయతే।
శివలింగాంగయోగేన శివభావయుజః పితుః ౪౨
నయోజ్యమేవ సాపిండ్యం ప్రేతభావనివర్తకం॥

తా॥ మతాంతరమునందు సాంపిండ్యముచేతనే చతుర్థపురుష నివృత్తి సంభవించుచున్నది. అట్లే వీనును నేలచేయఁగూడదు అని శంకింతురేని, వినుడు.

మతాంతరమునందు చనిపోయినవానికి ప్రేతత్వముగలదుగాన దానిని తొలగిపోయి పితకు పితృత్వము సంభవించుటకై సాపిండ్యము చేయంబడుచున్నది.

ఈమతమునందైననో పిత లింగాంగసామరస్యముచే శివభావము నొందియున్నాఁడు. అట్టివానికి ప్రేతత్వ మెక్కడిది? ప్రేతత్వమే ప్పుడు. దానిని పోగొట్టుకొనుటకై చేయవలసిన సాపిండ్యముతో ప్రయోజనమేమి? కాఁబట్టి లింగాంగికి సాపిండ్యము చేయఁగూడదు.

మూ॥ మహేశ్వరాద్యభిన్నేభ్యః పితృభ్య స్తత్వసంయుతాః॥
కలా ఆవాహ్య పాత్రేతు సమభ్యర్చ్య పితుస్తదా।
వర్గత్రయైక్య సిద్ధ్యర్థం తత్త్వాదీన్యోజయేత్సుతః॥

తా॥ మహేశ్వరాది రూపులగు పితామహాదుల వద్దినుండి తత్త్వములను, కలలను పాత్రములోనికి నావాహనము చేసి,

చి, తనతండ్రి వర్గత్రియములోఁ జేరుట్కై తత్త్వకలాసం యోజనము చేయవలయు.

మూ॥ తత్త్వసంయోగవిధినాఽనుష్ఠితేన యథావిధి।
మహేశత్వాది సంసిద్ధిః పిత్రాదే స్స్యాదసంశయం॥ ౪౫

తా॥ తత్త్వసంయోజనమును యథావిధిగాఁ జేయునెడ పిత మొదలగువారికి మహేశ్వరత్వాదులు సిద్ధించును,

మూ॥ అహని ద్వాదశే కర్తా నిమంత్ర్య విదుషోద్విజాఞ్॥
గణాభ్యనుజ్ఞాం సంగృహ్యా చైవంసంకల్ప మాచరేత్॥ ౪౬

తా॥ పండ్రెండవనాడు కర్త మాహేశ్వరుల నిమంత్రించి, గణాను జ్ఞను గ్రహించి యిట్లు సంకల్పము చేయవలయు. ఎట్లనిన,

మూ॥ పితు స్తదీయపితాద్యైః కరిష్య స్తత్వయోజనం
నందికేశమహాకాళసంజ్ఞినో ర్విశ్వదేవయోః॥ ౪౭
పితుః పితామహాదీనాం మహేశాది స్వరూపిణాం
షట్త్రింశతాంచ తత్త్వానాం కలానా మష్టత్రింశతాం॥ ౪౮
ఆరాధనం కరిష్యామీ త్యేవం సంకల్ప మాచరేత్

తా॥ తండ్రికి నాతనితండ్రి మొదలగువారితో తత్త్వకలాసం యోజనము చేయఁబోవుచు, నందిమహాకాళు లను విశ్వదేవతల యొక్కయు, తండ్రియొక్కయు, మహేశ్వరాది రూపులగు పితామహాదులయొక్కయు, ముప్పదియాఱు తత్త్వములయొక్కయు, ముప్పది యెనిమిది కలలయొక్కయు, నారాధనము చేయవలయునని సంకల్పము చేయవలయు,

మూ॥ విశ్వేదేవాచ పిత్రాద్ద్రీః తత్త్వానిచ కళా స్తదా ౪౯
ఆవాహ్య చాభిసంపూజ్య చికీర్షు స్తత్వయోజనం
గవాది దశదానాని కుర్యా త్సంతృప్తయే పితుః॥ ౫౦

తా॥ విశ్వేదేవతలను, పితృపితామహప్రపితామహవృద్ధప్రపితామహులను, తత్త్వములను, కలలను నావాహనముచేసి, పూజించి, తత్త్వకళాసంయోజనము చేయఁబోవుచు దశదానములను చేయవలయును,

మూ॥ తత్త్వానాంచ కలానాంచ సంయోజన మతఃపరం
కృత్వోనమాసికాదీని యథాకాలం సమాచరేత్॥ ౯౧

తా॥ దశదానములు చేసి, తత్త్వకలాసంయోజనము చేసి, ఊనమాసికాదులను విహితకాలమునందుఁ బెట్టుచుండ వలయు,

మూ॥ ఇత్యౌర్ధ్వదైహికవిధి శ్శివాశ్రమ నిషేవిణాం
బోధిత స్తవవాగీశ నిగమాగమ సమ్మతః॥ ౯౨

తా॥ ఓబృహస్పతీ! ఇట్లు నీకు శైవదీక్షాపరులకు విధేయమగు నౌర్ధ్వదైహిక విధానమును బోధించితిని,

ఇతి శ్రీచంద్రజ్ఞానే శివశాసనే

చర్యాపాదే

చతుర్థః పటలః.

గీష్పతి రువాచ—బృహస్పతి తిరుగా నిట్లనియడిగె .

మూ॥ అనంతగుణవారాశే అనంత కరుణాకర
అనంతరుద్రభగవన్ ప్రణతోస్మ్యనుగృహాణమాం ॥ ౧
ప్రకీర్ణకవిధిం బ్రూహి విధానే హ్యర్థవద్దిహికే ॥

తా॥ అనంతసుగుణ రత్నాకరుఁడవును, అనంతమగు కరుణకు నాధారభూతుఁడవునునగు నోయనంత రుద్రుఁడా! నీకు నమస్కారములు చేయుచున్నాను. ఈవిధానమునందు ప్రకీర్ణకవిధిని తెలుపుము.

అనంతరుద్ర ఉవాచ—నావిని అనంతరుద్రుఁడిట్లనెను.

మూ॥ గీష్పతే తే ప్రవక్ష్యామి ప్రకీర్ణకవిధిం పరం॥ ౨
యేన సమ్యఙ్నివర్తేరన్ కర్తవ్యాణాం సర్వ సంశయాః ॥

తా॥ ఓబృహస్పతీ! ఎద్దానిచే నపరకృత్యవిషయమైన సకల సంశయములు దొలంగునో అట్టిప్రకీర్ణక విధానమును చెప్పుచున్నాను వినుము.

మూ॥ విశ్వేదేవా పూర్వశైవే రుద్రానంత సమాహ్వయా ॥ ౩
స్కంద శ్చండో గణేశశ్చ పితరః పరికీర్తితాః ॥

తా॥ పూర్వశైవమునందు రుద్రుఁడు ననంతుఁడు విశ్వేదేవతలును, స్కందుఁడు, చండుఁడు, గణేశుఁడును పితృపితామహ ప్రపితామహులును నగుధురని తెలియనగును.

మూ॥ నందీచైవ మహాకాళో విశ్వేదేవా తదుత్తరే ॥ ౪
పితరస్స్యుర్మహేశశ్చ సదాశివ శివౌమతౌ ॥

తా॥ ఉత్తరశైవమునందైననో నంది, మహాకాలుఁడు విశ్వేదేవతలును, మహేశ్వరుఁడు, సదాశివుఁడు, శివుఁడు పితృపితామహ ప్రపితామహులు నగుదురని గ్రహింపవలయు.

మూ॥ వస్వాదిరూపాః పితరః పితృలోక నివాసినః ॥
మహేశ్వరాది రూపాస్స్యు ర్మమలోకనివాసినః ॥

తా॥ పితృలోకముననుండునట్టి పితరులను వసురుద్రాదిత్యాది రూపులనుగాను, నాలోకమున నుండునట్టి పితరులను మహేశ్వరాది రూపులనుగాను, నర్చింపవలయును.

మూ॥ అపసవ్యం తిలాన్ పిండం వికిరంచాగ్ని కర్మచ ॥
అర్ఘ్యపాత్రంచ మతిమాన్ శైవశ్రాద్ధేషు వర్జయేత్ ॥

తా॥ అపసవ్యము, తిలలు, పిండము, వికిరము, అగ్నికర్మము, అర్ఘ్యపాత్రిమునను వానిని శైవశ్రాద్ధములయందు వదలిపెట్టవలయును.

మూ॥ నిషిధ్యన్తే క్వచిద్దర్భా ఆగమే యద్యపి క్వచిత్ ।
తదత్యావశ్యకత్వస్య నిషేధ స్తేనగృహ్యతాం॥

తా॥ ఆగమములయందు గొన్నిచోట్ల శైవశ్రాద్ధములయందు దర్భలును నిషేధింపఁబడియున్నవి. అట్టియెడ నవియుండితీరవలయునను నిర్బంధము లేదనియే యానిషేధమునకు దాత్పర్యమని గ్రహింపవలయును. దీనింబట్టి దర్భలుగ్రహింపనేగూడదను నిషేధము లేదని తెలియుచున్నది. అట్లు గావుననే శ్వేతాశ్వతర సూత్రిము నవంత్యేష్టివిధానమున దర్భగ్రహణము విధింపఁబడియున్నది. బాధకముగాదని యెఱుంగునది.

మూ॥ శ్రీగంధశ్చాక్షతో ధూపో దీపస్సాజ్యాశ్చ వర్తికాః।
పుష్పాణి బిల్వపత్రాణి దక్షిణావసనానిచ।
తాంబూలం భస్మఘుటికా ద్రవ్యాణ్యారాధనే స్మృతాః॥

తా॥ శ్రీగంధము, ధవళాక్షతలు, ధూపము, నేతిదీపము నేతి వత్తులు, పూవులు, మారేడుపత్రి, దక్షిణలు, వస్త్రములు, తాంబూలము, భస్మఘుటిక యివ్వి ఆరాధన ద్రవ్యములగును.

మూ॥ దంపత్యో స్సహలింగైక్యే సమాధ్యాదిక్రియాస్సహ। ౯
ప్రాక్సమాధే ర్యస్యసిద్ధౌ తదూర్ధ్వంచే త్క్రియాఃపునః

తా॥ దంపతులు ఏకకాలమునందు లింగైక్యము నొందునెడ సమాధిమొదలగు నుత్తరక్రియ లిర్వురకు నేకముగనే చేయవలయు. ఇద్దఱిలో నొకరికి సమాధిచేసినతరువాత నింకొకరికి లింగైక్యము సంభవించినప్పుడైననో వేరువేరుగానె యుత్తరక్రియలు చేయవలయును.

మూ॥ అనుజేన పితుఃకర్మ కృతంచే జ్జ్యేష్ఠ ఆగతః। ౧౦
ఏకోద్దిష్టం వినాకుర్యా త్త్వసంయోజనం పునః॥

తా॥ తమ్ముఁడు తండ్రికి కర్మచేసినతరువాత జ్యేష్ఠుఁడు దేశాంతరమునుండి వచ్చునెడ, ఏకోద్దిష్టము సేయకయే తిరిగి తత్త్వసంయోజనముమాత్రము చేయవలయును.

మూ॥ జ్యేష్ఠేనతు పితుః కర్మ కృతంచే త్తతఆగతః। ౧౧
దశాహాన్తేఽనుజః కుర్యా త్పార్వణారాధనం పునః॥
కనిష్ఠో ప్యాహితాగ్నిస్తు కుర్యాద్వై తత్త్వయోజనం॥

తా॥ జ్యేష్ఠుడు పితృకర్మమును పూర్తిగాఁ జేసినతరువాత కనిష్ఠుఁడు దేశాంతరమునుండి వచ్చునెడ పార్వణముమాత్రమే చేయవలయును. కనిష్ఠుఁడు ఆహితాగ్నియైయున్నయెడ తత్త్వసంయోజనము తిరిగి చేయవలయును.

మూ॥ దశాహమధ్యే చేత్కర్తు శ్శావాశౌచాన్తరాగమః
తస్యశుద్ధిః పూర్వశేషా దేకోద్దిష్టం యథోదితం॥ ౧౩

తా॥ కర్తకు తండ్రిదగు దశాహమధ్యమున నింకొక మృతాశౌచము సంభవించునెడ మొదటిదాని శేషముతోనె యది నివర్తించునుగాన, పదనొకండవనాడు యథావిధిగా నేకోద్దిష్టము జరుపుటొనుటకు నాటంకి ముండనేరదు.

మూ॥ తత్త్వసంయోజనం కుర్యాత్పిత్రాదేః ప్రియతస్సుత;
తతస్సంవత్సరే పూర్ణే ద్వాదశేహేఽథవా సుధీః। ౧౪
తత్త్వసంయోజనం కుర్యాద్వత్సరాన్తే యథాపునః
ఊనాబ్దికాత్పరం కుర్యా దాబ్దికాత్పూర్వవాసరే॥ ౧౫

తా॥ వత్సరాన్తమునందుగాని, పండ్రెండవనాడుగాని తత్త్వసంయోజనము చేయవలయు, తత్త్వసంయోజనమును సంవత్సరాన్తము నందుఁ జేయునెడ ఊనాబ్దికమును బెట్టినతరువాత, ఆబ్దికమునకు బూర్వ దినమునందుఁ జేయవలయు,

మూ॥ ద్వాదశాహప్రభృతిషు షట్సు కుర్యాద్దినేషువా
త్రిపక్షే మాసిషష్ఠేవా వత్సరాన్తే శుభాగమే॥ ౧౬

తా॥ పండ్రెండవ దినము మొదలుకొని యాఱుదినములలోపలగాని. మూడవపక్షమునగాని, ఆఱవమాసమునగాని, సంవత్సరాన్తమునగాని, తత్త్వసంయోజనము కానిది శుభకర్మము చేసికొనగూడదుగాన శుభకర్మము సంభవించినప్పుడు దానికి ముందుగాగాని తత్త్వసంయోజనము చేయవలయును,

మూ॥ ఏకాదశాహే ఏదాథ యదిదర్శ స్సమాపతేత్
తత్రైవ తద్విధాయాదౌ పితృయజ్ఞం సమాచరేత్॥ ౧౭
పితుర్మహాగురోః కుర్యాత్త్రియోదశదినే తథా

తా॥ పదనొకండవనాడె అమావాస్య సంభవించునెడ ఆనాడె తత్త్వసంయోగమునుగూడ చేసి పితృయజ్ఞమును పూర్తిచేయవలయును, తండ్రి మహాగురువైయున్నయెడ పదమూడవదినమునందె తత్త్వసంయోజనము చేయవలయు,

మూ॥ తత్త్వసంయోజనమృతే షోడశారాధనేకృతే॥ ౧౮
సంవత్సరే వ్యతీతేతు పునఃకుర్వీత షోడశం

తా॥ పదనొకండవనాడు షోడశము మాత్రముచేసి, పంౘండవనాడు మొదలగు దినములయందు తత్త్వసంయోజనము చేయనియెడల సంవత్సరాన్తమునందు తిరిగి షోడశమునుబెట్టియే తత్త్వసంయోజనము చేయవలయును,

మూ॥ తత్త్వసంయోజనా దర్వాక్ షోడశారాధనానిచ ౧౯
ఏకోద్దిష్ట విధానేన కుర్యాత్సర్వా ణ్యతంద్రితః
తత్త్వసంయోజనాదూర్ధ్వం యదాకుర్యా త్తదాపునః॥ ౨౦
ప్రత్యబ్దం యోయథా కుర్యా త్తథా కుర్యాద్విచక్షణః

తా॥ తత్త్వసంయోగము చేయకముందు షోడశారాధనములను ఏకోద్దిష్టవిధానముతోనె చేయవలయును, తత్త్వసంయోజనము చేసినతరువాత నైనయెడ వీనిని పార్వణవిధానముతోనె అనగా, త్రిపూరుషోద్దేశముతో చేయవలయును,

మూ॥ తత్త్వసంయోజనం కృత్వా కుర్యాత్పార్వణవ త్తతః ౨౧
ప్రత్యాబ్దికారాధనాదీ విధిరేష సనాతనః

తా॥ తత్త్వసంయోజనము చేసినతరువాత, ప్రత్యాబ్దికాదులను త్రిపూరుషోద్దేశముతో చేయుట సనాతన సదాచారమై యున్నది,

మూ॥ తత్త్వసంయోజనాదూర్ధ్వ మేకోద్దిష్టం విధీయతే॥ ౨౨
యత్రిత ద్దైవయుక్తంస్యా ద్దైవహీనం వృథాభవేత్

తా॥ తత్త్వసంయోజనము జరిగినమీాద మాసికములను బెట్టునప్పుడు విశ్వేదేవతలగూడనె యారాధింపవలయు, విశ్వేదేవస్థానములేకుండఁ జేసినది నిరర్థకమగును,

మూ॥ తత్త్వసంయోజనవిధి మకృత్వా శుభకర్మకృత్॥ ౨౩
ప్రత్యవైతి ధ్రువం శ్రేయో నాప్నుయాదితి నిశ్చయః
ముఖ్యేన్వస్మిన్ కర్తరితు శుభంకర్మ సమాచరేత్॥ ౨౪

తా॥ తత్త్వసంయోజనచేయక శుభకర్మము చేసికొనువాఁడు ప్రత్యవాయము నొందును, శ్రేయమును పొందనేరఁడనుట ప్రధాన ముఖ్యకర్త వేరొకఁడుండునెడ నితరుఁడు శుభకర్మము చేసికొననగును.

మూ॥ ద్వాదశాహం సమారభ్య తృప్తయే వత్సరానధి।
దద్యాదహరహః కుంభం సజలం సప్రసాదకం॥

తా॥ ద్వాదశాహము మొదలుకొని వత్సరాంతమువరకు పితయొక్క తృప్తికొఱకు ప్రతిదినము నొకమాహేశ్వరునకు భోజనముబెట్టి యుదకముతోఁగూడిన కలశమును దాన మిచ్చుచుండవలయు.

మూ॥ పితుశ్శివపదప్రాప్త్యై తత్త్వసంయోజనాత్పరం।
ఆహితాగ్నిస్తు కుర్వీత పితృయజ్ఞం విధుక్షయే॥

తా॥ ఆహితాగ్నియైనవాఁడు పితకు శివపదము ప్రాప్తించుటకై తత్త్వసంయోజనము చేసినతరువాత అమావాస్యదినమునందు పితృయజ్ఞమును చేయుచుండవలయును.

మూ॥ ఏకోద్దిష్టం పార్వణంచేత్యుక్తమారాధనం ద్విధా।
నిత్యం నైమిత్తికం కామ్యమితి తత్త్రివిధం పునః॥
ఆబ్దికం దార్శికంచైవ తన్మహాలయసంజ్ఞకం।
దైనందినంచ నియతోపాధికం నిత్యముచ్యతే॥
సంక్రాన్త్యా గ్రహణేచోక్తం తత్త్వసంయోజనంతథా।
ఏకోద్దిష్టం వృద్ధిసంజ్ఞం నైమిత్తిక ముదాహృతం॥
మన్వాదౌచ యుగాదౌచ తథాబ్దేషు ప్రియశః।
యోగేషుక్రియతే యత్తత్కామ్యమిత్యభిధీయతే॥

తా॥ ఏకోద్దిష్టము, పార్వణమునని యారాధనము రెండువిధములు. (పదునొకండవనాఁడు షోడశముసంపు తండ్రినొక్కనినే యుద్దేశించి చేయునది యేకోద్దిష్టమనియు, పితృపితామహ ప్రపితామహ

ముప్పుర నుద్దేశించిచేయఁబడు ప్రత్యాబ్దికము మొదలైనది పార్వణమనియు నెఱుంగునది.) ఆయారాధనము, నిత్యమనియు, నైమిత్తికమనియు, కామ్యమనియు, తిరుగా మూఁడువిధములుగా నుండును. ఎట్లన, ప్రత్యాబ్దికము, అమావాస్యారాధనము, మహాలయము, నిత్యారాధనము ననునివి నిత్యములనియు సంక్రాంతియందును, గ్రహణము నందునుఁ జేయఁబడునదియు, తత్త్వసంయోజనమును నైమిత్తికము లగును. మన్వాదులయందును, యుగాదులయందును, అర్థోదయము మొదలగు నలభ్యయోగములయందును జేయఁబడునది కామ్యమనియుఁ జెప్పంబడుచు నుండును.

మూ॥ పిత్రోరారాధనం సర్వ మాస్తిక్యమతిభి ర్నరైః।
శ్రద్ధయా క్రియతే యస్మాచ్ఛ్రాద్ధ మిత్యభిధీయతే॥ ౩౧

తా॥ ఆస్తిక్యబుద్ధిగల మనుజులు తలిదండ్రులయారాధనమును శ్రద్ధతో నాచరింతురుగాన దీనికి శ్రాద్ధమని పేరుగలిగెను.

మూ॥ అపేక్షితం నప్రియచ్ఛే త్సంపాదితపదార్థకే।
నసతత్ఫల మాప్నోతి కృపణో గర్వ్యచేతనః॥ ౩౨

తా॥ ఎవ్వఁడు సంపాదించినపదార్థములలో మాహేశ్వరులు కోరినపదార్థము నొసఁగఁడో ఆలుబ్ధుఁడు ఆరాధనఫలమును పొంద నేరఁడు.

మూ॥ సాధితేషు పదార్థేషు యాచితవ్య మపేక్షితం।
అన్యథా సపితృఘ్నస్స్యా దసంతృప్తాన్నభోజనః॥ 33

తా॥ సిద్ధముచేసినపదార్థములలో తమకు కావలసినవానిని నడిగి మాహేశ్వరులు సంతృప్తిగా భుజింపవలయును. అట్లుగాక, తనకు కావలసినవస్తువుల నడుగక యసంతృప్తిగా భుజించినవాఁడు పితృహత్యాదోషము నొందును.

మూ॥ భోక్తాతు దక్షిణాంనేచ్ఛే త్కర్తాదద్యాచ్చ దక్షిణాం।
కృతార్థా తావుభౌ స్యాతా మన్యథా దోషభాజనా॥ 34

తా॥ భోక్తయైనవాఁడు దక్షిణ నడుగఁగూడదు. భోక్త యడు
గనిదే కర్తయైనవాఁడు దక్షిణ నియ్యవలయును. ఈవిధమున నుండి
రేని వీరలిర్వురును కృతార్థు లగుదురు. అట్లుగాక, నాకింతదక్షిణ
యిచ్చిననే కూర్చుందునని యడుగునట్టి భోక్తయును, అడిగినను నియ్య
జాలని కర్తయును దోషము నొందుదురు.

మూ॥ కర్మమధ్యేతు యోబ్రూతే నాలంమే దక్షిణేతిచ।
కర్తాపిచేన్నప్రియచ్ఛే త్తౌదుర్గతి మవాప్నుయః॥ 35

తా॥ ఆరాధనకర్మము నారంభించిన తరువాత నాకీదక్షిణచాల
దని యడుగునట్టిభోక్తయును, అప్పటికిని నియ్యని కర్తయును వీరిద్దరు
నరకము నొందుదురు.

మూ॥ విప్లవే దేశకాలాభ్యాం విదేశగమనాదిషు।
చంద్రసూర్యోపరాగేచ హేమ్నా వామేనవాపునః॥ 36
కార్యమారాధనం ప్రత్యాబ్దికమాసికవర్జితం।

తా॥ దేశకాలవిప్లవము సంభవించినప్పుడును, విదేశములయం
దును, చంద్రసూర్య గ్రహణములయందును హిరణ్యముతోగాని,
ఆమదవ్యముతోగాని. యారాధనము చేయునగును, ప్రత్యాబ్దికము
మాసికము ననునివిమాత్ర మట్లు చేయఁగూడదు,

ఇతి శ్రీచండజ్ఞానే ఉత్తరభాగే
శివశాసనే, చర్యాపాదే
పంచమః పటలః

షష్ఠః పటలః
ఆరభ్యతే.

గీష్పతిరువాచ=బృహస్పతి యిట్లని యడిగెను.

మూ॥ అనంతరుద్ర సర్వజ్ఞ సర్వాగమవిశారద।
ఆశౌచశుద్ధిం వద మే కృపయా కరుణాకర॥ ౧

తా॥ సర్వజ్ఞుడవుగాన సర్వాగమార్థములు దెలిసిన యోయనంతరుద్రుడా! ఆశౌచశుద్ధిని దెలుపుము.

అనంతరుద్ర ఉవాచ=నావిని యనంతరుద్రుం డిట్లనియె.

మూ॥ ఆశౌచశుద్ధిం వక్ష్యామి శృణుష్వావహితో మునే
జనిజం మృతిజం చేతి ప్రోక్త మాశౌచకం ద్విధా॥ ౨

తా॥ జన్మహేతుకము, మరణహేతుకము నని యాశౌచము రెండు విధములు.

మూ॥ త దల్ప మధికం పూర్ణ మపూర్ణంచ చతుర్విధం
కాలతోఽల్పాధికం జ్ఞేయ మపూర్ణంతు త్రిరాత్రకం॥ ౩
పూర్ణం దశాహం విజ్ఞేయం సురలోకాభినందిత॥

తా॥ అల్పము, అధికము, పూర్ణము, అపూర్ణమునని యాశౌచము నాల్గు విధములు. తక్కువ కాలముండునది యల్పమనియు, అధికకాలముండునది యధికమనియు, త్రిరాత్రము అపూర్ణమనియు, దశాహకాలముండునది పూర్ణమనియు నెఱుంగునది.

మూ॥ మాతు స్త్రిరాత్రం స్రావేస్యా త్తజ్జాతీనాం నవిద్యతే॥ ౪
మాససంఖ్యంహి మాతుస్స్యా త్పాతేతు త్రిదినంపితుః॥

తా॥ గర్భము నాలుగుమాసములలోపల జారునెడ నది గర్భస్రావమనియు, అయిదు నాఱు మాసములయందు భంగమును నొందు

నెడ నది గర్భపాతమనియు, దానికిపైన నెల్వాఖునెడ నదిప్రసవమనియు గ్రహించునది. గర్భస్రావమునందు తల్లికిమాత్రము మూడుదినము లాశౌచ ముండును. అది జ్ఞాతులకు లేదు. గర్భపాతము సంభవించి నప్పుడు తల్లికి మాససంఖ్యగల దినము లాశౌచంబును, తండ్రికి మూడు దినంబులు నుండును.

మూ॥ విప్రాణాంతు దశాహంస్యా స్క్షత్రియాణాం ద్వాదశాహకం॥
విశాం పంచదశాహంస్యా న్మాస శ్శూద్రస్యచోదితం॥

తా॥ సంపూర్ణాశౌచము విప్రులకు పదిదినంబులును, క్షత్రియులకు పండ్రెండుదినంబులును, వైశ్యులకు పదునైదుదినంబులును, శూద్రులకు నొకమాసంబును నైయుండును.

మూ॥ అతిక్రాన్తే దశాహేతు జాతాశౌచం నవిద్యతే॥
మృతే జాతేహి జ్ఞాతీనాం శుద్ధిస్స్యా త్స్నానమాత్రతః
సోదరాణాంచ దంపత్యో ర్విశుద్ధిస్స్యా ద్దశాహతః॥

తా॥ శిశువు జనించి పదిదినములు దాటునెడ జాతాశౌచముండదు. దీనికి నతిక్రాంతాశౌచము లేదు. శిశువు మృతినొందియె జనియించు నెడ జ్ఞాతులకు స్నానముమాత్రముచేతనే శుద్ధియగును. సోదరులకు తలిదండ్రులకును పదిదినములాశౌచ ముండును.

మూ॥ మృతా వనుపనీతస్య పిత్రోస్తు త్రిదినంస్మృతం।
ఉపనీతస్యతుమృతౌ దశాహం సంప్రకీర్తితం॥

తా॥ ఉపనయనము కానివాడు మృతినొందునెడ తలిదండ్రులకు మూడుదినము లాశౌచ ముండును. ఉపనయన మైనతరువాత మృతి నొందునెడ జ్ఞాతులకు పదిదినము లాశౌచముండును.

మూ॥ ఆసప్తమం దశాహంస్యా త్రిరాత్రం త్వాచతుర్దశం।
స్నానమాత్రం త్వేకవింశ మాశౌచం విద్యతేమునే॥

తా॥ జ్ఞాతులకు ఏడుతరములదనుక పదిదినంబులును నది మొదలు పదునాలుగు తరములదాక త్రిరాత్రింబును, తరువాత ఇరువదియొక్క తరముదాక స్నానమాత్రంబును నాశౌచముండును.

మూ॥ మాతులాదిమృతౌ జ్ఞేయం త్రిరాత్రం సురసన్నుత
బాంధవానాంతుమరణే పక్షిణీ విహితంపునః॥ ౧౦

తా॥ మేనమామ మొదలగువారు మృతినొందినపుడు త్రిరాత్రంబును, బాంధవులు, అనగా, మేనమామ కొడుకు మొదలగువారి విషయమున పక్షిణియనియు గ్రహింపవలయు,

మూ॥ త్రిరాత్ర మాత్రిమాసంస్యా దాషణ్మాసంతు పక్షిణీ
ఆవత్సర మహోరాత్రం తతస్స్నాత్వా విశుధ్యతి। ౧౧

తా॥ పదిదినములు దాటినతరువాత తెలియునెడ అతిక్రాన్తాశౌచము మూడుమాసములవరకు త్రిరాత్రింబును, ఆఱుమాసముల వరకు పక్షిణియు, సంవత్సరమువరకు నొకదినంబును, తరువాత స్నానమమాత్రింబును నైయుండును.

మూ॥ తంత్రైనైవ విశుద్ధిస్స్యా దనేకేషాం సమాగమే
అల్పం సమానమపిచ ప్రథమేన నివర్తతే। ౧౨
ఆశౌచ మన్యదీయంతు పిత్రాశౌచేన బాధ్యతే॥

తా॥ పెక్కునాశౌచములు వచ్చినప్పుడు ఒక్కదానితోనే తక్కినవియు నివర్తించును. తరువాత వచ్చునాశౌచములు మొదటి దానికన్న నల్పమైనవిగాని, దానితో సమానమైనవి గానియగునెడ మొదటిదానితో కడమవి నివర్తించును. తండ్రియాశౌచము కడమ వానికన్న ప్రబలమైనది, గాన నియ్యది యితరాశౌచములను నివర్తింపఁజేయును,

మూ॥ శవానుగమనే విప్ర స్నాత్వోద్ధూళ్య చ భస్మనా ౧౩
ప్రాణానాయమ్య షట్కృత్వ శ్శినం దృష్ట్వా విశుధ్యతి

తా॥ విప్రుడు శవమును వెంబడించి పోవునెడ స్నానముచేసి, భస్మోద్ధూళనము చేసికొని, ఆఱుమార్లు ప్రాణాయామముచేసి శివు:దర్శించునెడ శుద్ధినొందును,

మూ॥ యతీనాంచ వనస్థానాం నైష్ఠికానాంచవర్ణినాం॥ ౧౪
జనిజం మృతిజంవాపి నాశౌచమిహ విద్యతే

తా॥ యతులకు, వానప్రస్థులకు, నైష్ఠికబ్రహ్మచారులకును జాతాశౌచము, మృతాశౌచము, ననునవి లేవు,

మూ॥ యజ్ఞే వివాహే దానేచ సంగ్రామే దేశవిప్లవే॥ ౧౫
ఆపద్యపిచ కష్టాయాం సద్యశ్శౌచం విధీయతే॥

తా॥ యజ్ఞమునందు, వివాహమునందు, దానమునందు, సంగ్రామమునందు, దేశక్షోభమునందు, కష్టమైన యాపదయందును స్నానమాత్రముననె శుద్ధి కలుగును.

మూ॥ దైవేషు రాజకీయేషు సాంఘికేషుచ కర్మసు॥ ౧౬
నియుక్తానాంతు సర్వేషాం సద్యశ్శౌచం విధీయతే॥

తా॥ దైవికములు, రాజకీయములు, సంఘమునకు నుపయోగించునవియు నగుకృత్యములయందు నియోగింపఁబడినవారికిని స్నానము మాత్రముచేతనె శుద్ధి కలుగును.

మూ॥ స్వకర్మకాలే సంశుద్ధి స్సర్వశాస్త్రేషు చోదితా॥ ౧౭
అతస్సంధ్యా మర్చనమ ప్యాశౌచే నపరిత్యజేత్।

తా॥ తనకు విహితమగు కర్మముచేయునప్పుడు శుద్ధియుండునని సర్వశాస్త్రములయందును గలదు. కావున, సంధ్యావందనమును, శివపూజను నాశౌచమునందును విడువఁగూడదు. కావుననె శ్లో॥ ఉపాసనేతు విప్రాణా మంగశుద్ధిశ్చ జాయతే॥ ఉపాసనా కాలమునందు విప్రు

శరీరము పరిశుద్ధముగానె యుండునని పరాశరుఁడును చెప్పియున్నాఁడు,

మూ॥ సంశుద్ధి స్సంగ్రహేణోక్తా సకలాగమచోదితా॥ ౧౮
మునిబృందారకస్తుత్య కిమన్యచ్ఛ్రోతు మిచ్ఛసి

తా॥ ఆగమములయందుగల శుద్ధిప్రకరణమును సంగ్రహముగా దెలిపితిని. ఇంక దేనిఁ వినగోరుచున్నావో అడుగుము.

ఇతి శ్రీచంద్రజ్ఞానే ఉత్తరభాగె
శివశాసనె చర్యాపాదె
షష్ఠః పటలః



సప్తమః పటల
ఆరభ్యతే.

బృహస్పతి రువాచ=బృహస్పతి తిరుగానిట్లని యడిగెను.

మూ॥ అపారమహిమాధారానంతరుద్ర నమోస్తుతే।
ప్రాయశ్చిత్తవిధిం బ్రూహిసర్వదోషనివర్తకం॥ ౧

తా॥ అనంతమగు మహిమమునకు నాధారభూతుఁడవైనయో యనంతరుద్రుఁడా! నీకునమస్కారము చేయుచున్నాను. సకలదోషముల నివర్తింపఁజేయుప్రాయశ్చిత్తవిధానమును నాకుదెలుపుము.

అనంతరుద్రఉవాచ=నావిని యనంతరుద్రుఁడిట్లని యానతిచ్చెను.

మూ॥ అతఃపరం ప్రవక్ష్యామి ప్రాయశ్చిత్తవిధింపరం।
ఉద్బంధసమృతామర్త్యా నిరయంయాంత్యసంశయం॥ ౨
నాశౌచ ముదకంతేషాం సమాధిర్వా విధీయతే।

తా॥ ఇంకమీద ప్రాయశ్చిత్తవిధానమును చెప్పుచున్నాను వినుము. ఉరివెట్టుకొని మరణమునొందినజనులు నిస్సంశయముగా నరకమునొందుదురు. వారినుద్దేశించి యాశౌచముపట్టుటగాని తర్పణము విడుచుటగాని వారికి సమాధిసేయుటగాని కూడదు.

మూ॥ ఉద్బంధనమృతంచైవ గోబ్రాహ్మణహతంతథా। 3
సంస్పృశంత్యనుగచ్ఛన్తి వహన్తినిఖనన్త్యపి।
యేనరాస్తే విశుధ్యన్తితప్తకృచ్ఛ్రేణగీష్పతే॥ ४

తా॥ ఉరివెట్టుకొని యూపిరివిడిచినవానిశవమును, గోవులచేతను బ్రాహ్మణులచేతను వధింపఁబడినవానిశవమును దాకినవారును, మోసినవారును, పాతిపెట్టినవారును తప్తకృచ్ఛ్రముచేత పవిత్రులగుదురు.

మూ॥ తప్తక్షీరఘృతాంబూనా మేకైకం ప్రత్యహంపిబేత్।
ఏకరాత్రోపవాసశ్చ తప్తకృచ్ఛ్రఇతీర్యతే॥ ౫

తా॥ ఒకనాఁడు కాచినపాలు, ఒకనాఁడు కాచిననెయ్యి, ఒకనాడు కాచిననీరు త్రావి, ఒకనాడు శుష్కోపవాసముండుట తప్తకృచ్ఛ్రమని చెప్పఁబడుచున్నది.

మూ॥ నహి శుష్కోపవాసోస్తిశివాశ్రమనిషేవిణాం।
ఉపవాసప్రతినిధిం నక్తభోజనమాచరేత్॥ ౬

తా॥ శైవదీక్షపొందినవారికి శుష్కోపవాసము కూడదు. కావున శుష్కోపవాస ముండవలసివచ్చినప్పుడు దానికిబదులుగా నక్తభోజనము చేయవలయు.

మూ॥ ఆచరేన్నతుసంసర్గం పతితైస్సర్వదాద్విజః
యావదబ్దంహి సంగచ్ఛేత్ ప్రాయశ్చిత్తేన శుధ్యతి॥ ౭
తదూర్ధ్వం తత్సమఃప్రోక్త స్తన్నిష్కృత్యైస నార్హతి

తా॥ పతితులతో సాంగత్యము చేయగూడదు. ఒకసంవత్సరము మించని కాలము సాంగత్యముచేసినవాఁడు ప్రాయశ్చిత్తముచే శుద్ధుఁడగును. ఒక సంవత్సరము మించినకాలము వారితో సాంగత్యము చేసినవాఁడు వారితో సమానుఁడే యగును. కావున, వానికి ప్రాయశ్చిత్తంబును లేదు.

మూ॥ చరేత్పంచాహసంసర్గే కృచ్ఛ్రం త్రైరాత్రికం ద్విజః ౮
ప్రాజాపత్యం దశాహే సాంతపనం ద్వాదశాహికే॥
మాసార్ధే వశరాత్రింస్యాత్పరాకో మాసనంగతౌ॥ ౯
చాంద్రాయణం ద్విమాసేచ షణ్మాసే త్వైందవద్వయం ౧౦
కృచ్ఛ్రం వత్సరస సర్గే విదధీత ప్రయత్నతః
దినసంఖ్యా ప్రమాణేన చరేద్వా ఏకభోజనం॥ ౧౧

తా॥ పతితులతో నైదుదినములు సాంగత్యము చేయునెడ త్రిరాత్రికృఛ్రము నాచరింపవలయు, పదిదినములు సాంగత్యము చేయునెడ ప్రాజాపత్యము చేయువలయు, పండ్రెండుదినములు సాంగత్యము చేయునెడ సాంతపనము చేయువలయు, పదునైదు దినములు సాంగత్యము చేయునెడ దశరాత్రసాంతపనమును చేయువలయును, ఒక నెలదినములు సాంగత్యము చేయునెడ పరాకము నాచరింపవలయు, రెండునెలలు సాంగత్యము చేయునెడ చాంద్రాయణము చేయవలయు, ఆఱుమాసములు సాంగత్యము చేయునెడ రెండు చాంద్రాయణములు చేయవలయును, ఒకసంవత్సరము సాంగత్యము చేయునెడ కృఛ్రము చేయవలయు, అట్లుగాకున్న, పతితులతో సాంగత్యము చేసినన్ని దినములు నక్తభోజనమైనఁ జేయవలయును,

మూ॥ ద్విజో దష్టస్సృగాలాద్యైస్సగాయత్రీం శతంజపేత్॥ ౧౨
నారీవాథనవోవాపి శునా దష్టోద్విజస్సకృత్॥ ౧౩
వృషం ప్రదక్షిణీకృత్య సద్యస్స్నాత్వా విశుధ్యతి

సహస్రసమ్మితా స్నాత్వా శూద్రహత్యావ్రతం చరేత్॥ ౧౮

తా॥ ఎముకలుగలప్రాణులను వధించినవాఁడు బ్రాహ్మణునకు హిరణ్యమును దానముచేయునెడ శుద్ధుడగును. ఎముకలులేనివానిని జంపినవాఁడు ప్రాణాయామము చేత పవిత్రుండగును. అట్టిప్రాణులను వేయిటిని జంపియుండునెడ శూద్రునిజంపిన వానికిఁజెప్పినప్రాయశ్చిత్తమును చేసికొనవలయు.

మూ॥ సకులం మూషకం గోధాం గృధ్రిం కూర్మంచ శల్యకం
కాకోలూక బకాన్హత్వా త్రిభిర్నక్తై ర్విశుధ్యతి॥ ౧౯

తా॥ ముంగిని, ఎలుకను, ఉడుమును, గద్దను, తాబేటిని, శల్యకమును, కాకిని, గూబను, కొంగను జంపినవాఁడు మూడురోజులు నక్తభోజనము సేయునెడ పవిత్రుఁడగును.

మూ॥ చండాలేన శ్వపాకేన కృతేసంభాషణేతదా
ప్రాణానాయమ్యచ సకృత్సావిత్రీం ప్రియంతో జపేత్॥ ౨౦

తా॥ చండాలునితోగాని, శ్వపాకునితోగాని, సంభాషణము చేసినవాఁడు ప్రాణాయామముచేసి సావిత్రిని జపించునెడ శుద్ధుండగును.

మూ॥ చండాలస్పర్శనే స్నాయాత్ దృష్ట్వా భానుంవిలోకయేత్
చండాలైస్సహ సుప్త్వాతుత్రిభిర్నక్తై ర్విశుధ్యతి॥ ౨౧

తా॥ చండాలుని దాకునెడ స్నానము చేయవలయును, చండాలుని జూచునెడ సూర్యుని జూడవలయు, చండాలురతోగలసి నిద్రించునెడ మూడుదినములు నక్తభోజనముసేసిన పవిత్రుండగును.

మూ॥ తామ్రికాంస్యా భస్మనైవ వస్త్రాణి జలశౌచతః
పరిత్యాగా న్మృణ్మయాని శుధ్యన్తి బృహతాంపతే॥ ౨౨

తా॥ ఓబృహస్పతీ, రాగి, కంచు, భస్మముచే శుద్ధినొందును. వస్త్రములు నీటిలో నుదుకుటచే శుద్ధినొందును. మట్టికడవలు మైల పడియెనేని వానిని విడువవలయును,

మూ॥ శ్వకాకగృధ్రసంస్పృష్టే బహ్వాన్నేతు ద్విజోత్తమైః
వ్యపోహ్య కించిత్స్పృష్టాంశం క్షిప్త్వా భస్మజలాన్వితం॥ ౨౩
దర్భోల్కయా స్పర్శయిత్వా గ్రాహ్య మేతద్భవేత్తదా

తా॥ అన్నపురాశిని కాకులు, గద్దలు, కుక్కలు మొదలగు వానిలో నేవియైన స్పృశించినయెడ దాకినచోట నొకమనిషి భుజింప దగునన్నమును దీసివైచి, దానిమీద సజలభస్మమును జల్లి, కాల్చిన దర్భ తాకించి దానిని గ్రహింప నగును.

మూ॥ కేశకీటాదిసంపృక్త మన్నం శుధ్యతి భస్మనా॥ ౨౪
స్నేహాశ్శుధ్యతి పాకేన జ్వాలయా గోరసోపిచ।

తా॥ కేశములు, కీటములు, దాకినయన్నము భస్మముజల్లి నచో శుద్ధినొందును. తైలము కాచినచో పవిత్రమగును. పాలు మొదలగునవి అగ్నికాల్చి చుట్టుత్రిప్పినయెడ పవిత్రమగును.

మూ॥ దారుపాత్రాణి శుధ్యన్తి క్షాళనా త్తక్షణాదపి॥ ౨౫
రజసాశుధ్యతేనారీ నదీవేగేనశుధ్యతి।

తా॥ స్రుక్కు, స్రువము మొదలైన కొయ్యపాత్రలకు నమేధ్య సంసర్గ కలిగినయెడ, స్వల్పసంస్పర్శమున కడుగవలయు. అధిక సంస్పర్శమున చెక్కవలయు. ఇట్లుచేసినచో నవి శుద్ధినొందును. స్త్రీ రజోనిర్గమనముచే శుద్ధురాలగును. నది ప్రవాహవేగముచే శుద్ధి నొందును. జలము ప్రవహించుచుండుటచే నందగుదోషములు నివర్తించుచుండును.

మూ॥ దూషితేషుహి కూపేషు శతకుంభమితం జలం॥ ౨౬
ఉద్ధృత్య పంచగవ్యస్య క్షేపణాచ్ఛుద్ధిమాప్నుయుః।

తా॥ బావులలో నమేధ్యము మొదలగునవి పడినప్పుడు వానిలో నూరుకడవలనీరుతోడించి వానియందు పంచగవ్యముంచినచో నవి శుద్ధినొందును.

మూ॥ దహనా త్ఖననాచ్చైవ ధావనా దుపలేపనాత్॥ ౨౭
పృష్టేరపిచ గోక్రాన్త్యా భూమిశ్శుధ్యతి కాలతః।

తా॥ భూమికి నమేధ్యసంసర్గ కలిగినయెడ నచ్చోటుకాల్చినను, త్రవ్వినను, కడిగినను, గోమయముతోనలికిను, వర్షము గురిసినను, గోవులు త్రొక్కినను, కాలక్రమముననుపరిశుద్ధమగును.

మూ॥ శవేన దూషితం వేశ్మ ప్రోక్షితం సర్వతోజలైః॥ ౨౮
పరిత్యాజితసిద్ధాన్నం జలప్రోక్షితమృణ్మయం।
గోమయేనోపలిప్తంచ ధూపైరాఘ్రాపితం శుచి॥ ౨౯

తా॥ ఇంటిలో ప్రాణముపోయినప్పుడు ఇంటికి అశుద్ధి సంభవించును. అప్పుడు ఇంటినిగడిగి, గోడలమీద జలముచల్లి, సిద్ధాన్నమును పరిత్యజించి, కడవలమీద నీరుజల్లి, ఇల్లు గోమయముచేత నలికి, ఇంటియందంతటను దుర్వాసన పోవునట్లు, ధూపవస్తువులను ప్రసరింపఁజేయునెడ పరిశుద్ధ మగును.

మూ॥ నాభేరూర్ధ్వం యానిఖాని మేధ్యాన్యేతాని సర్వశః
అధస్థింతా న్యమేధ్యాని మలా దేహాదపిచ్యుతాః॥ ౩౦

తా॥ నాభికిఁబైనసుండు నింద్రియములు పవిత్రములైనవి, దిగువనుండునవి యపవిత్రములైనవి. దేహమునుండి వెడలిన మలములును నపవిత్రము లగును.

మూ॥ వసాశుక్రమసృఙ్మజ్జా మూత్రవిట్కర్ణ విణ్నఖాః
శ్లేష్మాశ్రు దూషికాస్వేదో ద్వాదశైతే నృణాంమలాః ౩౧,

తా॥ వస (క్రొవ్వు) శుక్రము, నెత్తురు, మజ్జ, మూత్రము మలము, గుబిలి, గోళ్లు, కఫము, కన్నీరు, పుసి, చెమట ఈపండ్రెండును మలములని చెప్పఁబడును.

మూ॥ విణ్మూత్రోత్సర్గశుద్ధ్యర్థం మృద్వార్యాదేయ మర్థవత్
దైహికానాంమలాంచ శుద్ధిషు ద్వాదశస్వపి॥ ౩౨

తా॥ మలమూత్రముల విడిచినప్పుడు శుద్ధిచేసికొనుటకును, దేహమునుండి వెడలిన పండ్రెండు మలముల విశుద్ధికిని జలము మృత్తిక గ్రహింపవలయు.

మూ॥ పూర్వేషాం షణ్మలానాంతు శుద్ధిరద్భిర్మృదాభవేత్
ఉత్తరేషాం జలేనైవ శుద్ధిరిష్టా బృహస్పతే॥ 33

తా॥ వస మొదలగు పండ్రెండు మలములలో మొదటి యాఱిటిని విడిచినప్పుడు మృత్తిక జలము నీరెంటిచేతను శుద్ధిచేసికొనవలయును, చివరయాఱిటిని తగిలినప్పుడు జలముచేతనే శుద్ధిచేసికొనవలయును.

మూ॥ వస్త్రం చండాలసంస్పృష్టం క్షాళనేన విశుధ్యతి
మృణ్మయంతు పరిత్యాగా ద్ధాన్యం వై మార్జనాచ్ఛుచిః॥ 34

తా॥ చండాలస్పర్శగలుగునెడ వస్త్రము ఉదికినచో పరిశుద్ధినొందును. ధాన్యము జలప్రోక్షణమువలన పరిశుద్ధినొందును. మృణ్మయపాత్రములను పరిత్యజింపవలయునెగాక వానికి శుద్ధిలేదు.

మూ॥ మక్షికామశకాద్యైశ్చ స్పృష్టం దృష్టమదీక్షితైః।
కేశకీటైశ్చ సంస్పృష్టం భస్మనాన్నం విశుధ్యతి॥ 35

తా॥ ఈగలు, దోమలువ్రాలినను శైవదీక్షలేనివారు చూచినను, కేశములు, కీటములు స్పృశించినను నన్నము భస్మముజల్లగా పవిత్రమగును.

మూ॥ సోమేచ మధుపర్కేచావసరేచ నివేదితే।
తథాగురుప్రసాదేచ నోచ్ఛిష్టత్వం కదాచన॥ 36

తా॥ సోమపానమునందును, మధుపర్కమునందును, అవసరనివేదితము గ్రహించినప్పుడును, గురుప్రసాదము స్వీకరించినప్పుడును ఉచ్ఛిష్టత్వము లేదు. కావున నిట్టిసమయములయందు శుద్ధ్యాచమనముతో పనిలేదనుట.

ఇతిశ్రీచంద్రజ్ఞానే శివశాసనే

చర్యాపాదే. సప్తమః పటలః

అష్టమః పటలః

ఆరభ్యతే.

అనంతరుద్రఉవాచ=అనంతరుద్రుఁడుతిరిగియిట్లనియె.

మూ॥ శివపూజాభినిరతా నిగమాగమవేదినః
దశపంచ త్రియోవాపి సగణఃపరికీర్తితః ॥ ౧

తా॥ శివపూజసేయువారును, నిగమాగములను జదివినవారును పదిమందిగాని, అయిదుగురుగాని, ముప్వురుగాని గణమనిచెప్పఁబడుదురు. దీనికే పరిషత్తుఅనుసంజ్ఞ పరాశరాదులచే జెప్పఁబడియెను.

మూ॥ అగమ్యాగమనే ప్రోక్తం శుద్ధ్యై చాంద్రాయణంవ్రతం।
భునక్తి యస్తుచండాలీం ద్విజోఽజ్ఞానవశంగతః॥ ౨
సశిఖం వాపయిత్వాచ త్రిదినంనక్తభోజనం।
కృత్వాగోమిధునందత్వా శుద్ధింప్రాప్నోత్యసంశయం॥ 3

తా॥ అజ్ఞానవశమున అగమ్యాగమనము చేసినప్పుడు చాంద్రాయణవ్రతము చేసినయెడ శుద్ధిగలుగును. చండాలీగమనము సంభవించినప్పుడు శిఖావపనము చేయించికొని, మూఁడుదినములు నక్తభోజనముచేసి, గోమిధునము దానముచేయునెడ శుద్ధుఁడగును.

మూ॥ పితృదారాన్ భ్రాతృజాయాం గురుపత్నీం స్నుషాంగతః
ప్రాజాపత్యత్రయం కృత్వా దక్షిణాం గోద్వయందిశేత్ ॥ ౪

తా॥ అజ్ఞానవశమున, మాఱుదల్లిని, తోఁబుట్టినవానిభార్యను, గురుపత్నిని, కోడలిని, పొందినవాఁడు మూఁడుప్రాజాపత్యములు చేసికొని, రెండుగోవులను దానముచేయునెడ శుద్ధుఁడగును.

మూ॥ అకామాం బ్రాహ్మణీంగత్వా కృచ్ఛ్రచాంద్రాయణేచరేత్
సకామాంతు తదర్ధంస్యాత్ పక్షకృచ్ఛ్రం సకృద్గతే॥ ౫

తా॥ తనమీద మోహములేని బ్రాహ్మణస్త్రీని పొందిన వాఁడు కృచ్ఛ్రమును చాంద్రాయణమునుగూడ నాచరింపవలయు. తన మీద వ్యామోహముగలదానిని పొందునెడ దీనిలో సగము మాత్రముచేతనే శుద్ధుఁడగును. ఒక్కమాఱు పొందియుండునెడ తప్తకృచ్ఛ్రము నాచరించినఁ జాలును.

మూ॥ బ్రాహ్మణీగమనే కృచ్ఛ్రం గర్భే సాంతపనం స్మృతం
రాజ్ఞీగర్భే పరాకస్స్యాద్వైశ్యాగర్భే త్ర్యహోదితం॥ ౬
శూద్రీగర్భే త్వైందవంస్యా దేవంశుధ్యే న్నసంశయః

తా॥ బ్రాహ్మణస్త్రీని పొందినయెడ కృచ్ఛ్రమును జేయవలయు, ఆస్త్రీకి గర్భము గలిగినయెడ సాంతపనమను వ్రతము నాచరింపవలయు, తనవలన క్షత్రియస్త్రీకి గర్భమైనయెడల పరాకంబును, వైశ్యస్త్రీకి గర్భముగల్గినయెడ మూడుదినములు చేయనగు పరాకంబును, శూద్రస్త్రీకి గర్భముగలిగినయెడ చాంద్రాయణమును చేసినచో పరిశుద్ధుఁడగును.

మూ॥ గర్భిణీం పతితాం గత్వా తథాచైవ రజస్వలాం॥ ౭
అతికృచ్ఛ్రం చరిత్వాతు విశుధ్యతి నసంశయః

తా॥ గర్భవతియగుస్త్రీని, పతితురాలిని, బహిష్ఠయైనదానిని పొందినవాఁడు అతికృచ్ఛ్రము చేసినచో శుద్ధుఁడగును,

మూ॥ పశువేశ్యాదిగమనే ప్రాజాపత్యం సమాచరేత్॥ ౮
బందీగ్రహణభుక్త్వాతు కృచ్ఛ్రం సాంతపనం చరేత్।

తా॥ పశువుతోగాని, వేశ్యతోగాని సమాగమముపొందిన వాఁడు ప్రాజాపత్యవ్రతము నాచరింపవలయు, దుష్టులచే బలవంతముగాఁబొందఁబడినస్త్రీ కృచ్ఛ్రమును, సాంతపనము చేయవలయు.

మూ॥ అనిచ్ఛన్తీ సకృద్భుక్తా యానారీ పాపకర్మణా॥ ౯
ప్రాజాపత్యేన రజసా శుధ్యతే నాత్రసంశయః।

తా॥ తనకు కోరికలేనికాంత దుర్మార్గునిచే బలవంతముగానొక మారు పొందఁబడునెడ ప్రాజాపత్యమును జేసి రజఃప్రవృత్తినొందగనే పవిత్రురాలగును.

మూ॥ విణ్మూత్ర రేతస్సంస్పృష్టం చండాలస్యాన్న మేవచ॥ ౧౦
గోమాంసంచ ద్విజో భుక్త్వా కృచ్ఛ్రంచాంద్రాయణం చరేత్।

తా॥ మలమూత్రములు, రేతస్సువీనిసంసర్గము గలిగిన యన్నముగాని, చండాలునియన్నముగాని, గోమాంసముగాని ద్విజుఁడు భుజించునెడకృఛ్రమును, చాంద్రాయణమును నాచరింపవలయును.

మూ॥ శూద్రాన్నం సూతకాన్నంచ వ్యాక్వోచ్ఛిష్టం తథైవచ॥ ౧౧
భుక్త్వా కృఛ్రంచరిత్వాతు బ్రహ్మకూర్చేనశుధ్యతి।

తా॥ శూద్రాన్నమును, సూతకాన్నమును కొందఱు ముందు భుజింపగా మిగిలినయన్నమును భుజించినవాఁడు కృచ్ఛ్రమునాచరించి బ్రహ్మకూర్చమును గ్రహించునెడ శుద్ధుండగును.

మూ॥ ఏకోద్దిష్టేతు యోభుంక్తే తత్త్వసంయోజనేపిచ॥ ౧౨
సహస్రసమ్మితాం జప్త్వా సశుధ్యతిషడక్షరీం।
ఆబ్దికారాధనే భుక్త్వా జపేత్పంచాక్షరీంశతం॥ ౧౩

తా॥ ఏకోద్దిష్టమునందును, తత్త్వసంయోజనమునందును భుజించినవాఁడు వేయిమార్లు పంచాక్షరీమహామంత్రమును జపముసేయవలయును. ఆబ్దికమునందు భుజించినవాఁడు నూరుమార్లు పంచాక్షరీమంత్రమును జపింపవలయును.

మూ॥ పీయూషం లశునం శ్వేతం వృంతాకఫలమేవచ।
గృంజనంచ పలాండుంచ వృక్షనిర్యాసమేవచ॥ ౧౪

దేవస్వంచ శిలీంధ్రించ భుక్త్వావిప్రో విశుధ్యతి।
పంచగవ్యమ్నుప్రాశ్య త్రిదినం నక్తభోజనాత్॥ ౧౫

తా॥ ఆవు ఈనినతరువాత పదిదినములలోపలిపాలనుగాని, ఆ పాలువిరిగినజున్నునుగాని, వెల్లుల్లి, తెల్లవంకాయ, గంజాయి, ఎఱ్ఱగడ్డ, చెట్లబంక, దేవదౌవ్యము, పుట్టగొడుగులుననువానిని భుజించినవాఁడు పంచగవ్యమును ప్రాశనచేసి మూడుదినములు నక్తభోజనము చేయునెడ శుద్ధుఁడగును.

మూ॥ క్షురకర్మణి వాంతేచ ప్రేతధూమేచ మైథునే।
దుస్స్వప్నే దుర్జనస్పర్శే నరస్స్నాత్వా విశుధ్యతి॥ ౧౬

తా॥ వపనము సేయించుకొనినప్పుడు, వాంతికలిగినప్పుడు కాటిపొగబారినప్పుడును సంగమముగలిగినప్పుడు, దుస్స్వప్నమువచ్చినప్పుడు, దుర్జనులను దాకినప్పుడును స్నానము సేయునెడ పవిత్రుండగును.

మూ॥ అయుతంచైవ సావిత్ర్యాః ప్రాణాయామశతద్వయం।
స్నానద్వాదశకం నద్యాం తీర్థయాత్రాద్వియోజనే। ౧౭
ప్రాజాపత్యస్య కృచ్ఛ్రస్య తౌల్యమేతచ్చతుష్టయం।

తా॥ గాయత్రిని పదివేలమార్లు జపించుటయు ఇన్నూరుమార్లు ప్రాణాయామము సేయుటయు, నదియందు నొకమారుస్నానముచేసి, తలయార్చుకొని, తిరిగిస్నానముచేయుచునిట్లు పండ్రెండుమార్లు స్నానము సేయుటయు, రెండామడకుపైననున్న తీర్థయాత్రసల్పుటయు ప్రాజాపత్యమునకు, కృఛ్రమునకు సమానములగును. తీర్థయాత్రనడిచిపోవలయును.

రహస్యపాతకప్రాయశ్చిత్తం.

మూ॥ సహస్రపరమాందేవీం శతమధ్యాం దశావరాం॥ ౧౮
గాయత్రీంచ జపేన్నిత్యం మహాపాతకనాశనం।

తా॥ మొదటిపక్షము వేయిమార్లు, రెండవపక్షము నూరుమార్లు మూడవపక్షము పదిమార్లైననుగాయత్రిని ప్రతిదినము జపించునెడ మహాపాతకంబులు నశించును.

మూ॥ వామదేవ్యం త్రిరావృత్య తదహ్నైవ విశుధ్యతి॥ ౧౯
పౌరుషంసూక్త మావృత్య ముచ్యతే సర్వకిల్బిషాత్

తా॥ వామదేవ్యమను సామమును ముమ్మారు పఠించినచో నానాడే శుద్ధుఁడగును, పురుషసూక్తమును జపించినచో సకలపాపంబు నివర్తించును.

మూ॥ వృషభం శతశోజప్త్వా తదహ్నైవ విశుధ్యతి॥ ౨౦
రుద్రైకాదశకం జప్త్వా తదహ్నైవ విశుధ్యతి।
శ్రీమత్పంచాక్షరీం జప్త్వా తత్క్షణాదేవశుధ్యతి॥ ౨౧

తా॥ వృషభమనే ఋక్కును నూరుమార్లు జపించునెడ నానాఁడె పవిత్రుండగును, శ్రీరుద్రాధ్యాయమును జపించునెడ నాదినముననె సర్వపాప విముక్తుండగును, శ్రీపంచాక్షరీమహామంత్రమును జపించునెడ నప్పుడె పవిత్రుండగును,

మూ॥ అథర్వశిరసంచైవ నీలరుద్రం తథైవచ
సకృజ్జప్త్వా ఖిలైః పాపైః స్తస్మిన్నహని ముచ్యతే॥ ౨౨
త్రిసుపర్ణంచ జప్త్వైవ ముచ్యతే సర్వకిల్బిషైః

తా॥ అథర్వశిరసును, నీలరుద్రమును నొకమారు జపించునెడ నప్పుడె సకలపాపవినిర్ముక్తుండగును, త్రిసుపర్ణం అను మంత్రమును జపము సేయునెడ సర్వపాప రహితుండగును,

మూ॥ యశ్శ్రద్ధయైవాచరతి విహితంశివశాసనే॥ ౨౩
సశ్రీకంఠప్రసాదేన శివసాయుజ్యమృచ్ఛతి

తా॥ శివశాసనమునందుఁ జెప్పిన ధర్మము నెవఁడు శ్రద్ధతో నాచరించునో వాఁడు పరమేశ్వరు ననుగ్రహముచే శివసాయుజ్యము నొందును.

మూ॥ ఇతి తేగదితం సమ్యగ్గీష్పతే శివశాసనం॥
రహస్యం సర్వశాస్త్రేషు గోపనీయం ప్రయత్నతః

తా॥ ఓబృహస్పతీ! నీకిట్లు శివశాసనము దెలిపితిని, ఇయ్యది సకలశాస్త్రములయందును రహస్యముగానున్నది, గాన దీని యత్నముతో గాపాడవలయు,

ఇతి శ్రీచంద్రజ్ఞానే శివశాసనే
చర్యాపాదె
అష్టమః పటలః



 1-8-0

ప్రకటనము

ఆర్యధర్మ ప్రత్యక్షఫలబోధిని:— ఈ గ్రంథమునందు బ్రాహ్మణులు మొదలగువారు వేకువజామున నిద్రలేచినది మొదలుకొని రాత్రి పండుకొనునందాక చేయనగు స్నానసంధ్యాది సకల ధర్మములకును వైద్యశాస్త్ర ప్రామాణ్యమునుబట్టి ఆరోగ్యరూపముగు ప్రత్యక్షఫలము కలదని ఋజువు చేయఁబడియున్నది. వెల రు ౧—౦—౦

కారణోత్తరమను దివ్యాగమము:-ఇయ్యది శైవుల లింగధారణము మొదలగువానియెడగల సకలసంశయముల నివారించు నెడ నిరుపమానమైనది. వెల రు ౧—౦—౦

ఆహ్నికవిధి:—ఇందు స్నానము సంధ్య మొదలుకొని వైశ్వదేవమువరకుగల సకలనిత్యకర్మములు సస్వరాంధ్రప్రయోగముతో గలవు. వెల రు ౦—౮—౦

మకుటోత్తరము అను దివ్యాగమము:—ఇందు శివపూజా విశేషములు, శైవాంత్యేష్టి విధానము మొదలగు ననేక విశేషములు గలవు. వెల రు ౦—౮—౦

బ్రహ్మతర్క స్తవము. శ్రీమదప్పయ దీక్షిత విరచితము. ఇందు తామసత్వ నిరాకరణము, గంగాధరణ విషయము, స్మశాన వాసిత్వము, బాణాసురయుద్ధమున నోడిపోయెనన్నదానికి సమాధానము మొదలగు ననేకవిషయములు గలవు. వెల రు ౧—౦—౦

మహాశివపూజా విధి: ఇయ్యది లింగనిరీక్షణమున వినియోగించు దశావధాన విధానముతోను, సస్వరాంధ్రప్రయోగముతోను శాంభవీయ సూత్రానుసారముగా ముద్రింపఁబడినది. వెల రు౦-౮-౦

ధర్మసంగ్రహము అంత్యేష్టికాండము:—ఇందు శైవులాచరించు సమాధ్యారాధనవిధులు శాస్త్రసిద్ధములని పలువిధముల నిరూపింపఁబడియుండుటెగాక, అపరకాండ సందర్భమునగల సర్వవిధకృత్యములకుఁదగు ప్రమాణముల గనబరచి సకల సంశయములు వారింపఁబడియెను. ఆంధ్రతాత్పర్య సహితము. వెల రు ౨—౦—౦

వలయువారు:—ముదిగొండ నాగలింగశాస్త్రి,
రామలింగేశ్వరపేట, తెనాలి. అని వ్రాయవలెను.

